

గరగపర్రులో దళితులకు ప్రభుత్వ పరిహారం అందిస్తున్న కలెక్టర్ భాస్కర్, చిత్రంలో ఎమ్మెల్యే శివరామరాజు

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



పశ్చిమగోదావరి

16

బుధవారం 9 ఆగస్టు 2017

గరగపర్రు బాధితులకు

చెక్‌లు పంపిణీ

- రేషన్ కార్డుల ప్రాతిపదికన 226 కుటుంబాలకు పరిహారం
- ఒక్కో కుటుంబానికి లక్ష చొప్పున రూ.2.26 కోట్లు
- ప్రతీ ఒక్కరికి పరిహారం అందించాలంటూ దళితుల ధర్నా
- ఎస్సీలని రుజువు చేసుకుంటే వారికీ ఇస్తాం : కలెక్టర్ భాస్కర్

గరగపర్రు వివాదంలో 226 మంది బాధిత కుటుంబాలకు లక్ష చొప్పున రెండు కోట్ల 26 లక్షల రూపాయలను మంగళవారం జిల్లా కలెక్టర్ కె.భాస్కర్, ఎమ్మెల్యే శివరామరాజు అందజేశారు. పలువురు తమకు పరిహారం అందలేదని ఆందోళన చేయడంతో.. రేషన్‌కార్డుల ప్రాతిపదికన ఎస్సీలకు మాత్రమే పరిహారం ఇచ్చామని, మిగిలిన వారు ఎస్సీలని రుజువు చేసుకుంటే వారిని కూడా పరిగణనలోకి తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. 16లో

వాడిపోతున్న

వనవాసి

- కొండ కోనల్లో గిరిపుత్రుల అవస్థలు
- తరాలు మారుతున్నా.. మారని తలరాతలు
- ఏటా కోట్లు కుమ్మరిస్తున్నా.. అందని ఫలాలు
- కొన్ని గ్రామాలకు విద్య, వైద్యం ఇప్పటికీ దూరమే
- స్వచ్ఛమైన తాగునీరూ కరువే.. చెలమ నీరే దిక్కు
- ఏటా విజృంభిస్తున్న వ్యాధులు.. పిట్టల్లా రాలుతున్న గిరిజనులు
- అందని పౌష్టికాహారం.. దుర్భర జీవితం.. అందని చదువులు



సంప్రదాయ నృత్యం



నీటి కోసం గిరిజనుల కష్టాలు

(కుక్కునూరు/బుట్టాయిగూడెం):
వారు ప్రకృతి ప్రసాదం. అడవి తల్లి ముద్దుబిడ్డలు.. నాగరికతకు దూరంగా.. కొండ కోనల్లో జీవించే గిరి పుత్రులు. మన్యంలో జీవించే వీరు అభివృద్ధికి ఆమడ దూరాన ఉన్నారు. ఈ ఆదివాసీల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా కోట్లు కుమ్మరిస్తున్నా.. చాలా మందికి స్వచ్ఛమైన తాగునీరు, పౌష్టికాహారం అందక రక్తహీనతతో బాధపడుతున్నారు. వ్యాధులు విజృంభిస్తున్నాయి. నాటు వైద్యంతో జనం పిట్టల్లా రాలుతున్నారు. విద్య, వైద్యం అందని ద్రాక్షగా మారాయి. రహదారులు లేవు. జిల్లాలోని కుక్కునూరు, వేలేరుపాడు, బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి, పోలవరం మండలాల్లోని 81 వేల 542 మంది గిరిజనుల జీవన పరిస్థితిపై అంతర్జాతీయ ఆదివాసీల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.. ■ మధ్య పేజీల్లో..

ట్రెజరీ బిల్లులపై

ఆంక్షలు

- రెగ్యులర్ జీతాలకు మినహాయింపు
- ఆర్థిక నియంత్రణే కారణం



(ఏలూరు సిటీ):
ట్రెజరీ బిల్లులపై మళ్లీ ఆంక్షలు విధించారు. రెండు రోజుల నుంచి ఈ ఆంక్షలు అమలులో ఉన్నాయి. అయితే రెగ్యులర్‌గా అందించే జీతాలకు మాత్రం మినహాయింపు ఇచ్చారు. ఆ జీతాల బిల్లులకు ఎటువంటి ఆంక్షలు లేవు. ఆర్థిక నియంత్రణ వల్లే ఈ ఆంక్షలు విధించినట్లు తెలుస్తోంది. జిల్లాలో రెగ్యులర్ ఉద్యోగులు, రిటైర్డు ఉద్యోగులకు సంబంధించి రెగ్యులర్ జీతాలు మినహా మిగిలిన బిల్లులపై ఆంక్షలు అమలులో ఉన్నాయి. ముఖ్యంగా జీపీఎఫ్, గ్రాడ్యూటీ, సరండర్ లీవ్, ఏరియర్స్, మెడికల్ ■ వివరాలు 15వ పేజీలో..



పెళ్లి కళ.. వచ్చేసింది

నేటి నుంచి వరుస ముహూర్తాలు

- అద్దెకు దొరకని కల్యాణ మండపాలు
- పురోహితులకు డిమాండ్
- పూలకు గిరాకీ.. బంగారం కొనుగోళ్లు

■ మధ్య పేజీల్లో..

• కామెంట్



జాతీయ నాయకుల వీరగాథలు తెలుసుకోవాలి..

నేటి యువతలో చాలా మందికి గణతంత్ర దినోత్సవానికి - స్వాతంత్ర్య దినోత్సవానికి మధ్య తేడా తెలియడు.. నేటి విద్యార్థులకు పుస్తకాల బట్టీ, మార్కులు, గ్రేడ్‌లు అంటూ పరుగులతోనే సరిపోతోంది. స్వాతంత్ర్య సాధనలో భారత జాతి పోరాట పటిమ గురించి నేటి విద్యార్థులు సమయం కేటాయించక పోవడం దారుణం.. ఆయా విద్యా సంస్థలు జాతీయ నాయకులు వారి వీరగాథలను తెలియజేసేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి..

చావా రామకృష్ణ, ఏకేఆర్‌జీ విద్యాసంస్థల చైర్మన్, నల్లజర్ల

• వి'చిత్రం'

రోడ్లు ఛిద్రం..

ప్రభుత్వాలు ఎన్నిసంక్షేమ పథకాలు రూపొందించినా అవి లబ్ధిదారులకు చేరేలోపు ఏవో అవాంతరాలు కనిపిస్తుంటాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా బడిపిల్లలకు సైకిళ్ల పంపిణీ చేసింది. సుదూర ప్రాంతాల నుంచి స్కూల్‌కు వచ్చేందుకు ఈ సైకిళ్ల ఉపయోగపడతాయనేది ప్రభుత్వ లక్ష్యం. అయితే రోడ్లు సరిగా లేని సమయంలో సైకిళ్ల తొక్కుకుంటూ విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. తాడేపల్లిగూడెం మండలం కొండ్రుప్రోలు నుంచి విద్యార్థులు పాఠశాలకు వస్తుంటారు. ఇలా వస్తున్న విద్యార్థులకు గాంధీబొమ్మ సెంటర్ వద్ద రోడ్డు అధ్వానంగా మారడం ఇబ్బంది పడుతున్నారు. ఫోటోగ్రాఫర్- టి.గూడెం



గాంధీబొమ్మ సెంటర్ వద్ద రోడ్డు

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ interview

ప్రైవేటు ఆపరేటర్లకు దీటుగా బీఎస్‌ఎన్‌ఎల్ సేవలు..

కె.ఎస్.వరప్రసాద్, జనరల్ మేనేజర్, బీఎస్‌ఎన్‌ఎల్



టెలికమ్యూనికేషన్ రంగంలో దేశంలోనే అతి పెద్ద సంస్థ భారత్ సంచార్ నిగం లిమిటెడ్(బీఎస్‌ఎన్‌ఎల్)జిల్లా వ్యాప్తంగా 173 ఎక్స్ఛేంజీలు కలిగి ఉండి 77 వేల ల్యాండ్‌లైన్ కనెక్షన్లకు, 25 వేలు బ్రాడ్ బాండ్ వినియోగదారులకు, 5.5 లక్షల మంది సెల్ వినియోగదారులకు విశేష సేవలందిస్తున్న ఏకైక సంస్థ.. సంస్థ అవతరించిన తరువాత బ్రాడ్ బాండ్ సెల్ కనెక్షన్ల వేగాన్ని పెంచింది. బీఎస్‌ఎన్‌ఎల్ వినియోగదారులకు ఎలాంటి పథకాలు అందిస్తుందో జనరల్ మేనేజర్ కె.ఎస్.వరప్రసాద్ మాటల్లోనే తెలుసుకుందాం..

బీఎస్‌ఎన్‌ఎల్ ముఖ్య ఉద్దేశం?

ఎటువంటి లాభాపేక్ష లేకుండా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అత్యుత్తమ సేవలందించడమే ఈ ప్రభుత్వ సంస్థ లక్ష్యం. ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటుంది. వినియోగదారులకు అతి తక్కువ చార్జీలతో పలు పథకాలను అమలు చేస్తున్నాం. ప్రైవేటు ఆపరేటర్లకు దీటుగా వినూత్న పథకాలతో సంస్థ ముందుకెళ్తోంది.

ఎలాంటి పథకాలు అమలు చేస్తున్నారు?

విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన ప్రతిభ ప్లాన్‌లో ఎస్‌ఆర్‌సి-49 రూ.20 ప్రీటాక్‌టైం, ఉచిత డేటా 3జీబీ, 300 ఉచిత ఎస్‌ఎంఎస్‌లు 30 రోజుల్లో వాడుకోవచ్చు. ముఖ్యంగా తల్లిదండ్రులతో ఈ ప్లాన్‌లో అపరిమితంగా ఉచితంగా మాట్లాడుకోవచ్చు. ఎస్‌ఆర్‌సి-666తో సిక్సర్ ప్లాన్‌ను ప్రవేశపెట్టాం. అన్ని నెట్‌వర్క్‌లకు 60 రోజుల పాటు ఉచిత టాక్‌టైం ఉంటుంది. అపరిమిత ఉచిత డేటా 3జీబీ(రోజుకు) వాడుకోవచ్చు. బీఎస్‌ఎన్‌ఎల్ ఎస్‌టీవీ-395తో రోజుకు 2జీబీ(3జీ) అపరిమిత ఉచిత డేటాతోపాటు బీఎస్‌ఎన్‌ఎల్ నెట్‌వర్క్‌కు మూడు వేల నిమిషాలు, ఇతర నెట్‌వర్క్‌లకు 1800 నిమిషాలు, దేశమంతా 60 రోజుల పాటు మాట్లాడుకోవచ్చు. అన్ని ప్రీపెయిడ్ కనెక్షన్లకు 350 ఉచిత డేటా ఉంటుంది.

బ్రాడ్ బాండ్‌లో అమలు చేస్తున్న పథకాలేమిటి?

అపరిమిత బ్రాడ్ బాండ్, బీబీ-249 ప్లాన్‌లో నెలవారీ చార్జి రూ.249 ఉంటుంది. కాల పరిమితి ఏడాది వరకు ఉంటుంది. ఇన్‌స్టలేషన్ చార్జీలు ఉండవు. దీనిలో 5జీబీ వరకు 2 ఎంబీపీఎస్ స్పీడు, తదుపరి ఒక ఎంబీపీఎస్ స్పీడుతో 12 నెలల పాటు ఇస్తాం. తదుపరి రూ.499 ప్లాన్‌కు మరుస్తాం. ప్రతి రోజూ రాత్రి 9 నుంచి ఉదయం 7 గంటల వరకు, ప్రతీ ఆదివారం రోజంతా దేశ వ్యాప్తంగా అన్ని నెట్‌వర్క్‌ల ల్యాండ్‌లైన్, సెల్‌ఫోన్లకు ఉచితంగా మాట్లాడుకోవచ్చు.

ల్యాండ్‌లైన్ పథకాలేమిటి?

ల్యాండ్‌లైన్‌ను నెలకు రూ.49 అద్దెతో అందిస్తున్నాం. ఈ ప్లాన్‌ను ఏడాది వరకు పొడిగించాం. ఫ్రెండ్స్ అండ్ ఫ్యామిలీ పథకంలో ఒక నెంబర్‌కు నెలకు రూ.21, రెండు నెంబర్లకు రూ.39, మూడు నెంబర్లకు రూ.49 అదనంగా చెల్లించి 24 గంటలు ఉచితంగా మాట్లాడుకోవచ్చు. ల్యాండ్‌లైన్ వినియోగదారులకు ఫ్రీకాల్స్ గణనీయంగా పెంచాం. నెలకు రూ.355 అద్దెతో 425 ఉచిత కాల్స్ అన్ని నెట్‌వర్క్‌లకు ఇస్తున్నాం. నెలకు రూ.495తో 500 ఫ్రీకాల్స్, కొత్త ల్యాండ్‌లైన్‌కు 299 రూపాయలతో 250 ఫ్రీకాల్స్‌ను అన్ని నెట్‌వర్క్‌లకు అందిస్తున్నాం. రీ కనెక్షన్ మేళాలో పాతబకాయిలను వాయిదాలు చెల్లించి రీ కనెక్షన్ పొందవచ్చు. త్వరలో ఏలూరు, భీమవరంలో 4జీ సేవలను ప్రారంభిస్తున్నాం.

- ఏలూరు టూటౌన్



YUVA యువ


అంతర్జాలంలో.. అంతర్లీనం

నెట్ వినియోగంతో విద్యార్థులు బిజీబిజీ - ఇంజనీరింగ్ తృతీయ సంవత్సరంలోనే ట్యాబ్‌లు అవసరం
దుర్వినియోగం చేస్తున్న 80 శాతం విద్యార్థులు - అవసరం మేరకే వినియోగించాలంటున్న యువత

విద్యార్థులకు నెట్ పరిజ్ఞానం అవసరమే.. ఏ సమాచారమైనా ఇట్టే తెలుసుకోవచ్చు.. ఇదంతా వినియోగించే విధానంపై ఆధారపడి ఉంటుంది.. నెట్ సౌకర్యం తక్కువ ధరకే అందుబాటులోకి రావడంతో వినియోగం మరింత పెరిగింది.. అవసరం లేని విషయాలపై ధ్యాస మళ్లుతోంది.. ఇదే విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తోంది.. ఏదో చూడాలనే ఆసక్తి, అన్వేషణ వీరికి లక్ష్యాన్ని దూరం చేస్తోంది.. సమయాన్ని వృథా చేయిస్తోంది.. గతంలో ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు ఉండేవి కాదు.. పుస్తకాలను చదివే వారు..తనకు కావాల్సిన సమాచారం కోసం బుక్ అంతా చూసేవారు.. ఇప్పుడు సీన్ మారింది.. ఇంజనీరింగ్ అంటే ముందు ల్యాప్‌టాప్ ఉండాల్సిందే అన్నట్టు మారిపో యింది.. ఆధునిక పోకడలు మంచికే అయినా వాటిని వినియోగించే విధానంలోని లోపాలు విద్యార్థులను కుంగదీస్తున్నాయి.. ఇంజనీరింగ్ తృతీయ సంవత్సరంలోనే ట్యాబ్ వినియోగం అవసరం.. డిగ్రీ, ఇంజనీరింగ్ మొదటి, ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థులకు అవసరం లేకపోయినా వాటితోనే కాలం గడుపుతున్నారు. తల్లిదండ్రులు వేలరూపాయలు పెట్టి విద్యార్థులకు ట్యాబ్‌లు కొనిస్తే సద్వినియోగం చేసుకునేవారు 20 శాతం కంటే ఎక్కువ కనిపించడం లేదు.. 40 శాతం మంది విద్యార్థులు వీటి వల్లే తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.. మరో 40 శాతం మంది కొంత సమాచారాన్ని సేకరించగల్గుతున్నారు. ఈ విషయంపై భీమవరం బీవీరాజు విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులు తమ అభిప్రాయాన్ని ఇలా తెలిపారు..

- భీమవరం ఎడ్యుకేషన్

సాంకేతిక విజ్ఞానం పెరిగింది : నీలిమ



3జీ, 4జీ అందుబాటులోకి రావడం వల్ల కొత్త పరిజ్ఞానం రావడంతో ఇంజనీరింగ్ విద్యార్థులకు సెల్‌ఫోన్‌లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. అయితే గంటల కొద్దీ ఫేస్‌బుక్, వాట్సప్, అనవసరపు విషయాల వల్ల విద్యార్థుల చదువు పాడయ్యే అవకాశం ఉంటుంది. జాగ్రత్తగా ఉండాలి.

నాలెడ్జ్ సంపాదించవచ్చు : లక్ష్మీసృజన



ఇంజనీరింగ్ విద్యార్థులకు ట్యాబ్ చాలా అవసరం. ప్రపంచ దేశాల్లోని ఏ విషయమైనా నెట్‌లో దొరుకుతుంది. పోటీ పరీక్షల్లో జనరల్ నాలెడ్జ్ ఉంటేనే ఉద్యోగం సాధించగలం. నెట్ సౌకర్యం ఉంటే ఎక్కడికీ వెళ్లకుండానే ఇంటి వద్ద అయినా సమాచారాన్ని పొందవచ్చు.

అతిగా వాడితే కష్టం : హర్షశ్రీతేజ్



నెట్ వల్ల చాలా ప్రయోజనాలున్నాయి. 4జీ సేవలు కూడా అందుబాటులోకి రావడంతో ఇంజనీరింగ్ విద్యార్థులకు ఖర్చు తగ్గింది. ఎక్కువ సేపు సెల్ ఉపయోగించడం వల్ల కంటి సమస్యలు, రేడియేషన్ వల్ల బ్రెయిన్ క్యాన్సర్, జుట్టు ఊడటం వంటి సమస్యలు తలెత్తుతాయి.

జాబ్ సెర్చ్ చేయవచ్చు: పవన్ ప్రభువర్మ



స్మార్ట్‌ఫోన్ ద్వారా నెట్ సౌకర్యం మరింత అందుబాటులోకి వచ్చింది. సబ్జెక్టుకు సంబంధించిన వివరాలను తెలుసుకోవచ్చు. ఉద్యోగాలను సర్చ్ చేయవచ్చు.. సెల్ ఫోన్ లేకపోతే ఈ పనులు చేయడం కష్టం. ప్రస్తుత తరుణంలో అన్ని అవసరాలకు నెట్ ఉపయోగపడుతోంది..

ఫోన్ అవసరమే : సాయివల్లిక



విద్యార్థులకు ఫోన్‌లు అవసరమే. పుస్తకాల్లో కొంత సమాచారం మాత్రమే ఉంది. ఉద్యోగానికి సంబంధించిన సమాచారం నెట్‌లో దొరుకుతుంది. ఆ నెట్ సౌకర్యం అందరికీ అందుబాటులో ఉండదు. స్మార్ట్‌ఫోన్ రావడంతో మారుమూల గ్రామంలో సైతం నెట్ సౌకర్యం ఉంటోంది..

సమస్యను తెలుసుకుంటున్నాం :పి.రమ్య



సబ్జెక్టులోని సందేహాలను కళాశాల వరకే తెలుసుకునే అవకాశం ఉంది. ఇంటికి వచ్చాక కొన్ని ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవాలంటే నెట్ ఉండాల్సిందే. యూట్యూబ్, ఆన్‌లైన్ ద్వారా కష్టమైన అంశాలను విపులంగా వినడానికి అవకాశం ఉంటోంది..

నెట్‌లో మెటీరియల్ ఉంటుంది : వర్షిణి



ఇంజనీరింగ్ మెటీరియల్ నెట్ ద్వారా అందుబాటులో ఉంటుంది. స్మార్ట్ ఫోన్ యాప్‌లను ఉపయోగించుకుని తక్కువ సమయంలో ఎక్కువ పని చేసుకునే అవకాశం ఉంటుంది. మొబైల్ వాడకంలో చాలా లాభం ఉంది. అవసరం లేని సైట్‌లు ఉపయోగించడం వల్ల అలాగే పాడయ్యే అవకాశం కూడా ఉంది.

ఇంటర్వ్యూల సమాచారం ఉంది : వంశీ



సెల్‌ఫోన్‌ల వల్ల స్నేహితులతో సబ్జెక్ట్ గురించి చర్చించవచ్చు. నెట్‌లో ఏ సమాచారం కావాలన్నా ఉంటుంది. పోటీ పరీక్షల్లో, ఇతర ఇంటర్వ్యూల్లో ఉపయోగపడే అంశాలున్నాయి. విద్యతో పాటు బయట పరిజ్ఞానం విద్యార్థులకు ఉంటేనే దేనిలోనైనా ముందుస్థాయిలో నిలుస్తారు. అది తెలుసుకోవాలంటే ప్రస్తుతం ఫోన్ ఉండాలి.

అందుబాటులో ఆన్‌లైన్ తరగతులు

లక్ష్మీనారాయణ, ఇంజనీరింగ్ విద్యార్థి



ఇప్పుడు విద్యకు సంబంధించిన ఆన్‌లైన్ తరగతులు నెట్‌లోనే అందుబాటులో ఉంటాయి. అవి చూడాలంటే నెట్ సెంటర్లకు వెళ్లాలి. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అది కష్టం. ఈ స్మార్ట్‌ఫోన్‌లు అందుబాటులోకి రావడం వల్ల నెట్ అందరికీ అందుబాటులోకి వచ్చింది. ఆన్‌లైన్ తరగతులు వింటానికి అవకాశం ఉంది. ప్రపంచ దేశాల్లో ఆన్‌లైన్ తరగతులు ఎక్కడ జరిగినా కావాల్సిన తరగతులను చూడటానికి స్మార్ట్‌ఫోన్‌లు ఉపయోగపడుతున్నాయి.

ఎమ్మెల్యే బడేటి బుజ్జి కుమార్తె వివాహం వాయిదా

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

ఏలూరులో ఈనెల 12న జరగాల్సిన తన కుమార్తె వివాహాన్ని వాయిదా వేసినట్టు ఎమ్మెల్యే బడేటి బుజ్జి తెలిపారు. పెళ్లి కుమారుడి పెద్ద తాత ఆకస్మిక మృతితో ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రముఖులకు, కేంద్ర మంత్రులతోపాటు వేలాది మందికి ఆహ్వానాలు పంపామని, వారంతా వివాహ వేడుకలు వాయిదా పడిన విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు. వివాహం ఎప్పుడు జరిగేది స్వయంగా తెలియచేస్తామని ఎమ్మెల్యే బుజ్జి చెప్పారు.

తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు కొత్త భవనాలు

ఏలూరు అర్బన్: తహసీల్దార్ కార్యాలయాలు, ఆర్డీవో కార్యాలయాలకు నూతన భవన నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు చేస్తూ భూపరిపాలన ముఖ్య కమిషనర్ మన్మోహన్‌సింగ్ ఉత్తర్వులు జారీచేశారని ఏపీ ఎన్జీవోల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఏలూరు డిప్యూటీ తహసిల్దార్ కె.రమేష్‌కుమార్ వెల్లడించారు. జిల్లాలో తాడేపల్లిగూడెం, గోపాలపురం, నరసాపురం, నిడమర్రు, పెదపాడు, పెనుమంట్ర తహసీల్దార్ కార్యాలయాలకు, జంగారెడ్డిగూడెం, కుక్కునూరు ఆర్డీవో కార్యాలయాలకు నూతన భవనాల నిర్మాణానికి అనుమతులు మంజూరు అయ్యాయని వివరించారు. కొత్త భవనాలను ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే నిర్మాణం చేపట్టేందుకు వీలుగా నిధులు మంజూరు చేస్తారని తెలిపారు.

టీచర్ల టెలికాన్ఫరెన్స్ వాయిదా

ఏలూరు అర్బన్: ప్రాథమిక, ఉన్నతపాఠశాలల టీచర్లకు ఈ నెల 9 నుంచి 11 వరకు ఎస్‌సిఈఆర్‌టి ఆధ్వర్యంలో నేషనల్ ఎచీవ్‌మెంట్ సర్వేపై నిర్వహించతలపెట్టిన టెలికాన్ఫరెన్స్ వాయిదా పడింది. ఎస్‌సిఈఆర్‌టి డైరెక్టర్ ఎంవి రాజ్యలక్ష్మి మంగళవారం ఉత్తర్వులు జారీచేశారని పీఆర్‌టీయూ రాష్ట్ర సహఅధ్యక్షుడు పి.ఆంజనేయులు తెలిపారు.

టీచర్లకు ప్రమోషన్లు ఇస్తాం

వారికి దసరా కానుక : జడ్పీ చైర్మన్ బాపిరాజు



విలేకరులతో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ బాపిరాజు

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

జిల్లాలో అర్హులైన ఉపాధ్యాయులందరికీ దసరా నాటికి ప్రమోషన్లు ఇవ్వడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా పరిషత్ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు ప్రకటించారు. వేలాది మంది టీచర్లు ఎదురుచూపులు చూస్తున్నారని, వారి కల సాకారం కాబోతుందని చెప్పారు. జిల్లా పరిషత్ అతిథి గృహంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే టీచర్లకు బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించడంలో జిల్లా యంత్రాంగం ప్రత్యేక ప్రతిభ చూపిందని ప్రశంసించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఇక్కడ ఒక్కచోటే టీచర్ల బదిలీ పూర్తయ్యిందని చెప్పారు. జిల్లా పరిషత్ హైస్కూలులో పనిచేసే ఉపాధ్యాయులు చాలా మంది ప్రమోషన్లకు నోచుకోలేదని, అర్హత ఉన్నా ముందడుగు వేసే పరిస్థితి ఇంతకు ముందులేదని, వీటన్నింటిని పరిశీలనలోకి తీసుకుంటున్నట్టు చెప్పారు. కౌన్సెలింగ్ ఒత్తిళ్లు, ధన ప్రాబల్యం లేకుండా జరిగాయని ప్రశంసించారు. ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీసు సాధించిపెట్టిన కేంద్ర మాజీ మంత్రి, ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపేందుకు ఏలూరులో భారీ బహిరంగ సభ త్వరలోనే నిర్వహిస్తామని ప్రకటించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు అందించేందుకు ఒక ప్రణాళిక రూపొందించామన్నారు. మరోవైపు అంగన్‌వాడీ సెంటర్లను అభివృద్ధి చేసేందుకు తానా ఆధ్వర్యంలో ఎన్‌ఆర్‌ఐలు సహకారం అందిస్తున్నారని బాపిరాజు చెప్పారు. 'జిల్లాలో కేన్సర్ రోగుల సంఖ్య పెరుగుతుంది. తొలి దశలో గుర్తించే పరిస్థితిలేదు. ముదిరిన తరువాత ప్రాణాలకే ముప్పు వస్తుంది. అందుకనే రాజమహేంద్రవరం ఎంపీ మాగంటి మురళీమోహన్ పేరిట కేన్సర్ డిటెన్షన్ మొబైల్ వాహనాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొబైల్ వాహనాలను ఏర్పాటు చేసేందుకు వీలుగా రూ.30 లక్షలు తానా ఇప్పటికే సాయం చేసిందని బాపిరాజు చెప్పారు. నాలుగు వేల కిలోమీటర్లు సిమెంటు రోడ్లు వేయాలని లక్ష్యంగా తీసుకోగా ఇప్పటికే రెండు వేల కిలోమీటర్లు పూర్తి చేశామని చెప్పారు. జిల్లాలో 130 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని, ఇప్పటికే 70 శాతం పనులు ఒక కొలిక్కి వచ్చాయని జడ్పీ చైర్మన్ వివరించారు.

తానా సభ్యులకు నేడు సన్మానం

జిల్లాలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు సహకారం అందిస్తున్న తానా సభ్యులను బుధవారం సన్మానిస్తున్నట్టు బాపిరాజు చెప్పారు. తానా ప్రెసిడెంట్ వేమన సతీష్, ఎన్‌ఆర్‌ఐ కోమర్తి జయరాంను బుధవారం జడ్పీ సమావేశంలో సన్మానిస్తామని విజ్ఞప్తి చేశారు. తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుభాష్‌చంద్రబోస్, జిల్లా అధ్యక్షుడు టి.వి.రామకృష్ణ, జడ్పీటీసీ సభ్యులు చలపతిరావు, వెంకట్రావు పాల్గొన్నారు.

జగన్ పిచ్చి ప్రేలాపన

ప్రతిపక్ష నేత జగన్‌వి పిచ్చి ప్రేలాపనలు. ఏం మాట్లాడుతున్నారో ఆయనకే అర్థంకావడంలేదు. జైలుకు వెళ్ళి వచ్చిన దగ్గర నుంచి మానసిక వికలాంగుడిగా మారారని జడ్పీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు విమర్శించారు. జగన్ తీరును అందరూ అసహ్యించుకుంటున్నారు. ఆయనను జనాలు దూరంగా ఉంచడమే మంచిదని బాపిరాజు విరుచుకుపడ్డారు. నోరు ఉందికదా అని ఎడాపెడా మాట్లాడితే అందరూ చూస్తూ ఊరుకోరు. ఆయన మాటలు, చేష్టలు చూస్తుంటే సామాన్యులకు కూడా అర్థమవుతుందని, కేవలం పదవీకాంక్ష తప్ప మరేదీ పట్టదని తేల్చేస్తున్నారన్నారు. దౌర్జన్యాలు చేసే పార్టీ మీది. కాని ప్రజాప్రతినిధులుగా ప్రజలకు ఇష్టమైన వారిగా తెలుగుదేశం నేతలు ఎవరూ తొందరపడడంలేదు. మీకంటే నోరు పారేసుకునేందుకు పోటీ పడడానికి చాలామంది సిద్ధంగా ఉన్నా మాది క్రమశిక్షణ గల పార్టీ కాబట్టి ఆ దశ ఇంకా రాలేదన్నారు. నంద్యాలలో తెలుగుదేశం గెలుపు ఖాయమన్నారు. ఇంతకుముందు తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎడాపెడా కేసులు పెట్టారు, అవమానించారు. అన్నింటినీ తట్టుకుని నిలబడ్డాం. రోజాలాంటి నేతలు వాడుతున్న పదాలు, చేష్టలు మహిళా లోకానికే సిగ్గుగా మారిందన్నారు. ఇలాగే ఉంటే జిల్లాలో కాలు పెట్టేందుకు కూడా ఎవరూ అనుమతించరని బాపిరాజు అన్నారు. రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని మాత్రమే ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని, ఇంకోవైపు రాజకీయాలతో వైసీపీ కాలక్షేపం చేస్తుందని ఎద్దేవా చేశారు.

ప్రజలను రెచ్చగొడుతున్నారు

ఏలూరు రూరల్: నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రజలను రెచ్చగొట్టేందుకు, ఫ్యాక్షనిజానికి వైఎస్.జగన్ వేదికగా చేసుకోవడం దారుణమని టీడీపీ జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ తోట సీతారామలక్ష్మి, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ పాలి ప్రసాద్ విమర్శించారు. చంద్రబాబుకు హోదాకు గౌరవం ఇవ్వకుండా కాల్చి చంపినా పాపంలేదని జగన్ వ్యాఖ్యలు దారుణమన్నారు. జగన్‌లాంటి నాయకులు అధికారంలోకి వస్తే రాష్ట్ర భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ఫ్యాక్షన్ స్వభావం కలిగిన వ్యక్తి ప్రతిపక్ష నాయకుడిగా ఉండడం దురదృష్టకరమన్నారు. ప్రజల ఆలోచనకు అనుగుణంగా నాయకుడిగా ఎదిగి అధికారంలోకి రావాలే తప్ప ప్రజలను రెచ్చగొట్టి, హత్యలకు పురిగొల్పి అధికారంలోకి రావాలనుకోవడం సిగ్గుచేటన్నారు. ఇది రాష్ట్రానికి, తెలుగుజాతికి అవమానకరమన్నారు. జగన్ హుందాగా ప్రవర్తించి ప్రజాస్వామ్య విలువలను కాపాడాలన్నారు.

కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సలహా కమిటీ సభ్యుడిగా చంద్రశేఖర్‌రావు



ఏలూరు రూరల్: కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సలహా కమిటీ సభ్యుడిగా గుత్తా చంద్రశేఖర్ రావును నియమితులయ్యారు. కేంద్ర సెన్సార్ బోర్డు రీజనల్ ఆఫీసర్ పీవీఆర్.రాజశేఖరం ఉత్తర్వులు జారీ చేసినట్టు చంద్రశేఖరరావు తెలిపారు. ఎంపీ మాగంటి బాబు క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సలహా కమిటీ సభ్యుడిగా తనను నియమించడంపై ఎంపీ మాగంటి బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్ర, తెలంగాణ రీజియన్‌లో ఫిలిం సెన్సార్ బోర్డు విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. గతంలో తాను ఎన్‌టిఆర్ నటించిన కొండవీటి సింహం, జస్టిస్‌చౌదరి, చిరంజీవి నటించిన గ్యాంగ్‌లీడర్, బిగ్‌బాస్, బొమ్మరిల్లు, తాళి, ప్రాణం, హిందీ చిత్రం హిమ్మత్‌వాలాకు కో-డైరెక్టర్‌గా పనిచేశానన్నారు. తెలుగుదేశం పార్టీలో ఎంపీ మాగంటి బాబు వెనుకే ఉండి పార్టీ బలోపేతానికి పని చేస్తున్నానన్నారు.

◆ 19న టెలిఫోన్ అదాలత్

ఏలూరు రూరల్: బీఎస్‌ఎన్‌ఎల్ జీఎం అధ్యక్షతన ఈనెల 19న జీఎం కార్యాలయంలో టెలిఫోన్ అదాలత్ నిర్వహించనున్నట్టు కేఎస్. వరప్రసాద్ తెలిపారు. టెలికం సేవలపై గత నెల 31లోపు నమోదై పరిష్కరించబడని ఫిర్యాదులు మాత్రమే పరిశీలిస్తామన్నారు. ఫిర్యాదులను టెలిఫోన్ అదాలత్ ఆగస్టు 2017 పేరున ఈనెల 12లోపు జిల్లా మేనేజర్‌కు అందేటట్టు పంపించాలన్నారు. ఎస్‌టీడీ పీటీ నిర్వాహకుల ఫిర్యాదులు అంగీకరించబడవని తెలిపారు

ఎంసెట్ కౌన్సెలింగ్‌కు 96 మంది హాజరు

ఏలూరు అర్బన్: బి-ఫార్మసి, ఫార్మా-డి, బయోటెక్నాలజీ కోర్సుల్లో ప్రవేశానికి ఎంసెట్-2017 కౌన్సెలింగ్ మంగళవారం సెయింట్ థెరిస్సా మహిళా కళాశాల ఆడిటోరియంలో ప్రారంభమైంది. మొత్తం 96 మంది విద్యార్థులు హాజరై సర్టిఫికెట్లను పరిశీలింప చేయించుకున్నారని హెల్ప్‌లైన్ సెంటర్ కోఆర్డినేటర్ సిస్టర్ శౌరీలు, అసిస్టెంట్ కోఆర్డినేటర్ టోమి తెలిపారు. సర్టిఫికెట్ల పరిశీలన బుధవారం ముగుస్తుందన్నారు.

సంతాన లక్ష్మిగా దర్శనమిచ్చిన సౌభాగ్యలక్ష్మి అలంకారం

ఏలూరు రూరల్: సత్రంపాడు సౌభాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో శిఖర కుంభాభిషేక, శ్రావణ మహోత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారిని సంతాన లక్ష్మిగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. సంతాన లక్ష్మిని సేవించి ఆరాధించిన వారికి సంతానం ప్రాప్తిస్తుందని అర్చకులు రాఘవేంద్ర శర్మ తెలిపారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.



డాక్టర్ సలహా



జ్వరాలతో ప్రమాదం

డాక్టర్ బి.విజయప్రసాద్, న్యూరోసర్జన్

"ప్రస్తుతం వర్షాకాలం వలన జ్వరాలతో ప్రమాదం ఉంది. వర్షంలో ఎక్కువగా తడవడం వలన జ్వరం, జలుబు, తలనొప్పి, ఒళ్ళు నొప్పులు రావచ్చు. దోమకాటు, వైరస్ వలన మలేరియా, టైఫాయిడ్, ఇతర రకాల జ్వరాలు వచ్చే అవకాశాలున్నాయి. ముఖ్యంగా సైనసైటిస్ వచ్చే ప్రమాదం ఉంది. తలనొప్పి, కళ్లు తిరగడం, తుమ్ములు రావడం, నీరసంగా ఉండడం ఉంటే వెంటనే వేడి నీటి ఆవిరి పట్టాలి. గోరు వెచ్చని నీరు తాగాలి. జ్వరం వచ్చినప్పుడు తలనొప్పి, వాంతులు, మెడ నొప్పి ఉంటే అది మెదడువాపుకు దారితీసే ప్రమాదం ఉంది. ఇలాంటి లక్షణాలు ఉన్నప్పుడు వెంటనే ఆసుపత్రికి వెళ్ళాలి."

● ఏలూరు క్రైం

హుండీ ఆదాయం రూ.7 లక్షలు

ఏలూరు రూరల్: ఆర్ఆర్‌పేట వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం హుండీ లెక్కించారు. 60 రోజులకు 7,43,917 రూపాయలు వచ్చినట్లు ఆలయ ఈవో సురేష్‌కుమార్ తెలిపారు. పెదపాడు గ్రూపు దేవాలయాల ఈవో కేవీఆర్.నాగేశ్వరావు సమక్షంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. 17 గ్రాముల 561 మిల్లిగ్రాముల బంగారం వచ్చిందన్నారు. రద్దు చేసిన 500 నోట్లు 17 వేలు వచ్చాయని తెలిపారు. ట్రస్టీలు కాశీ విశ్వేశ్వరరావు, జి.రేణుక, పి.కిషన్, జంపా సూర్యనారాయణ, యూవీవీ.సత్యనారాయణ, ఆలయ అర్చకులు కిళాంబి మారుతి శ్రీనివాస రామానుజాచార్యులు, భక్త బృందం లెక్కింపులో పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనాలు

కళాశాల విద్య ఆర్‌జేడి ప్రమీల



కళాశాల రికార్డులు పరిశీలిస్తున్న ఆర్‌జేడి డాక్టర్ ప్రమీల

ఏలూరు అర్బన్: ఏలూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంతంగా నూతన భవనాలు ఏర్పాటు చేసేందుకు వీలుగా ప్రతిపాదనలను కళాశాల విద్య కమిషనర్‌కు పంపినట్లు కళాశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (రాజమండ్రి) డాక్టర్ కె.ప్రమీల వెల్లడించారు. మంగళవారం కోటదిబ్బ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. తరగతుల నిర్వహణను పరిశీలించి విద్యార్థులతో సంభాషించారు. అనంతరం అధ్యాపకులతో సమావేశమయ్యారు. ఆర్‌జేడి మాట్లాడుతూ క్రమం తప్పకుండా తరగతులకు హాజరుకావాలని విద్యార్థులకు సూచించారు. నిర్ణీత హాజరు ఉన్నవారినే పరీక్షలకు అనుమతిస్తామని, సకాలంలో సిలబస్‌ను పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంతభవనాలు నిర్మించేందుకు కనీసం ఐదు ఎకరాల స్థలం అవసరమని, ఆ మేరకు గతంలో ప్రతిపాదించిన భూముల గురించి ఆరాతీసి ప్రతిపాదనలను కమిషనర్‌కు పంపిస్తామన్నారు. ఈ సందర్భంగా కళాశాల రికార్డులను ఆర్‌జేడి పరిశీలించారు. ఆమె వెంట కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఉన్నారు.

తల్లి పాల వారోత్సవం



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య విద్యార్థులు

ఏలూరు రూరల్: వెంకటాపురం పట్టణ ఆరోగ్య కేంద్రంలో తల్లి పాల వారోత్సవ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత, బిడ్డకు తల్లిపాలు పట్టే విధానంపై అవగాహన కలిగించారు. అనంతరం గ్రామంలో సీఏవో డాక్టర్ కె.హనుమంతరావు ఆధ్వర్యంలో ఆశ్రం వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు ఎన్.పార్థసారథి, బి.అజయ్‌కుమార్ రెడ్డి, ఎం.ప్రదీప్‌కుమార్, జి.శ్రావణ్‌కుమార్, పి.బాలరాజు, వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని కార్పొరేటర్ ఈడ్పుగంటి స్వరూపరాణి అన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లిపాలు చిన్నారులకు రోగ నిరోధక శక్తి పెంపొందేందుకు ఉపకరిస్తాయన్నారు. గర్భిణులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ సెంటర్‌లో పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

మద్యం దుకాణం ఏర్పాటుపై నిరసన



మద్యం దుకాణం తొలగించాలని ఆందోళన చేస్తున్న మహిళలు

ఏలూరు రూరల్: వెంకటాపురం పంచాయతీ పరిధిలోని హనుమాన్‌నగర్‌లో జనావాసాల మధ్య మద్యం దుకాణం తొలగించాలని డిమాండ్ చేస్తూ మహిళలు మంగళవారం షాపు ఎదుట ఆందోళన నిర్వహించారు. సీపీఎం నాయకుడు వి.సాయిబాబు, పలువురు మహిళలు మాట్లాడుతూ హనుమాన్‌నగర్‌లో నివాసాల మధ్య మద్యం దుకాణం పెట్టవద్దని ఆందోళన చేస్తున్నా జనావాసాల మధ్య ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. గతంలో ఎమ్మెల్యే బడేటి బుజ్జి దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్వయంగా పరిశీలించి వేరే చోటకు తరలించాలని ఆదేశించారన్నారు. కొంతకాలం ఆగినా తిరిగి జనావాసాల మధ్యే పెట్టారని ఆరోపించారు. బడి, గుడి సమీపంలోని షాపులు పెట్టకూడదనే నిబంధనలు కూడా గాలికి వదిలేశారన్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు అక్కడికి చేరుకుని మహిళలను శాంతింపజేశారు. మద్యం దుకాణం పక్కనే భారీగా డంప్ చేసిన మద్యం నిల్వలను తీసివేయాలని దుకాణ యాజమాన్యాన్ని ఆదేశించారు. సీహెచ్.పైడియ్య, ఆర్.నరసింహమూర్తి, కె.చిన్నారావు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం



ఉచిత నేత్ర వైద్య శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఆర్ఎస్ఆర్

ఏలూరు రూరల్: అభిమాన సంఘాలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్సీ రాము సూర్యారావు అన్నారు. మెగా ఫ్యామిలీ సేవా సమితి టౌన్, తాలూకా ఆధ్వర్యంలో మంగళవారం వైఎంహెచ్ఏ హాలులో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. అభిమాన సంఘాలు సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని, పేదలకు అవసరమయ్యే కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. వైద్యులు శ్రీరామ్ రోగులను పరీక్షించారు. చైత్ర మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సౌజన్యంతో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి చికిత్స అందిస్తామని సమితి చైర్మన్ శానం రామకృష్ణ తెలిపారు. కళ్ళజోళ్ళు అవసరమైన వారికి ఈనెల 22న చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా విజయలక్ష్మి థియేటర్‌లో జరిగే వేడుకల్లో ఉచితంగా అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ నగర అధ్యక్షుడు వీరబాబు, వరుణ్‌తేజ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆది, సాయి ధర్మతేజ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు నరేష్, చిరంజీవి అభిమాన సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

17లోపు అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించాలి

ఏలూరు టూటౌన్: గరగపర్రులో అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించిన ప్రదేశంలోనే ఈనెల 17లోపు ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గం తీర్మానించింది. సీపీఐ జిల్లా కార్యాలయంలో మంగళవారం కార్యవర్గ సమావేశం జరిగింది. బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సాంఘిక బహిష్కరణకు గురైన దళితుల కుటుంబానికి లక్షరూపాయలు నష్ట పరిహారం చెల్లించాలన్నారు. మంత్రులు, అధికారులు ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. కౌలు భూములను మరలా దళితులకు ఇవ్వాలన్నారు. ప్రమాదంలో మరణించిన యాకోబు కుటుంబానికి పది లక్షలు ఆర్థిక సహాయం చేయాలన్నారు. జేవీఎస్ఎన్.మూర్తి, ఎం.మున్నీరు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

◆ విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్

ఏలూరు రూరల్: ప్రతీ ఒక్కరికి తప్పనిసరిగా మీజిల్స్-రూబెల్లా వ్యాక్సిన్ అందించాలని డాక్టర్ గంగాభవాని అన్నారు. వెంకటాపురం పంచాయతీ శ్రీరామ్‌నగర్ పాఠశాల విద్యార్థులకు మంగళవారం వ్యాక్సిన్ వేశారు. టీకాలు వేయడంతోపాటు నమోదు పత్రాలను పంపిణీ చేశారు. సూపర్‌వైజర్ ఎ.నాగమల్లేశ్వరరావు, ఏఎన్ఎం బి.సంధ్యారాణి, ఆశా వర్కర్లు లోకేశ్వరి, ఆర్.కళ్యాణి, పాఠశాల హెచ్ఎం బి.ఆర్.వి.కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

◆ ఆరోగ్య కేంద్రం అభివృద్ధి

గుడివాకలంక ఆరోగ్య కేంద్రాన్ని కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దనున్నట్టు ఆరోగ్య కేంద్రం చైర్మన్ ఘంటశాల ఏడుకొండలు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో పది పడకలతో నాణ్యమైన వైద్య సేవలందిస్తున్నామన్నారు. చిన్నారులకు సంబంధించి శస్త్రచికిత్సలు సైతం ఆసుపత్రిలో నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ప్రస్తుతం ఒక వైద్యురాలు, ఇద్దరు స్టాఫ్ నర్సులు, సిబ్బందితో సేవలు అందించడం జరుగుతుందన్నారు. మరో వైద్యురాలిని నియమించాలని అధికారుల దృష్టికి తీసుకువెళ్ళామన్నారు.

◆ కరాటేలో ప్రతిభ

కరాటే ఇన్‌స్ట్రక్టర్ ఎండి.ఖాజా శిష్యులు ఈనెల 5, 6 తేదీల్లో కర్ణాటకలో జరిగిన ఇండో శ్రీలంక ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో 27 మంది పతకాలు సాధించారు తెలిపారు. వారంతా మంగళవారం ఎమ్మెల్సీ ఆళ్ల నానిని మర్యాదపూర్వకంగా కలిశారు. బ్లాక్ బెల్ట్ కుమితి విభాగంలో డి.అరుణకుమార్, డి.అజయ్‌కుమార్, ఎం.గణేష్‌కుమార్‌ను ఎమ్మెల్సీ సత్కరించారు.

◆ ఇన్‌చార్జి ఎంఈవోగా బుధవ్యాస్

ఇన్‌చార్జి ఎంఈవో సీహెచ్.బుధవ్యాస్‌ను నియమిస్తూ విద్యాశాఖ ఆర్‌జెడి దేవానందరెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. పెదవేగి ఎంఈవోగా పనిచేస్తున్న ఆయనను ఏలూరు మండల ఇన్‌చార్జి నియమించారు.

◆ నంద్యాలలో అంబికా ప్రచారం

నంద్యాల ఉప ఎన్నికల్లో ఆర్యవైశ్యులను రాజకీయంగా చైతన్యపరిచేందుకు ఈనెల 18, 19, 20 తేదీల్లో ప్రచారం నిర్వహించనున్నట్టు ఎఫ్‌డీసీ చైర్మన్ అంబికా కృష్ణ చెప్పారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆర్యవైశ్య ప్రముఖులు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి విజ్ఞప్తి చేశారన్నారు. ఆయన సానుకూలంగా స్పందించారని, కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయన్నారు. ఎన్నికల అనంతరం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు ప్రక్రియ వేగవంతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

◆ బ్యాంక్ రుణాలు అందించాలి

పేద ప్రజల సంక్షేమానికి, వారి అభివృద్ధికి బ్యాంకులు రుణాలు అందించి ఆదుకోవాలని ఎమ్మెల్సీ రాము సూర్యారావు పేర్కొన్నారు. రామచంద్రరావుపేట ఐడీబీఐ ఖాతాదారుల సమావేశం మంగళవారం నిర్వహించారు. బ్యాంకు మేనేజర్ వెంకట సురేష్‌కుమార్ మాట్లాడుతూ అన్నిరకాల రుణ సౌకర్యాలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఖాతాదారుల పలు సమస్యలను, సందేహాలను నివృత్తి చేశారు.

◆ భాష్యం విద్యార్థులకు బహుమతులు

ఏలూరు అర్బన్: నగరంలోని పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన చిత్రలేఖనం, పాటలు, నృత్యం, విచిత్రవేషధారణ పోటీల్లో బెనర్జీపేట భాష్యం హైస్కూలు విద్యార్థులు ఎం.రూపశ్రీ ప్రథమ బహుమతి సాధించిందని ప్రిన్సిపాల్ జి.కోటేశ్వరరావు తెలిపారు. డాన్స్ పోటీలు సనాతబసుమ్ ప్రథమ బహుమతిని గెలుచుకున్నారని వివరించారు.

◆ కరాటేలో చైతన్యం

అమృత్‌సర్‌లో జరిగిన అంతర్జాతీయ షోటోఖాన్ కరాటే టోర్నమెంట్ అండర్-17 కుమితె విభాగంలో ఏలూరు చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు స్వర్ణ, కాంస్య పతకాలు గెలుచుకున్నారని కళాశాల ఏజీఎం వివి రాంబాబు తెలిపారు. ఏడు దేశాల క్రీడాకారులు పాల్గొన్న టోర్నమెంట్‌లో ఎస్‌కె షాహుల్ అఫ్రిది స్వర్ణపతకం, బి.నవీన్‌రాజు కాంస్య పతకాన్ని సాధించారని వివరించారు. విజేతలను కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్ అహిరాజ్, కరాటే కోచ్ ఇబ్రహీమ్‌బేగ్, తదితరులు అభినందించారు.





● మార్కెట్ ధరలు

ఏలూరు రైతు బజారులో మంగళవారం నాటి కూరగాయల ధరలు

కిలోల్లో..	రూ.
టమాటా	40-00
వంగ	20-00
బెండ	16-00
మిర్చి	36-00
కాకర	24-00
బీర	12-00
క్యాబేజి	18-00
క్యారెట్	32-00
దొండ	16-00
బంగాళదుంపలు	14-00
ఉల్లిపాయలు	26-00
దోస	14-00
ఆనప	12-00
పొట్లకాయ	12-00
అరటి	4-00
చిక్కుడు	28-00
గోరుచిక్కుడు	20-00
చామదుంపలు	30-00
మునగ	4-00
ఆకుకూరలు (కట్ట)	3-00
కంద	24-00
బీట్‌రూట్	32-00
కీరదోస	32-00
ఫ్రెంచ్‌బీన్స్	60-00
రైస్	30-00
కందిపప్పు	63-00
మినపప్పు	72-00
పెసరపప్పు	71-00
చింతపండు	100-00
ఆయిల్	59-00

- ఏలూరు టూటౌన్

హలో 'ఆంధ్రజ్యోతి'

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఏలూరు సిటీ : 99854 01668
ఏలూరు అర్బన్ : 9848220735
ఏలూరు క్రైం : 9848238482
ఏలూరు రూరల్ : 9441556656
ఏలూరు టూటౌన్ : 9247855290

సినిమా గైడ్ :

ఏలూరు:

విజయలక్ష్మి (వీ-మాక్స్-1)	దర్శకుడు
విజయలక్ష్మి (వీ-మాక్స్2)	గ్రీన్‌కార్డు
అంబికా స్క్రీన్ 1	గౌతమ్ నంద
అంబికా స్క్రీన్ 2	దండుపాళ్యం-2
అంబికా స్క్రీన్ 3	డిజె దువ్వాడ జగన్నాథం
మినీ సత్యనారాయణ	గౌతమ్ నంద
సత్యనారాయణ	శమంతకమణి
సాయి బాలాజీ	నక్షత్రం
బాలాజీ	గౌతమ్ నంద
క్రాంతి	నక్షత్రం


అమ్మపాలెం ప్రాథమిక పాఠశాల


శనివారపుపేట ప్రాథమిక పాఠశాల


ఒకే గదిలో 3, 4, 5 తరగతులు

సమస్యల చదువు

◆ వర్షం వస్తే బడి మూత ◆ బురదలో వెళ్లాల్సిందే

ఏలూరు నగరం స్మార్ట్‌సిటీగా రూపుదిద్దుకుంటున్న తరుణంలో ఇక్కడ చదువే సమస్యగా మారింది. గట్టిగా వర్షం వస్తే పాఠశాల మూతపడాల్సిన దుస్థితి. వర్షం తగ్గిన తర్వాత కూడా బురదలో వెళ్లాల్సిందే. తరగతి గదులు కొరత సర్వ సాధారణం

అమ్మపాలెం, కొప్పాక, శనివారపుపేట, కంద్రికగూడెం, తదితర ప్రాంతాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు సౌకర్యాలలేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. వర్షం వస్తే పాఠశాల పరిసరాలు మునిగిపోతాయి.

ఏలూరు సిటీ


బీడీ కాలనీలోని ఎయిడెడ్ పాఠశాల


కంద్రికగూడెం ప్రాథమికోన్నత పాఠశాల


కొప్పాక మండల పరిషత్ స్కూలు

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించండి


లేబర్ ఆఫీసు వద్ద ధర్నా నిర్వహిస్తున్న భవన నిర్మాణ కార్మికులు

ఏలూరు టూటౌన్: భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు వెంటనే మంజూరు చేయాలని ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు బద్దా వెంకట్రావు డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మంగళవారం నగరంలో ర్యాలీ నిర్వహించి, లేబర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న సౌకర్యాలను అమలు చేయడంలో కార్మిక శాఖ అశ్రద్ధ వహిస్తుందన్నారు. వెంకట్రావు మాట్లాడుతూ 2016 ఆగస్టు నుంచి పెండింగ్ క్లెయిమ్‌లను తక్షణమే పరిష్కరించాలన్నారు. ఫైర్‌స్టేషన్ సెంటర్ నుంచి కార్మికులు ప్రదర్శనగా కోర్టు సెంటర్, అమీనాపేట, అశోక్‌నగర్ మీదుగా కార్మిక శాఖ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ ధర్నా చేశారు. డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఇ.గ్రీష్మకుమార్, కాకర్ల శ్రీనివాస్, నెహ్రూబాబు, డి.శ్రీను, ఎల్.శ్రీనివాస్, యర్రా శ్రీను, ఈలి నాయుడు, అప్పారావు పాల్గొన్నారు.

సాగునీరందించడంలో ప్రభుత్వం విఫలం

ఏలూరు టూటౌన్: కృష్ణా డెల్టాకు సాగునీరు విడుదల చేసే విషయంపై ప్రభుత్వానికి స్పష్టమైన ప్రణాళికలేదని ఏపీ కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ ఆరోపించారు. అన్నేభవన్‌లో మంగళవారం కౌలు రైతుల సమావేశం జరిగింది. శ్రీనివాస్ మాట్లాడుతూ పెదపాడు, ఏలూరు, దెందులూరు మండలాల్లో 58 వేల ఎకరాల భూములకు సక్రమంగా నీరందక రైతులు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది 30 వేల ఎకరాల్లో ఖరీఫ్, రబీ పంట వేయలేదన్నారు. ఈ సంవత్సరం సమృద్ధిగా నీరు అందిస్తామని, పంటలు వేసుకోమని కౌలు రైతులకు అధికారులు, ప్రజాప్రతినిధులు తెలిపారన్నారు. నీరందించకపోవడంతో కొన్ని ఎకరాల్లో నాట్లు వేయలేదన్నారు. నాట్లు వేసిన చేలు నీళ్ళులేక ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తూర్పులాకుల వద్ద నీరు తోడతామని, జానంపేట నుంచి తమ్మిలేరులోకి పట్టిసీమ నీరు వదులుతామని చెప్పారన్నారు. కాని అలాంటిదేమీ జరగలేదన్నారు. కార్యక్రమంలో బి.రత్తయ్య, పి.థామస్, తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు సూచనలిస్తున్న కమిషనర్ సాయి శ్రీకాంత్

మొక్కలు నాటి పర్యావరణం కాపాడాలి

ఏలూరు ఫైర్‌స్టేషన్: మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని నగరపాలక సంస్థ కమిషనర్ వై.సాయిశ్రీకాంత్ అన్నారు. ఎంఆర్‌సి కాలనీలో పాఠశాల విద్యార్థులతో మంగళవారం మొక్కలు నాటించారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. మొక్కలు నాటితే భావితరాలను కాపాడినట్టేన్నారు. కార్పొరేటర్ కోరాడ బాలకృష్ణ, డీఈ ఆర్.శేషగిరిరావు, సెయింట్ థెరిస్సా విద్యార్థినులు పాల్గొన్నారు.

18న ఆటో యూనియన్ ఎన్నికలు

ఏలూరు ఫైర్‌స్టేషన్: టౌన్, రూరల్ ఆటోయూనియన్ ఎన్నికలు ఈనెల 18న నిర్వహించనున్నట్టు ఎన్నికల అధికారి యు.వెంకటేశ్వరరావు తెలిపారు. ఇఫ్టూ కార్యాలయంలో యూనియన్ సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. నూతన కమిటీకి ఎన్నికలు నిర్వహించాలని తీర్మానించారు. 13న నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ నిర్వహిస్తామన్నారు. 18న ఎన్నికలు నిర్వహించి వెంటనే ఫలితాలు ప్రకటిస్తామన్నారు. సమావేశంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు ఎన్.లీలాకృష్ణ, కె.కృష్ణమాచార్యులు, అంగర కామేష్ సీహెచ్.అమరకుమార్ తదిరులు పాల్గొన్నారు.

టీడీపీ నేతల హత్యాయత్నం

ఏలూరు రూరల్: వివాదాస్పద భూమిలో చేపల చెరువు తవ్వకాన్ని అడ్డుకున్న తమపై టీడీపీ నేతలు హత్యాయత్నానికి పాల్పడ్డారని జైబీమ్ సంక్షేమ సంఘం నాయకులు ఆరోపించారు. టీడీపీ నాయకులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, తమపై అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ కోమటిలంక వాసులు కలెక్టర్ భాస్కర్, అటవీశాఖ అధికారి, మత్స్యశాఖ అధికారులకు మంగళవారం వినతిపత్రాలను అందజేశారు. సంఘం అధ్యక్షుడు ఎం.రత్నయ్య మాట్లాడుతూ కోమటిలంక గ్రామంలో మొత్తం 35.39 ఎకరాల భూమి దళితులకు చెందిందన్నారు. శ్రీపర్రు గ్రామానికి చెందిన బీసీలు ఆ భూమి తమకు కేటాయించారంటూ చేపల చెర్వు తవ్వేందుకు ప్రయత్నించగా తాము అడ్డుకున్నామన్నారు. పలుమార్లు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళామన్నారు. దీంతో ఆ భూమిలోకి ఎవరూ వెళ్ళకుండా నిషేధాజ్ఞలు విధించారన్నారు. టీడీపీ నాయకులు కొంతమంది చేపల చెర్వు తవ్వేందుకు ఎక్సకవేటర్లు, కొంతమంది కూలీలతో తవ్వకం ప్రారంభిస్తే తాము అడ్డుకున్నామన్నారు. టీడీపీ నాయకులు తమపై దౌర్జన్యం చేసి తమలో ఒకరిని గాయపరిచారన్నారు. తమపై అక్రమ కేసులు బనాయించారని అధికారుల దృష్టికి తీసుకువెళ్ళారు. అక్రమ కేసులు ఎత్తివేయాలని, చెర్వుల తవ్వకం అడ్డుకోవాలని కోరారు. అధికారులను కలిసిన వారిలో పి.శేఖర్, పి.సువర్ణరాజు, పి.ఏసురత్నం, తెనాలి దానియేలు, పి.ఇస్సాకు ఉన్నారు.

మినీ లోకం



మీ పార్టీకే ఓటేశాం..సాక్ష్యంగా ఒక సెల్ఫీ కూడా తీసుకుంటాం సార్!

సమాచారం..

ఉష్ణోగ్రతలు :	గరిష్ఠం	కనిష్ఠం
ఏలూరు	33	25
భీమవరం	34	25
తణుకు	34	25
తాడేపల్లిగూడెం	34	25
నరసాపురం	33	26
పాలకొల్లు	33	26
నిడదవోలు	34	26
కొవ్వూరు	34	26
జంగారెడ్డిగూడెం	34	25

ద్వారకా తిరుమల గదుల సమాచారం (ఖాళీలు)

టీటీడీసదనం	11
రాణి చిన్నయమ్మారావు సదనం	26
మావులేటి సదనం	5
ఆళ్వార్ సదనం	16
బాలాజీ సదనం	4
ఆండాళ్ సదనం	1
పద్మావతి సదనం	1
ధర్మ అప్పరాయ సదనం	60
కాటేజీలు	13

రాత్రి 8 గంటల వరకు అందిన సమాచారం

ఫోన్ నెంబర్ : 08829 271427

చికెన్ ధరలు

ఫారం ధర	77.00
లైవ్ రిటైల్	91.00
విత్ స్కిన్	127.00
స్కిన్ లెస్	150.00

గుడ్డు ధర ఒక్కొంటికి రూ. 3.35

బంగారం, వెండి ధరలు (నరసాపురం)

24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	29,200
22 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	26,840
వెండి (కేజీ)	38,560

అపరాల ధరలు (తాడేపల్లిగూడెం)

	కిలో ధర
కందిపప్పు (నెంబర్ వన్)	రూ. 65
మినపప్పు	రూ. 65
శనగపప్పు	రూ. 75
వేపుడు శనగపప్పు	రూ. 90
పెసర పప్పు	రూ. 70

లబ్ధిదారుల కోసం ఆన్‌లైన్ బయోమెట్రిక్ యాప్

ఈ ఏడాది రుణప్రణాళికలకు రూ.6527కోట్లు

జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ పి సూర్యారావు

భీమవరం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ సామాజికవర్గాల ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలను వినియోగించుకునేందుకు పూర్తిస్థాయిలో నిధులు కేటాయించినట్లు లీడ్‌బ్యాంకు మేనేజర్ పి సూర్యారావు చెప్పారు. మంగళవారం భీమవరం వచ్చిన ఆయన మండల పరిషత్ కార్యాలయంలో 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. వివిధ ఉపాధి పథకాలకు సంబంధించి ఇప్పటికే తొలిదఫాగా నోటిఫికేషన్ ప్రక్రియ ముగిసిందన్నారు. ఈసారి ఈ పథకాలను టెక్నాలజీ వినియోగించడం ద్వారా లబ్ధిదారులకు అందించేలా ఒక యాప్ అమలు చేస్తున్నామన్నారు. దాన్నే ఆన్‌లైన్ బయోమెట్రిక్ యాప్ అని ఆయన తెలిపారు. ఈ యాప్ ద్వారా అన్ని అర్హతలు వుండి ఎంపికైన అభ్యర్థులకు కేటాయించిన బ్యాంకులకు అనుసంధానం ఉంటుందన్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి గాను మొత్తం రూ.6527 కోట్లు రుణప్రణాళికలను అమలు చేస్తున్నామన్నారు. ఇందులో ప్రధానంగా ఉపాధి రంగానికి సంబంధించి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 9252మందికి రూ.198కోట్లు అందజేస్తామన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా 5348 మందికి రూ.107కోట్లు మంజూరు చేస్తున్నామన్నారు. కాపు కార్పొరేషన్ ద్వారా 9వేల మందికి రూ.180కోట్లు, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా మైనార్టీలు 338మందికి రూ.15కోట్లు అందజేస్తామని చెప్పారు. క్రైస్తవులకు 328మందికి వ్యక్తిగత పథకాల్లో రూ.10కోట్లు అందజేస్తామన్నారు. ఈ పథకాలకు సంబంధించి గత నెల 31తో దరఖాస్తులు స్వీకరించామని, ఈనెల 2 నుంచి వీటికి సంబంధించి విచారణ ప్రారంభమవుతుందన్నారు. దరఖాస్తుదారులకు ఈనెల 16 నుంచి 31వరకు ఆన్‌లైన్ యాప్ ద్వారా ఆయా బ్యాంకులకు ఎంపిక చేసి కేటాయిస్తారని చెప్పారు. వచ్చే నెల 1 నుంచి 15వ తేదీలోపుగా ఎంపికైన అభ్యర్థులు ఆయా బ్యాంకుల పరిధిలో తమ ధ్రువీకరణలను అందజేయాల్సి ఉంటుందన్నారు. అలాగే 2016-17ముగిసిన ఆర్థిక సంవత్సరంలో కొన్ని పథకాలు పెండింగ్‌లో ఉంటే వాటిని కూడా తాజాగా పిలిపించి అర్హులైన వారికి కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారన్నారు. ఆంధ్రాబ్యాంకు చీఫ్ మేనేజర్ పి శివప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఆంధ్రాబ్యాంకులు ప్రభుత్వ లక్ష్యాల అమలు కోసం కార్యాచరణ రూపొందించుకున్నాయని చెప్పారు.



లీడ్ బ్యాంకు మేనేజర్ పి.సూర్యారావు, చిత్రంలో ఎడమ వైపు ఆంధ్రాబ్యాంకు చీఫ్ మేనేజర్ పి శివప్రసాద్

రాహుల్‌ను విమర్శించే స్థాయి మంత్రికి లేదు

మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఫర్హానా



విలేకరులతో మాట్లాడుతున్న ఫర్హానా

తాడేపల్లిగూడెం అర్బన్: రాహుల్‌ను విమర్శించే స్థాయి దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావుకు లేదని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అమర్‌జహాబేగ్ మహ్మద్(ఫర్హానా) అన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి దుర్గా రామచంద్రరావు నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. స్థానిక సమస్యలను పరిష్కరించలేని మంత్రి జాతీయ నాయకులపై విమర్శలు చేయడం తగదన్నారు. గోదావరి పుష్కరాల్లో 29 మంది చనిపోతే దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న ఆయన ఏం చేశారని ప్రశ్నించారు. జిల్లాలో లెక్కలేనన్ని సమస్యలు ఉన్నాయని, మంత్రి నియోజకవర్గంలోనే ఎన్నో సమస్యలు ఉన్నాయన్నారు. వీటన్నింటిపై మంత్రి దృష్టిపెడితే బాగుంటుందని ఆమె సూచించారు. నల్లధనాన్ని దేశానికి తీసుకొస్తామని చెప్పిన బీజేపీ మూడు సంవత్సరాల కాలంలో ఏం చేసిందని నిలదీశారు. రాహుల్‌పై మంత్రి చేసిన విమర్శకు తక్షణమే క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. నియోజకవర్గ ఇన్‌చార్జి దుర్గా రామచంద్రరావు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ వారసులుగా బీజేపీ ఆవిర్భవించిందని, గాంధీజీ వారసులుగా కాంగ్రెస్ ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. పెంటపాడు మండల పార్టీ అధ్యక్షుడు జయరాజు, కాంగ్రెస్ నాయకులు మునిపర్తి కోదండరామం, ఖండవల్లి బలభద్రరావు, మండలి విజయకుమార్, గెడ్డ సాయిబాబా, వెంకటరత్నంనాయుడు పాల్గొన్నారు.

బాలల నాటక పోటీలకు 'సృష్టిలోని తీయనిది'

తాడేపల్లిగూడెం టౌన్: గుంటూరు జిల్లా తెనాలిలో ఈ నెల 9, 10, 11 తేదీల్లో సూపర్‌స్టార్ కృష్ణ చిల్డ్రన్స్ ఆర్ట్స్ అకాడమీ నిర్వహించనున్న 7వ రాష్ట్రస్థాయి బాలల నాటిక పోటీలో 'సృష్టిలోని తీయనిది' బాలల సాంఘిక నాటకం ప్రదర్శించనున్నారు. ఈమేరకు బీవీఆర్ కళాకేంద్రం వ్యవస్థాపక అధ్యక్షుడు బుద్దాల వెంకటరామారావు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తమ కళాకేంద్రం ఆధ్వర్యంలో సుబ్బారావుపేట మునిసిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ నాటికను ప్రదర్శించనున్నారని ఆయన వెల్లడించారు. ఈ నాటికకు రచన సుఖమంచి కోటేశ్వరరావు, దర్శకత్వాన్ని టీవీఎం కృష్ణారావు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. ఈ నాటిక ఈ నెల 10వ తేదీ ఉదయం 11.30 గంటలకు తెనాలిలో ప్రదర్శించున్నట్టు రామారావు వెల్లడించారు. మునిసిపల్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శైలజ, కె.సైమన్‌పాల్, ఆళ్ల శ్రీనివాస్, పీటీ వెంకన్న, బుద్దాల విజయ్‌బాబు, వై.ఆంజనేయస్వామి విద్యార్థులను అభినందించారు.



జంగారెడ్డిగూడెంలో సమావేశమైన రైతులు

అదనంగా పండిన పొగాకు కొనుగోలు చేయాలి

పొగాకు రైతుల డిమాండ్

జంగారెడ్డిగూడెం : అదనంగా పండిన పొగాకుకు ఎటువంటి పెనాల్టీ రుసుము లేకుండా కొనుగోలు చేయాలని ఎన్ఎల్ఎస్ పొగాకు రైతాంగం కోరుతున్నారు. ఈ మేరకు మంగళవారం జంగారెడ్డిగూడెం పొగాకు వేలం కేంద్రంలో జిల్లాలోని 5 వేలం కేంద్రాల రైతులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఎల్ఎస్ ప్రాంతంలో ఈ ఏడాది 41.50 మిలియన్ కేజీలు పొగాకును పండించేందుకు అనుమతించగా నేటికి 32 మిలియన్ కేజీల పొగాకు అమ్మకాలు జరిగాయన్నారు. ఇప్పటి వరకు సరాసరి ధర కేజీకి రూ.157 వచ్చిందన్నారు. అనుకూల వాతావరణంలో ఈ ఏడాది అదనంగా పొగాకు పండిందని ఆ పొగాకును ఎటువంటి అదనపు రుసము లేకుండా కొనుగోలు చేయాలని బోర్డు చైర్మన్, కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి నిర్మలాసీతారామన్‌ను కోరినా నేటి వరకు ఎటువంటి ఉత్తర్వులు లేవన్నారు. ఇప్పటికే 85 శాతం పొగాకు కొనుగోలు పూర్తయ్యిందన్నారు. ఈ క్రమంలో అదనపంగా పండిన పంటను కొనుగోలు చేయకపోతే రైతు నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం బోర్డు-2 అధ్యక్షుడు సత్రం వెంకట్రావు, గడ్డమణుగు సత్యనారాయణ, గద్దే శేషగిరిరావు, అన్నమరెడ్డి ఈశ్వరుడు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 8, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సినీ, రాజకీయ, న్యాయ, ఉన్నత విద్యా రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

మిథునరాశి:(మే21-జూన్21): పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పూర్వమిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.భాగస్వామి గురించి ఆలోచిస్తారు. కొత్త పరిచయాలు లక్ష్య సాధనకు తోడ్పడతాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిరకాల మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. సన్నిహితుల స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. కొత్త ప్రాజెక్టులు ప్రారంభానికి అనుకూల సమయం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఇళ్లపై పోలీసు నిఘా

ఊరెళ్లినా దొంగల భయం లేదు
పోలీస్ శాఖ ప్రత్యేక యాప్
నేటి నుంచి అమలు



ఏలూరు క్రైం: ఇంటికి తాళం వేసి ఊరు వెళితే దొంగల భయం వెన్నాడుతుంది. తిరిగి వచ్చేసరికి తాళం పగలగొట్టి దొంగలు దోచేస్తున్నారు. ఇక ఇళ్లకు సైతం పోలీస్ శాఖ భద్రత కల్పించనుంది. పోలీసుశాఖ ఆధ్వర్యంలో లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టం బుధవారం నుంచి అమలు చేస్తున్నట్టు ఏలూరు సీసీఎస్ డీఎస్పీ తోట సత్యనారాయణ చెప్పారు. అమరావతిలో డీజీపీ నండూరి సాంబశివరావు జిల్లా ఎస్పీలతో మంగళవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి ఎల్‌హెచ్ఎంఎస్ విధానంపై ఆదేశాలు జారీ చేశారు. ఎస్పీ ఎం.రవి ప్రకాష్ ఉత్తర్వులతో జిల్లాలో అన్ని పోలీస్‌స్టేషన్లలో లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టం ఏర్పాటు చేస్తున్నట్లు డీఎస్పీ తోట సత్యనారాయణ తెలిపారు.

పోలీస్ కెమెరాలతో నిఘా

ఇంటికి తాళం వేసి ఊరు వెళ్ళేవారు స్మార్ట్ ఫోన్‌లో ఎల్‌హెచ్ఎంఎస్ యాప్ ద్వారా పోలీసులకు సమాచారం అందించాలి. పోలీసులు సంబంధిత ఇంటికి చేరుకుని చుట్టూ రహస్య సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తారు. కరెంటు పోయినా, చీకటిగా ఉన్నా కెమెరాలు యధావిధిగా పనిచేస్తాయని, అంతేకాకుండా ఎవరైనా ఆ ఇంటి తాళాలు పగులకొట్టే ప్రయత్నం చేసిన వెంటనే సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో ప్రత్యేక సిస్టం ద్వారా కాలింగ్‌బెల్ మోగుతుందని వివరించారు.

ప్రత్యేక యాప్

ఎల్‌హెచ్ఎంఎస్ ద్వారా సమాచారం అందించాలంటే ముందుగా ఆండ్రాయిడ్ ఫోన్లు కలిగినవారు గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఎల్‌హెచ్ఎంఎస్ (లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టం) యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని రిజిష్టర్ కావాలన్నారు. సంబంధిత ఇంటి చిరునామా, డోర్ నెంబర్, వీధిపేరు వివరాల తోపాటు ఏ రోజు ఎన్ని గంటలకు ఊరు వెళుతున్నారు. ఎపుడు తిరిగి వస్తారు దానిలో నమోదు చేయాలన్నారు. ఆ సమాచారం సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు వెళ్తుందని, సమాచారం అందుకున్న పోలీసులు 30 నిమిషాల వ్యవధిలోనే ఆ ఇంటికి చేరుకుని రహస్య సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తారన్నారు. సీసీ కెమెరాలు వైఫై ద్వారా పనిచేస్తాయని తెలిపారు. వైఫైను కూడా పోలీసులు ఆ ప్రాంతంలో ప్రత్యేక పరికరం ద్వారా ఏర్పాటు చేస్తారని చెప్పారు. ఆ ఇంటి వద్ద జన సంచారం లేనప్పుడు సీసీ కెమెరా పనిచేయదని, ఎవరైనా ఆ ఇంటి తాళాలు పగలకొట్టే ప్రయత్నం చేసినప్పుడు ప్రత్యేక సెన్సర్‌ల ద్వారా పనిచేస్తుందన్నారు. అమావాస్య రాత్రులు, కరెంటు లేని సమయాల్లో కెమెరాలు పనిచేస్తాయని వివరించారు. ఏమైనా కదలికలు ఉంటే వెంటనే ఫొటోలు, వీడియోలను సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు చేరవేయడమే కాకుండా అలారం మోగుతుందన్నారు. ఒక్కసారి రిజిష్టర్ అయిన వారికి ఓటిపి నెంబర్ వస్తుందని, వారు ఎప్పుడు ఊరు వెళ్ళినా ఆ నెంబర్ ద్వారా సమాచారం ఇస్తే ఆ ఇంటికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తారని వివరించారు. ఎవరూ పోలీస్ స్టేషన్‌కు వచ్చి ప్రత్యేకించి సమాచారం ఇవ్వనవసరంలేదని, కేవలం ఆండ్రైడ్ ఫోన్‌లోని యాప్ ద్వారానే సమాచారం అందిస్తే సరిపోతుందని డిఎస్పీ సత్యనారాయణ సూచించారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఏలూరు సిసిఎస్ డిఎస్పీ సత్యనారాయణ

ఎస్పీ ఎం.రవిప్రకాష్, అదనపు ఎస్పీ వి.రత్న పర్యవేక్షణలో ఏలూరు సీసీఎస్ డిఎస్పీ నోడల్ అధికారిగా ఈ విధానాన్ని పర్యవేక్షించడం జరుగుతుందని చెప్పారు. ప్రస్తుతం జిల్లాకు 50 కెమెరాలు వచ్చాయని, ప్రధానమైన ప్రాంతాలకు ఇవ్వడం జరిగిందన్నారు. త్వరలోనే మరిన్ని కెమెరాలు జిల్లాకు రానున్నాయని వెల్లడించారు.

భర్త వేధింపులు.. భార్య ఆత్మహత్యాయత్నం

ఏలూరు క్రైం: ప్రేమించి పెళ్ళి చేసుకున్న మహిళను భర్త వేధింపులకు గురిచేస్తున్నాడు. ఇద్దరు పిల్లలు పుట్టిన తరువాత కూడా ఆమెను తరచూ అనుమానిస్తూ శారీరక మానసికంగా వేధించడంతో ఆమె చీమల మందు నీళ్ళలో కలుపుకుని తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడింది. ఏలూరు కుమ్మరిరేవు ప్రాంతానికి చెందిన చంద్రకళ(21) కొంతకాలం క్రితం కొత్తపేటకు చెందిన దొడ్ల రామకృష్ణను ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నాడు.

వారికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. రామకృష్ణ కోళ్ళ వ్యానుపై పనిచేస్తుంటాడు. తరచుగా తాగి భార్యను అనుమానిస్తూ కొడుతుంటాడు. ఆమె పుట్టింటికి వెళ్ళిపోగా మళ్ళీ బాగా చూసుకుంటానని మాయమాటలు చెప్పి కాపురానికి తీసుకువెళ్లాడు. తిరిగి మద్యం మత్తులో ఆమెను కొట్టడంతో కొద్ది రోజుల క్రితం ఆమె మళ్లీ పుట్టింటికి వెళ్ళిపోయింది. మంగళవారం మధ్యాహ్నం ఆమె ఇంటికి వెళ్ళి కొట్టాడు. దీంతో ఆమె చీమల మందు నీళ్ళలో కలుపుకుని తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఆమె కుటుంబ సభ్యులు వెంటనే ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. ఈ సంఘటనపై ఆసుపత్రి వైద్యులు ఎంఎల్‌సిగా నమోదు చేసి ఆసుపత్రి అవుట్ పోస్టు పోలీసులకు సమాచారం అందించారు.

గర్భిణి ఆత్మహత్యాయత్నం

ఏలూరుక్రైం : మూడో నెల గర్భంతో ఉన్న యువతి కడుపునొప్పి భరించలేక బాత్‌రూమ్ యాసిడ్‌ను తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడింది. ఏలూరులోని బూరాయిగూడెంకు చెందిన దగాని అరుణ(21) మూడో నెల గర్భిణి. కొంత కాలం నుంచి కడుపునొప్పితో బాధపడుతున్న ఆమె బాధను భరించలేక మంగళవారం ఉదయం ఇంట్లో ఉన్న బాత్‌రూమ్ యాసిడ్‌ను తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడింది. ఆమె తల్లి నాగమణికి చెప్పడంతో వెంటనే ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. ఆసుపత్రి వైద్యులు ఎంఎల్‌సిగా నమోదు చేసి ఆసుపత్రి అవుట్ పోస్టు పోలీసులకు సమాచారం అందించారు.

అనుమానాస్పద స్థితిలో ఒకరి మృతి



ఏలూరు క్రైం: మద్యం మత్తులో ఉన్న వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. వెంకటాపురం పంచాయతీలోని మారుతీనగర్‌లో నివాసం ఉంటున్న వదిలి అశోక్‌కుమార్(40) సెంట్రింగ్ పనులు చేస్తాడు. ప్రతీరోజూ పని నుంచి వచ్చేటప్పుడు మద్యం తాగే అలవాటు ఉంది. యధావిధిగా సోమవారం రాత్రి అక్కడ మద్యం తాగి సమీపంలోని మురికికాల్వ వంతెనపై కూర్చొని కాల్వలో పడిపోయాడు. రాత్రి అతడు ఇంటికి చేరుకోకపోవడంతో అతడి భార్య సునీత, కుటుంబ సభ్యులు వెతికారు. మంగళవారం ఉదయం మురికికాల్వలో అశోక్‌కుమార్ మృతదేహం ఉండడంతో కుటుంబ సభ్యులు గుర్తించి వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ కె.రామారావు తన సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్ళి పరిశీలించారు. మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పంట కాల్వలో పడి వ్యక్తి మృతి

నరసాపురం: పట్టణంలోని స్టేషన్‌పేట ప్రాంతానికి చెందిన తోకల శ్యాంబాబు (35) మంగళవారం పంట కాల్వలో పడి అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్టు టౌన్ ఎస్‌ఐ చంద్రశేఖర్ చెప్పారు. స్థానిక పంటబోదెలో నీటిని తెచ్చేందుకు వెళ్లిన శ్యాంబాబు కాల్వలో పడిపోయి ఉండడాన్ని స్థానికులు గుర్తించి బయటకు తీశారన్నారు. అయితే అప్పటికే అతడు మృతి చెందాడన్నారు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి



శ్రీను (ఫైల్‌ఫొటో)

పోడూరు: చేపల వేటకు వెళ్లి కాలువలో పడి వ్యక్తి మృతి చెందాడు. జిన్నూరు గ్రామానికి చెందిన నల్లపూసల శ్రీను(34) సోమవారం చేపలు వేటకు వెళ్లి లోబీపీతో రామసీత కాలువలో పడిపోయాడు. మరుసటిరోజు మంగళవారం రామసీత కాలువ మట్టపర్రు సరిహద్దులో శ్రీను మృతదేహం కనిపించింది. స్థానికులు వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. శ్రీను భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని హెడ్‌కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యం తెలిపారు. మట్టపర్రు వీఆర్వో తుమ్మల పల్లి శ్రీనివాసరావు శవ పంచనామా నిర్వహించారు. పోస్టుమార్టం నిమిత్తం శ్రీను మృతదేహాన్ని పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్సీ కులానికి చెందిన శ్రీనుకు భార్య, ఇద్దరు మగ పిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

పెదవేగి : దీర్ఘకాలికంగా వస్తున్న కడుపు నొప్పిని భరించలేక ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పెదవేగి మండలం పినకడిమికి చెందిన గెడ్డం అశోక్‌కుమార్‌కు మూడు నెలల కిందట వివాహమైంది. అతడు చాలా కాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. సోమవారం మధ్యాహ్నం కడుపునొప్పి తీవ్రంగా రావడంతో భరించలేక పురుగుమందును తాగాడు. అపస్మారక స్థితికి చేరుకున్న అతడిని తొలుత ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లారు. పరిస్థితి విషమించడంతో విజయవాడలో ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అశోక్‌కుమార్(28) సోమవారం రాత్రి మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నామని పెద వేగి స్టేషన్ రైటర్ సత్యనారాయణ తెలిపారు.

యువతి అదృశ్యం

ఏలూరు క్రైం: ఇంటి నుంచి బయటకు వెళ్ళిన యువతి తిరిగిరాలేదని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. ఏలూరు తూర్పువీధిలో ఉంటున్న సయ్యద్ ఇలియాస్ బాషా గోనె సంచుల వ్యాపారం చేస్తున్నాడు. అతడి కుమార్తె సయ్యద్ కరీంబేగం(18) ఇంటి నుంచి బయటకు వెళ్ళి తిరిగిరాలేదు. ఆమె కోసం వెతికినప్పటికి ఆచూకీ కానరాలేదు. బాషా ఫిర్యాదు మేరకు నగర ఎస్‌ఐ కె.రామారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముగ్గురిపై చీటింగ్ కేసు నమోదు

ఏలూరు క్రైం: చేపల వ్యాపారి నుంచి చేప లోడు వేసుకుని సొమ్ము ఇవ్వకుండా మోసగించిన ముగ్గురిపై వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం చీటింగ్ కేసు నమోదైంది. శ్రీపర్రు గ్రామానికి చెందిన సైదు గోవర్ధన్ చేపల వ్యాపారం చేస్తుంటాడు. ఒడిశాకు చెందిన మజ్జి మురళీధర్, సాదురామ్‌మాలిక్, శరత్‌మజ్జి కలిసి ఏలూరు చేపల మార్కెట్‌లో చేపల లోడు కొనుగోలు చేసుకుని తమ రాష్ట్రానికి పంపిస్తారు. సైదు గోవర్ధన్ నుంచి రూ.18.65 లక్షల విలువైన చేపల లోడు తీసుకుని సొమ్ము ఇవ్వలేదు. బాధితుడు మంగళవారం వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఒడిశాకు చెందిన ముగ్గురిపై చీటింగ్ కేసు నమోదు చేసి ఎస్‌ఐ కె.రామారావు దర్యాప్తు చేస్తున్నారు.

పిచ్చికుక్క దాడి : ఏడుగురికి గాయాలు

మొగల్తూరు : మొగల్తూరు, ముత్యాలపల్లి గ్రామాల్లో మంగళవారం పిచ్చికుక్క దాడికి ఏడుగురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. మొగల్తూరు పంచాయతీ కుక్కలవారితోటకు చెందిన కుక్కల మునలయ్య, గుబ్బల సాయికృష్ణ, ముత్యాలపల్లికి చెందిన చిలకలపూడి తాతయ్య, మోకా మణి, ఆకుల ఎర్రియ్య, చంద్రన్నలను ఒకే పిచ్చి కుక్క దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. వీరు మొగల్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేరి వ్యాక్సిన్ వేయించుకున్నారు. కుక్కల నిర్మూలనకు కోర్టు ఆటంకాలు ఉండడంతో వాటిని స్థానిక పంచాయతీలు నిర్మూలన చేయడం లేదు. ప్రభుత్వం పంచాయతీలకు కుక్కల నిర్మూలనకు సడలింపు ఇచ్చి తీర గ్రామాల ప్రజలకు భయాందోళన లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రేమ పేరుతో క్లాస్‌మేట్ మోసం

బ్లాక్‌మెయిల్ చేసిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్
యువతి ఆత్మహత్యాయత్నం

నరసాపురం : ప్రేమ పేరుతో క్లాస్‌మేట్‌ను మోసం చేసిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఎస్‌కే అబ్దుల్ రహీమ్‌ను పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం రాత్రి సీఐ సుబ్బారావు తెలిపిన వివరాలు.. పట్టణంలోని పాతబజార్‌కు చెందిన అబ్దుల్‌రహీమ్ బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా చేస్తున్నాడు. అతనికి వివాహం అయింది. గతంలో స్థానిక వైఎన్ కళాశాలలో చదువుకునేటప్పుడు రహీమ్‌కు, పట్టణంలోని 6వ వార్డుకు చెందిన ఓ యువతితో స్నేహం ఉంది. ఆ యువతిని ప్రేమిస్తున్నాని, పెళ్లి చేసుకుంటానని లోబర్చుకున్నాడు. యువతితో సన్నిహితంగా ఉన్న ఫొటోలను సోషల్‌మీడియాలో పెడతానని డబ్బు కోసం ఆ యువతిని బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడు. ఈ వేధింపులు తట్టుకోలేక యువతి సోమవారం రాత్రి వలంధర్‌రేవులోకి దూకగా స్థానికులు రక్షించారు. యువతి ఫిర్యాదుతో నిందితుడిని అరెస్టు చేసినట్లు సీఐ సుబ్బారావు చెప్పారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

ఆకివీడు: ఆటో ఢీకొని చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందాడు. గత నెల 24 మండలంలోని చెరుకుమిల్లి గ్రామంలో కొప్పనాతి వీర్రాజు (60) బైకును ఆటో ఢీకొని వెళ్ళిపోయింది. క్షతగాత్రుడైన వీర్రాజును భీమవరం ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్ళారు. మెరుగైన వైద్యం కోసం 31న ఏలూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అతనిని ఏలూరు నుంచి ఈ నెల 1న విజయవాడ తీసుకెళ్ళారు. చికిత్స అనంతరం 7వ తేదీన ఉదయం ఇంటికి తీసుకొచ్చారు. రాత్రికి మరలా సీరియస్ అవ్వడంతో భీమవరం బయలుదేరి వెళుతుండగా మార్గ మధ్యంలో చనిపోయాడు. వీర్రాజు కుమారుడు దుర్గాప్రసాద్ ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ సుధాకర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అత్యాచారయత్నం చేసిన వ్యక్తి అరెస్టు

జీలుగుమిల్లి : దర్భగూడెం గ్రామానికి చెందిన దాసరి గాంధీ(31)ని మంగళవారం అరెస్టు చేశామని ఎస్సై పి.చెన్నారావు తెలిపారు. గ్రామానికి చెందిన ఓ మహిళపై ఈ నెల మూడో తేదిన గాంధీ ఆత్యాచారయత్నం చేశాడు. మహిళ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేసి నిందితుడిని అరెస్టు చేశామని, అతడికి కోర్టు 15 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

తాడేపల్లిగూడెం రూరల్ : రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మహిళను చికిత్సకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెంటపాడు మండలం రాచర్లకు చెందిన దాలి భూలక్ష్మి (48), మరికొందరు మంగళవారం ఉదయం తాపీ పని నిమిత్తం తాడేపల్లిగూడెం పట్టణానికి ఆటోలో బయల్దేరారు. తాళ్లముదు నూరుపాడు వద్దకు వచ్చే సరికి పెదతాడేపల్లికి చెందిన ఓ ఇంజనీరింగ్ కళాశాల బస్సు వేగంగా వెనక నుంచి ఢీకొట్టింది. భూలక్ష్మి తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆటో డ్రైవర్ సింగారపు పండుకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను తాడేపల్లిగూడెం ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా భూలక్ష్మి పరిస్థితి విషమించి మృతిచెందింది. పట్టణ ఎస్‌ఐ ఎం.సూర్యభగవాన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏజెన్సీ మండలాలు **5** విస్తీర్ణం **1,89,219** పంచాయతీలు **72** గిరిజనం **81,542** ఆసుపత్రులు **40**

గిరిజనం సమస్యల జీవనం

నేడు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం



తరాలు మారాయి..
తలరాతలు మారలేదు..
అధికారులు మారారు..
అయినా మార్పురాలేదు..
నాయకులు హామీలిచ్చారు..
ఏ ఒక్కటీ నెరవేర్చలేదు..
అభివృద్ధి అంతా ఇటేనా..
వేలు.. లక్షల కోట్లతో
అభివృద్ధి చేశామంటున్నారు..
ఎక్కడుంది అభివృద్ధి..
పాడైపోయిన రోడ్లు..
పడిపోయే ఇళ్లు..
తాగుదామంటే
మంచినీరుండదు..
కట్టుకుందామంటే
గుడ్డ ఉండదు..
కనీసం తిందామంటే
కూడు ఉండదు...
ప్రభుత్వ పౌష్టికాహారం
అందుతుందా అంటే
అది కూడా డౌటే..
ఎందుకంటే వాళ్లు
ఎవరేం చెబితే
అది నమ్ముతారు..
అందుకే పాపం అందరూ
మోసగించేవారే..
నోరు తెరిచి అడగలేరు..
అలా కాదని వాదించలేరు.
మాకిది కావాలని అడగనూ
లేరు.. అందుకే మన
అధికారులూ పెట్టరు..
నాయకులూ కన్నెత్తి చూడరు..
నేటి సమాజంలో
బతుకుతున్నా.. సమాజానికి
దూరంగానే బతుకీడుస్తున్నారు..
గోదారమ్మ తల్లి నీడలో.. అడవి
తల్లి ఒడిలో ఉన్నా.. సమస్యల
మధ్యే జీవనం సాగిస్తున్నారు..
నేడు అంతర్జాతీయ ఆదివాసీల
దినోత్సవం సందర్భంగా
గిరిజనం.. వ్యథలపై
'ఆంధ్రజ్యోతి' ఫోకస్...



'గూడు' లేదు...

గూడులేని పేదలందరికీ గూడు కల్పిస్తాం..ఈ హామీ గిరిజనులకు వర్తించదు. అందుకే నేటికీ ఇరుకు పాకల్లోనే జీవితం వెళ్లదీస్తున్నారు. చుట్టూ అంతా మేడల్లోకి వెళుతుంటే ఇప్పుడిప్పుడే వీళ్లు పాకల నుంచి పెంకుటింట్లోకి మారుతున్నారు. అయినా పాలకులు వీరి గూడు గోడు పట్టదు.

ఏదీ వ్యవసాయం

వ్యవసాయంలో యాంత్రీకరణ చేపట్టాలని జిల్లా అంతా అధికారులు తిరుగుతున్నారు. ఇక్కడ మాత్రం ఆ ఊసే లేదు. అందుకే ఇంకా ఒంటి చేత్తోనే కొండలను పిండి చేస్తున్నారు.. నాగలికి తామే కాడెద్దులుగా మారి సాగు చేస్తున్నారు. అయినా ప్రభుత్వం సాయం మాత్రం అందదు.. అధికారులు అటువైపు కన్నెత్తి చూడరు.



చెలమలనీరే.. దిక్కు..

కొండల్లో నివసించే వీరు పూర్తిగా తాగునీటికి వాగులపై ఆధారపడతారు. వాగుల్లో చెలమలు తీసుకుని ఏడాదంతా ఆ నీటినే వాడుకుంటారు. వేసవి వచ్చిందంటే చాలు తాగునీటి ఇక్కట్లు తప్పవు. వాగుల్లో నీరు ఇంకి పోవడంతో కనీసంగా 10 అడుగుల మేర గోతులు తవ్వి అందులో వచ్చిన ఊటనీటిని ఉపయోగించుకుంటారు. కనీసం వీరికి చేతిపంపులు కూడా ప్రభుత్వం ఏర్పాటు చేయడం లేదు. అభివృద్ధి ప్రాంతాల్లో ఉన్న ఒక్క ఎన్‌టీఆర్ సుజల ఇక్కడ లేదు. దీంతో వర్షాకాలం వాగునీరు తాగి వ్యాధులకు గురవుతున్నారు.





'దారి' దూరమే..

తారురోడ్డుపై చిన్న చిన్న గోతులు పడితేనే అమ్మో అంటాం.. ఆ రోడ్డుపై వెళితే నరకం అంటాం.. అటువంటిది ఈ రోడ్డు చూశారా.. ఇది చూసి చెప్పొచ్చు గిరిజన గ్రామాల్లో అభివృద్ధి ఎంత వరకూ జరిగిందనేది.. ఒక పక్కన కలెక్టర్ జిల్లాలో అత్యధికంగా సీసీ రోడ్లు వేశామని చెప్పుకుంటున్నారు.. కనీసం ఇక్కడ రోడ్డే లేదు.. ఎండయినా వానయినా ఈ మట్టి రోడ్డే ఆధారం. దీంతో గిరిజనులకు ఇబ్బందులు తప్పడంలేదు. అభివృద్ధికి దూరంగా బతుకుతున్నారు.



ఇదే ఆధారం..

అడవిలో లభ్యమయ్యే వస్తువులను విక్రయించి కడుపునింపుకుంటారు.. గతంలో అయితే వేట జీవనాధారంగా ఉండేది. అయితే ప్రస్తుతం వన్యప్రాణులు అంతరించడంతో మార్కెట్ బాట పట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ పల్లెటూళ్లలో అమ్ముకుని వచ్చి దాంతోనే కలోగంజో తాగుతూ కాలం వెళ్లదీస్తారు.



అందని.. పౌష్టికాహారం...

గిరిజనులంటే అందరికీ చిన్నచూపే.. చివరికి అంగన్‌వాడీ కేంద్రాల్లోనూ వారికి పౌష్టికాహారం అందడంలేదు. దీంతో చిన్నారుల జీవితాలు ఆకలి మధ్య నలిగిపోతున్నాయి. మాకు అవసరంలేదన్నా జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తున్న అధికార గణం.. అవసమైన చోట మాత్రం నాణ్యతగా అందుతుందో లేదో చూసుకోవడంలేదు.. ఇది చిన్నారుల పాలిట శాపంగా పరిణమించింది.. అమ్మానాన్న పనుల నిమిత్తం బయటకు వెళితే చిన్నారులు మాత్రం ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఆకలితో ఇలా దిక్కులు చూస్తున్నారు.

5 మండలాలు..

పశ్చిమ ఏజెన్సీలో గతంలో మూడు మండలాలే ఉండగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో మరో రెండు మండలాలు కలిశాయి. వీటితో కలిపి మొత్తం ఐదు ఏజెన్సీ మండలాలు, 72 పంచాయతీలు, 123 పీసా గ్రామాలు, 151 రెవెన్యూ గ్రామాలు, 409 హెబిటేషన్లు ఉన్నాయి. ఏజెన్సీ ఐదు మండలాల్లో 2011 జనాభా లెక్కలు ప్రకారం 2 లక్షల 14 వేల 641 మంది జనాభా ఉండగా 81 వేల 542 మంది గిరిజనులు ఉన్నారు. వీరిలో సుమారు తొమ్మిది వేల వరకు కొండరెడ్లు ఉన్నారు.మొత్తం జనాభాలో గిరిజన జనా భా శాతం 37.99గా ఉంది. ఆదివాసీల అభివృద్ధికి 1986లో కెఆర్ పురంలో ఐటీడీఏ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు 40 మంది ప్రాజెక్టు ఆఫీసర్లు పనిచేశారు. ప్రస్తుత పీవో 41వ వారు. 1962లో మొదటిసారిగా పోలవరం నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయగా 1967 నుంచి ఎస్టీలకు నియోజకవర్గాన్ని కేటాయించారు.ఇప్పటి వరకు ఐటీడీఏ అధికారులు, ప్రజాప్రతినిధులు మారారు తప్ప అభివృద్ధి అనుకున్నంతగా జరగలేదు.

భయం..భయంగా

ఆదివాసీ జనాభా కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో ఉన్న దాదాపు 92 గ్రామాల్లో 40 వేల మంది ఉన్నారు.వీరి గ్రామాలన్నీ అడవుల్లోనే ఉంటాయి.కనీసం ఆ గ్రామాలకు వెళ్ళాలంటే సన్నటి రహదారుల మధ్య కనీసం రెండు కిలోమీటర్ల నుంచి 5 కి.మీ మేర కాలి నడకన వెళ్ళాల్సిందే.ఎవరికి కనబడకుండా దూరంగా బతుకుతుంటారు. మంచి,చెడు అన్నీ అక్కడే.ఎవరికీ ఏం చెప్పరు. కొత్త వారు ఆ గ్రామాలకు వెళ్లినా ఏం మాట్లాడరు.కనీసం ఇంట్లోంచి బయటకు రారు. తెలిసిన వారుంటేనే మాట్లాడతారు. లేదంటే అంతా భయం..భయంగా చూ స్తారు. ఇంకా ఈరోజుల్లో ఆదివాసీలు ఇలా బతుకుతున్నారా అని అనిపించకమానదు.

రోగాలే.. రోగాలు

తాగటానికి పరిశుభ్రమైన నీరులేక... అడవుల్లో దొరికే దుంపలను శుభ్రపరచకుండానే తింటూ.. వర్షాకాలంలోనూ ఎండబెట్టిన చేపలు తింటూ.. ప్రతి ఏడాది ఆదివాసీలు రోగాల బారిన పడుతున్నారు. మలేరియా,టైఫాయిడ్ లాంటి వ్యాధులు ప్రబలుతున్నాయి. ఏజెన్సీలో మలేరియా వ్యాప్తి ముందుగా ఆదివాసీ గ్రామాల నుంచేనని సర్వేలు చెబుతున్నాయి. గత ఐదేళ్లలో అధికారుల నివేదిక ప్రకారం కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో మలేరియా జ్వరం,బ్రెయిన్ మలేరియా, కామెర్లు,అతిసారా లాంటి వ్యాధులతో 54 మంది మృతిచెందారు. ఆరోగ్యం పట్ల వారికి కనీస అవగాహన లేకపోవడంతో వ్యాధుల భారిన పడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఐదు మండలాల్లో పీహెచ్‌సీలు సుమారు 40 వరకూ వైద్య కేంద్రాలు ఉన్నా వైద్యం మాత్రం అందని ద్రాక్షగానే మారుతోంది.

- బుట్టాయగూడెం, కుక్కునూరు



పంచభూతాల సాక్షిగా....

నరసాపురం అర్బన్ : పెళ్లి కళ వచ్చేస్తోంది.. ఊరూవాడా సందడి తెచ్చేస్తోంది. ఈ ఏడాది జూన్ 15వ తేదీతో ముగిసిన పెళ్లి ముహూర్తాలు బుధవారం తిరిగి ప్రారంభంకానున్నాయి.గత మే జూన్‌లలో జరిగిన పెళ్లిళ్ల తరువాత కుదుర్చుకున్న సంబంధాలు అధిక సంఖ్యలో ఉన్నాయని పురోహితులు చెబుతున్నారు. అయితే శ్రావణ మాసమైనా ఆగస్టు 9,11, 12, 13, 16 నాలుగు తేదీల్లో మాత్రమే బలమైన ముహూర్తాలు ఉన్నాయి. దీంతో ఇబ్బందులు తప్పడంలేదు. ఐదేళ్లగా ఎప్పుడూ లేని ఈ గడ్డు పరిస్థితికి శూన్యమాసం రావడం, ఆశ్వయుజ మాసంలో మూఢం రావడమే కారణమని పురోహితులు చెప్పారు. గత ఏడాది సుమారు 90 వరకూ ముహూర్తాలు వస్తే ఈ ఏడాది మే, జూన్, ఆగస్టు, అక్టోబర్, డిసెంబర్ మాసాల్లో కనీసం 50 ముహూర్తాలు కూడా రాలేదు. అక్టోబర్ 12 నుంచి నవంబర్ 9 వరకూ గురుమూఢం ఉన్నందున ముహూర్తాల సంఖ్య తగ్గింది.ఇక డిసెంబర్‌లో అయితే పెట్టుడు ముహూర్తాలపైనే ఆధారపడాల్సి వస్తోందంటున్నారు. ముహూర్తాలు తక్కువగా ఉండడంతో ఎక్కడికక్కడ పెళ్లి మండపాలు నిండుకున్నాయి. మరో పక్క ప్రైవేటు ట్రావెల్స్ వాహనాలన్నీ పూర్తిగా ఎక్కడిక్కడ బుకింగ్ పూర్తవడంతో పెళ్లింటివారు ఏం చేయాలో ఆలోచన తట్టక ఇబ్బందులు పడుతున్నారు.



పెళ్లి సందడి

శ్రావణంలో ఐదే ముహూర్తాలు - నేటి నుంచే హడావుడి

పువ్వుల ధరలకు రెక్కలు..

పెరవలి : సాగు తగ్గడం.. శ్రావణ మాసం కావడంతో పువ్వుల ధరలకు రెక్కలొచ్చాయి. దీనికి ముహూర్తాలు కలిసి రావడంతో ధరలు విపరీతంగా పెరిగాయి. ఇటీవలచామంతి పంట తగ్గడంతో చామంతికి గిరాకీ పెరిగింది. సన్నజాజులు, మల్లెలు, దిగుబడి కాలం అయిపోతున్నందున వీటి ధరలు పెరిగాయి. ప్రస్తుతం సన్నజాజులు కేజీ రూ. 400, మల్లెలు రూ. 400, కనకాంబరాలు రూ. 600, బంతి రూ. 100, చామంతి రూ. 600, లిల్లీ కేజీ రూ. 120, గులాబీ వంద పువ్వులు రూ. 40 చొప్పున ప్రస్తుతం ధరలు ఉన్నాయి.



బంగారానికి పరుగులు

నరసాపురం : శ్రావణమాసం పెళ్లిళ్ళ సీజన్ కావడంతో బులియన్ బజార్‌లో సందడి నెలకొంది. ప్రస్తుతం మంచి రోజులు కావడం, బంగారం ధర కూడా తగ్గడంతో పెళ్లి వారంతా జ్యూయలరీ షాపులకు క్యూ కట్టారు. పసిడి ధర పది గ్రాములు రూ. 30 వేలు దిగువునే ఉంది. దీంతో నచ్చిన అభరణాలను కొనుగోలు చేస్తున్నారు. మరికొందరు అర్డర్ ఇచ్చి తయారు చేయించుకుంటున్నారు.ఇటు వెండి వస్తువులు భారీగానే కొనుగోలు చేస్తున్నారు. ధర కూడా రూ. 40 వేలుకు దిగువనే ఉండడంతో జ్యూయలరీ షాపులన్నీ కస్టమర్లతో కిటకిటలాడుతున్నాయి.





ఆలయాల్లోనూ సందడి...

ద్వారకాతిరుమల : ముహూర్తాల సంఖ్య తక్కువగా ఉండడంతో ఆలయాల్లో కూడా పెళ్లి సందడి వచ్చేసింది.పెళ్లి పెద్దలు ఆలయాల్లో వసతి గృహాలు.. కల్యాణ మండపాలు ముందుగానే సిద్ధం చేసుకున్నారు. నేటి నుంచి వేల సంఖ్యలో వివాహాలు చేసుకోవడానికి సన్నద్ధమవుతున్నారు. దీంతో జిల్లా వ్యాప్తంగా దేవాలయాల్లో ఉన్న అతిథిగృహాలు, ప్రైవేటు అతిథి గృహాలు ముందుగానే బుక్ చేసుకున్నారు. దీనిలో భాగం గా చిన వెంకన్న ఆలయంలోనూ కల్యాణ శోభ కనిపిస్తుంది. వివాహాలు చేసుకోవడానికి తూర్పురాజగోపురం వద్ద అరివిటి మండపంతో పాటు ప్రత్యేకంగా పందిళ్ళను ఏర్పాటు చేశారు. శ్రీహరి కళాతోరణం, శేషాచల కొండపై ఉన్న షెడ్లలో కూడా వివాహాలు జరుపుకుంటూ ఉంటారు. ఈ నేపథ్యంలో గత నెల రోజుల నుంచి ఆలయంలో పెళ్లి సందడి కనిపిస్తూనే ఉంది.



పెళ్లిళ్లకు ముస్తాబైన కల్యాణ మండపం

కల్యాణ మండపాలు ఖాళీ లేవు..

తణుకు : కల్యాణ మండపాలు ముస్తాబయ్యాయి. జిల్లా వ్యాప్తంగా సుమారు 500 కల్యాణ మండపాలు ఉండగా దాదాపు అన్నీ రెండు నెలలు ముందగానే బుక్ చేసుకున్నారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అన్నీ ముందుగానే రిజర్వు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం కల్యాణ మండపాలకు డిమాండ్ పెరిగింది. కల్యాణ మండపాలు ఎక్కడైనా ఖాళీగా ఉన్నాయా అంటూ వెతికే పనిలో చాలా మంది పడ్డారు. ఈ నేపథ్యంలో చిన్న చిన్న పంక్షన్ హాళ్ళలోనూ వివాహాలు చేసుకునేందుకు వెనకడుగు వేయడంలేదు. అసలే వర్షాకాలం కావడంతో చినుకులు పడితే ఇబ్బందిగా ఉంటుందని ముందుగానే కల్యాణ మండపాలకు క్యూకట్టారు. ప్రస్తుతం ఖాళీ లేక చాలా మంది ఎలా చేయాలిరా దేవుడా అంటూ తలలు పట్టుకుంటు న్నారు. శ్రావణమాసంలో కేవలం నాలుగు ముహూర్తాలు మాత్రమే ఉండడంతో పెళ్లి బృందానికి ఎక్కడలేని ఇబ్బంది తెచ్చిపెట్టింది. అయితే ప్రస్తుతం చాలా కల్యాణ మండపాల ఒక్క రోజు అద్దె రూ. లక్షల్లో ఉంటుంది. చిన్నదైతే వేలల్లో ఉంటుంది. అయినా ఎక్కడా వెనకడుగు వేయడంలేదు.

వర్ణమాల అక్షరాల దిశలు తెలిస్తే జవాబు సులువే..!

అనాలజీ (పోలిక పరీక్ష)

మోడల్ - 1

1. **ఖురాన్: మహ్మదీయులు:: జెండ్ అవస్థా: -----**
ఎ) జొరాస్ట్రియన్ బి) షింటో సి) అజీవక డి) పారశీక
సమాధానం: **ఎ**
వివరణ: మహ్మదీయుల పవిత్ర గ్రంథం ఖురాన్. అలాగే జొరాష్ట్రియన్ల పవిత్ర గ్రంథం జెండ్ అవస్థా

2. **నవంబరు 14 : బాలల దినోత్సవం :: జూన్ 5 : -------**
ఎ) యువజన దినోత్సవం
బి) పర్యావరణ దినోత్సవం
సి) ఆహార దినోత్సవం డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: నవంబరు 14 బాలల దినోత్సవం. అలాగే జూన్ 5 పర్యావరణ దినోత్సవం

3. **శాకాహారి: ఆవు :: మాంసాహారి: ----------**
ఎ) జింక బి) మేక సి) గొర్రె డి) సింహం
సమాధానం: **డి**
వివరణ: ఆవు శాకాహారి. అలాగే ఇచ్చిన ఐచ్ఛికాల్లో సింహం మాంసాహారి

4. **రక్తం: ఎరుపు :: బొగ్గు : ------------**
ఎ) పసుపు బి) ఆకుపచ్చ సి) నలుపు డి) గులాబి
సమాధానం: **సి**
వివరణ: రక్తం ఎరుపు రంగులో ఉంటుంది. బొగ్గు నలుపు రంగులో ఉంటుంది

5. **ఉదయం: సాయంత్రం :: రాత్రి : -----**
ఎ) పగలు బి) సాయంత్రం
సి) మధ్యాహ్నం డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: ఉదయానికి వ్యతిరేకం సాయంత్రం, అలాగే రాత్రికి వ్యతిరేకం పగలు

6. **గడియారం: సమయం :: ధర్మామీటర్ : -------**
ఎ) ఉష్ణం బి) ఉష్ణోగ్రత సి) శక్తి డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: సమయాన్ని తెలిపేది గడియారం, ఉష్ణోగ్రతను తెలిపేది ధర్మామీటర్

7. **సిక్కిం: గాంగ్‌టక్ :: మణిపూర్ : ------**
ఎ) డిస్పూర్ బి) షిల్లాంగ్ సి) ఇంఫాల్ డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: సిక్కిం రాష్ట్ర రాజధాని గాంగ్‌టక్. అలాగే మణిపూర్ రాజధాని ఇంఫాల్

8. **క్యాలెండర్ : తేదీలు :: నిఘంటువులు : ------**
ఎ) భాష బి) వాక్యాలు సి) పదాలు డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: క్యాలెండర్‌లో తేదీలు ఉంటాయి. అలాగే నిఘంటువులో పదాలు ఉంటాయి

9. **కిలోగ్రాం : క్వింటాల్ :: పైసా : ------**
ఎ) రూపాయి బి) నాణెం సి) సంపద డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: వంద కిలోగ్రామ్‌లు ఒక క్వింటాల్. అలాగే వంద పైసలు అంటే ఒక రూపాయి.

10. **సముద్రగుప్తుడు: ఇండియన్ నెపోలియన్ :: కాళిదాసు : ------**
ఎ) ఇండియన్ ఐన్‌స్టీన్
బి) ఇండియన్ మాఖియ వెల్లి
సి) ఇండియన్ షేక్‌స్పియర్ డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: సముద్ర గుప్తుని బిరుదు ఇండియన్ నెపోలియన్ అలాగే కాళిదాసు బిరుదు ఇండియన్ షేక్‌స్పియర్

11. **నిరక్షరాస్యత : విద్య :: వరద : -------**
ఎ) వంతెన బి) సముద్రం సి) ఆనకట్ట డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: నిరక్షరాస్యత తొలగాలంటే విద్యావంతులు కావాలి. అదేవిధంగా వరదల నుంచి రక్షణకై ఆనకట్టలు నిర్మించాలి.

12. **ప్రోటీన్స్: పెరుగుదల:: కార్బోహైడ్రేట్స్: ------**
ఎ) శక్తి బి) బలం సి) వ్యాధి డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: పెరుగుదలకు ప్రోటీన్స్, తక్షణ శక్తికి కార్బోహైడ్రేట్స్ ఉపయోగపడతాయి.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మోడల్ - 2

వర్ణమాల అక్షరాలతో పోలిక పరీక్ష

- ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇచ్చి దానిని ఒక క్రమ పద్ధతిలో కొత్త అక్షరాలుగా మారుస్తారు. అంతేకాక మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇస్తారు. అభ్యర్థి మొదటి వర్ణమాల అక్షరాల సమూహం ఏ పద్ధతిలో మార్చారో పరిశీలించి ఇచ్చిన మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని అదే పద్ధతిలో మార్చి రాయాలి.
- ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలకు త్వరగా సమాధానం గుర్తించాలంటే వర్ణమాల అక్షరాల సవ్యదిశ, అపసవ్యదిశ సంఖ్యలు తెలిసి ఉండటం చాలా అవసరం.

సవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
A	B	C	D	E	F	G	H	I	J	K	L	M	N
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
O	P	Q	R	S	T	U	V	W	X	Y	Z		

అపసవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
Z	Y	X	W	V	U	T	S	R	Q	P	O	N	M
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
L	K	J	I	H	G	F	E	D	C	B	A		

1. **ADG: CFI :: MPS: ----------**
ఎ) PRU బి) OSU సి) ORU డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: ఈ ప్రశ్నలో అక్షరాలు +2 సిద్ధాంతాన్ని అనుసరించినవి. ADG ని CFI గా రాశారు.
అంటే A మొదటి అక్షరం C(A + 2 = C) మూడో అక్షరం
D నాలుగో అక్షరం, F ఆరో అక్షరం (D + 2 = F)
G ఏడో అక్షరం, I తొమ్మిదో అక్షరం (G + 2 = I)
అలాగే
M పదమూడో అక్షరం, O పదిహేనో అక్షరం (M + 2 = O)
P పదహారో అక్షరం, R పద్దెనిమిదో అక్షరం (P + 2 = R)
S పందొమ్మిదో అక్షరం, U ఇరవై ఒకటో అక్షరం(S + 2 = U)
కాబట్టి సమాధానం ORU అవుతుంది

2. **FDB: HFD :: NLJ : ------------**
ఎ) KLN బి) PNL సి) QNK డి) ఏదీకాదు
సమాధానం: **బి**

6	4	2		4	12	10
F	D	B		N	L	J
+2	+2	+2	అలాగే	+2	+2	+2
H	F	D		P	N	L
8	6	4		16	14	12

3. **FAME: JEQI :: LOVE: -------**
ఎ) PSZI బి) PRYK సి) PSXJ డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ:

6	1	13	5	12	15	22	5
F	A	M	E	L	O	V	E
+4	+4	+4	+4	+4	+4	+4	+4
J	E	Q	I	P	S	Z	I
10	5	17	9	16	19	26	9

4. **JOY: MQZ :: KNR : -----------**
ఎ) MMR బి)NPS సి) LMS డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ:

10	15	25	11	14	18
J	O	Y	K	N	R
+3	+2	+1	+3	+2	+1
M	Q	Z	N	P	S
13	17	26	14	16	19

5. **KIG : MMM :: MLK : ----------**
ఎ) QRP బి) PQR సి) OPQ డి) ఏదీకాదు
సమాధానం: **సి**

11	9	7	13	12	11
K	I	G	M	L	K
+2	+4	+6	+2	+4	+6
M	M	M	O	P	Q
13	13	13	15	16	17

6. **HEN : FCL :: IHG: ----------**
ఎ) GFE బి) EFG సి) FGE డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ:

8	5	14	9	8	7
H	E	N	I	H	G
-2	-2	-2	-2	-2	-2
F	C	L	G	F	E
6	3	12	7	6	5

7. **FENR: DILV :: SALT : ------------**
ఎ)PEJY బి) QFJY సి) QEJY డి) QEJX
సమాధానం: **డి**

6	5	14	18	19	1	12	20
-2	+4	-2	+4	-2	+4	-2	+4
D	I	L	V	Q	E	J	X
4	9	12	22	17	5	10	24

8. **TRK: QPJ :: NKF : ---------**
ఎ) KIE బి) KJF సి) JJE డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ:

20	18	11	14	11	6
T	R	K	N	K	F
-3	-2	-1	-3	-2	-1
Q	P	J	K	I	E
17	16	10	11	9	5

9. **BOLD: CQOH :: KITE : ----------**
ఎ) LWKJ బి) LKWI సి)KLXJ డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ:

2	15	12	4	11	9	20	5
B	O	L	D	K	I	T	E
+1	+2	+3	+4	+1	+2	+3	+4
C	Q	O	H	L	K	W	I
3	17	15	8	12	11	23	9

10. **MNR: GJP :: KPT : ---------**
ఎ) ELR బి) EJP సి) DJP డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ:

13	14	18	11	16	20
M	N	R	K	P	T
-6	-4	-2	-6	-4	-2
G	J	P	E	L	R
7	10	16	5	12	18

11. **NF: SK :: GJ : ----------**
ఎ) NP బి) PQ సి) LO డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: N పధ్నాలుగో అక్షరం, S పందొమ్మిదో అక్షరం (N + 5 = S)
F ఆరో అక్షరం, K పదకొండో అక్షరం (F + 5 = K)
G ఏడో అక్షరం, L పన్నెండో అక్షరం (G + 5 = L)
J పదో అక్షరం, O పదిహేనో అక్షరం (J + 5 = O)
కాబట్టి LO సమాధానం అవుతుంది

12. **RKNI : NHLH :: KIND : ---------**
ఎ) GFED బి) GFLC సి) JFEC డి) ఏదీకాదు
సమాధానం: **బి**

18	11	14	9	11	9	14	4
R	K	N	I	K	I	N	D
-4	-3	-2	-1	-4	-3	-2	-1
N	H	L	H	G	F	L	C
14	8	12	8	7	6	12	3

13. **NRKI : JUIJ :: TFNK : ---------**
ఎ) IUJJ బి) LIPL సి) PILL డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ:

14	18	11	9	20	6	14	11
N	R	K	I	T	F	N	K
-4	+3	-2	+1	-4	+3	-2	+1
J	U	I	J	P	I	L	L
10	21	9	10	16	9	12	12

JOBS ఉద్యోగాలు

యుఐఐసిఎల్

యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (యుఐఐసిఎల్)- **అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 696
అర్హత: జూన్ 30 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి.
వయసు: 18 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.23,000
ఎంపిక: ప్రిలిమ్స్ టెస్ట్, మెయిన్ ఎగ్జామ్ ద్వారా
ప్రిలిమ్స్ టెస్ట్: సెప్టెంబరు 22న
మెయిన్ ఎగ్జామ్: అక్టోబరు 23న
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 14 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.uiic.co.in

ఒఐసిఎల్

ఓరియంటల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్(ఒఐసిఎల్)- **అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 300
పోస్టులు - ఖాళీలు: అకౌంటెంట్స్ 20, యాక్చసరీస్ 2, జనరలిస్ట్స్ 223, లీగల్ 30, ఆటొమొబైల్ ఇంజనీర్స్ 15, మెడికల్ ఆఫీసర్స్ 10.
వయసు: 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష: అక్టోబరు 22న
దరఖాస్తు ఫీజు: రూ.600
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 18 నుంచి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.orientalinsurance.org.in/Career.jsp


బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర - సెక్యూరిటీ ఆఫీసర్ (మేనేజర్) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది
ఖాళీలు: 13
అర్హత: డిగ్రీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఆర్మీ/ నేవీ/ ఎయిర్‌ఫోర్స్/ పారా మిలిటరీ/ పోలీస్ విభాగాల్లో కనీసం అయిదేళ్ల అనుభవం + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.
వయసు: 25 - 40 ఏళ్ల మధ్య
వేతనం: రూ.31,705 నుంచి రూ.45,950 వరకు
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ప్రొబెషన్: రెండేళ్లు
దరఖాస్తు ఫీజు: రూ.600
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 12 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
దరఖాస్తు హార్డుకాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
వెబ్‌సైట్: www.bankofmaharashtra.in

భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?

భారత రాజ్యాంగం- చట్టాలు

1. ఈస్టిండియా కంపెనీ స్థాపన?
   1) 1600 డిసెంబరు 28 2) 1600 డిసెంబరు 29
   3) 1600 డిసెంబరు 30 4) 1600 డిసెంబరు 31
2. కలెక్టర్ పదవిని ఎప్పుడు సృష్టించారు?
   1) 1770 2) 1771 3) 1772 4) 1773
3. మొట్టమొదటి గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్?
   1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
   3) మన్రో 4) ఎవరూ కాదు
4. బెంగాల్ గవర్నర్ పదవిని బెంగాల్ గవర్నర్ జనరల్‌గా మార్చిన చట్టం?
   1) మొదటి చార్టర్ చట్టం - 1793
   2) రెండో చార్టర్ చట్టం - 1813
   3) మూడో చార్టర్ చట్టం - 1883
   4) రెగ్యులేటింగ్ చట్టం - 1773
5. భారతదేశంలో మొట్టమొదటి మున్సిపల్ కార్పొరేషన్ 1687లో ఎక్కడ ఏర్పాటు చేశారు?
   1) మద్రాసు 2) కలకత్తా 3) బొంబాయి 4) ఏదీకాదు
6. భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?
   1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
   3) విలియం బెంటింక్ 4) లార్డ్ మెకాలే
7. భారతదేశంలో ఆధునిక సివిల్ సర్వీస్ పితామహుడు?
   1) నెహ్రూ
   2) సర్దార్ వల్లభాయ్ పటేల్
   3) సుభాష్ చంద్రబోస్
   4) ఎవరూకాదు



8. ఇండియన్ పీనల్ కోడ్‌ను ఎప్పుడు చట్టం చేశారు?
   1) 1858 2) 1859 3) 1860 4) 1861
9. ప్రస్తుత(21వ) లా కమిషన్ చైర్మన్?
   1) ఎం.సి.సెతల్వాడ్ 2) ఎ.పి.షా
   3) బల్బీర్‌సింగ్ చౌహాన్ 4) ఎవరూ కాదు
10. 'సతి'ని ఎప్పుడు రద్దు చేశారు?
    1) 1853 2) 1828 3) 1829 4) 1830
11. ప్రపంచంలో తొలిసారిగా పోటీ పరీక్షలు నిర్వహించిన దేశం?
    1) రష్యా 2) చైనా 3) భారత్ 4) బ్రిటన్
12. భారతదేశంలో సివిల్ సర్వీస్ పితామహుడు?
    1) విలియం బెంటింగ్ 2) లార్డ్ మెకాలే
    3) కారన్ వాలిస్ 4) లార్డ్ రిప్పన్
13. కలకత్తా, బొంబాయి, మద్రాసు విశ్వవిద్యాలయాలను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1856 2) 1857
    3) 1859 4) 1860
14. భారతదేశంలో న్యాయ వ్యవస్థ పితామహుడు?
    1) లార్డ్ మేకాలే 2) కారన్ వాలిస్
    3) విలియం బెంటింగ్
    4) లార్డ్ రిప్పన్
15. మొట్టమొదటి ఇండియన్ సివిల్ సర్వీస్ అధికారి?
    1) రవీంద్రనాథ్ ఠాగూర్
    2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
    3) సుభాష్ చంద్రబోస్
    4) సురేంద్రనాథ్ బెనర్జీ
16. భారతదేశ మొట్టమొదటి వైశ్రాయి?
    1) లార్డ్ కానింగ్ 2) లార్డ్ మేయో
    3) లార్డ్ రిప్పన్ 4) ఎవరూ కాదు
17. భారతదేశ మొట్టమొదటి రాజ్య కార్యదర్శి?
    1) హంటర్ 2) చార్లెస్ ఉడ్స్
    3) లార్డ్ మెకాలే 4) ఎవరూ కాదు



తాళ్లపెల్లి సదయ్య
రామప్ప అకాడమీ
హన్మకొండ

పోటీ పరీక్షల ప్రత్యేకం

ఇండియన్ పాలిటీ

18. 1833లో లా కమిషన్ చైర్మన్?
    1) లార్డ్ మేయో 2) లార్డ్ మెకాలే
    3) లార్డ్ విలియం బెంటింక్ 4) ఏదీకాదు
19. 1857 సిపాయిల తిరుగుబాటుకు ఆద్యుడు?
    1) మంగళ్‌పాండే 2) తాంతియా తోపే
    3) నానా సాహెబ్ 4) కున్వర్‌సింగ్
20. సిపాయిల తిరుగుబాటును జాతీయ తిరుగుబాటుగా అభివర్ణించింది?
    1) సయ్యద్ అహ్మద్‌ఖాన్ 2) వి.డి.సావర్కర్
    3) నెహ్రూ 4) ఎవరు కాదు
21. పోర్టుపోలియో విధానాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1857 2) 1858 3) 1859 4) 1862
22. కలకత్తా, బొంబాయి, మద్రాసు హైకోర్టులను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1859 2) 1860 3) 1861 4) 1862
23. ప్రస్తుతం భారతదేశంలో హైకోర్టుల సంఖ్య?
    1) 21 2) 22 3) 23 4) 24
24. రౌలత్ చట్టాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1909 2) 1917 3) 1918 4) 1919
25. బ్రిటిష్ పార్లమెంట్‌కు ఎన్నికైన తొలి భారతీయుడు?
    1) దాదాబాయి నౌరోజి
    2) సత్యేంద్ర ప్రసాద్ సిన్హా
    3) సత్యేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు
26. భారతదేశంలో 'విభజించు - పాలించు' అనే విధానానికి బీజం వేసిన చట్టం?
    1) 1909 చట్టం 2) 1813 చట్టం
    3) 1853 చట్టం 4) 1833 చట్టం
27. మత నియోజకవర్గాల పితామహుడు?
    1) లార్డ్ మెకాలే 2) మార్లే
    3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు
28. ముస్లింలీగ్ స్థాపన?
    1) 1905 2) 1906 3) 1907 4) 1908
29. సూరత్‌లో కాంగ్రెస్ చీలిక?
    1) 1906 2) 1907 3) 1908 4) 1909
30. మాంటెంగ్ ప్రకటన ఎప్పుడు వెలువడింది?
    1) 1917 ఆగస్టు 20 2) 1917 ఆగస్టు 21
    3) 1917 ఆగస్టు 23 4) 1917 ఆగస్టు 25
31. ద్వంద్వ పాలన పితామహుడు ఎవరు?
    1) కారన్ వాలిస్ 2) విలియం డ్యూక్
    3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు
32. అలహాబాద్ హైకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?



    1) 1861 2) 1863 3) 1855 4) 1866
33. జలియన్‌వాలాబాగ్ దుర్ఘటన ఎప్పుడు జరిగింది?
    1) 1919 ఏప్రిల్ 13 2) 1919 ఏప్రిల్ 14
    3) 1919 ఏప్రిల్ 15 4) 1919 ఏప్రిల్ 16
34. ప్రభుత్వ ఖాతాల సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1919 2) 1920 3) 1921 4) 1922
35. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటును సూచించిన కమిటీ?
    1) లీ కమిటీ 2) హోలీ కమిటీ
    3) మాడ్డిమాన్ కమిటీ 4) ఏదీకాదు
36. నెహ్రూ నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
    1) 1927 2) 1928 3) 1929 4) 1930
37. జిన్నా నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
    1) 1927 2) 1928 3) 1929 4) 1930
38. కమ్యూనల్ అవార్డును ఎప్పుడు ప్రకటించారు?
    1) 1930 2) 1931 3) 1932 4) 1933
39. గాంధీ - అంబేద్కర్‌ల మధ్య పూనా ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
    1) 1930 2) 1931 3) 1932 4) 1933
40. భారత్ నుంచి బర్మాను ఎప్పుడు వేరు చేశారు?
    1) 1935 2) 1936 3) 1937 4) 1938
41. మౌంట్ బాటన్ ప్రణాళిక ఎప్పుడు వెలువడింది?
    1) 1947 జూన్ 3 2) 1947 జూన్ 4
    3) 1947 జూన్ 5 4) 1947 జూన్ 6
42. ఆర్‌బిఐని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1934 2) 1935 3) 1936 4) 1937
43. ఆర్‌బిఐకి తొలి భారతీయ గవర్నర్?
    1) ఎం.సి.సెతల్వాడ్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
    3) చింతామణి ద్వారాకానాథ్ దేశ్‌ముఖ్
    4) ఎవరూ కాదు
44. ప్రస్తుత(24వ) ఆర్‌బిఐ గవర్నర్ ఎవరు?
    1) ఉర్జిత్ పటేల్ 2) రంగరాజన్
    3) వై.వి.రెడ్డి 4) ఎవరూ కాదు
45. ఫెడరల్ కోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1935 2) 1936 3) 1937 4) 1938
46. భారతదేశంలో సుప్రీంకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1950 జనవరి 26 2) 1950 జనవరి 27
    3) 1950 జనవరి 28 4) 1950 జనవరి 29
47. స్థానిక సంస్థల పితామహుడు ఎవరు?
    1) లార్డ్ మెకాలే 2) లార్డ్ రిప్పన్
    3) లార్డ్ మేయో 4) ఎవరూ కాదు
48. సాధారణ బడ్జెట్ నుంచి రైల్వే బడ్జెట్‌ను ఎప్పుడు వేరు చేశారు?
    1) 1920 2) 1921 3) 1922 4) 1923
49. కేంద్రంలో ద్విసభా విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
    1) 1919 2) 1909 3) 1935 4) 1947
50. రాష్ట్రాల్లో ద్విసభ విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
    1) 1909 2) 1919 3) 1935 4) 1947

సమాధానాలు

1) 4	9) 3	17) 2	25) 1	34) 3	43) 3
2) 3	10) 3	18) 2	26) 1	35) 1	44) 1
3) 1	11) 2	19) 1	27) 3	36) 2	45) 3
4) 4	12) 3	20) 3	28) 2	37) 3	46) 3
5) 1	13) 2	21) 3	29) 2	38) 3	47) 2
6) 3	14) 2	22) 4	30) 1	39) 3	48) 2
7) 2	15) 2	23) 4	31) 2	40) 3	49) 1
8) 3	16) 1	24) 4	32) 4	41) 1	50) 3
			33) 1	42) 2	

JOBS ఉద్యోగాలు

కెన్ ఫిన్ హోమ్స్

కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలోని కెన్ ఫిన్ హోమ్స్ లి. - క్లరికల్ కేడర్‌లో **ప్రొబెషనరీ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 30

బ్రాంచ్‌ల వారీ ఖాళీలు: బెంగళూరు 8, చెన్నై 4, హైదరాబాద్ 5, ముంబై 4, జైపూర్ 2, భోపాల్ 1, ఇండోర్ 1, ఢిల్లీ/ నొయిడా/ గ్రేటర్ నొయిడా 5

అర్హత: మే 1 నాటికి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. డేటా ఎంట్రీలో ప్రావీణ్యం + కంప్యూటర్ అప్లికేషన్స్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో నైపుణ్యం ఉండాలి.

వయసు: 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.

ప్రొబెషన్: ఏడాది

ఎంపిక: షార్ట్ లిస్టింగ్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా

దరఖాస్తు ఫీజు: రూ.100

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14

వెబ్‌సైట్: www.canfinhomes.com/jobapplication.php, www.canfinhomes.com

ఇస్రో

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖా స్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 128

పోస్టులు - ఖాళీలు: లైట్ వెహికిల్ డ్రైవర్ ఎ 50, హెవీ వెహికిల్ డ్రైవర్ ఎ 76, స్టాఫ్ కార్ డ్రైవర్ 2

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28

వెబ్‌సైట్: www.isro.gov.in

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ - **అప్రెంటిస్‌ల** నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 24

డిగ్రీ అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 2, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2

డిప్లొమా అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 3, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2

టెక్నికల్ ఒకేషనల్ అప్రెంటిస్‌లు: మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ 3, ఆఫీస్ సెక్రటరీ/ స్టెనోగ్రఫీ 3, పర్చేజింగ్ & స్టోర్ కీపింగ్ 3

అర్హత: అభ్యర్థులు సంబంధిత విభాగంలో డిగ్రీ / డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.

ట్రైనింగ్: ఏడాది

స్టయిపెండ్: గ్రాడ్యుయేట్స్‌కు రూ.4984, డిప్లొమా అభ్యర్థులకు రూ.3542, టెక్నీషియన్స్‌కు రూ.2758 చెల్లిస్తారు.

ఎంపిక: అకడమిక్ మెరిట్, వైవా, మెడికల్ టెస్ట్

ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14

చిరునామా: General Manager/Grey Iron Foundry, Jabalpur - 482009

జెఎన్‌టిబిజిఆర్‌ఐ

జవహర్‌లాల్ నెహ్రూ బొటానికల్ గార్డెన్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (జెఎన్‌టిబిజిఆర్‌ఐ)- తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.

మొత్తం ఖాళీలు: 46

పోస్టులు - ఖాళీలు: జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో(బోటనీ 21, బయోటెక్నాలజీ/ బయో ఇన్ఫర్మాటిక్స్ 2, కెమిస్ట్రీ/ బయో కెమిస్ట్రీ/ అనలిటికల్ కెమిస్ట్రీ 4, మైక్రో బయాలజీ/ ఇంటిగ్రేటెడ్ బయాలజీ 2, జువాలజీ/ వైల్డ్ లైఫ్ బయాలజీ 1), ప్రాజెక్ట్ అసిస్టెంట్(బోటనీ/ అగ్రికల్చర్/ హార్టికల్చర్ 13), కంప్యూటర్ అసిస్టెంట్ (బోటనీ) 2, సిస్టం అడ్మినిస్ట్రేటర్ 1

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఫస్టుక్లాస్ మార్కులతో ఎమ్మెస్సీ/ బిఎస్సీ/ బిటెక్ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.

స్టయిపెండ్: విభాగాన్ని అనుసరించి రూ.19000 నుంచి రూ.25000 వరకు ఇస్తారు.

వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 36 ఏళ్లు ఉండాలి.

ఇంటర్వ్యూ: ఆగస్టు 22, 23, 24న

వేదిక: JNTBGRI, Karmiancode, PO, Pacha Palode, Thiruvanthapuram 695562

వెబ్‌సైట్: www.jntbgri.res.in

ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డిని వినియోగించుకోవాలి : ఎంపీడీవో కృష్ణకుమారి

లింగపాలెం : మండలంలో ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్డి కలిగి ఉండడంతో పాటు వాటిని వినియోగించుకోవాలని ఎంపీడీవో కృష్ణకుమారి తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని 20 పంచాయతీల్లో కార్యదర్శులు ఆయా గ్రామాల్లోని ఇంటింటికి తిరిగి మరుగుదొడ్డి ఉన్నదీ.. లేనిదీ సర్వే చేస్తున్నారన్నారు. ఈ సర్వే ఈనెల 15వ తేదీ నాటికి పూర్తి చేయాలని కార్యదర్శులను ఆదేశించామన్నారు. బహిరంగ మలవిసర్జన చేయడం వల్ల అంటువ్యాధులు ప్రబలుతాయనేది అందరూ అవగాహన చేసుకోవాలన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లో ప్రతి ఒక్కరికీ మరుగుదొడ్డి ఉండాలన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం
ఏర్పాటు చేస్తారా ?

పట్టణంలో హాట్ టాపిక్‌గా మారిన చర్చ

జిల్లాలోనే పెద్ద నియోజకవర్గంతో పాటు రాజకీయ చైతన్యం కలిగిన ప్రాంతంగా చింతలపూడికి పేరుంది. అంతటి ప్రాధాన్యం గల నియోజకవర్గంలో ఇప్పటివరకు అధికార పార్టీకి టీడీపీ కార్యాలయం లేదంటే నమ్మశక్యం కాదు. కానీ ఇది నిజమే.. ఈ నియోజకవర్గం దివంగత మంత్రి కోటగిరి విద్యాధరరావు ఉన్నప్పటి నుంచి పార్టీకి కంచు కోటగా ఉండేది. అప్పటి నుంచి పార్టీ తన హవాను కొనసాగిస్తున్నప్పటికీ శాశ్వతమైన పార్టీ కార్యాలయం మాత్రం లేదు. ప్రస్తుతం ఎమ్మెల్యే పీతల సుజాత కూడా మంత్రిగా కొనసాగిన వారిలో ఒకరు అయినప్పటికీ కార్యాలయం లేదు. కనీసం ఇప్పటికైనా నియోజకవర్గ ప్రజలు తమ వినతులను సమర్పించేందుకు కార్యాలయం ఏర్పాటు చేస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. వీరి ఆశ నెరవేరేనో లేదో వేచి చూడాలి..

చింతలపూడి : నియోజకవర్గ కేంద్రమైన చింతలపూడిలో ఇప్పటివరకు అధికారపార్టీకి పార్టీ కార్యాలయం లేదు. కనీసం ఇప్పటికైనా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభిస్తారా ? అని నాయకులు, కార్యకర్తలు, ప్రజల మధ్య చర్చలు పట్టణంలో హాట్‌టాపిక్‌గా మారాయి. అధికార పార్టీకి గ్రామస్థాయి నుంచి సంస్థాగతమైన నిర్మాణం ఉంది. ప్రతిపక్ష పార్టీలన్నింటికి పార్టీ కార్యాలయాలు ఉండగా, అధికారపార్టీకి కనీసం నిలువనీడ కోసం కార్యాలయం కూడా లేదు. ఎన్నికలు జరిగి మూడేళ్లయినా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కూడా ప్రారంభించలేదు. గత ప్రభుత్వాల పాలనలో క్యాంపు కార్యాలయాల ఏర్పాటు తరచూ గ్రామాల్లో ప్రజలతో కలుసుకుని, అధికారులతో సమీక్షలు జరిగేవి. ప్రస్తుతం అవన్నీ దూరంగా ఉన్నాయంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నికల్లో నాన్‌లోకల్ అభ్యర్థిగా సుజాతను ఎంపిక చేసి పోటీకి నిలబెట్టినప్పటికీ ప్రజలు గౌరవించి గెలిపించారని, ఎన్నికల్లో మీ సోదరిగా ఆదరిస్తే ఇక్కడే ఉండి సేవలు అందిస్తానని గ్రామగ్రామాన ప్రచారం కూడా జరిపారు. ఇప్పుడు ప్రజలకు దూరమయ్యారా.. ? అని ఇటు నాయకులు, అటు ప్రజల్లోనూ విమర్శలు ఉన్నాయి. నాయకులైనా, సామాన్యులైనా ఆమెను కలుసుకోవాలంటే జిల్లా కేంద్రం 70 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో పేదలకు అందే సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయో లేదో సమీక్షలు కూడా అందడం లేదు. ఇప్పటికే ఆ పార్టీలో విభేదాలు తారస్థాయికి రోడ్డెక్కాయి. కనీసం ఇప్పటికైనా క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసి ప్రజలకు దగ్గరైతే విభేదాలు తొలగి ప్రజలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందే అవకాశం ఉంటాయని సీనియర్లు భావిస్తున్నారు.



తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయం (ఫైల్)

డాక్టర్ సలహా



పిల్లలందరికీ ఎంఆర్ టీకా వేయించండి

డాక్టర్ అర్షా ఫిర్దోష్
వైద్యాధికారిణి, రాఘవాపురం

తట్టు, రుబెల్లా వ్యాధుల ద్వారా వస్తున్న మృతుల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా ఎంఆర్ టీకా ప్రత్యేక డ్రైవ్‌గా ప్రభుత్వం చేపట్టింది. ఈ వ్యాధుల వల్ల పిల్లల్లో చెవుడు, మెదడు, గుండెకు సంబంధించిన ఎదుగుదల సక్రమంగా లేకపోవడం వల్ల బుద్ధిమాంద్యం ఏర్పడుతుంది. వీటి వల్ల ఒక్కోసారి ప్రాణాంతకంగా మారుతుంది. 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా టీకా వేయించాలి. పుట్టిన పిల్లలకు వ్యాధి నిరోధక టీకా కార్యక్రమంలో ఇక నుంచి ఈ టీకా కూడా చేరుతుంది.

● చింతలపూడి



● గ్యాస్ సమాచారం

చింతలపూడి గాయత్రి (భారత్) గ్యాస్ ఏజెన్సీ బుధవారం గ్యాస్ సరఫరా చేసే ప్రాంతాలు..

వెలగలపల్లి, పాతిమాపురం, ప్రగడవరం, శంఖుచక్రపురం, దేశవరం, తెడ్లం, జీలకర్రగూడెం, అన్నపనేనివారిగూడెం, కంఠమనేనివారిగూడెం, ఆసన్నగూడెం, కళ్ళచెరువు, బాదరాల, ముడిచర్ల, తడికలపూడి, వీరిశెట్టిగూడెం, కామవరపుకోట, కొత్తూరు

● **గ్యాస్ బుకింగ్ కోసం ఫోన్ నెంబర్లు**
08823 - 222340,223655,223440
ఆన్‌లైన్ బుకింగ్ కోసం : 9440156789

● చింతలపూడి

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

చింతలపూడి	: 98856 65001
కామవరపుకోట	: 98662 37516
లింగపాలెం	: 94413 89314

● సినిమాలు

చింతలపూడి :

శ్రీరత్నమినీ	ఏజెంట్ భైరవ
శ్రీరత్న	గౌతమ్‌నంద
గౌరి	స్పైడర్‌మాన్
శారదామినీ	నక్షత్రం

వ్యవసాయాధికారుల సూచనలతో అధిక దిగుబడులు

ఏవో రాధిక

లింగపాలెం : వ్యవసాయాధికారుల సూచనల మేరకు రైతులు సాగుచేస్తే అధిక దిగుబడులు సాధ్యమని ఏవో డి.రాధిక అన్నారు. మంగళవారం రంగాపురం, ములగలంపాడు గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాన్ని రైతులు సాగు చేసిన వరి పంటలను వ్యవసాయాధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి పొలాల్లో కాండం తొలుచుపురుగు, ఆకుముడత పురుగు అక్కడక్కడ ఆశించినట్టు గుర్తించామన్నారు. వీటి నివారణకు గాను క్లోరోఫైరిఫాస్ 2 మిల్లీ లీటర్లు ఒక లీటరు నీటికి కలిపి గాని, మోనోక్రోటోఫాస్ 1.6 మిల్లీ లీటరు ఒక లీటరు నీటికి కలిపి ఎకరానికి 200 లీటర్ల మందు ద్రావణం పిచికారీ చేయాలన్నారు. లేదా ఎకరానికి 10 కేజీల కార్బోఫ్యూరాన్ గుళికలు వేసుకోవడం వల్ల కాండం తొలుచు పురుగు, ఆకుముడత పురుగులు నివారించుకోవచ్చని రైతులకు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి జె.నరసింహరాజు, ఎంపీఈవో శ్రీకాంత్, టీడీపీ మండల అధ్యక్షుడు మునునూరి రాము, రైతులు బాల లక్ష్మణరావు, ఇనుగంటి సుధీర్‌బాబు, బూచి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



రంగాపురం గ్రామంలో వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

మీకోసం ఫిర్యాదుపై విచారణ

నివేదికను డీపీవోకు అందిస్తాం
డీఎల్‌పీవో అమ్మాజీ

చింతలపూడి : ఇటీవల నిర్వహించిన 'మీకోసం' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భాస్కర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో భాగంగా జంగారెడ్డిగూడెం డీఎల్‌పీవో అమ్మాజీ ఆధ్వర్యంలో చింతలపూడిలో పడాల వారి వీధిలో మంగళవారం విచారణ చేపట్టారు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం చింతలపూడి పంచాయతీలో పడాలవారి వీధిలో పంచాయతీకి ఇచ్చిన ప్లానింగ్ ప్రకారం ముఖద్వారంలో నిర్మాణం జరగలేదని పడాల వీరేంద్రనాథ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో వీధి ముఖద్వారంలో చేపట్టిన నిర్మాణ భవనాలను ఆమె సమక్షంలో సిబ్బంది కొలతలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మాజీ మాట్లాడుతూ పంచాయతీకి ఇచ్చిన ప్లానింగ్ ప్రకారం నిర్మాణాలు ఉన్నాయో లేదో ఫిర్యాదు మేరకు పరిశీలిస్తున్నామని, దీనిపై రికార్డులు పరిశీలించి జిల్లా పంచాయతీ అధికారికి నివేదిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ రాజగోపాల్, చింతలపూడి పంచాయతీ కార్యదర్శి కత్తి జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.


కొలతలు తీసుకుంటున్న పంచాయతీ సిబ్బంది

ఇంకా 50 శాతం బియ్యం కూడా పంపిణీ కాలేదు

రేషన్ డీలర్ల మండల నాయకుడు సత్యనారాయణ

చింతలపూడి : మండలంలో ఇప్పటివరకు డీలర్ల వద్ద 50 శాతం బియ్యం కూడా పంపిణీ కాలేదని రేషన్ డీలర్ల మండల నాయకుడు కానుమోలు సత్యనారాయణ తెలిపారు. వినియోగదారుల వేలిముద్రలు ఇబ్బందులు, మిషన్ల ఇబ్బందులు తదితర ప్రభుత్వ నిబంధన మేరకు లబ్ధిదారులు తీసుకు వెళ్లడం కూడా తగ్గించారని తెలిపారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఇటీవల ప్రతినెల 5వ తేదీలోగా రేషన్ తీసుకోవాలన్న ప్రచారం వల్ల మిషన్లు పనిచేయకపోవడంతో విసుగు చెంది రెండు, మూడునెలలుగా 50 శాతం కూడా బియ్యాన్ని తీసుకువెళ్లడం లేదన్నారు. 15వ తేదీ వరకు రేషన్ ఇస్తారని తెల్లకార్డుదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

సంక్షిప్త సమాచారం..

రాహుల్‌గాంధీపై విమర్శలు తగవు

చింతలపూడి : రాష్ట్ర మంత్రి పైడికొండల మాణిక్యాలరావు తమ నాయకుడు రాహుల్‌గాంధీపై చేస్తున్న విమర్శలు తగవని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మారుమూడి థామస్ మంగళవారం ఓ ప్రకటనలో ఖండించారు. ఇటీవల జిల్లాలోని పర్యటన సందర్భంగా రాహుల్‌పై మంత్రి చేసిన వ్యాఖ్యలు అభ్యంతకరంగా ఉన్నాయన్నారు. ఇకపై ఇటువంటి వ్యాఖ్యలు చేస్తే పార్టీ నాయకులు, కార్యకర్తలు సహించమన్నారు.

రేపు విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలి

చింతలపూడి : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం చేపడుతున్న విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి ఎం.గోపాలకృష్ణ అన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. 'బడి పిలుస్తోంది' అంటూనే బడులు, హాస్టళ్లు మూసివేస్తున్నారని, ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయడం లేదన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, ఇందుకు సమగ్రచట్టం తేవాలన్నారు. ఒకే పన్ను దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నప్పుడు ఈ ఫీజుల విషయంలో తేడా ఏమిటన్నారు. సమావేశంలో చందన, శశిపవన్, అశోక్, బాబు, గణేష్ పాల్గొన్నారు.

30 నుంచి అష్టలక్ష్మీయాగం

చింతలపూడి : చింతలపూడిలో అష్టలక్ష్మీయాగం ఈ నెల 30వ తేదీ నుంచి అక్టోబరు 9వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్టు అనకాపల్లి అష్టలక్ష్మీ పీఠాధిపతి పీతాంబరం రఘునాథాచార్యస్వామి తెలిపారు. యాగాలు చేయడం వల్ల సమాజానికి, ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. ఇక్కడ జరిగే ఈ యాగం 17వ కార్యక్రమమని, ఈ యాగానికి ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల నుంచి ఐదుగురు పీఠాధిపతులు, 50 మంది పండితులు పాల్గొంటారని తెలిపారు. దీనికి సంబంధించి బుధవారం బ్రోచర్ ఆవిష్కరణ జరుగుతుందని, భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

నేటి కార్యక్రమాలు

- ప్రపంచ గిరిజన దినోత్సవం సందర్భంగా నామవరం గ్రామంలో లంబాడీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాల కార్యక్రమం జరుగుతుంది.
- ఎమ్మెల్యే పీతల సుజాత చింతలపూడి రైతుబజార్‌ను ప్రారంభించి ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమంలో పాల్గొంటారు.

వృద్ధులకు అన్నదానం

పెదపాడు : పెదపాడు బస్టాండ్ సెంటర్‌లో ఉన్న అభయాంజనేయస్వామి దేవాలయం వద్ద వృద్ధులు, వికలాంగులకు మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పెదపాడు, చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వృద్ధులు, వికలాంగులు పాల్గొన్నారు. పెదపాడు గ్రామానికి చెందిన నర్రా ప్రభాకరరావు జ్ఞాపకార్థం వారి భార్య సావిత్రి, కుమారుడు నర్రా సుబ్రహ్మణ్యంల ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని నిర్వాహకులు ఆర్.రాము తెలిపారు. అన్నదానం అనంతరం దేవాలయం వద్ద ఆంజనేయస్వామి భజన మండలి సభ్యులచే భజన కార్యక్రమం నిర్వహించారు.

డాక్టర్ సలహా



కాచి చల్లార్చిన నీటిని తాగాలి

డాక్టర్ ఎస్.మనోజ్‌కుమార్, పీహెచ్‌సీ వైద్యాధికారి, పెదవేగి.

"వర్షాకాలంలో వాతావరణంలో వచ్చే మార్పులతో వ్యాధులు ప్రభలే అవకాశం ఉంది. నీటి కాలుష్యం కారణంగా మలేరియా జ్వరాలు, జిగట (అమీబియాసిస్) విరేచనాలు వస్తాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని సరైన ఆరోగ్యం సం రక్షణ చర్యలు తీసుకోవాలి. నిల్వ ఉన్న ఆహారాన్ని తీసుకోకూడదు. వర్షాలతో దోమల లార్వా పెరిగే అవకాశాలు ఎక్కువ. దీన్ని దృష్టిలో పెట్టుకుని మురుగు గుంతలు లేకుండా చూడాలి. ప్రధానంగా ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పడాలి. కాచి చల్లార్చిన, క్లోరినేషన్ చేసిన నీటిని మాత్రమే తాగాలి. జ్వరాలు వస్తే నిర్లక్ష్యం చేయకుండా సమీపంలో ఉన్న ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకుని, సక్రమంగా మందులు వాడాలి."

● పెదవేగి



రోడ్డుపై పడవేసిన చెత్తాచెదారం

స్వచ్ఛభారత్‌కు తూట్లు

దెందులూరు : పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పదే పదే ప్రచారం నిర్వహిస్తున్నా గ్రామాల్లో కొంతమంది తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. దెందులూరు మండలం కొవ్వలి నుంచి దెందులూరు జాతీయ రహదారి మీదుగా వెళ్లే ప్రధాన రహదారిపై ఇళ్ళల్లో వాడేసిన చెత్తా చెదారం, పిచ్చి మొక్కలను పడేస్తున్నారు. కారణంగా వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు రోడ్డుపై చెత్త వేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

హలో ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

దెందులూరు : 9912392539
పెదపాడు : 9491555163
పెదవేగి : 9440614633

రైతాంగానికి అండగా ఉంటా

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

పెదపాడు : కష్టానష్టాల కోర్చి ఆరుగాలం శ్రమతో పంటలను పండిస్తున్న రైతాంగానికి పంటల సాగులో అన్ని విధాలుగా అండగా ఉంటానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. కృష్ణా డెల్టా పరిధిలో నాట్లు వేసిన రైతాం గానికి అవసరమైన సాగునీటిని అందజేసేందుకుగాను ఏలూరు సమీపంలో కృష్ణా కాలువకు వేసిన అడ్డకట్టను పెదపాడు మం డల రైతాంగంతో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ అందు బాటులో ఉన్న సాగునీరు, కురిసిన వర్షాలతో రైతాంగం నాట్లు వేసుకున్నారని, ఇంకా కొంతమంది రైతులు సాగునీరు అందుబాటులోకి రాక నీటి కోసం ఎదురు చూస్తున్నారని, వీరం దరికీ పట్టిసీమ ద్వారా విడుదలయ్యే నీటిని పైపుల ద్వారా మళ్లించి సాగునీరందించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.



రైతులతో కలిసి కృష్ణా కాలువపై వేసిన అడ్డుకట్టను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు గుత్తా అనిల్, నీటి సంఘాల అధ్యక్షులు బొప్పిడి కాశీబాబు, కొమ్మన లక్ష్మణ మోహన్ (బుడ్డి), నెక్కంటి కలికేశ్వరరావులతో పాటుగా ఖండవల్లి జరహో, పొట్లూరి యుగంధర్, అనగాని రఘ తదితరులు పాల్గొన్నారు.

ఏంఆర్ టీకాతోనే తట్టు, రుబెల్లా వ్యాధులు దూరం

దెందులూరు : తట్టు, పొంగు వ్యాధులు అత్యంత ప్రమాదకరమైనవని, వాటిని నివారించేందుకు ప్రభుత్వం ఉచితంగా వ్యాక్సిన్స్‌లు వేస్తోందని దెందులూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ మాగంటి సురేంద్రనాథ్ చౌదరి అన్నారు. దెందులూరు మండలం సోమవరప్పాడులో మంగళవారం తహసీల్దార్ సత్యనారాయణతో కలిసి పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో రుబెల్లా వ్యాక్సిన్ వేస్తున్న శిబిరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది నెలల నుంచి 15 సం వత్సరాలలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా వ్యాక్సిన్ వేసేలా సిబ్బంది చర్యలు తీసు కోవాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, అంగన్‌వాడీ, ఆశా, వాలంటీర్లు పాల్గొన్నారు.

పెదవేగి : తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ళ లోపు చిన్నారులకు తట్టు(మీజిల్స్), రుబెల్లా వ్యాధుల నుంచి సంరక్షణకు కోసం ఎంఆర్ టీకాలను వేస్తున్నామని పెదవేగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎస్.మనోజ్‌కుమార్ తెలిపారు. పెదవేగిలోని ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో ప్రిన్సిపాల్ ఎన్.సంజీవరావు సమక్షంలో 560 మంది విద్యార్థులకు ఎంఆర్ టీకాలను మంగళవారం వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోజ్‌కుమార్ మాట్లాడుతూ మీజిల్స్, రుబెల్లా ప్రాణాంతక వ్యాధులని, వాటి నిర్మూలన టీకాలతోనే సాధ్యమని అన్నారు.



సోమవరప్పాడులో విద్యార్థికి టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

పెదపాడు : తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల లోపు చిన్నారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అందజేసే ఎంఆర్ టీకాతో పూర్తిస్థాయిలో ఆరోగ్య భద్రత ఉంటుందని సెయింట్ ఆగస్టీన్ ప్రిన్సిపల్ సిస్టర్ ఎన్.అరుణ తెలిపారు. పెదపాడులోని సెయింట్ ఆగస్టీన్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థులందరికీ ఎంఆర్ టీకాలను పెదపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద బృందం మంగళవారం వేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బందితో పాటుగా హైస్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలి

పెదపాడు : ఈనెల తొమ్మిదో తేదీన రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఆలిండియా కిసాన్ సభ (ఏఐకేఎస్) ఇచ్చిన పిలుపు మేరకు ఏలూరు కలెక్టరేట్ ముందు రైతు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ తెలిపారు. పెదపాడు మండలంలోని కొత్తూరు, కొత్తముప్పర్రు, తాళ్లగూడెం, పెదపాడు, నాయుడుగూడెం గ్రామాల్లో ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో కె.శ్రీనివాస్ మాట్లాడుతూ స్వామి నాథన్ కమీషన్ సిఫార్సుల ప్రకారం అన్ని పంటలకు మద్దతు ధరలు పెంచాలని కోరారు. మోదీ అధికారంలోకి వస్తే రైతులకు అచ్ఛేదిన్ (మంచిరోజులు) వస్తాయని ప్రచారం చేశారని, కనీస ధరలు కూడా రాక రైతులు చచ్చేదిన్ రోజులు కొనసాగుతున్నాయని ఎద్దేవా చేశారు. ప్రతీ అరగంటకు దేశంలో ఒక రైతు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగ ఆత్మహత్యలు నివారించాలని, రైతులు, కౌలు రైతులకు పంట రుణాలు, వడ్డీ రాయితీ బకాయిలు, నష్టపరిహారాలు ఇవ్వాలని ఎరువులు, పురుగుమందుల ధరలు తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కృష్ణా డెల్టా రైతులకు సాగు నీరందించాలన్నారు. సమావేశంలో పల్లపోతు రెడ్డియ్య, పలువురు రైతులు పాల్గొన్నారు.

దెందులూరు : ప్రభుత్వం ఇప్పటివరకు రైతులు, కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వలేదని, వడ్డీ వ్యాపారస్థుల



సమావేశంలో మాట్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్

దగ్గర అప్పులు చేసి వ్యవసాయం చేస్తున్నారని, వెంటనే వారికి రుణాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.శ్రీనివాస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. దెందులూరు, కొవ్వలి, సత్యనారాయణపురం గ్రామాల్లో మంగళవారం వరి పొలాలను, కౌలు పొలాలను ఆయన పరిశీలించారు. కౌలు రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ పనులు ప్రారంభమై నెలకావస్తున్న నేటికీ రుణాలు ఇవ్వకపోవడం వలన అప్పుల ఊబిలోకి రైతన్నలు కూరుకుపోతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే నకిలీ పురుగు మందులను అరికట్టి నాణ్యమైన పురుగు మందులు, ఎరువులను సబ్సిడీపై రైతులకు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో కౌలు రైతులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ సత్యనారాయణ

ఆటపాటలతో కూడిన విద్యనందించాలి

దెందులూరు : ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన పౌష్టికాహారం, గుడ్డు, పాలు, ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తోందని, ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎస్.సత్యనారాయణ కోరారు. గోపన్నపాలెం శివారు మసీదుపాడులో మంగళవారం అంగన్‌వాడీ కేంద్రాన్ని తహసీల్దార్ సత్యనారాయణతో కూడిన అధికారుల బృందం పరిశీలించింది. చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించడంతోపాటు వారికి సులువుగా అర్థమయ్యే విధంగా విద్యను అందించి మంచి పేరు తెచ్చుకోవాలని అంగన్‌వాడీలకు తహసీల్దార్ సూచించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలకు స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్, ఆయా, సిబ్బంది పాల్గొన్నారు.



రైతులతో వ్యవసాయాధికారి శ్రీనివాసరాజు

సరైన విధానాలతోనే మేలైన దిగుబడులు

పెదవేగి : సాగులో పాటించే సరైన యాజమాన్య విధానాలే మేలైన దిగుబడులకు దోహదపడతాయని పెదవేగి మండల వ్యవసాయాధికారి ఎల్.శ్రీనివాసరాజు అన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా పెదవేగి మండలం వం గూరు, కవ్వగుంట గ్రామాల్లో మంగళవారం క్షేత్ర సందర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పంట పొలాలను పరిశీలించి, సాగులో పాటించాల్సిన పద్ధతులు, విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. దిగుబడుల్లో పెరుగుదల మనం పాటించే సాగు విధానంపై ఆధారపడి ఉంటుందని, సకాలంలో, సరైన రీతిలో సాగు చేస్తే ఆశించిన దిగుబడులను రాబట్టవచ్చని ఆయన రైతులకు సూచించారు. పలువురు రైతులు జింక్ సల్ఫేట్, జిప్సమ్‌ను ఉచితంగా అందించాలని, టార్పాలిన్(పరదాలు)లను రాయితీపై అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కవ్వగుంట సర్పంచ్ సుగసాని లక్ష్మీకాంతం, వంగూరు సర్పంచ్ కళావతి, ఎంపీటీసీ సభ్యురాలు సుంకర హనుమకుమారి భాస్కర్, ఏఈవో నారాయణమూర్తి, ఎంపీఈవోలు సత్యనారాయణ, శైలజ, రైతులు పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

పెదవేగి : ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు ఎంతోకాలంగా పోరాటం చేస్తున్నారని, వర్షాకాల సమావేశాల్లో పార్లమెంట్‌లో బిల్లుకు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు పెదవేగి తహసీలార్ ఎండీ.నజముల్లాషాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి యర్రా నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి మాదిగలను పావుగా ఉపయోగించుకుందని ఆరోపించారు. కష్టాలను ఎదుర్కోవడానికి పెద్ద మాదిగగా ముందు నిలుస్తానని ఎన్ని కల ముందు చెప్పిన చంద్రబాబు సీఎం అయ్యాక మాట మార్చారని అన్నారు. ఇకనైనా ఇచ్చిన హామీని నేరవెర్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టేలా కేంద్ర, రాష్ట్రాలపై ఒత్తిడి తేవాలని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గొట్టేటి స్టాలిన్, అబ్బదాసరి శౌరి, దొండపాటి బాలస్వామి, విజయకుమార్, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

పదాలు కనుక్కోండి



నవ్వుల్ నవ్వుల్

టింకు : అరేయ్ బిట్టూ! మా టామీ మీ ఇంటి కన్నా ఎక్కువ ఎత్తు ఎగరగలదు తెలుసా?

బిట్టు : అంత సీను లేదు రా! నేను నమ్మను.

టింకు : చూడు మా టామీ ఎగిరింది. మరి మీ ఇల్లు ఎగురుతుందా?

బిట్టు : !!!!!!!!!!!!





బుల్‌ఫైట్ తెలుసు. స్ట్రీట్ ఫైట్ తెలుసు. కానీ ఫుడ్‌ఫైట్ గురించి తెలుసా! వేల మంది ఒకచోట గుమికూడి రోడ్లపై టన్నుల కొద్దీ టొమాటోలు కుమ్మరించి వాటితో కొట్టుకోవడమే ఫుడ్‌ఫైట్. స్పెయిన్ దేశంలోని బ్యునెల్‌లో ఈ ఫుడ్‌ఫైట్ జరుగుతుంది. ప్రతి ఏడాది ఆగస్టు నెల చివరి బుధవారంలో జరిగే ఈ ఫుడ్‌ఫైట్‌ను చూడటానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వెళుతుంటారు.



అతి పెద్ద టొమాటో ఫైట్

బ్యునెల్....

స్పెయిన్‌లో చిన్న ఊరు. అక్కడి జనాభా తొమ్మిది వేలే. కానీ, ఆగస్టు నెల చివరి బుధవారం వచ్చిందంటే చాలు రోడ్లన్నీ జనమయం అవుతాయి. ఎక్కడ చూసినా టొమాటోలే కనిపిస్తాయి. 'వరల్డ్ బిగ్గెస్ట్ ఫుడ్‌ఫైట్'గా పిలిచే ఈ వేడుకను తిలకించడానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వస్తుంటారు. 2013లో సుమారు 50 వేల మంది ఈ ఫైట్‌లో పాల్గొనడానికి వచ్చారట. అంత మంది పాల్గొనడం కష్టమని భావించిన నిర్వాహకులు లాటరీ సిస్టమ్‌ను పెట్టి 20 వేల మందిని ఎంపిక చేశారు. ఈ ఫుడ్‌ఫైట్‌కు ఉన్న క్రేజ్ అది.

ఎలా మొదలయింది?

ఈ టొమాటో ఫుడ్‌ఫైట్ సంప్రదాయంగా వస్తోంది. అయితే ఇది ఎలా మొదలయిందీ అనే విషయం కచ్చితంగా తెలియదు. రకరకాల కథనాలు చెబుతుంటారు. 1944-45లో మొదటి సారి ఫుడ్‌ఫైట్ జరిగింది. స్నేహితుల మధ్య ఆహారం కోసం జరిగిన పోరు అని చెబుతుంటారు. ప్రమాదవశాత్తు ఒక లారీ బోల్తా పడటం వల్ల మొదలయిందని అంటుంటారు. అన్నింటికన్నా ఎక్కువ ప్రాచుర్యంలో ఉన్న కథనం ఏమిటంటే ఒక రోజు టౌన్‌లో ఉత్సవాలు జరుగుతున్న సమయంలో సిటీ కౌన్సిల్‌మెన్ పాలనపై అసంతృప్తితో ఉన్న ప్రజలు టొమాటోలతో దాడి చేశారట. ఫుడ్‌ఫైట్ ఎలా మొదలయినా దాన్ని బాగా ఎంజాయ్ చేయడంతో మరుసటి సంవత్సరం కూడా నిర్వహించారు. అలా అది ప్రతి ఏడాది జరుగుతూ వచ్చింది. అయితే ఫ్రాన్సిస్కో ఫ్రాంకో పాలన సమయంలో ఫుడ్‌ఫైట్‌కు ఎలాంటి సంప్రదాయ ప్రాముఖ్యత లేకపోవడంతో ఆ రోజు సెలవును రద్దు చేశారు. అయితే 1970లో ఆయన తరువాత మళ్లీ సెలవును పునరుద్ధరించారు. పట్టణాన్ని రక్షించే దేవతలైన ల్యూయిస్ బెర్ట్రాన్, మారె ది డ్యూ డేల్స్ గౌరవార్థం ఈ పండుగను నిర్వహిస్తున్నారు.



సందడే సందడి

ఉదయం 11 గంటలకు టౌన్ సెంటర్‌లోకి టొమాటోలతో ట్రక్కులన్నీ చేరుకుంటాయి. తరువాత రెండు అంతస్తుల పొడవున్న ఒక పొడవాటి కర్రకు గ్రీజును పూసి సెంటర్లో పాతుతారు. దాన్ని పైకి ఎక్కిన తరువాతే ఫుడ్‌ఫైట్ మొదలవుతుంది. ఫుడ్‌ఫైట్ ప్రారంభానికి సంకేతంగా నీటి ఫిరంగులను ప్రయోగిస్తారు. దాంతో పండుగ మొదలవుతుంది. వేల మంది టొమాటోలతో కొట్టుకోవడం మొదలుపెడతారు. సరిగ్గా ఒక గంట తరువాత ఫైట్ ముగుస్తుంది. అప్పుడు ఎవ్వరూ కూడా టొమాటోలు విసరడం చేయరు. వెంటనే టౌన్‌లోని వీధులన్నీ శుభ్రం చేసే కార్యక్రమం మొదలవుతుంది. పర్యాటకులు దగ్గరలో ఉన్న బ్యునెల్ నదిలో స్నానం చేస్తారు. మొత్తంగా ఫుడ్‌ఫైట్ మరచిపోలేని మధురానుభూతిని అందిస్తుంది.



ఈ ఫుడ్‌ఫైట్‌లో పాల్గొనే వారు కొన్ని రూల్స్ పాటించాలి. అవి...

- పదునైన వస్తువులు, బాటిల్స్ తీసుకెళ్లకూడదు.
- ఇతరుల టీషర్టులు చింపకూడదు.
- టొమాటోలు విసిరే ముందు తప్పకుండా చిదమాలి.
- టొమాటోలను తీసుకొచ్చిన లారీలకు దూరంగా ఉండాలి.

దారి కనుక్కోండి



ఇది నిజం !



థాయ్‌లాండ్‌లో షాపింగ్ చేసినపుడు, బిల్లింగ్ కౌంటర్‌లో మిమ్మల్ని చూసి షాప్ యజమాని 'హాహాహా' అంటే.. అపార్థం చేసుకోవద్దు. ఎందుకుంటే థాయ్‌లో 'హా' అంటే ఐదు అని అర్థం. హాహాహా అంటే 555.

రంగులు వేయండి



టంగ్‌ట్విస్టర్స్

1. I feel a feel a funny feel a funny feel feel I,If I feel a funny feel a funny feel feel I.
2. If a fella met a fella in a field of fitchesCan a fella tell a fella where a fella itches?
3. It's a nice night for a white rice fight.



సూక్తి

ఓడిపోతామనే భయంతో ప్రయత్నించకుండా ఉండటం కంటే ప్రయత్నించి ఓడిపోవడం మేలు.

మీకు తెలుసా?

- పాలను తోడుబెట్టి పెరుగు తయారు చేయడం, వెన్న సేకరించడం వంటి ప్రక్రియలు క్రీస్తు పూర్వం 5000 సంవత్సరాల నాటికే మానవులకు తెలుసు.
- ప్రాచీన కాలంలోనే భారతీయులు పాలతో రకరకాల వంటకాలను తయారు చేసేవారు.

సీన్ రివర్స్..!

నష్టాల బాటలో మద్యం వర్తకులు

ఏకతాటిపై వ్యాపారానికి సమీక్ష

పాలకొల్లు : ఒకప్పుడు మద్యం వ్యాపారం అంటే మూడు నిబ్బులు, ఆరు పుల్స్ చందానసాగేది. లాభాలు అదే విధంగా వచ్చేవి. ఇప్పుడు సీన్ రివర్స్ అ యింది. ఓ వైపు ఎమ్మార్పీ ధరలపై మార్జిన్ తగ్గించడం, మరోవైపు షాపుల ఏర్పాటుకు అధికారికంగా అనుమతి ఉన్నప్పటికీ ప్రజాందోళనతో ఏర్పాటు చే సుకునే అవకాశం లేకపోయింది. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగావున్న మద్యం వర్తకులు ఏకమై తమ డిమాండ్లను నెరవేర్చుకోవడానికి సోమవారం విజయ వాడ ఎన్ఏసీ కల్యాణ మండపంలో సమావేశం నిర్వహించి పలు కీలక నిర్ణ యాలు తీసుకున్నారు. సమావేశంలో 13 జిల్లాల నుంచి సుమారు 500 మంది హాజరు కాగా.. సంబంధిత శాఖ మంత్రి జవహర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్లు హాజరయ్యారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తాము నష్టాలబాటలో ఉన్నామని సంబంధిత శాఖ మంత్రికి, ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులకు విన్నవించారు. ఎమ్మార్పీ మార్జిన్‌ను 10 నుంచి 18 శాతానికి పెంచాలని, మొబైల్ అమ్మకాలకు షాపు యజమానులను బాధ్యులను చేయకూడదని కోరారు. ఏపీబీసీఎల్ డిపోలలో నిబంధనలు సడలించాలని, మద్యం వర్తకుల డిమాండ్ మేరకు సరుకు ఇవ్వాలని పేర్కొన్నారు. కోటా సిస్టం తగ్గించాలని డిమాండ్ చేశారు. గతంలో మద్యం అమ్మకాలు పెంచడం ద్వారా రాష్ట్ర ఖజానాకు ఆదాయం తెచ్చు బెడు తున్న వైనాన్ని గుర్తు చేశారు. ఇప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20 శాతం మేర షాపులు తెరచుకోలేదని, సాంకేతికపరమైన ఇబ్బందులు లేనప్పటికీ ప్రజాందోళనల నేపథ్యంలో నిలిచిన కారణంగా ఆయా షాపులకు లైసెన్స్ ఫీజు మినహా యింపు ఇవ్వాలని పలువురు వర్తకులు కోరారు. సమావేశంలో మద్యం వర్తకుల రాష్ట్ర అసోసియేషన్ రాయలు సుబ్బారావు, అసోసియేషన్ నాయకులు జక్కం శివన్నారాయణ, జిల్లా సంఘ అధ్యక్షుడు శేషగిరి, అసోసియే షన్ గౌరవ అధ్యక్షుడు సుబ్బారాయచౌదరి, బులివెంకన్న తదితరులు పాల్గొని తమ భవిష్యత్తు కార్యాచరణ రూపొందించారు. వినతి పత్రాన్ని నాలుగు రోజులలో సీఎంకు అందజేయనున్నారు.



ఆచంటలో మద్యం దుకాణం



కంపోజిట్ స్కీమ్‌లో మెలిక

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి):

దేశవ్యాప్తంగా అమలు జరుగుతున్న వస్తు సేవల పన్ను(జీఎస్‌టీ)పై వ్యాపారుల్లో భయాందోళనలు వీడలేదు. జీఎస్‌టీలో రిజిస్టర్ చేసుకోవడానికి సతమతం అవుతున్నారు. ప్రధానంగా కంపోజిట్ స్కీమ్‌లో నమోదు చేసుకోవడానికి వ్యాపారులు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఆగస్టు 16లోగా కంపోజిట్ స్కీమ్‌లో నమోదుకు అవకాశం కల్పించారు. ఇప్పటి వరకు జిల్లాలో 17 వేల మంది జీఎస్‌టీలో నమోదు చేసుకున్నారు. జీఎస్‌టీలో ఇది వరకే నమోదు చేసుకున్నప్పటికీ టర్నోవర్ ఆధారంగా కంపోజిట్ స్కీమ్‌లోకి మారే అవకాశం ఉంది. నమోదు చేసుకోని వారు కొత్తగా ప్రవేశించేందుకు వీలుంది. వాణిజ్య పన్నులశాఖ కంపోజిట్ స్కీమ్‌పై మంచి స్పందన వస్తుందని భావించింది. ఎంత మంది నమోదు చేసుకున్నారో దానిపై ఇంకా స్పష్టత రాలేదు. తుది గడువు అనంతరమే దీనిపై స్పష్టత వస్తుందంటూ జిల్లా అధికారులు చెబుతున్నారు. వాస్తవానికి జీఎస్‌టీలో నమోదు చేసుకున్న వారు ప్రతి నెలా రిటర్న్స్ దాఖలు చేయాలి. అదే కంపోజిట్ స్కీమ్‌లో అయితే మూడు నెలలకు ఒకసారి రిటర్న్ దాఖలు చేస్తే సరిపోతుంది. ఇన్‌పుట్ క్లెయిమ్ పెట్టాల్సిన పనిలేదు. అయినా సరే వ్యాపారులు ముందూ వెనుకా ఆలోచిస్తున్నారు. ఏడాదిలో రూ.20 లక్షల నుంచి రూ.75 లక్షల వరకు టర్నోవర్ ఉండే వ్యాపారులు, వస్తు తయారీదారులు కంపోజిట్ స్కీమ్‌లో చేరేందుకు అర్హత ఉంది. రూ.75 లక్షలకు మించితే జీఎస్‌టీలో నమోదు చేసుకోవాల్సిందే.

జీఎస్‌టీలో డీలర్లు మారేందుకు తాత్సారం

మరో 8 రోజులే గడువు

ఆలోగానే స్కీమ్‌కు మారాల్సిందే

మంచిదంటున్న అధికారులు

అవగాహన లేమిలో వర్తకులు

మారేందుకు ఆచితూచి అడుగులు

ఎప్పుడైనా మారేందుకు అవకాశం

ప్రస్తుతం కంపోజిట్ స్కీమ్‌లో నమోదు చేసుకున్న వారంతా జీఎస్‌టీలో చేరేందుకు అవకాశం ఉంది. ఎప్పుడైనా జీఎస్‌టీలో ప్రవేశించేందుకు అవకాశం ఉంది. ఆ మేరకు నిబంధనలు రూపొందించారు. కంపోజిట్‌లో ఇబ్బందులు ఉన్నాయని భావిస్తే జీఎస్‌టీలోకి వెళ్లిపోవచ్చు. టర్నోవర్ రూ.75 లక్షలకు మించి చూపాల్సి ఉంటుంది. అదే జీఎస్‌టీ నుంచి కంపోజిట్ స్కీమ్‌లోకి రావాలంటే మార్చి మాసాంతం వరకు వేచి చూడాలి. కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన ఏప్రిల్‌లోనే జీఎస్‌టీ నుంచి కంపోజిట్‌లోకి మారాలి. అందుకే కంపోజిట్ స్కీమ్‌లోకి ఆగస్టు 16లోగా మారాల్సి ఉంటుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

కంపోజిట్‌లో పన్ను విధానం ఇలా

కంపోజిట్ స్కీములో పన్ను చెల్లింపు సులభతరం. మొత్తం టర్నోవర్ ఆధారంగా పన్ను చెల్లించాలి. హోటల్ యజమానులు ఐదు శాతం, వ్యాపారులు ఒక శాతం, వస్తు తయారీదారులు రెండు శాతం పన్ను చెల్లించాలి. కంపోజిట్‌లో రూ.20 లక్షల నుంచి 75 లక్షలు టర్నోవర్ ఉండే వ్యాపారులు ఒక శాతం పన్ను చెల్లిస్తే సరిపోతుంది. మూడు నెలలకు ఒకసారి రిటర్న్నస్ దాఖలు చేయాలి. అయినా వ్యాపారుల్లో స్పందన అంతంత మాత్రంగానే ఉంది.

కంపోజిట్‌లో మెలిక ఇదే..

వ్యాపారులు కంపోజిట్ స్కీమ్‌లో చేరేందుకు సంశయించడంలో ఓ మెలిక ఉంది. కంపోజిట్ స్కీమ్‌లో చేరిన వ్యాపారులు పన్ను మినహాయింపు ఉండే వస్తువులు విక్రయించినా సరే అది టర్నోవర్‌లో కలిసిపోతుంది. జీఎస్‌టీలో నమోదైన వ్యాపారులకు పన్ను మినహాయింపు ఉండే వస్తువులు విక్రయిస్తే పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. వాస్తవానికి వ్యాట్ అమలులో ఉండేటప్పుడు కంపోజిట్ స్కీమ్‌కి బదులుగా టర్నోవర్ ట్యాక్స్(టీవోటీ) అమలులో ఉండేది. అప్పట్లో పన్ను మినహాయింపు ఉండే వస్తువుల క్రయవిక్రయాలను టర్నోవర్‌లో కలిపే వారు కాదు. కేవలం పన్ను అమలులో ఉండే వస్తువుల అమ్మకాలను మాత్రమే టర్నోవర్‌లో చూపించే వారు. ఫలితంగా రూ.7.50 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు టర్నోవర్ ఉండే వ్యాపారులంతా గతంలో టీవోటీనే ఎంపిక చేసుకునేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయింది. పన్ను మినహాయింపు ఉండే వస్తువులు విక్రయించినా సరే కంపోజిట్ స్కీమ్‌లో అయితే టర్నోవర్‌లో కలిపేస్తున్నారు. అ నిబంధనే ఇప్పుడు కంపోజిట్ స్కీమ్‌పై ఆలోచనలో పడేసింది. మరోవైపు రివర్స్ ఛార్జీలు చెల్లించాల్సి వస్తోంది. జీఎస్‌టీ, కంపోజిట్ స్వీకమ్ పరిధిలోకి రాని ఉత్పత్తిదారుల నుంచి వస్తువులు కొనుగోలు చేస్తే జియస్టీలో అమలయ్యే నిర్ణీత పన్నును ముందుగానే చెల్లించాలి. ఇలా చెల్లించే పన్నును జియస్టీలో ఉండే వ్యాపారులకు తదుపరి మినహాయింపు లభిస్తోంది. వస్తువు అమ్మకం చేసినప్పుడు పన్ను పై ఇన్‌పుట్ క్లైమ్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. అదే కంపోజిట్ స్కీమ్‌లో ఉండే వ్యాపారులు అయితే జియస్టీలో ఉండే పన్నును రీవర్స్ ఛార్జీ రూపంలో చెల్లించాలి. తిరిగి క్లైమ్ చేసుకోవడానికి అవకాశం ఉండదు. అంతేకాకుండా మొత్తం టర్నోవర్ పరిధిలోకి రీవర్స్ ఛార్జీ చెల్లించే వస్తువులు కూడా రానున్నాయి. వాటిపై కంపోజిట్‌స్కీమ్‌లోను వ్యాపారులు అయితే ఒక్కశాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఇలా రీవర్స్‌ఛార్జీతో పాటు కంపోజిట్ స్కీమ్‌లో మొత్తం నిర్ణీత పన్నును చెల్లించేలా మెలిక పెట్టారు. ఇటువంటి నిబంధనలే కంపోజిట్‌స్కీమ్ పై అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. అయితే జీయస్టీ కంటే కంపోజిట్‌స్కీమ్ మేలంటూ అధికారులు చెబుతున్నారు.

ట్రెజరీ బిల్లులపై ఆంక్షలు

మొదటి పేజీ తరువాయి

రియంబర్స్‌మెంట్‌లకు సంబంధించి బిల్లులపై ఆంక్షలు ప్రస్తుతం అమలులో ఉన్నాయి. రెండు రోజుల నుంచి ఆంక్షలు అమలులో ఉండడంతో బిల్లులు పాస్ కావటం లేదు. జిల్లాలో 70 నుంచి 80 ప్రభుత్వ శాఖలు ఉన్నాయి. వీటికి సంబంధించి వేలాది మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. ముఖ్యంగా విద్యా శాఖలోని ఎక్కువ శాతం మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు.

నిలిచిన మూడు వేల బిల్లులు : రూ.40 కోట్ల విలువ


ట్రెజరీ ఆంక్షల కారణంగా జిల్లాలో సుమారు మూడు వేల వరకు బిల్లులపై ఆంక్షల ప్రభావం పడినట్లు తెలుస్తోంది. ఈ బిల్లులకు సంబంధించి 40 కోట్ల రూపాయలు చెల్లించాలి. అయితే గ్రాడ్యుటీ బిల్లులు నిలిచిపోవడంతో రిటైర్డు ఉద్యోగులు ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. జీపీఎఫ్ సరండర్ లీవ్, ఏరియర్‌లు, మెడికల్ రియంబర్స్‌మెంట్ బిల్లులు నిలిచిపోవడంతో ఉద్యోగులు ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఆరోగ్యపరంగా చేయూతనివ్వాల్సిన బిల్లులు నిలిచిపోవడంతో ఉద్యోగుల కష్టాలు వర్ణనాతీతం. ఇటీవల చాలాసార్లు ఈ బిల్లులు నిలిచిపోతున్నాయి. ఆర్థిక నియంత్రణలో భాగంగానే ట్రెజరీ బిల్లులపై ఆంక్షలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఇది తాత్కాలికమేనని చెబుతున్నారు. బిల్లులపై ఆంక్షలు ఉద్యోగులకు ఇబ్బందికరంగా మారింది.

ఆటో బోల్తా పడి ఒకరి మృతి

విజయవాడ ప్రమాదంలో జిల్లా వాసి మృతి

పోరంకి (పెనమలూరు): బందరు రోడ్డుపై పోరంకి చాపల కుండీల సెంటర్‌లో మంగళవారం ఆటో బోల్తా పడి ఒకరు మృతి చెందగా నలుగురు గాయపడ్డారు. పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడేనికి చెందిన నాదిళ్ల రంగారావు (45) భార్య రమాదేవి కలిసి తమ ఇద్దరు కుమార్తెల చదువు నిమిత్తం పోరంకి శ్రీనివాసనగర్‌లోని సత్య రెసిడెన్సీలో ఉంటున్నారు. రంగారావు జంగారెడ్డిగూడెంలో నర్సరీ నడుపుతున్నాడు. గోసాల చైతన్య కళాశాలలో ఇంటర్ చదువుతున్న తన రెండో కుమార్తె వద్దకు వెళ్లేందుకు మంగళవారం పోరంకి సెంటర్‌లో ఆటో ఎక్కాడు. చాపలకుండీల సెంటర్‌కు రాగానే కుక్క అడ్డు రావడంతో ఆటోడ్రైవర్ అకస్మాత్తుగా బ్రేక్ వేశాడు. దీంతో ఆటో బోల్తా పడింది. డ్రైవర్ పక్కన కూర్చున్న రంగారావు అక్కడికక్కడే మృతి చెందాడు. ఆటోలో ప్రయాణిస్తున్న మంతెనకు చెందిన భార్యాభర్తలు కె.నాగరాజు, కె.దుర్గభవాని, కంకిపాడుకు చెందిన సునీత, ఆటోడ్రైవర్ రాజా గాయపడ్డారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


రంగారావు మృతదేహం


ప్రమాదానికి కారణమైన ఆటో

ట్రాక్టర్ ఢీకొని ఒకరి మృతి

ఏలూరు క్రైం: మోటార్ సైకిల్‌ను ట్రాక్టర్ ఢీకొనడంతో ద్వారకాతిరుమల మండలం గుణ్ణంపల్లి గ్రామానికి ఒకరు మృతిచెందారు. కొత్తపల్లి జయరాజు (34) మంగళవారం రాత్రి మోటార్ సైకిల్‌పై దూబచర్ల నుంచి గుణ్ణంపల్లి వెళుతున్నాడు. లక్ష్మీనగర్, కప్పలగుంట మధ్యలో ట్రాక్టర్ ఢీకొంది. తీవ్ర గాయాలైన అతడిని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మెడికో లీగల్ కేసు నమోదు చేసి ఆస్పత్రి అవుట్ పోస్ట్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు.

సమసిన వివాదం..!

గరగపర్రులో దళితులకు చెక్కులు పంపిణీ

ప్రతీ ఒక్కరికి పరిహారమివ్వాలంటూ దళితుల ధర్నా

రేషన్ కార్డులు ఉన్న వారందరికీ పరిహారం.. కలెక్టర్

పాలకోడేరు : గరగపర్రులో అంబేద్కర్ విగ్రహం నెల కొల్పే క్రమంలో తలెత్తిన వివాదం చెక్కుల పంపిణీ ద్వారా పరిష్కారమైంది. ఏప్రిల్ 24న అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు విషయమై గ్రామంలో వివాదం తలెత్తింది. ఈ వివాదం కాస్తా చిలికిచిలికి గాలివానలా మారి ఓ కులాన్ని సామాజిక బహిష్కరణ చేసే దిశగా సాగింది. దీంతో ఆ గ్రామంలో ఉన్న దళితులంతా సుమారు మూడు నెలలకు పైగా ఉద్యమాలు చేపట్టారు. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు జోక్యం చేసుకుని గరగపర్రు దళితులకు న్యాయం చేసే దిశగా ఓ మినీ కేబినెట్‌నే గరగపర్రు పంపించి గరగపర్రు దళితులు చేస్తున్న డిమాండ్లను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నారు. దీనిలో భాగంగానే మంగళవారం జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్, నరసాపురం సబ్ కలెక్టర్ సుమిత్‌కుమార్‌గాంధీ, ట్రైనీ కలెక్టర్ అశోక్, డీఎస్పీ పూర్ణ చంద్రరావు, ఎమ్మెల్యే వేటుకూరి వెంకటశివరామరాజు సమక్షంలో రేషన్ కార్డులు ఉన్న 226మంది కుటుంబాలకు ఒక్కొక్క రేషన్‌కార్డుకు రూ.లక్ష చొప్పున పరిహారం చెక్కులను అందించారు. సర్పంచ్ ఉన్నమట్ల ఎలిజిబెత్‌కు కూడా లక్ష రూపాయల చెక్కు పంపిణీ చేశారు.

ముందుగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నేను రాజకీయ నాయకుడిని కాదు.. నేనో అధికారిని చెప్పిందే చేస్తాను 230మంది రేషన్‌కార్డులు కలిగిన వారికి రూ.2కోట్ల 30లక్షలు పరిహారం వచ్చింది. ఇందులో 45మంది బీసీ-సీలు ఉన్నారు. వారు కూడా ఎస్సీ అని రుజువు చేసుకుంటే పరిహారం అందిస్తాం. రేషన్ కార్డు లేకపోతే ఏమి చెయ్యలేం. ఆన్‌లైన్‌లో ఉన్న కార్డులకు కూడా ఈ పరిహారం వర్తించదని ఆయన తెలిపారు. ఉండి ఎమ్మెల్యే శివరామరాజు మాట్లాడుతూ గరగపర్రు దళితులకు న్యాయం చేసే విధంగా కృషి చేస్తానన్నారు. పరిహారం రాని వారి విషయాన్ని మంత్రుల దృష్టికి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.


ధర్నా చేస్తున్న దళితులు

ప్రతీ కుటుంబానికి రూ.లక్ష అందించాలి...

గ్రామంలో అన్యాయానికి గురైన దళిత కుటుంబాలందరికీ ప్రభుత్వపరంగా వచ్చే రూ.లక్ష పరిహారాన్ని అందించాలంటూ దళితులు మంగళవారం ఆందోళనకు దిగారు. చెక్కులు పంపిణీ చేపట్టేందుకు వచ్చిన కలెక్టర్ భాస్కర్, ఎమ్మెల్యే శివరామరాజు ముందుగా కాలువ అవతల ఉన్న పెదపేటలోని చర్చి వద్ద చెక్కులు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో ఉన్న దళిత కుటుంబాలన్నింటికి రూ.లక్ష పరిహారాన్ని అందించాలంటూ ర్యాలీగా అంబేద్కర్ కాలనీ నుంచి పెదపేట వైపు దళిత నాయకుడు చింతపల్లి గురుప్రసాద్, కెవిపిఎస్ నాయకుడు రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు గొర్ల రామకృష్ణ తదితరుల నేతృత్వంలో దళితులు వెళ్ళారు. ఇదే సందర్భంలో పోలీసులు గురుప్రసాద్, తదితరులను అడ్డగించారు. దీంతో దళితులంతా వంతెన పై బైఠాయించి, సుమారు గంటకు పైగా నినాదాలతో హోరెత్తించారు. కలెక్టర్ భాస్కర్, ఎమ్మెల్యే శివరామరాజు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ డిస్ట్రిక్ట్ మెంబర్ దాసరి ఆంజనేయులు దళితులతో మాట్లాడారు. ప్రతీ ఒక్కరికి పరిహారం అందించాలని డిమాండ్లు చేస్తుండడంతో ఆంజనేయులు దళితులతో మాట్లాడి పరిస్థితిని సర్దుమణిగేలా చేశారు. కలెక్టర్ ఈ గందరగోళం నడుమ చెక్కులు పంపిణీ చేసి వెనుదిరిగారు.

ఆధార్ ప్రకారం పరిహారం ఇవ్వాలి : హర్షకుమార్

గరగపర్రులో దళితులందరికీ ఆధార్ కార్డు ఆధారంగా రూ.లక్ష పరిహారం అందించాలని, లేని పక్షంలో దళితులకు న్యాయం జరిగే వరకు పోరాడతామని మాజీ ఎంపీ జివి.హర్షకుమార్ అన్నారు. గరగపర్రు గ్రామాన్ని మంగళవారం హర్షకుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా దళితులతో ఆయన కొంతసేపు మాట్లాడారు. ఆధార్ కార్డు ప్రకారం పరిహారం అందించాలన్నారు. లేనిపక్షంలో ప్రధాని,రాష్ట్రపతి, జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకువెళ్తానని దళితులకు భరోసా కల్పించారు.

గరగపర్రులో మొత్తం 360 కుటుంబాలు

గరగపర్రులో మొత్తం రెండు పేటల్లోను సుమారు 300కు పైగా కుటుంబాలున్నాయి. వీరిలో ఎస్సీలున్నారు.. బీసీ-సీ లు ఉన్నారు. అయితే వీరంతా దళితులే. మూడు నెలలుగా వీరంతా కలిసే ఉద్యమం సాగించారు. అయితే వీరిలో ప్రస్తుతానికి 226మందికి రూ.లక్ష పరిహారం అందింది. మరో 33 మందికి రేషన్ కార్డులున్నా బీసీ-సీలుగా ఉండడంతో వారికి పరిహారం రాలేదు. వారు ఎస్సీ అని రుజువు చేసుకుంటే పరిహారం అందిస్తామని అధికారులు చెబుతున్నారు. మరో 33మందికి రేషన్ కార్డులు కావాలంటూ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. మరి కొంత మంది ఉద్యోగులున్నారు. ఇంకొంత మంది మృతి చెందారు. ఇలా అంబేద్కర్ విగ్రహం విషయమై ఏప్రిల్ 24 నుంచి సుమారు మూడు నెలలకు పైగా వారంతా ఉద్యమం చేపట్టారు. ఈ నేపథ్యంలోనే గ్రామంలోని దళితులకు అన్యాయం జరిగిందని అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు నిర్ధారించిన అనంతరమే వారికి చెక్కులు పంపిణీ చేపట్టారు.


దళితులతో మాట్లాడుతున్న హర్షకుమార్

'బెల్టు'పై 24 గంటల ప్రత్యేక నిఘా

మద్యం దుకాణదారులు నిబంధనలు పాటించాలి : ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ వైబి భాస్కరరావు

భీమవరం క్రైం : మద్యం దుకాణాలపై 24గంటలు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ వైబి.భాస్కరరావు తెలిపారు. జిల్లాలో మద్యం దుకాణదారులు ప్రభుత్వం విధించిన నిబంధనలను పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అలాగే కేటాయించిన సమయం ప్రకారమే దుకాణాలను తెరిచి మూసేయాలని ఆయన అన్నారు. మద్యం దుకాణాల యజమానులకు అవగాహన కార్యక్రమాల్లో భాగంగా కొద్ది రోజులుగా జిల్లా పర్యటనను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం భీమవరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయానికి చేరుకుని ముందుగా విలేకరులతో మాట్లాడారు. మద్యం దుకాణాలపై 24గంటలు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. రాత్రి పూట 10గంటలు దాటితే దుకాణాలను మూసేయాలని, ఎటువంటి విక్రయాలు జరిపినా కేసులు నమోదు చేస్తామన్నారు. ఇప్పటికే కొన్ని షాపులను సీజ్ చేశామని చెప్పారు. టీమ్‌లో ఇన్‌స్పెక్టర్ రోజూ గస్తీ తిరుగుతారని, అలాగే అసిస్టెంట్ సూపరిండెంట్ స్థాయి అధికారి వారానికి రెండు రోజులు గస్తీ తిరుగుతారని, ఎక్సైజ్ సూపరిండెంట్ స్థాయి అధికారి వారానికి ఒకసారి, అసిస్టెంట్ కమిషనర్ స్థాయి అధికారి 15రోజులకు ఒకసారి, డిప్యూటీ కమిషనర్ స్థాయి అధికారి నెలకు ఒకసారి ఈ గస్తీలు తిరిగి నిబంధనలు వ్యతిరేకించిన వారిపై కేసులు నమోదు చేస్తారన్నారు.

అలాగే నాటుసారా నిర్మూలన కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామని, ప్రతీ మండలానికి ఒక ఎస్ఐ, ఒక హెడ్‌కానిస్టేబుల్ స్థాయి అధికారిని నియమించామన్నారు. ఈ అధికారులకు ఎటువంటి నాటుసారా విక్రయాలు గాని, అక్రమ తరలింపులు గాని జరిగితే సంబంధిత మొబైల్‌కు సమాచారం అందుతుందన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ ఆర్ నాగేంద్ర(ఎన్‌ఫోర్స్‌మెంట్), భీమవరం ఎక్సైజ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె శ్రీనివాసులు, ఎక్సైజ్ సీఐ కె.బలరామరాజు, ఎస్ఐలు ఎస్.రాంబాబు, వెంకటేశ్వరమ్మ, సిబ్బంది ఉన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ వైబి.భాస్కరరావు

నిబంధనలు పాటించండి..

లేని పక్షంలో లైసెన్స్‌లు రద్దు చేస్తాం..

భీమవరం ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో మద్యం వ్యాపారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వైబి.భాస్కరరావు మాట్లాడుతూ దుకాణాల వద్ద నిబంధనలు కలిగిన బ్యానర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. లేని పక్షంలో కేసులు నమోదు చేసి లైసెన్స్‌లు రద్దు చేస్తామని హెచ్చరించారు.



కనక దుర్గమ్మకు బంగారు వామ హస్తం

భీమవరం టౌన్ : శ్రీపురంలోని శ్రీచక్రసహిత కనకదుర్గ అమ్మవారికి దాత సహకారంతో 16 కాసుల బంగారంతో తయారు చేయించిన వామ(ఎడమ చెయ్యి) హస్తాన్ని అందించారు. శ్రీరాంపురానికి చెందిన కుచ్చర్ల సన్యాసి అప్పరాజు, నవీన దంపతులు మంగళవారం ఈ వామ హస్తం అందజేశారు. ఆలయ అర్చకులు బ్రహ్మాజోశ్యుల సుబ్రహ్మణ్యం, ప్రసాద్ ఆధ్వర్యంలో సంప్రోక్షణ కార్యక్రమాలను నిర్వహించి అమ్మవారికి అలంకారం చేసారు. పసిడి చేతులతో కళకళలాడుతున్న అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు.

చెత్త తరలింపునకు బ్యాటరీ వాహనాలు

జిల్లాలో పంచాయతీల కోసం 1600 యూనిట్లు రెడీ - వాహనం ఖరీదు రూ.లక్ష..

ఇందులో రూ.50 వేలు సబ్సిడీ - కలెక్టర్ కాటంనేని భాస్కర్ రూపకల్పన

భీమవరం : గ్రామపంచాయతీల్లో చెత్తతీసుకువెళ్ళేందుకుబ్యాటరీతో పని చేసే వాహనాన్ని సిద్ధం చేశారు. 1600 వాహనాలు జిల్లాకు సిద్ధంగా ఉన్నాయి. ఇంతవరకు పంచాయతీల్లో ట్రాక్టర్లు గాని, మనుషులు తీసుకువెళ్ళే వాహనాలు గాని వినియోగిస్తూ పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అయితే తక్కువ బడ్జెట్‌లో యంత్రాన్ని వాడే విధంగా పంచాయతీలకు కలెక్టర్ కాటంనేని భాస్కర్ ఆలోచనతో రూపొందించిన వాహనమే బ్యాటరీ వాహనం. ఇది మైనర్, మేజర్ పంచాయతీలు కూడా వాడుకునేలా జిల్లా రుణప్రణాళికలో బ్యాంకుల ద్వారా పంచాయతీలకు అందించేలా రూపొందించారు. ఈ వాహనం గురించి ప్రస్తుతం బ్యాంకర్లు ఆయా పంచాయతీలకు మండల పరిషత్‌ల ద్వారా వివరాలు తెలియజేస్తున్నారు. ఈ వాహనం ఖరీదు రూ.లక్షగా నిర్ణయించా రు. సాలిడ్ వేస్ట్‌మేనేజ్‌మెంట్ పథకంలో వీటిని పంచాయతీలకు కేటాయిస్తారు. ఇందుకు పంచాయతీ రూ.50 వేలు భరించాల్సి ఉంటుంది. మిగిలిన రూ.50 వేలు ప్రభుత్వం సబ్సిడీగా కేటాయిస్తుంది. బ్యాంకర్ల ద్వారా తీసుకోవడానికి పంచాయతీలు అగ్రిమెంట్ చేసుకోవలసి ఉంటుంది.ఈ నెలాఖరులోగా ఆయా పంచాయతీలు ఈ వాహనాన్ని కొనుగోలు చేసుకోవడానికి ఒప్పందం చేసుకోవలసి ఉంటుంది. మొత్తం జిల్లాలో చిన్నా, పెద్ద పంచాయతీలు 900ఉండగా, ఇందులో అవసరం మేరకు అదనంగా మరో 700 వాహనా లు అందుబాటులో ఉంచారు. మొత్తం మీద 1600 వాహనాలను ఈ సాలిడ్ వేస్ట్‌మేనేజ్‌మెంట్ పథకంలో పంచాయతీల కోసం అమలు చేస్తున్నారు. ఛార్జింగ్ అయిపోయినప్పుడు రీఛార్జ్ చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ బ్యాటరీ వాహనాలు వస్తే పారిశుధ్య కార్మికులకు ఇబ్బందులు తప్పుతాయి. ఈ నెలాఖరు వరకు గడువు విధించారు. ఈలోగా బ్యాంకర్లతో మండల పరిషత్ ద్వారా పంచాయతీ అధికారులు కొనుగోలు కోసం ఒప్పందాలు చేసుకోవలసి ఉంటుంది.

నేడు ఆలయం వద్ద షాపులు వేలం

పెదమల్లం(ఆచంట) : పెదమల్లంలో ఉన్న మాచే నమ్మ ఆలయం వద్ద షోడా, కూల్ డ్రింక్స్, కొబ్బరికాయలు, అరటిపండ్లు, ప్లాస్టిక్ సామాన్లు, కథల పుస్తకాల షాపులు నిర్వహించుకోవడానికి వేలం పాటను బుధవారం ఉదయం 10 గంటలు నుంచి ఆలయం వద్ద భీమవరం దేవాదాయ ధర్మాదాయ శాఖ సమక్షంలో నిర్వహిస్తున్నామని ఆలయ మేనేజర్ ఆది మూలం వెంకట సత్యనారాయణ తెలిపారు. షాపులకు సంబంధించి ఈ నెల తొమ్మిది నుంచి వచ్చే సంవత్సరం ఆగస్టు ఎనిమిది వరకు అనగా ఒక సంవత్సర కాలపరిమితికి బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నామని, వేలం పాటలో పాల్గొనే వారు ముందుగా ధరావత్తు కట్టి పాటలో పాల్గొనాలన్నారు.

డాక్టర్ సలహా



ఎంఆర్ వ్యాక్సిన్ వేసేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నాం

ఎ.వి.వి.రాజా అక్కులు, హెల్త్ ఎడ్యుకేటర్ పీహెచ్‌సీ, ఆలమూరు

ఆలమూరు పీహెచ్‌సీ పరిధిలో పిల్లలకు పొంగు, తట్టు వంటి వ్యాధులు రాకుండా ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్నాం. తొమ్మిది నెలల వయస్సు నుంచి 15 ఏళ్ల వయస్సు కలిగిన పిల్లలందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ వేసేందుకు వచ్చే నెల 2 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నాం. ఈ డ్రైవ్‌లో పీహెచ్‌సీ పరిధిలో ఉన్న అన్ని పాఠశాలల విద్యార్థు లకు, అంగన్‌వాడీ పిల్లలకు ఎం.ఆర్ వ్యాక్సిన్ వేస్తాం. పీహెచ్‌సీ పరిధిలోని తొమ్మిది గ్రామాలలో పారిశుధ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.

● పెనుమంట్ర

ఆటస్థలాలను పట్టించుకోరూ..?

● వర్షాలకు నీట మునిగిన ఆట స్థలాలు ● ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

పోడూరు : మండలంలోని జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు, మండల ప్రాథమిక పాఠశాలల్లోని ఆట స్థలాలు ఇటీవల కురిసిన వర్షాలకు బురదమయంగా మారాయి. పాఠశాలల్లోని ఆటస్థలాలు పల్లంగా ఉండటంతో యేటా వర్షాకాలంలో నీరు చేరిపోయి నెలలు తరబడి బురదమయంగా మారుతున్నాయి. ఈ కారణంగా ఆటలాడు కోవడానికి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఆటస్థలాలు బురదమ యంగా ఉండటంతో వర్షాకాలం మూడు నెలలు క్రీడలకు దూరంగా ఉండాల్సి వస్తోందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పల్లంగా ఉన్న పాఠ శాలల ఆట స్థలాల్లో మట్టి పూడిక పనులు చేపట్టాలని పలుమార్లు పాలకులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోయిందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని, పాఠశాల క్రీడా ప్రాంగణాలను అభివృద్ధి చేయాలని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



వర్షం నీటితో నిండిన పాఠశాల ఆటస్థలం

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి

పెనుగొండ : విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల పదో తేదీన రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలు నిర్వహించనున్న బంద్‌ను విజయవంతం చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా కార్యదర్శి టి.అప్పలస్వామి పిలుపునిచ్చారు. పెనుగొండలో మంగళవారం ఎస్ఎఫ్ఐ సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్పులు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ పాఠశాలలను, సంక్షేమ హాస్టళ్ల మూసివేతను ఆపాలని కోరారు. విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు. బంద్‌కు అన్ని విద్యా సంస్థల యాజమాన్యాలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో బి. శ్రీకాంత్, బి.సతీష్, పి.దుర్గారావు, వినయ్, వెంకటేష్, శ్రీను, కాశీ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అప్పలస్వామి

ఉపాధ్యాయులకు సన్మానం

పోడూరు : జిన్నూరు మండల ప్రాథమిక పాఠశాల నుంచి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులను మంగళవారం ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు సన్మానించారు. పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసిన సత్తిరాజు వెంకట మల్లపరాజు, ఎస్టీటీ ఉపాధ్యాయురాలిగా పనిచేసిన చంపాటి హైమావతి విద్యాభివృద్ధికి అందించిన సేవలను ఉపాధ్యాయులు కొనియాడారు. కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం ఎన్‌కె. నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసీ చైర్మెన్ ఎంవీ సత్యనారాయణ, ఉపాధ్యాయులు వీఎల్ నరసింహం, వీ జగదీశ్వరరావు, సీహెచ్ నాగసత్యసాయి, వీ సుందరి, ఎస్.నాగమణి, అంగనవాడీ కార్యకర్తలు, పాఠశాల నాన్‌టీచింగ్‌స్టాఫ్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం



విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న సిబ్బంది

ఎంఆర్ వాక్సిన్‌తో వ్యాధులు దూరం

పెనుగొండ : మీజిల్స్, రుబెల్లా వ్యాధుల బారిన పడకుండా చిన్నారులను రక్షించడానికి తప్పనిసరిగా ఎంఆర్ వాక్సిన్ వేయించాలని సిద్ధాంతం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మన్ కేతా సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. ఆరోగ్యశాఖ అధ్వర్యంలో సిద్ధాంతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ఎంఆర్ వాక్సిన్ వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బిరుదుగంటి రత్నరాజు, వైద్యాధికారి డాక్టర్ ఆర్.సౌమ్య, ఎంపీటీసీలు గడిగంటి సుజాత, కుక్కల విజయకృష్ణ, ప్రధానోపాధ్యాయుడు కుక్కల వెంకటేశ్వరరావు, విద్యా కమిటీ చైర్మన్ కొప్పిశెట్టి లక్ష్మి, ఉపాధ్యక్షుడు ఉటాల బాలాజీ, కార్యదర్శి ర్యాలి శంకరం, సీహెచ్ఓ రమణ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థి వెంకటేశ్వరరావును అభినందిస్తున్న ప్రిన్సిపాల్ సూర్యనారాయణరాజు

ఓటు హక్కు కోసం 72 దరఖాస్తులు

పెనుగొండ : భారత ఎన్నికల సంఘం ఇచ్చిన పిలుపు మేరకు జూలై 31 లోగా ఓటు హక్కు పొందడానికి తమ కళాశాల నుంచి 72 మంది విద్యార్థులు దరఖాస్తు చేశారని పెనుగొండ ఎస్వీకేపీ అండ్ డాక్టర్ కేఎస్ రాజు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. సూర్యనారాయణరాజు తెలిపారు. మంగళవారం కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటు నమోదు ప్రక్రియను కళాశాలలో రెవెన్యూ ప్రతినిధిగా తృతీయ బీఏ చదువుతున్న సీహెచ్ వెంకటేశ్వరరావు తన భుజాలపై వేసుకుని అందరికీ దరఖాస్తులు అందించి పూర్తి చేశాడని ప్రశంసించారు. విద్యార్థి వెంకటేశ్వరరావును సత్కరించి, ఎన్ఎస్ఎస్ తరుపున ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీని బహూకరించారు. కార్యక్రమంలో టి. దివాకర్, కార్యాలయ ఇన్‌ఛార్జి పి.వెంకన్న, లెనిన్‌బాబు, కేజీ నాగరాజు, విశ్రాంత ఇన్‌చార్జి డి.త్రిమూర్తులు పాల్గొన్నారు.

నేటి సమాచారం..

నేడు మంత్రిచే సర్వీసు రోడ్డు ప్రారంభం

పెనుగొండ : పెనుగొండ ఫ్లైఓవర్ వద్ద నూతనంగా నిర్మించిన సర్వీసు రోడ్లను రాష్ట్ర కార్మిక ఉపాధి శాఖ మంత్రి పితాని సత్యనారాయణ బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభిస్తారని ఎంపీడీవో డీవీఎస్ పద్మిని తెలిపారు. సర్వీసు రోడ్ల నిర్మాణంతో ఏళ్ల తరబడి ప్రజలు పడుతున్న ఇబ్బందులకు తెరపడింది.

నేడు ఆలయ పాలకవర్గం ప్రమాణస్వీకారం

పెనుగొండ: చెరకువాడలోని చెన్నకేశవస్వామి ఆలయ పాలకవర్గం బుధవారం ఉదయం ప్రమాణ స్వీకారం చేయనుంది. పాలకవర్గ అధ్యక్షుడిగా సిరపరపు వెంకటరమణ, ట్రస్టీలుగా ఖండవల్లి రమణాచార్యులు, బాబూరావు, అద్దేపల్లి వెంకటనాగసూర్యనారాయణ, ఎతిరాజులు, పెచ్చెట్టి వెంకటేశ్వరరావు, బొడ్డూరి విజయభారతి ప్రమాణ స్వీకారం చేస్తారని ఆలయ కార్యనిర్వహణాధికారి ముత్యాల సత్యనారాయణ తెలిపారు.

నేడు ఆచంటలో కాగడాల ప్రదర్శన

ఆచంట : క్విట్ ఇండియా ఉద్యమం నిర్వహించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భారతీయ యువ మోర్చా ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఆచంటలో కాగడాల ప్రదర్శన నిర్వహిస్తామని బీజేపీ నాయకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా అధ్యక్షుడు భూపతిరాజు శ్రీనివాస్‌వర్మ, బీజేవైఎం జిల్లా కార్యదర్శి వేంద్ర నాగకొండలరావు, నియోజకవర్గ బూత్ కమిటీల సమన్వయకర్త ఉన్నమట్ల కబర్థి, ఆచంట, పెనుగొండ, పోడూరు, పెనుమంట్ర మండలాల బీజేపీ అధ్యక్షులు ముచ్చర్ల నాగసుబ్బారావు, ఏడిద కోదండచక్రపాణి, నాగరాజు ఆదినారాయణరాజు, కొవ్వూరి రామకృష్ణారెడ్డి అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నాయకులుతోపాటు అన్ని వర్గాల ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయాధికారులు, రైతులు

పొలం పిలుస్తోంది

ఆచంట: ఆచంట మండలంలోని కొడమంచిలి, పెదమల్లం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కొడమంచిలి గ్రామ సర్పంచ్ చిలుకూరి వీర వెంకట సత్యనారాయణమూర్తి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. వ్యవసాయ విస్తరణాధికారి బి.నాగరాజు మాట్లాడుతూ విచక్షణ రహితంగా పురుగు మందులు పిచికారి చేయవద్దని అన్నారు. ముదురు చేలల్లో హిస్పా పురుగును అక్కడక్కడ గమనించామని, ఉక్కపోత వాతావరణంలో దీని ఉధృతి గణనీయంగా పెరుగుతుందని రైతులు గమనించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సుంకర సీతారామ్, చిలుకూరి రామచంద్రరావు, రైతు సంఘం అధ్యక్షులు నెక్కంటి రామకృష్ణ, చిలుకూరి శ్రీనివాసరావు, మన్నె బాలు, సుంకర సత్యనారాయణ, వెలగల శ్రీను, ఎంపీఈవో డీఎస్ మణికంఠ పాల్గొన్నారు.

ఆచంట మండల అధికారులు ఫోన్ నంబర్లు

తహసీల్దార్ -	9491041461
ఎంపీడీవో-	9493742405
ఆర్అండ్‌బీ ఏఈ-	9440818721
హౌసింగ్ ఏఈ-	7799722472
ఎలక్ట్రికల్ ఏఈ -	9440812797
ఏఈ, డ్రెయిన్స్-	9491066980
వ్యవసాయాధికారి	8886612972
ఎస్ఐ -	9440796670
ఎంఈవో -	9949510501
మీసేవా కేంద్రం-	08814-235919

హలో .. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఆచంట	: 99891 07578
పెనుగొండ	: 94410 39222
పెనుమంట్ర	: 72879 56822
పోడూరు	: 9948713777

సినిమా గైడ్

ఆచంట :

కళ్యాణ చక్రవర్తి	గౌతమ్‌నందా

వల్లూరు :

విజయకృష్ణ	గౌతమ్‌నందా

పెనుగొండ :

వినర్వా	డీజే



విద్యుత్ కోతలు లేవు

నిరంతర విద్యుత్ సాంకేతిక వసతులు కల్పించాం

ఆంధ్రజ్యోతి కథనంపై ట్రాన్స్‌కో డీఈ

భీమవరం : పట్టణంలో విద్యుత్ కోతలు లేవని, రోజువారీగా 23 గంటల 58ని.ల పాటు విద్యుత్ సరఫరా ఉంటుందని ట్రాన్స్‌కో డీఈ కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. ఆంధ్రజ్యోతిలో 'విద్యుత్ కష్టాలు' శీర్షికన మంగళవారం ప్రచురితమైన కథనంపై విద్యుత్ శాఖ స్పందించింది. 6వ తేదీన విద్యుత్ సరఫరా చేసిన కంప్యూటర్ డేటాను ఆ ప్రకటనకు జత చేస్తూ 24 గంటల్లో మూడు, నాలుగు నిమిషాలు మినహా విద్యుత్ సరఫరా ఆగలేదని తెలిపారు. ఇందులో అవాంతరాలు లేకుండా మరింత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. త్వరలో 33/11కెవి ఇండోర్ సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తి అవుతుందని, దానివల్ల ఎటువంటి అంతరాయాలు కూడా ఉండవని వివరించారు. అయితే సాంకేతిక ఇబ్బందులు వల్ల విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్న అంశంపై మాత్రం పేర్కొనలేదు.



జాకెట్టు ముక్కలు, గాజుల అలంకారంలో కనకదుర్గ అమ్మవారు

ఘనంగా చండీహోమం, లక్ష కుంకుమార్చన

భీమవరం టౌన్ : శ్రీరాంపురంలోని శ్రీచక్ర సహిత కనకదుర్గ అమ్మవారిని మంగళవారం సాయంత్రం గాజులు, జాకెట్టుముక్కలతో అలంకారం చేశారు. ప్రతీ శ్రావణ పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి అలంకారం చేస్తారు. ఇందులో భాగంగా ఉదయం ఆలయ అర్చకులు బ్రహ్మజోశ్యుల సుబ్రహ్మణ్యం, సత్యప్రసాద్ ఆధ్వర్యంలో పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో చండీహోమం, భక్తులతో లక్ష కుంకుమార్చన నిర్వహించారు. కమిటీ సభ్యులు సంద్యాల శ్రీనివాస్, జోశ్యుల మల్లిఖార్జునరావు, ఏలూరు శివాజీ, పితాని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు పసుపు,కుంకుమలు పంపిణీ

మంగళవారం అమ్మవారికి పూజచేసిన పసుపు, కుంకుమ, జాకెట్టు ముక్కలు, గాజులను బుధవారం ఉదయం 7 గంటలకు ఆలయం వద్ద పంపిణీ చేస్తారు. సుమారు వెయ్యిమంది ముత్తైదువలకు వీటిని అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు.

సినిమా గైడ్

అన్నపూర్ణ	దర్శకుడు
పద్మాలయ కాంప్లెక్స్ :	గౌతమ్‌నంద, గ్రీన్‌కార్డులు
నటరాజ్	దువ్వాడ జగన్నాథమ్
కిషోర్ హాల్	ఫిదా, జబ్ హర్రీ మెట్ సెజల్
విజయలక్ష్మి కాంప్లెక్స్ :	నిన్నుకోరి , నక్షత్రం
గీతా మల్టీప్లెక్స్ :	గౌతమ్‌నంద, ఫిదా, నిన్నుకోరి, జబ్ హర్రీ మెట్ సెజల్

కుక్కలతో భయం..భయం..

19 వార్డులో ప్రజలు భయాందోళన

(భీమవరం టౌన్)

పట్టణంలో కుక్కల బెడద ఎక్కువైంది. దీంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల వీటి నివారణకు అధికారులు చర్యలు తీసుకున్నా మళ్ళీ పెరిగిపోయాయని అంటున్నారు. పట్టణంలో 520 కుక్కలు ఉన్నట్లుగా అధికారులు గతంలో గుర్తించారు. వీటికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లను చేయించేందుకు చర్యలు తీసుకున్నారు. వీటిలో సుమారు150కు పైగా కుక్కలకు ఆపరేషన్‌లు చేయించామని అధికారులు ప్రకటించినప్పటికీ వార్డుల్లో వీటి జాడ పెరగడంతో ప్రజలు భయభ్రాంతులు అవుతున్నారు. ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్ కలిదిండి శ్రీనివాసరాజు తన వార్డులో కుక్కల బెడద ఎక్కువగా ఉందని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రాత్రి సమయాల్లో ఇబ్బందులు పడుతున్నారని వీటిని అరికట్టే చర్యలు ఏమిటని ప్రశ్నించారు. పలువురు కౌన్సిలర్లు కూడా ఇదే విషయాన్ని ప్రస్తావించారు. అధికారులు మాత్రం కుక్కలను నిర్మూలించే అవకాశం లేదని, వాటికి ఆపరేషన్‌లు చేయిస్తున్నామని చెప్పారు. ఐనప్పటికీ ప్రస్తుతం కుక్కల దెబ్బకు కొన్ని వార్డుల్లో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. పట్టణంలోని 19వ వార్డులో కుక్కలు స్వైర్యవిహారం చేస్తున్నాయి. చిన్నపిల్లలు ఉన్నవారు భయపడుతున్నారు. అధికారులు స్పందించాల్సిన అవసరం ఉందని వార్డు ప్రజలు అంటున్నారు.

ప్రజా సమస్య



పట్టణంలో కుక్కల సంచారం

డ్రగ్స్ వాడకం ప్రాణాలకే ముప్పు

ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వైబీ భాస్కరరావు

భీమవరంక్రైం : ఎంతో ప్రాణాంతకమైన డ్రగ్స్ వాడకాన్ని ప్రతీ ఒక్కరూ దూరంగా ఉంచాలని, అలాగే డ్రగ్స్ వాడకం వల్ల కలిగే అనర్థాల పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వైబీ భాస్కరరావు అన్నారు. భీమవరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డ్రగ్స్ నిర్మూలనపై బ్యానర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో కొన్ని ప్రాంతాల నుంచి డ్రగ్స్ తీసుకువచ్చి విక్రయించడంతో కొందరు సినీతారలు, ప్రముఖులు, నాయకులు అధికారులకు పట్టుబడ్డ విషయం తెలిసిందే. అయితే డ్రగ్స్ తీసుకోవడం వల్ల మానవశరీరంలోని రోగనిరోధక శక్తి తగ్గి అనేక రుగ్మతలు ప్రబలుతాయని తెలిపారు. అయితే కొందరు దాని మత్తులో పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని చెప్పారు.ప్రతీ కళాశాలలోను, పాఠశాలల్లోను ఉపాధ్యాయులు డ్రగ్స్ వాడకం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు అవగాహన కలిగే విధంగా బోధన చేయాలని కోరారు. అనంతరం సంఘ సేవకుడు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ చాలామంది యువత మద్యం, సిగరెట్‌తో పాటు డ్రగ్స్‌కు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, అది ఎంత అనర్థమో తెలియచేయడం కోసమే కొన్ని రోజులుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం బ్యానర్లను ఆవిష్కరించారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీనివాసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ నాగేంద్ర,సీఐ బలరామరాజు,ఎస్ఐలు రాంబాబు, వెంకటేశ్వరమ్మ, ఈపి శేషు, సిబ్బంది పాల్గొన్నారు.



డ్రగ్స్ నిర్మూలనపై పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వైబీ భాస్కరరావు తదితరులు



సంకీర్తన చేస్తున్న ఇస్కాన్ భక్తులు

ఇస్కాన్ మందిరంలో హరినామ సంకీర్తనలు

భీమవరం టౌన్ : ఈనెల 15న శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలను పురస్కరించుకుని ఎస్ఆర్‌నగర్‌లో ఇస్కాన్ నామహట్ట మందిరంలో హరినామ సంకీర్తన, బలరామ వైభవం, ప్రవచనం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు గౌరదాసు, వంశీకృష్ణ దాసు మాట్లాడుతూ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఇందులో భాగంగా సోమవారం బలరామ వైభవం నిర్వహించామని తెలిపారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో నామ సంకీర్తన చేశారు. 16వ తేదీన నందోత్సవం, ఇస్కాన్ వ్యవస్థాపక ఆచార్యుడు వేదాంత స్వామి ప్రభుపాదుల వ్యాసపూజ జరుగుతుందని భక్తులు పాల్గొనాలని వారు కోరారు.

పేకాట శిబిరంపై దాడి : తొమ్మిది మంది అరెస్టు

భీమవరంక్రైం : భీమవరం మండలం కొమరాడ గ్రామంలోని శివారు పొలాల్లో ఒక గెస్ట్‌హౌస్‌లో పేకాట శిబిరంపై సోమవారం అర్ధరాత్రి దాటిన తరువాత భీమవరం రూరల్ పోలీసులు దాడిచేశారు. కొమరాడ గ్రామశివారు పొలాల్లో ఉన్న గెస్ట్‌హౌస్‌లో కొంతమంది పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి అక్కడకు వెళ్ళి దాడి చేశామని ఎస్ఐ రామచంద్రరావు తెలిపారు. ఈ దాడిలో చినమిల్లి విజయభాస్కరరావుతో పాటు పాలకోడేరు మండలం గరగపర్రు గ్రామానికి చెందిన రేలంగి హరికృష్ణ, కొవ్వాడపుంతకు చెందిన మట్టా శ్రీనివాసరావు,రాయలం గ్రామానికి చెందిన అడ్డాల ప్రసాదరావు, చినమిల్లి నర్సన్న, గన్నాబత్తుల శ్రీనివాస్, చినమిల్లి సురేష్, కాలా వెంకట రమణమూర్తి, దేవంభొట్ల గోపాలకృష్ణమూర్తి అనే 9 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.2,05,400 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. వారిని కోర్టులో హాజరుపరిచామని చెప్పారు.



విద్యార్థులను అభినందిస్తున్న స్కూల్ సిబ్బంది

జాతీయస్థాయి జంప్‌రోప్ పోటీల్లో

వెస్ట్‌బెర్రీ విద్యార్థులకు పతకాలు

భీమవరం ఎడ్యుకేషన్ : జాతీయస్థాయి జంప్‌రోప్ పోటీల్లో వెస్ట్‌బెర్రీ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని స్కూల్ ప్రిన్సిపాల్ సునీతా గుజ్జుల అన్నారు. మంగళవారం పాఠశాలలో విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ గత నెల 27 నుంచి 31వ తేదీ వరకు జార్ఖండ్‌లో జరిగిన 14వ సీనియర్ జాతీయ స్థాయి జంప్‌రోప్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో స్కూల్ విద్యార్థులు ఆరుగురు బంగారు పతకాలు సాధించారన్నారు. డబుల్ డచ్ ఫ్రీస్టైల్ విభాగంలో ఎన్.వర్షమైధిలి, శ్రీదేవి, ప్రజ్ఞ నియతిలు బంగారు పతకాలు సాధించగా, సింగిల్ రోప్ టీం ఫ్రీ స్టైల్ విభాగంలో ఎన్.వర్షమైధిలి, శ్రీదేవి, తేజస్వీ, అమితలు బంగారు పతకాలు సాధించారన్నారు. బెస్ట్ ఆఫ్ కమ్మింగ్ ప్లేయర్‌గా అమోహా బంగారు పతకాన్ని సాధించిదన్నారు. చదువుతో పాటు అన్నిరంగాల్లో స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరచాలన్నదే లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను స్కూల్ డైరెక్టర్ మహేష్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న దృశ్యం

9 నుంచి క్విట్ ఇండియా వజ్రోత్సవాలు

భీమవరం ఎడ్యుకేషన్ : జిల్లా సర్వోదయ మండలి సభ్యుడు చెరుకువాడ రంగసాయి ఆధ్వర్యంలో తాలుకాఫీసు ఆవరణలో క్విట్ ఇండియా స్థూపం వద్ద మంగళవారం క్విట్ ఇండియా 75 వసంతాల వజ్రోత్సవాల బ్రోచర్‌ను మునిసిపల్ కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు ఆవిష్కరించారు. ఆనాటి స్వాతంత్రోద్యమ త్యాగధనులను స్మరించుకోవాలని, నాటి ఉద్యమాలలో భీమవరం ప్రధాన పాత్ర వహించిందని 75 వసంతాల క్విట్ ఇండియా వజ్రోత్సవాలు నిర్వహించడం గొప్ప విశేషమని, దీనికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. నిర్వాహకుడు చెరుకువాడ రంగసాయి ఈనెల 9వ తేదీన ప్రారంభ కార్యక్రమం క్విట్ ఇండియా స్థూపం వద్ద నిర్వహిస్తామని, ఎమ్మెల్యే రామాంజనేయులు వేడుకలను ప్రారంభిస్తారని, 17వ తేదీవరకు ఈ వేడుకలు నియోజకవర్గస్థాయిలో నిర్వహిస్తారన్నారు.విద్యార్థులకు పోటీలు, ర్యాలీలు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులకు అవార్డులు అందిస్తామని తెలిపారు.కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడు కంతేటి వెంకట్రాజు, భీమవరం ఇన్‌ఛార్జి ఎంఈవో గంగాధరరావు, రామారావు, రామకృష్ణంరాజు, అందే త్రిమూర్తులు, యిందుకూరి ప్రసాదరాజు, ఈపి శేషులు పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్లపై విస్తృత సర్వే

వీరవాసరం: జిల్లాను బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా ప్రకటించనున్న నేపథ్యంలో గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై విస్తృతంగా సర్వే నిర్వ హిస్తున్నారు. పది రోజులుగా ఈ సర్వే మండలంలోని 23 గ్రామాల్లో కొనసాగుతోంది. మండలంలో 19,967 కుటుం బాలు ఉన్నాయని గుర్తించగా వీటిలో 16,492 కుటుంబా లకు మరుగుదొడ్లు ఉన్నట్టు గుర్తించారు. ఇంకా 4,558 మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉందని గతంలో చేసిన ఒక సర్వే ప్రకారం అంచనా. గ్రామాల్లో ప్రతినిధుల నుంచి వస్తున్న ఫిర్యాదులను కూడా పరిగణలోకి తీసుకుంటు న్నామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కనకారావు చెప్పారు. ఆగష్టు 15నాటికి ఈ ప్రకటన వెలువడనుడటంతో గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నట్టు చెప్పారు.

కొత్త చందాదారులుగా చేరవలసిన వారు సంప్రదించండి

9985420327
9985411557

ప్రభుత్వ పథకాల అమలులో బ్యాంకులు కృషి

లీడ్ బ్యాంకు మేనేజర్ సూర్యారావు


సమావేశంలో మాట్లాడుతున్న లీడ్ బ్యాంకు మేనేజర్ సూర్యారావు, చిత్రంలో రీజనల్ మేనేజర్ శివప్రసాద్, సుబ్రహ్మణ్యశాస్త్రి

భీమవరం : ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు చేరేలా అధికారులు కృషి చేయాలని ముఖ్యంగా బ్యాంకుల నుంచి ఉపాధి కల్పించే పథకాల విషయంలో బ్యాంకు అధికారులు సమిష్టి కృషి చేయాలని లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ పి సూర్యారావు సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం భీమవరం, పాలకోడేరు, వీరవాసరం మండలా లకు చెందిన బ్యాంకు అధికారులు, ఎంపీడీవోల సమావేశంలో సూర్యారావు మాట్లాడారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జిల్లా రుణప్రణాళికలోని వివిధ పథకాలకు సంబంధించి ఇప్పటికే అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖా స్తులు స్వీకరించినందున వారిని ఎంపిక చేసే ప్రక్రియలో బ్యాంకులు వేగంగా సహకరించాలన్నారు. బీసీ కార్పొరేషన్, ఎస్సీ కార్పొరేషన్, ఎస్టీ కార్పొరేషన్, మైనార్టీ కార్పొరేషన్, కాపు కార్పొరేషన్‌ల ద్వారా పథకాలు పొందేందుకు ఈ మూడు మం డలాల నుంచి అందిన దరఖాస్తు వివరాల గురించి సూర్యా రావు తెలియచేశారు. వచ్చే నెలాఖరుకు అర్హులైన లబ్ధిదారు లను ఎంపిక చేయాల్సిందిగా సూచించారు. రీజనల్ మేనేజర్ శివప్రసాద్ మాట్లాడుతూ తమ పరిధిలో పథకాలకు సంబం ధించిన అన్ని శాఖల నుంచి అర్హులైన వారిని ఎంపిక చేయ డంలో పూర్తి కృషి జరుగుతుందని చెప్పారు. మైనార్టీ కార్పొరే షన్ ఈడీ వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి మాట్లాడుతూ మైనార్టీ లైన ముస్లింలు,క్రైస్తవులకు సంబంధించిన పథకాలకు ఇప్ప టికే దరఖాస్తులు ఆహ్వానించామని, అర్హులైన వారందరికీ నిబంధనలు అనుసరించి ప్రత్యేకంగా రుణాలను మంజూరు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ అధి కారులు, ఎంపీడీవోలు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

ఇది పాక్షిక విజయం

గరగపర్రు దళితులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు ఉద్యమం కొనసాగుతుంది

సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు

భీమవరంఅర్బన్ : గరగపర్రు దళితుల 100 రోజుల పోరాట ఫలితంగా ప్రభుత్వం ఇచ్చిన పది హామీలలో ఒక్క హామీ మాత్రమే చేసింది. మిగిలిన హామీలు సత్వరమే పరి ష్కారం చేస్తామని ప్రభుత్వ అధికారులు కొత్త హామీ ఇచ్చారు. ఇది పాక్షిక విజయమే. గరగపర్రు దళితులకు హామీ లిచ్చిన అన్ని అంశాలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాటం కొనసాగుతుందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మంతెన సీతారాం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గోపాలన్ ప్రకటనలో తెలియచేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, స్థానిక శాసనసభ్యులు శివరామరాజులు దళితపేట లకు వచ్చి చెక్కులు పంపిణీ చేశారు. గరగపర్రు దళితపే టలో మొత్తం 310 కుటుంబాలు ఉన్నాయి. 226 కుటుంబా లకు మాత్రమే చెక్కులు పంపిణీ చేశారు. 84 కుటుంబాలకు మంజూరు చేయలేదు. రేషన్‌కార్డులు లేవని 39 మందిని ఎస్సీలు కాదనడం అన్యాయం అన్నారు. గ్రామంలోని రెండు పేటల్లో మొత్తం షెడ్యూల్ కులానికి చెందిన మాల ఉపకులా నికి చెందినప్పటికీ ప్రభుత్వ అధికారులు ఎస్సీ, బీసీలని వివ క్షత చూపడం దారుణమన్నారు. దీనిపై గ్రామదళితుల్లో అసంతృప్తి నెలకొందని, పోరాటం సాగించాలని గరగపర్రు దళిత పోరాట కమిటీ, దళితులు అత్యవసర సమావేశంలో నిర్ణయించారన్నారు.

మైనార్టీ కార్పోరేషన్ రుణాలకు 16 నుంచి అభ్యర్థుల ఎంపిక

మైనార్టీ కార్పొరేషన్ రెండు జిల్లాల ఈడీ వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి

భీమవరం : మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ప్రజలకు అందే వివిధ పథకాలను కేంద్రం నుంచి కూడా పలు పథకాలు ఉన్నాయని, వాటి పట్ల అర్హులైన వారు అవగాహన పెంచుకో వాలని మైనార్టీ కార్పొరేషన్‌కు చెందిన ఉభయగోదావరి జిల్లాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి సూచిం చారు. మంగళవారం బ్యాంకర్ల సమావేశానికి విచ్చేసిన ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. తాను తూర్పుగోదావరి జిల్లా అధికారిని అని, అదనంగా ఈ జిల్లా బాధ్యతలు కూడా అప్పగించారన్నారు. జిల్లాలో అర్హులైన మైనార్టీ లబ్ధిదారుల కోసం పూర్తిస్థాయి నిధులున్నాయని చెప్పారు. ప్రత్యేకంగా మైనార్టీ కార్పొరేషన్‌కు ఈ ఏడాది రూ.15 కోట్లు కేటాయించా రని, 338 మందిని ఎంపిక చేస్తామన్నారు. క్రిస్టియన్లకు కార్పొ రేషన్ ద్వారా రూ.10 కోట్లు రుణాలు ఇస్తామన్నారు. 320 మందిని ఎంపిక చేస్తామని చెప్పారు. వీరితో పాటు దివ్యాం గులకు కూడా రూ.2కోట్లు కేటాయించారని, అర్హులైన 152 మందిని ఎంపిక చేస్తారన్నారు. వీరందరికీ ఇప్పటికే నోటిఫికే షన్ జారీ అయిందని చెప్పారు. అయితే చాలా మంది అర్హత ఉండి కూడా వినియోగించుకోలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. ఈ నెల 16 నుంచి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను ఎంపిక చేసే ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు.

ఆక్వా చెరువులకు జీపీఎస్ సర్వే


వీరవాసరం: ఆక్వా రైతుల వివరాలు, సాగు విస్తీర్ణం, చెరువుల సంఖ్య తదితర వివరాలను ఉపగ్రహానికి అనుంధా నం చేస్తూ మత్స్యశాఖ అధికారులు జీపీఎస్ సర్వే చేపట్టారు. గతవారం రోజులుగా మత్స్యశాఖకు చెందిన ఎంపిఇఒలు గణాంకాల సేకరణలో ఉన్నారు. గ్లోబల్ పొజిషనింగ్ సిస్టం(జిపిఎస్) విధానంలో వివరాలను నమోదు చేస్తున్నారు. భవి ష్యత్తులో ప్రభుత్వం ఆక్వాసాగును ప్రోత్సహించటం ఎగుమ తులు పారదర్శకత వంటి విషయాలకు ఈ జీపీఎస్ సర్వే ఉపయోగపడుతుందని అంటున్నారు. అయితే సిబ్బంది కొర తతో ఈ సర్వే మందుకు సాగడం లేదు. అధికారిక ఆక్వా సాగుకన్నా, అనధికార ఆక్వాసాగు ఉండటం వల్ల జీపీఎస్ వి ధానంలో సమాచారం నమోదు చేయడంలో ఆటంకాలు ఎదురవుతున్నాయి. ఇప్పటికే వీరవాసరం మండలంలోని 23 పంచాయతీల సాగు విస్తీర్ణంలో రెండు గ్రామాలను జీపీఎస్ సమాచారం సేకరించారు. బాలేపల్లి, మత్స్యపురి గ్రామాలలో సర్వేపూర్తి అయిందని అధికారులు తెలియచేస్తున్నారు. మం డలంలో ఐదువేల ఎకరాలకు పైబడి రొయ్యలసాగు జరుగు తోంది. అధికారుల గణాంకాల మేరకు 3600 ఎకరాలకు మా త్రమే సాగు అనుమతి ఉంది. మిగిలిన ఆక్వాసాగు అంతా అనధికార సాగుపరిధి. ఈ సర్వేలో అధికార, అనధికార చెరువుల వివరాలు నమోదు చేస్తున్నారు.


తలతాడి తిప్పలో చెరువుల వివరాలు సేకరిస్తున్న అధికారులు

సేంద్రియ చేపల సాగునకు ప్రోత్సాహం

సేంద్రియ చేపలసాగును ప్రోత్సహించే దిశగా మత్స్యశాఖ చర్యలు తీసుకుంటుంది.రైతులను ప్రోత్సహించే దిశగా అవగా హన సేంద్రియ చేపలసాగునకు ఆసక్తి చూపే రైతులకు ప్రభుత్వం కల్పించే రాయితీలు వివరిస్తున్నారు. అలాగే చంద్రన్న రైతు క్షేత్రాలు ఏర్పాటు చేసుకునే వారికి ప్రభుత్వం ఇచ్చే రాయితీలు తెలియజేస్తున్నారు.

డాక్టర్ సలహా



వర్షాకాలంలో వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

డాక్టర్ ఎం.గోవిందబాబు

వర్షాకాలం రోగాలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా కలుషిత నీటి వల్ల కొన్ని రోగాలు వస్తాయి వీటిలో ముఖ్యంగా టైఫాయిడ్, కామెర్లు, గ్యాస్ట్రిక్ ట్రబుల్ లాంటివి వచ్చే అవకాశం ఉంది. అందువల్ల ఈ కాలంలో నీటిని కాచుకుని తాగితే కొంతవరకు తగ్గించుకోవచ్చు. జ్వరాలు వస్తాయి. అందువల్ల జాగ్ర త్తగా ఉండాలి. జ్వరం ఎక్కువగా ఉంటే సొంతంగా మందులు వాడ కుండా వైద్యులను సంప్రదించి మందులు వాడుకోవాలి. వర్షాకా లంలో దోమల బెడద ఉంటుంది. ఇంటి పరిసరాలల్లో దోమలు పెరగ కుండా నీరులేకుండా చూసుకోవాలి. దోమల వల్ల మలేరియా, ఫైలేరియా, చికున్‌గున్యా, డెంగ్యూ, మెదడువాపు వంటి వ్యాధులు వస్తాయి. తాగేసిన కొబ్బరి బొండాలు, మురుగుగుంటల్లో దోమలు పెరిగే అవకాశం ఉంది. అటువంటివి పరిసరాల్లో లేకుండా చూసుకోవాలి.

● భీమవరం టౌన్

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

భీమవరం	:	99854 11550
,, రూరల్	:	94414 48581
,, టౌన్	:	94406 25154
,, క్రైం	:	98665 93356
,, అర్బన్	:	99481 40404
వీరవాసరం	:	98667 41833

సినిమా గైడ్ :

వీరవాసరం :

వీరహనుమాన్	గౌతమ్‌నంద
రామకృష్ణ (కొణితివాడ)	ఫిదా


హెచ్‌ఎం సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో గంగాభవానీ

సబ్జెక్టు టీచర్లు లేకపోతే సమాచారం ఇవ్వండి..భర్తీ చేస్తాం..

మారిన ఉపాధ్యాయులు టైమ్‌టేబుల్‌ను ఆన్‌లైన్‌లో పొందుపరచాలి : డీఈవో

భీమవరం ఎడ్యుకేషన్ : పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్లు లేక పోతే సమాచారం అందించాలని, వాటిని భర్తీ చేస్తామని డిఇవో గంగాభవానీ సూచించారు.సెయింట్‌మేరీస్ పాఠ శాలలో డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యా యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాభ వానీ మాట్లాడుతూ పాఠశాలల్లో అన్ని సబ్జెక్టులకు సంబంధిం చిన ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. బదిలీల సమయంలో ఏ పాఠశాలలోనైనా ఉపాధ్యాయుల కొరత ఉంటే తెలపాలన్నారు. అలాగే ఉపాధ్యాయులు బది లీలు జరిగినందున కొత్త టైమ్‌టేబుల్ ఆన్‌లైన్‌లో పొందుపర చాలని, ఇది వెంటనే జరగాలన్నారు. పాఠశాలల్లో ఏ విధంగా విద్యార్థులకు విద్య అందుతుంది, సౌకర్యాలు ఎలా ఉన్నాయి అన్న విషయాలను ప్రధానోపాధ్యాయులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పదవ తరగతిలో ఏదో ఒక సబ్జెక్టు హెచ్‌ఎం విద్యార్థులకు తప్పనిస రిగా బోధించాలని సూచించారు.డీవైఈవో ఎం.సూర్యనారాయ ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు బయటకు వెళ్ళకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యావిధానాలు ఎలా సాగాలి అన్న దానిపై కూడా వివరించారు. డివిజన్ పరిధిలోని ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏడు పంచాయతీలలో వీధి వనాలు

వీరవాసరం: వీరవాసరం మండలంలోని ఏడు పంచా యతీలలో వీధి వనాలు ద్వారా మొక్కలను నాటనున్నారు. సుమారు 16 కిలోమీటర్లు రహదారులు వెంబడి మామిడి, కొబ్బరి ఇతర మొక్కలను నాటేందుకు చర్యలు తీసుకుంటు న్నారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్, ఐకెపీ ఆధ్వర్యంలో వీధి వనాల కార్య క్రమం కొనసాగుతుంది. మండలంలోని కొణితివాడ పంచా యతీలలో మూడు కిలోమీటర్ల మీర, ఉత్తరపాలెంలో రెండుకి లోమీటర్లు, మెంటేపూడి కిలోమీటరు పెర్కిపాలెం రెండుకిలో మీటరు, రాయకుదురు మూడుకిలోమీటర్లు, తోకలపూడి రెండు కిలోమీటర్ల మేర ఈ మొక్కలను నాటనున్నారు. కిలో మీటరకు 360 మొక్కలను నాటుతారు. ఈ కార్యక్రమాన్ని బుధవారం ఎంఎల్‌ఏ పులపర్తి రామాంజనేయులు బాలేపల్లి గ్రామంలో ప్రారంబించనున్నారని ఐకెపీ ఏపీఎం రవికుమార్ మంగళవారం తెలిపారు.


బీమాపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే అంజిబాబు

బాధిత కుటుంబానికి చంద్రన్న బీమా అందజేత

వీరవాసరం: అండలూరు గ్రామంలో ప్రమాదవశాత్తు మృతిచెందిన కొత్తపల్లి రాముడు కుటుంబానికి చంద్రన్న బీమా మంజూరైంది. రాముడు భార్య సత్యవతికి బీమా పత్రాలను మంగళవారం భీమవరం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అందజే శారు. రూ.2 లక్షలు ఈ బీమా కింద మంజూరైంది. భాదిత కుటుంబానికి అండలూరు గ్రామ టీడీపీ అధ్యక్షుడు మన్నేశ్రీ నివాస్ సహకారంతో పంచాయతీ సర్పంచ్ పంపన వెంకట లక్ష్మి గ్రామంలో కేటాయించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోళ్ళ నాగేశ్వర్రావు, మన్నే శ్రీనివాస్ పాల్గొన్నారు.

చంద్రన్న రైతు క్షేత్రం ప్రారంభం

దేవరపల్లి : కురుకూరులో చంద్రన్న రైతు క్షేత్రం కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. మండల వ్యవసాయాధికారి నున్న కృష్ణకిషోర్ మాట్లాడుతూ సాగుపై అవగాహన కల్పించేలా కార్యక్రమాలను రూపొందించామన్నారు.కార్యక్రమంలో ఎఈవో కవిత, మౌనిక, కళ్యాణి,శ్రీలత,శ్రీనవాస్ తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉచిత శిక్షణ

దేవరపల్లి : ఐటీసీ ఆధ్వర్యంలో దేవరపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మేనేజ్‌మెంట్ టుటోరియల్ హెల్త్ కేర్, బ్యూటీషియన్, ఎలక్ట్రీషియన్, ఆటో మొబైల్ కోర్సుల్లో 45 రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఎంపీడీవో కె.కోటేశ్వరరావు సూచించారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత ఉపయోగించుకోవాలన్నారు.

డాక్టర్ సలహా



ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోండి..

డి.డి.ఎల్.సౌజన్య, వైద్యుడు, దేవరపల్లి

ఎన్టీఆర్ సంచార వైద్యశాలలో భాగంగా ప్రతి గ్రామంలోనూ నిర్దేశించిన తేదీల్లో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి ఉచితంగా పరీక్షలు, మందులు ఇస్తాం..ఇదే విధంగా జనని సురక్ష యోజనలో ఆస్పత్రిలో కాన్పు చేయించుకున్నవారికి రూ.వెయ్యి ప్రభుత్వం ద్వారా పారితోషకం, బేబికిట్, భోజన సదుపాయాలు, కాన్పు కష్టమైన పరిస్థితిలో చికిత్స, మందులు, ఉచిత రవాణా కల్పిస్తున్నారు. ఆస్పత్రుల్లో మలేరియా, డెంగీ, యూరిన్, సుగర్ పరీక్షలు ఉచితంగా చేస్తున్నారు. ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలి.

● దేవరపల్లి



నిమ్మకాయల ధరలు : ద్వారకాతిరుమల

నిన్నటి ధర	కనిష్ఠం	గరిష్ఠం
ఒక కేజీ	6.00	10.00
50 కేజీల బస్తా..		
	300	500

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నల్లజర్ల	: 98667 44751
గోపాలపురం	: 94410 52929
ద్వారకాతిరుమల	: 99511 78597
దేవరపల్లి	: 94404 02036

సినిమా గైడ్

దేవరపల్లి :

వెంకటేశ్వర	గౌతమనంద
త్రినాథ్	ఫిదా
రామనాథ్	గౌతమనంద

యర్నగూడెం :

నల్లజర్ల :

శ్రీనివాస	గౌతమనంద

అనంతపల్లి :

అన్నపూర్ణ	గౌతమనంద

అధికారులను నిద్రపోనివ్వను..

సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిందే..
ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే ముప్పిడి

గోపాలపురం : ప్రజా సమస్యలు పరిష్కరించడంలో లోపం ఎక్కడుందో గ్రహించా, ప్రతీ సమస్య పరిష్కరించే వరకు అధికారులను నిద్రపోనివ్వనని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవో కె.ఆర్.ఎస్.కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన ప్రజాదర్బార్‌ను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎమ్మెల్యే ముప్పిడి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం ప్రభుత్వ శాఖల అధికారుల నుంచి విభాగాలుగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రజాదర్బార్‌లో వచ్చిన వినతులను త్వరలోనే పరిష్కరించాలని, లేదంటే అధికారులపై చర్యలు తప్పవన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినా ఫిర్యాదుల పట్ల అవహేళనగా మాట్లాడినా వారి అంతు చూస్తానన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. సమీక్ష అనంతరం పింఛన్లకు 13, గృహ నిర్మాణానికి 9, ఇరిగేషన్ 1, విద్యుత్ 1, రెవెన్యూ పరిధిలో రేషన్‌కార్డులు 7, స్థలాల కోసం 7, ఉద్యోగానికి 1, సర్వేకు 2, మొత్తం కలిపి 41సమస్యలు వచ్చాయన్నారు. సెప్టెంబర్ మొదటి మంగళవారం నాటికి సమస్యలు పరిష్కరించాలని లేదంటే అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వాదాలగుంటలో మూడు నెలలుగా లైన్‌మన్ లేక విద్యుత్ సమస్యలతో ప్రజలు, రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు వడ్లమూడి రమేష్, దుగ్గిరాల రాంబాబు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ విద్యుత్ శాఖ ఏఈ, డీఈలతో ఫోన్‌లో మాట్లాడి వాదాలగుంటకు లైన్‌మన్‌ను నియమించాలని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ నర్సింహమూర్తి, జడ్పీటీసీ ఈలి పద్మజా రాణి, వైస్ ఎంపీపీ మేర్ని రత్నాజీరావు, హౌసింగ్ శాఖాధికారి మోజేష్, పీఆర్‌డీఈ సత్యనారాయణ, నాయకులు ప్రసాద్, ఈలి శరత్‌బాబు, మద్దిపాటి రమేష్, ఇరిగేషన్ ఏఈ సి.హెచ్.భాస్కరరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ముప్పిడి

జగన్‌పై ఎమ్మెల్యే వ్యాఖ్యలు సరికాదు

క్షమాపణ చెప్పాలని వైసీపీ నాయకుల డిమాండ్

గోపాలపురం : ప్రభుత్వం అభివృద్ధిని మరిచి ప్రతిపక్ష నేత వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎమ్మెల్యే స్థాయికి సరికాదని వైసీపీ సీనియర్ నాయకుడు ముప్పిడి సంపత్ కుమార్ విమర్శించారు. మంగళవారం ఆ పార్టీ జిల్లా క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు పోతుల రామతిరుపతిరెడ్డి నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జగన్ నాలుక కోస్తానని ఒక ఎమ్మెల్యే విమర్శించడం సరికాదని హితవు పలికారు. నియోజకవర్గ పరిధిలో అభివృద్ధిని, ప్రజా సంక్షేమాన్ని విస్మరించి ప్రతిపక్ష నాయకులపై విమర్శలు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఎస్సీ నియోజకవర్గంలో దళితులను అభివృద్ధి చేస్తారని ఎన్నో ఆశలుపెట్టుకొని ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే గెలిచిన తరువాత ప్రజా సమస్యలను పక్కన పెట్టి ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ ఇష్టారాజ్యంగా మాట్లాడటం ఏమిటన్నారు. ఎమ్మెల్యే ముప్పిడి జగన్‌కు క్షమాపణ చెప్పాలన్నారు. లేకపోతే నియోజకవర్గంలో వైసీపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఆయన వెంట జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గెల్లా వెంకట శ్రీను, మండల ప్రచార కమిటీ అధ్యక్షుడు పెనుమాక మోషే ఉన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న వైసీపీ నాయకులు

దివ్య దర్శనం యాత్ర ప్రారంభం

దేవరపల్లి : నిరుపేదలకు దివ్యదర్శనం పేరుతో ఆలయాలను సందర్శించే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు రాష్ట్రంలోని వివిధ పుణ్యక్షేత్రాలు దర్శనం నిమిత్తం దేవదాయ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన ఉచిత దివ్యదర్శన యాత్రను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలన్నదే తమ అధినేత చంద్రబాబు అభిమతమని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక కేంద్రాలను దర్శించడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న దివ్యక్షేత్రాలు దర్శించేందుకు సొమ్ము లేక పలువురు బడుగు, బలహీన వర్గాలకు చెందినవారు వెళ్లలేకపోతున్నారని, వీరిని దృష్టిలో పెట్టుకొని ఈ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ వాహనాలు వెళ్లే యాత్రికులందరికీ ఉచితంగా అల్పాహారం, భోజనం, ఇతర సదుపాయాలు కల్పిస్తారన్నారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఉపసంచాలకులు దుర్గా ప్రసాద్, ఎంపీపీ శ్రీకాకుళపు వెంకటనర్సింహారావు, ఎంపీడీవో కె.కోటేశ్వరరావు, సర్పంచ్ సుంకర యామిని, దేశం నాయకుడు సుంకర దుర్గారావు, దుమంతరావు సుబ్బారావు పాల్గొన్నారు.



దివ్య దర్శనం యాత్ర బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి

సాగుపై రైతులకు సూచనలు

ద్వారకాతిరుమల : పంగిడిగూడెం, వేంపాడు గ్రామాల్లో నిమ్మ, అరటి తోటలను ఉద్యాన శాఖాధికారి బి.నరేంద్రకుమార్ మంగళవారం పరిశీలించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు పలు సూచనలు చేశారు. మట్టినమూనా పరీక్షలు చేసే సంచార వాహనాలు రైతుల దగ్గరకే వస్తాయని, రైతులు తమ పొలాల్లో ఐదు నుంచి పదిసెంటీ మీటర్ల లోతులో మట్టిని తవ్వితీసి ఆరబెట్టి పరీక్షలు చేయించుకుంటే వెంటనే ఫలితాలు అక్కడికక్కడే అందజేస్తామని తెలిపారు. అలాగే సూక్ష్మ లోపాలకు సంబంధించిన లోపాలను రైతులకు తెలియపరచడం జరుగుతుందన్నారు. అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో సిద్ధయ్య, ఎంపీఈవో వెంకటేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.


రైతులకు సూచనలిస్తున్న అధికారి

డిజిటల్ తరగతి గది మంజూరు

ద్వారకా తిరుమల : గుండుగొలనుకుంటలో ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ తరగతి గదిని ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం కల్పించారని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సి.హెచ్.రమణారావు తెలిపారు. దీనిద్వారా విద్యార్థులకు డిజిటల్ బోధన అందజేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే విద్యార్థుల సంఖ్యను అనుసరించి ఆదర్శపాఠశాలుగా తీర్చిదిద్దే అవకాశం ఉందని రమణారావు తెలిపారు. ప్రతీ పాఠశాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ ఉంటారు. డిజిటల్ తరగతికి అవకాశం కల్పించి పీవో బ్రహ్మానందరెడ్డి మంజూరు చేసినట్టు తెలిపారు.

ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు

ద్వారకా తిరుమల : వేంకటేశ్వరస్వామి ఉపాలయం చెరువు వీధిలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకుని తరించారు.

ఏకేఆర్‌జీలో విద్యార్థులకు పోటీలు

నల్లజర్ల : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఏకేఆర్‌జీ విద్యాసంస్థల ఛైర్మన్ చావా రామకృష్ణ మంగళవారం ప్రారంభించారు. వారంరోజుల పాటు దేశభక్తిపై స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రపై విద్యార్థులకు పోటీ పరీక్షలు, స్కిట్‌లు చేయిస్తామన్నారు. దేశభక్తి గీతాలతో పాటు దేశ నాయకుల వేషధారణ, ఏకపాత్రాభినయం, లఘునాటికలు, వ్యాసరచన, సంప్రదాయ వస్త్రదారణ వంటి పోటీలు ఉంటాయన్నారు. విజేతలకు నగదు బహుమతులు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పద్మజ, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్లు వేయించాలి

ద్వారకాతిరుమల : తొమ్మిది నెలల నుంచి 15ఏళ్ల లోపు బాలబాలికలందరికీ ఎంఆర్ వ్యాక్సిన్లు వేయించాలని వైద్యాధికారిణి మేరీ కేథరిన్ అన్నారు. మండలంలో గుణ్ణంపల్లి, తదితర గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థులకు మంగళవారం ఎంఆర్ వ్యాక్సిన్లు వేశారు. ఆమె మాట్లాడుతూ ఎంఆర్ వ్యాక్సిన్లు వేసుకోవడం వల్ల ఒకే టీకాతో తట్టు, రుబెల్లా రెండు వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఏకేఆర్‌జీ హైస్కూల్లో..

నల్లజర్ల : అందరికీ ఆరోగ్యాన్ని అందించడం ప్రభుత్వ కర్తవ్యమని దానిని ప్రోత్సాహించడం పెద్దల బాధ్యత అని ఏకేఆర్‌జీ విద్యాసంస్థల ఛైర్మన్ చావా రామకృష్ణ అన్నారు. మంగళవారం ఏకేఆర్‌జీ హైస్కూల్లో చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్లు వేశారు. ఎంఆర్ వ్యాక్సిన్ వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పద్మజ, హెల్త్ సిబ్బంది ప్రసాద్, జ్యోతి పాల్గొన్నారు.

గోశాలలోని పశువులకు గడ్డి వితరణ

ద్వారకా తిరుమల : వేంకటేశ్వరస్వామి ఆలయానికి చెందిన గోశాలలోని గోవులకు గోసంరక్షణ పథకానికి పచ్చగడ్డిని అందజేశారు. పత్తేపురానికి చెందిన రుద్రరాజు గణపతిరాజు గోవులకు మూడు టన్నుల పచ్చగడ్డిని,కైకలూరుకు చెందిన బి.నాగరాజు గోవులకు రెండు టన్నుల పచ్చగడ్డిని విరాళంగా అందజేశారు. దాతలకు శ్రీవారి అంతరాలయ దర్శనం, ఉచిత ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిపాల విశిష్టతపై అవగాహన

గోపాలపురం : తల్లిపాలు బిడ్డకు సంజీవని వంటివని జడ్పీటీసీ ఈలి పద్మజా రాణి అన్నారు. మంగళవారం కొత్తగూడెంలో తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన అరగంటలోపే తల్లి పాలు పట్టించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని తీసుకొని ఆరోగ్య కరమైన సమాజాన్ని సాదించాలన్నారు.కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకురాలు, గర్భిణులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా నివారణకు చెక్ పోస్టు

కుక్కునూరు : మండలంలోని శివారు గ్రామం శ్రీదర, వేలేరులో పోలీసులు చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు. శివారు పంచాయతీల్లోని పలు వాగుల నుంచి తెలంగాణకు ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నది. ఈ క్రమంలో అక్రమ రవాణా అడ్డుకునేందుకు సీఐ చిరంజీవి శ్రీదర, వేలేరులో చెక్‌పోస్టును ఏర్పాటు చేయించారు. స్పెషల్ పార్టీ పోలీసులు ఇక్కడ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. చెక్ పోస్టు ద్వారా అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు నిరంతరం ట్రాక్టర్లు, లారీలను చెక్ చేస్తున్నారు.

ఆదివాసీల అభివృద్ధికి ఉద్యమించాలి

జంగారెడ్డిగూడెం: అప్పట్లో బ్రిటీష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగాను, స్వాతంత్ర్యం అనంతరం 70 సంవత్సరాలుగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలతో తమ హక్కుల కోసం ఆదివాసీ జాతి రాజీలేని పోరాటం చేస్తున్నదని పలు సంఘాల నాయకులు అన్నారు. మంగళవారం పట్టణంలో వారు విలేకర్లతో మాట్లాడుతూ భూమి, నీరు, అడవి కోసం పోరాడుతున్న ఆదివాసీలకు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవానికి సంఘీభావం తెల్పుతున్నామన్నారు. జిల్లాలో అత్యధికంగా వెనుకబడిన ప్రాంతాలైన బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, పోలవరం, వేలేరుపాడు, కుక్కునూరుల్లో విద్య, వైద్యం పరంగాను, గ్రామీణ మౌళిక సదుపాయాల దృష్ట్యా వెనుకపడ్డాయన్నారు. తాగు, సాగు నీరు లేక గిరిజన ప్రాంతాలు, పోలవరం ప్రాజెక్ట్‌తో నిర్వాసితుల సమస్య ఆదివాసీల జీవితాన్ని చిన్నాభిన్నం చేస్తుందన్నారు. ఆదివాసీల సర్వతోముఖాభివృద్ధికి ఉద్యమించాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు మడకం వెంకటేశ్వరరావు, పోగొండ రిజర్వాయర్ నిర్వాసిత గిరిజన సంఘం అధ్యక్షుడు బన్నే బుచ్చిరాజు, ఆంధ్రప్రదేశ్ ప్రజా చైతన్య సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి ఎన్.అమర్, ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎం.శుభాకర్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ పాలి రాజశేఖర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కడలి గాంధీ, బుట్టాయిగూడెం, జీలుగుమల్లి మండల ఆదివీస సేనా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఆదివాసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు మడకం వెంకటేశ్వరరావు

భర్త, అత్తలపై ఫిర్యాదు

జంగారెడ్డిగూడెం టౌన్: భార్యను వేధిస్తున్న కేసులో భర్త, అత్తలపై కేసు నమోదు చేసిన సంఘటన పట్టణంలో చోటు చేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం.. అయినపర్తి మౌనిక, ఏసురత్నంలకు 2015లో వివాహం అయింది. తొలి కాన్పు ఆడపిల్ల పుట్టడంతో విస్మయానికి గురయ్యాడు. పైగా చెడు వ్యసనానికి బానిసై భార్యను వేధింపులకు గురిచేస్తున్నాడని తెలిపారు. వేధింపులకు మద్దతు ఇస్తున్న అత్త మావుళ్ళమ్మ, బంధువు ఏసుబాబులపై మౌనిక ఫిర్యాదు చేసిం ది. ఎస్ఐ ఎం.కేశవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధురాలిపై దాడి

జంగారెడ్డిగూడెం టౌన్: మంగిశెట్టిగూడానికి చెందిన నల్లంకి చిట్టెమ్మ ఈనెల 4వ తేదీన కూలి పనిడబ్బుల కోసం బయటకు వెళ్తుండగా అదే గ్రామానికి చెందిన మధ్యాహ్నపు సూర్యచంద్రరావు చిట్టెమ్మను కులం పేరుతో దూషిస్తూ దాడికి పాల్పడ్డాడని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఎస్ఐ ఎం. కేశవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


రోటరీ ప్రతినిధులకు పుస్తకాలు అందిస్తున్న దృశ్యం

'కిడ్స్' పుస్తకాల వితరణ

జంగారెడ్డిగూడెం టౌన్: వ్యక్తిత్వం, సంస్కారం తోడవడం ద్వారా లక్ష్యం చేరుకోవచ్చని కిడ్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్ వ్యవస్థాపకులు కోరా నాగేశ్వరరావు అన్నారు. రోటరీ అధ్యక్ష, కార్యదర్శుల నిర్వహణలో రోటరీ హ్యాపీ స్కూల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిడ్స్ స్కూల్‌లో పాఠశాల గ్రంథాలయ పుస్తక సేకరణ నిర్వహించారు. కిడ్స్ పాఠశాల రోటరీ హ్యాపీ స్కూల్ కార్యక్రమానికి రూ.10 వేల విలువ చేసే పుస్తకాలను అందించింది. ఈ సందర్భంగా చల్లారి మాణిక్యాలరావు మాట్లాడుతూ కిడ్స్ పాఠశాల వితరణగా ఇచ్చిన పుస్తకాలను అనేక ప్రభుత్వ పాఠశాలలకు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఎంటి రెడ్డి, కేఎల్ఎన్ ధనకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

మద్ది ఆంజనేయ స్వామికి భక్తుల తాకిడి

జంగారెడ్డిగూడెం : గుర్వాయిగూడెం మద్ది ఆంజనేయ స్వామిని మంగళవారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం చుట్టూ 108 ప్రదక్షిణలు, తలనీలాలు, వాహన పూజలు, అన్నప్రాసన కార్యక్రమాలతో భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు. మంగళవారం ఒక్కరోజే మద్ది ఆంజనేయ స్వామి ఆలయానికి రూ. 1,18,558 ఆదాయం లభించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి పెన్మెత్స విశ్వనాధరాజు, చైర్మన్ యిందుకూరి రంగరాజులు తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో 1000 మంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు కేదాసు అర్జునరావు, కర్పూరం వెంకన్నబాబు, మానుకొండ వెంకటరెడ్డి, ధూళిపాళ ప్రభాకరరావు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


విశేష అలంకరణలో మద్ది ఆంజనేయస్వామి

డాక్టర్ సలహా



కాచి చల్లార్చిన నీరు తాగాలి

డాక్టర్ మురారి దేవి, జంగారెడ్డిగూడెం

ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున ప్రజలు కొన్ని జాగ్రత్తలు పాటించాలి. వర్షాల కారణంగా నీరు కలుషితమై ఆ నీటిని సేవించడం వలన పలు వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందున ఈ కాలంలో నీటిని మరగబెట్టి వడ పోసి తాగాలి. అలాగే సీజనల్ వ్యాధులైన జలుబు, దగ్గు, జ్వరాలు సోకిన వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలి. సాధ్యమైనంత వరకు వర్షాలకు తడవకుండా ఉండేందుకు ప్రయత్నం చేయాలి

● జంగారెడ్డిగూడెం టౌన్

నాయకత్వ లక్షణాలు ఉండాలి

జంగారెడ్డిగూడెం టౌన్ : నాయకత్వ లక్షణాలు విద్యార్థి దశ నుంచే అలవాటు చేసుకోవాలని మండల విద్యాశాఖాధికారి బి.రాముడు అన్నారు. మంగళవారం పట్టణంలో శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన ఎన్నికల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ఎస్‌పిఎల్ అండ్ డీఎస్పీఎల్ అభ్యర్థులుగా విద్యార్థులు పాల్గొన్నారన్నారు. పాఠశాలల్లో ఎన్నికలు నిర్వహించడం వల్ల విద్యార్థులు ఓటు హక్కు వినియోగం, విలువ తెలుసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు తెలిపారు. కె. శ్రీనివాసరావు, అకడమిక్ డీన్ ఆలీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రిన్స్ మహేష్‌బాబు అభిమానుల సేవలు

జంగారెడ్డిగూడెం : సినీహీరో ప్రిన్స్ మహేష్‌బాబు పుట్టిన రోజు సందర్భంగా మురళీకృష్ణ మహేష్ యువసేన అధ్యక్షులు బవిరిశెట్టి మురళీకృష్ణ ఆధ్వర్యంలో మహేష్‌బాబు అభిమానులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పాలు, పండ్లను సుమారు 200 మందికి పంపిణీ చేసినట్లు బవిరిశెట్టి మురళీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూర్య ఎలక్ట్రానిక్స్ అధినేత రాజాన సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేసి ప్రజల మన్ననలను పొందాలన్నారు. బుధవారం గంగానమ్మ గుడి వద్ద మురళీకృష్ణ జ్యూస్ సెంటర్‌లో మధ్యాహ్నం 1 గంటకు కేకు కట్ చేస్తామని, జ్యూస్ ఒకటి కొంటే ఒకటి ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. అభిమానులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ చిరంజీవి, పిపిఎన్ చంద్రరావు, సురేష్ కుమార్, కన్నా పవన్, రజక్, శ్రీను, వెంకటేష్, శివ, మణికంఠ, నాని, వెంకటేశ్వరరావు, కేశవరావు పాల్గొన్నారు.

నేడు బీఎస్ఎన్ఎల్ వినియోగదారుల సదస్సు

జంగారెడ్డిగూడెం: బీఎస్ఎన్ఎల్ సేవలపై వినియోగదారులకు సదస్సు నిర్వహిస్తున్నట్లు డివిజనల్ బీఎస్ఎన్ఎల్ అధికారులు తెలిపారు. బుధవారం సాయంత్రం 4:30 గంటలకు జంగారెడ్డిగూడెం టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ కార్యాలయ ఆవరణలో వినియోగదారుల సదస్సును నిర్వహించి బీఎస్ఎన్ఎల్ అందించే సేవలు, ఆఫర్లపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. అలాగే వినియోగదారుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. బీఎస్ఎన్ఎల్ వినియోగదారులంతా ఈ సదస్సులో పాల్గొనాలని కోరారు.

వివాహిత అదృశ్యం

జంగారెడ్డిగూడెం టౌన్ : వివాహిత అదృశ్యమైన సంఘటన పట్టణంలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన పి.లలిత ఈనెల 4వ తేదీ మధ్యాహ్నం నుంచి కనపడడం లేదు. లలిత ఇంటి సమీపంలో ఉన్న వ్యక్తిపై అనుమానం వ్యక్తం చేస్తూ లలిత భర్త వెంకట రామకృష్ణ ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఎం. కేశవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సినిమా గైడ్

జంగారెడ్డిగూడెం :

లక్ష్మి	ఫిదా
సౌభాగ్య	నిన్నుకోరి
,, స్క్రీన్-2	వైరస్
శ్రీ పద్మ	వాసుకి
శ్రీ రాజరాజేశ్వరి	గౌతమ్‌నంద

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

జంగారెడ్డిగూడెం	:9603519823
,, టౌన్	:9866666757
కుక్కునూరు	:9440255016
వేలేరుపాడు	:9440242054

విద్యుత్ అధికారుల ఫోన్ నెంబర్లు

విద్యుల్ కాల్‌సెంటర్, విశాఖపట్నం: **1912**
లోడ్ మానిటరింగ్ సెల్, జంగారెడ్డిగూడెం: **94931 77409**
డివిజనల్ ఎలక్ట్రిక్ ఇంజనీర్, జంగారెడ్డిగూడెం: **94910 49797**
అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్, జంగారెడ్డిగూడెం: **94408 12722**
అసిస్టెంట్ ఇంజనీర్, జంగారెడ్డిగూడెం: **94408 12774**
అసిస్టెంట్ ఇంజనీర్, లక్కవరం: **94408 12779**
అసిస్టెంట్ ఇంజనీర్, తాడువాయి: **94408 17660**
అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్, కొయ్యలగూడెం: **94910 49800**
అసిస్టెంట్ ఇంజనీర్, కొయ్యలగూడెం: **94408 12775**
అసిస్టెంట్ ఇంజనీర్, బయ్యనగూడెం: **94408 17662**
అసిస్టెంట్ ఇంజనీర్, బుట్టాయిగూడెం: **94408 12776**
అసిస్టెంట్ ఇంజనీర్, పోలవరం: **94408 12773**
అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్, కె కోట: **94408 12715**
అసిస్టెంట్ ఇంజనీర్, కామవరపుకోట: **94408 12746**
అసిస్టెంట్ ఇంజనీర్, టి.నరసాపురం: **94408 12748**
అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్, చింతలపూడి: **94408 12613**
అసిస్టెంట్ ఇంజనీర్, చింతలపూడి: **94408 12747**
అసిస్టెంట్ ఇంజనీర్, రాఘవాపురం: **94408 12798**
అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్, జీలుగుమిల్లి: **83338 17995**
అసిస్టెంట్ ఇంజనీర్, జీలుగుమిలి: **94408 12778**
అసిస్టెంట్ ఇంజనీర్, కుక్కునూరు: **83329 60305**
అసిస్టెంట్ ఇంజనీర్, వేలేరుపాడు: **83329 60304**

డాక్టర్ సలహా



వ్యాధుల బారిన పడకుండా

ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలి

ప్రభాకరరెడ్డి, ప్రభుత్వ ఆస్పత్రి వైద్యుడు, మలకపల్లి

తట్టు రూబెల్లా వ్యాక్సిన్‌ను 9 నెలల పిల్లల నుంచి 15 వయస్సు గల పిల్లలు తప్పనిసరిగా వేయించుకోవాలి. టీకా బాలలకు శ్రీరామరక్ష వంటిది. భవిష్యత్తులో ఎటువంటి రోగాల బారిన పడకుండా వ్యాక్సిన్ పని చేస్తుంది. తల్లిదండ్రులు అశ్రద్ధ చేయకుండా తమ పిల్లలకు వ్యాక్సిన్ ఇప్పించాలి. ప్రస్తుతం పాఠశాలలో వ్యాక్సిన్ అమలు చేస్తున్నాం. త్వరలో ఇంటింటా ఏఎన్ఎంలు పర్యటించి అమలు చేస్తారు. హాస్టళ్లలో విద్యార్థులకు నెలకు ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులు అందజేస్తున్నాం. వ్యాధులు సంక్రమిస్తే ఆస్పత్రిని ఆశ్రయించండి..

● తాళ్ళపూడి

ముగ్గురికి తీవ్ర గాయాలు

కొవ్వూరు : రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయని ఎస్ఐ సతీష్ జానా తెలిపారు. దొమ్మేరుకు చెందిన గెడ్డం మహేష్ తన అక్క నాగలక్ష్మితో పాటు మేనల్లుడు హర్షవర్దన్ కలిసి మోటారు సైకిళ్లపై ముగ్గురు దొమ్మేరు నుంచి రాజమండ్రి బయలు దేరారు. దొమ్మేరు పింగాణి ఫ్యాక్టరీ దాటిన తరువాత ఎదురుగా వస్తున్న కారు మోటారు సైకిల్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో గెడ్డం మహేష్, నాగలక్ష్మికి తీవ్ర గాయాలయ్యాయి. హర్షవర్దన్ కుడికాలు విరిగిపోవడంతో రాజమండ్రి సాయి ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి నుంచి సమాచారం రావడంతో గెడ్డం మహేష్ అందించిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ సతీష్ జానా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

సినిమా గైడ్

కొవ్వూరు :	
గాయత్రి	నక్షత్రం
అనన్య	ఫిదా
చాగల్లు :	
వెంకటకృష్ణ	నక్షత్రం
వెంకట్రామా	నేనే రాజు నేనే మంత్రి

అభివృద్ధి వేగవంతం కావాలి

ఆయా శాఖల అధికారులకు మంత్రి జవహర్ ఆదేశం

కొవ్వూరు : నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేసి ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కె.ఎస్. జవహర్ అన్నారు. మంగళవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని మండలాలకు సంబంధించి ఆర్అండ్‌బీ, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో అభివృద్ధి పథకాల పని తీరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. శాఖలు, మండలాల వారీగా పనుల వివరాలు తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన రోడ్లు, డ్రెయిన్‌లు, మంచినీటి పథకాలు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై సమీక్షించారు. నవ్యాంధ్రప్రదేశ్‌లో కొవ్వూరు నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అధికారులు సహకరించాలన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 600 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. చేపట్టిన ప్రతీ అభివృద్ధి పనికి సంబంధించి రూ.5 లక్షలకు మించిన పనుల వివరాలను పసుపు రంగు బోర్డుపై గ్రామాల్లో ప్రదర్శించాలన్నారు. అర్హత గల వారికి వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేసి నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం వ్యక్తిగత మరుగుదొడ్లకు రూ.15 వేలు ప్రోత్సాహకం అందజేస్తుందని సద్వినియోగించుకోవాలన్నారు. నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలో అండర్ గ్రౌండ్ నిర్మాణం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. చాగల్లు మండలంలో పంచాయతీ రాజ్‌శాఖ ఆధ్వర్యంలో 6.80కోట్లతో 95 పనులు మంజూరు కాగా 68 పనులు పూర్తయ్యాయని మిగిలిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. తాళ్లపూడి మండలంలో 84 పనులకు 23 పనులు పూర్తయ్యాయన్నారు. కొవ్వూరు మండలంలో 87 పనులు మంజూరు కాగా 31 పనులు పూర్తి చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో కొవ్వూరు నుంచి చాగల్లు మీదుగా పశివేదల రోడ్డు పూర్తి చేశామన్నారు. రూ.15 లక్షలతో కొవ్వూరు - దొమ్మేరు రోడ్డులో వెంకమ్మ చెరువు వద్ద డివైడర్ పొడిగింపు పనులు ప్రగతిలో ఉన్నాయన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో ఇంత వరకు పది వేల 27 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. కార్యక్రమంలో జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, మునిసిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్, జడ్పీటీసీ గారపాటి శ్రీదేవి, పొట్రు శ్రీనివాస్, వేగి చిన్న, కమిషనర్ టి.నాగేంద్రకుమార్, ఎంపీడీవోలు ఎ.రాము, పురుషోత్తమరావు, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ అధికారులు, డాక్టర్ ముళ్లపూడి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జవహర్

కోర్టు భవన నిర్మాణ స్థలం పరిశీలన

కొవ్వూరు : కొవ్వూరు కోర్టు సముదాయాల ప్రాంగణంలో అదనపు కోర్టు భవన నిర్మాణానికి 30సెంట్లు భూమి కేటాయించడానికి చర్యలు చేపట్టినట్టు జిల్లా జాయింట్ కలెక్టర్ కోటేశ్వరరావు తెలిపారు. మంగళవారం కోర్టు సముదాయాల ప్రాంగణంలో అదనపు జిల్లా కోర్టు, రెండో అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ క్వార్టర్స్‌కు సంబంధించి కేటాయించిన భూమిని ఆయన పరిశీలించారు. అనంతరం ఆధునీకరిస్తున్న కొవ్వూరు తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ కొవ్వూరు కోర్టు ప్రాంగణంలో అదనపు భవన కోర్టు నిర్మాణానికి 30సెంట్లు భూమిని, రెండో అదనపు జ్యుడీషియల్ ఫస్టుక్లాస్ మేజిస్ట్రేట్ క్వార్టర్స్ నిర్మాణానికి 14 సెంట్లు భూమిని అందించాలని కోరడం జరిగిందని, దానిపై భూమిని పరిశీలించానన్నారు. కార్యక్రమంలో ఆర్‌డీవో బి.శ్రీనివాసరావు, తహసీల్దార్ కె. విజయకుమార్, సర్వేయర్, వీఆర్వోలు తదితరులు ఉన్నారు.



అదనపు జిల్లా కోర్టు భవనానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలిస్తున్న కోటేశ్వరరావు

రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న మంత్రి జవహర్

కొవ్వూరు : ఇచ్చిన హామీలకు కట్టుబడి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నట్టు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కెఎస్.జవహర్ అన్నారు. మంగళవారం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌లో మంజూరైన 6.5 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను ప్రారంభించారు. ముందుగా గాయత్రి థియేటర్ నుంచి అనన్య థియేటర్ వరకు రూ.23.75లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు మంత్రితోపాటు చైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి శంకుస్థాపన చేశారు. అనంతరం 3,4 వార్డుల్లో రూ.34 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలోని మూడు మండలాలు, పట్టణంలో అన్ని ప్రాంతాల్లో సమాన ప్రాతిపదికన అభివృద్ధి చేయనున్నామన్నారు. పట్టణంలోని దళిత వాడల్లో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాధారాణి మాట్లాడుతూ సబ్ ప్లాన్ నిధులతో 1,2,3,4,15,16, 20 వార్డులను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయనున్నామన్నారు. కార్యక్రమంలో సుబ్బరాయ చౌదరి, సూరపనేని చిన్ని, పొట్రు శ్రీనివాసరావు, టి. వెంకటేశ్వరరావు, మురుకొండ రమేష్, కమిషనర్ టి.నాగేంద్రకుమార్, ఏఈ బీవీ ప్రభాకరరావు, రాచర్ల అచ్యుతరాజు, తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతాన్ని కాపాడుకుందాం

కొవ్వూరు : సంస్కృత భాషను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని మహా మహోపాధ్యాయ దోర్బల ప్రభాకరశర్మ అన్నారు. మంగళవారం మావులేటి సోమరాజు సంస్కృత ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వీబీవీ అధ్యక్షతన సంస్కృత భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్, దోర్బల ప్రభాకరశర్మ, విద్యా పీఠం కార్యదర్శి టీఎన్‌వీ.రమణమూర్తి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభాకరశర్మ మాట్లాడుతూ భారతీయ సనాతన సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించేందుకు సంస్కృత విద్యా సంస్థలను రక్షించాలన్నారు. సంస్కృత భాష ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించడంతోపాటు భాషకు పూర్వ వైభవం తీసుకురావడానికి నేటి ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. అనంతరం 60 మంది విద్యార్థినులు సంస్కృత భాషలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా ఎం.పోసిబాబు, ఎం.లీలా కృష్ణ వ్యవహరించారు.



సంస్కృత భాషా దినోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న చిన్నారులు

పెరల్స్ బాధితులకు న్యాయం చేయాలి

కొవ్వూరు టౌన్ : పెరల్స్ కంపెనీ బాధితులను ఆదుకోవాలని పెరల్స్ ఇన్వెస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మంత్రి కెఎస్.జవహర్‌ను కోరారు. మంగళవారం మంత్రి క్యాంపు నందు ఉభయ గోదావరి జిల్లాల పెరల్స్ బాధితుల సంఘం ఆధ్వర్యంలో మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు కె.లక్ష్మణస్వామి మాట్లాడుతూ 2014 సంవత్సరంలో సెబీ ఉత్తర్వుల ప్రకారం కంపెనీ వ్యాపార లావాదేవీలు నిలిపేశారన్నారు. వినియోగదారులకు ఎటువంటి చెల్లింపులు జరపకపోవడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించగా రిటైర్డ్ జడ్జి ఆర్ఎం.లోధ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేసి కంపెనీ ఆస్తులను విక్రయించి వినియోగదారులకు డబ్బులు తిరిగి చెల్లించాలని సూచించారు. సంవత్సరాలు గడుస్తున్నా ఎటువంటి చెల్లింపులు జరగలేదన్నారు. ఇకనైనా ప్రభుత్వం వినియోగదారుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని న్యాయం చేయాలని మంత్రి జవహర్‌కు వివరించారు. దీనిపై జవహర్ స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానన్నారు.



పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

రేపు విద్యా సంస్థల బంద్

కొవ్వూరు : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా గురువారం విద్యా సంస్థల బంద్ నిర్వహిస్తున్నట్టు పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎన్ఎస్.మహర్షి తెలిపారు. మంగళవారం స్థానిక బాలుర జూనియర్ కళాశాల వద్ద జిల్లా నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా రంగానికి ఎన్నికల ముందు పాటుపడతామని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత సమస్యలను ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను ప్రభుత్వమే నట్టేట ముంచుంతుందన్నారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యనందిస్తామని చెప్పి భారీగా ఫీజులు పెంచడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు చదువుకు దూరం అవుతున్నారన్నారు. హాస్టల్ విద్యార్థులకు 2012లో ఇస్తున్న మెస్ చార్జీలను నేటికి అమలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం రాష్ట్రవ్యాప్త బంద్ నిర్వహిస్తామన్నారు. బంద్‌కు పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎం.భార్గవ్, నరేంద్ర, జి.సాయి, డి.పవన్, ఎన్.సాయి, కె.పృథ్వి, కె.స్వరూప్, పి.అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

'మానవత' సాయం అందజేత

బల్లిపాడు(తాళ్ళపూడి) : ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే లక్ష్యంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ పని చేస్తున్నదని అధ్యక్షుడు చెరుకు ఆంజనేయులు అన్నారు. రెండు రోజుల క్రితం బల్లిపాడులో ఇందుగుమిల్లి వెంకటేశులు తాటాకిల్లు విద్యుత్ షార్టు సర్క్యూట్ కారణంగా దగ్ధమైన విషయం విదితమే. ఈ మేరకు మంగళవారం బల్లిపాడులో బాధిత కుటుంబానికి రూ.3 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఆరోకే, డైరెక్టర్లు గోకవరపు బాబులు, ట్రెజరర్ వి.చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో వీరాస్వామి

ఇళ్ల లబ్ధిదారుల వివరాలు సక్రమంగా నమోదు చేయాలి

ఉండ్రాజవరం: మండలంలో గృహ నిర్మాణ పథకం ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలు సక్రమంగా నమోదు చేయాలని ఎంపీడీవో బి.వీరాస్వామి చెప్పారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో గృహ నిర్మాణ పథకం సంబంధించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇటీవల కొంతమంది ఇళ్ల నిర్మాణాలు కోసం లబ్ధిదారులు పేర్లు నమోదు చేశామన్నారు. అర్హులైన వారి వివరాలు సేకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ శివరామరాజు, వీఆర్‌వోలు పాల్గొన్నారు.


తాడిపర్రులో విద్యార్థులకు వ్యాక్సిన్‌వేస్తున్న దృశ్యం

ప్రతీ విద్యార్థికి ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలి

ఉండ్రాజవరం: ప్రతీ విద్యార్థికి తప్పనిసరిగా ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని మండల వైద్యా ధికారి విజయకుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని తాడిపర్రు గ్రామంలో నిర్వహించిన రూబెల్లా వ్యాక్సిన్ గురించి మాట్లాడారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు ప్రతీ బిడ్డకు ఈ వ్యాక్సిన్ వేయించాలన్నారు. రూబెల్లావ్యాధి , పొంగు వ్యాధి నివారణకు ప్రభుత్వం దీనికి ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. మండలంలో గ్రామాల వారీగా విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్నట్లు తెలిపారు. శిబిరాల పర్యవేక్షణలో గంగాధరనాయుడు, ఏసు మేరి, సూపర్ వైజర్లు బృంగేశ్వరరావు, శ్రీనివాస్, ఏఎన్ఎంలు తదితరులు ఉన్నారు.



ముక్కామలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

వరిలో తాటాకు తెగులు : ఏవో చంద్రశేఖర్

పెరవలి : మండలంలో ముక్కామల గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి పి.చంద్రశేఖర్ పంట పొలాలను పరిశీలించారు. వరిలో తాటాకు తెగులు వచ్చినట్లు గమనించి దాని నివారణ కోసం క్రొపినో పాస్ లీటరు నీటిలో 2ఎంఎల్ కలిపి ఎకరానికి 200 ఎంఎల్ పిచికారీ చేయాలని సూచించారు. భూసార పరీక్ష ఫలితాలను బట్టి ఎరువులు ఉపయోగించాలన్నారు. ప్రతీ ఒక్క రైతు పంట పొలాలకు జింక్ సల్ఫేట్ 219/1 ఎకరానికి వేయాలన్నారు. ఏఈవో పి.వీరభద్రుడు,ఎంపీఈవో ఎం.రవికుమార్, సీఆర్‌పీ వై.లక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

అధికారుల్లో సమన్వయ లోపం

కొవ్వూరు : అభివృద్ధి పనుల్లో ప్రభుత్వ అధికారుల మధ్య సమన్వయ లోపం కనిపిస్తుందని మంత్రి కెఎస్.జవహర్ అన్నారు. మంగళవారం కొవ్వూరు నియోజకవర్గంలోని రెవెన్యూ, ఇరిగేషన్, ఐసీడీఎస్, విద్యాశాఖ రోడ్లు భవనాల శాఖ అధికారులతో ఆర్డీవో బి.శ్రీనివాసరావు అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ నియోజకవర్గంలో రహదారులు, డ్రైయిన్‌లపై చేపట్టిన ఆక్రమణలు తొలగింపు పనులు నత్తనడకన సాగుతున్నాయన్నారు. రహదారులకు అడ్డంగా మధ్యలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు తొలగించాలన్నారు. పాఠశాలల ప్రాంగణాల్లో లోతట్టు ప్రాం గణాలను లెవిలింగ్‌పనులు చేపట్టాలన్నారు. ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ మండల పరిషత్ శాఖల మధ్య సమన్వయం కొరవడిందన్నారు. ప్రభుత్వ పనులకు సంబంధించి సమీపంలోని ఇసుక ర్యాంపుల నుంచి ఇసుకను సరఫరా చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో ప్రహరి గోడలు నిర్మించడానికి ఆయా గ్రామ పంచాయతీ పరిధిలో 20శాతం నిధులు విరాళంగా చెల్లిస్తే 80శాతం ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఏప పాఠశాలలకు ప్రహరి నిర్మించాలి. అంగన్‌వాడీ భవనాలు ఎన్ని మంజూరు అయ్యాయి.. పనులు ప్రగతికి సంబంధించి జాబితా అందించాలన్నారు. ఆర్డీవో బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో సంక్షేమ అభివృద్ధి కార్య క్రమాలకు సంబంధించి ఆయా శాఖల అధికారులు శాఖల వారీగా లబ్ధిదారుల జాబితాలు, వివరాలు అందజేయాలన్నారు. మంత్రి జవహర్ మాట్లాడుతూ ఈనెల 15న జరగనున్న స్వాతంత్ర్య దినోత్సవాన్ని కొవ్వూరులో ఘనంగా నిర్వహించాలన్నారు. నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వాటిని అమలు చేయడంలో చిత్తశుద్ధితో విధులు నిర్వహించిన అధికారులు, సిబ్బందిని సత్కరించనున్నామన్నారు. దీనికి సంబంధించి ఆయాశాఖల అధికారులు ప్రగతి నివేదిక అందించాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని మూడు మండలాలకు చెందిన తహసీల్దార్లు, ఎంపీడీవోలు, జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, వైస్ చైర్మన్ దుద్దుపూడి రాజా రమేష్, ఏఎస్‌వోలు, ఆర్‌అండ్‌బీ, ఐసీడీఎస్, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.


అధికారులతో సమావేశమైన మంత్రి జవహర్

నత్తనడకన ఆక్రమణల తొలగింపు పనులు
సమీక్షా సమావేశంలో మంత్రి జవహర్

దళారీని మాకు అప్పగించండి..!

చాగల్లులో రైతుల ఆందోళన

తాళ్ళపూడి : ధాన్యం కొనుగోళ్ళ పేరుతో కుచ్చుటోపీ పెట్టిన దళారీని తమకు అప్పగించాలని పోలీస్ స్టేషన్ వద్ద రైతులు ఆందోళన చేశారు. బెయిల్‌పై స్థానిక పోలీస్ స్టేషన్‌కు దళారీ వచ్చాడని తెలుసుకున్న రైతులు పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. రైతులకు అన్యాయం చేసిన దళారీని తమకు అప్పగించాలని ఎస్‌ఐ కె.అశోక్‌కుమార్‌ను పట్టుబట్టారు. కుమారదేవం, పెద్దేవం, మలకపల్లి తదితర గ్రామాల నుంచి ధాన్యం విక్రయించిన రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొవ్వూరు పట్టణానికి చెందిన దళారీ గన్నం అబ్బూరావు గత కొన్నేళ్ళు ధాన్యం కొనుగోలు వ్యాపారం చేస్తున్నాడు. చుట్టుపక్కల గ్రామాల రైతులను నమ్మించి సుమారు రూ.50 లక్షలు ధాన్యం రైతుల నుంచి సేకరించి సొమ్ము చెల్లించకుండా తిరుగుతున్నాడు.. రైతులు ప్రశ్నిస్తే తాను తూర్పు గోదావరి జిల్లా వేట్లపాలెంలో ఆదిలక్ష్మీ ఇండస్ట్రీస్ రైస్ మిల్లరుకు ధాన్యం ఇచ్చానని రైస్ మిల్లరు ఇంకా సొమ్ము ఇవ్వలేదని మాట దాటేస్తూ వచ్చాడని రైతులు చెబుతున్నారు. రైతుల ఫిర్యాదు మేరకు గతంలో అబ్బూరావుపై పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం అబ్బూరావు పోలీస్ స్టేషన్‌కు రావడంతో రైతులంతా స్టేషన్‌కు పరుగెత్తారు. తమకు న్యాయం చేయాలని ఎస్‌ఐను కోరారు. దీనిపై ఎస్‌ఐను వివరణ కోరగా రైతులకు ధాన్యం సొమ్ములు చెల్లించకపోవడం వాస్తవమేనన్నారు. అయితే బెయిల్ తీసుకుని వచ్చాడన్నారు. అబ్బూరావుతో చర్చించి రైతులకు న్యాయం చేయడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. దీంతో రైతులు శాంతించారు.


తాళ్ళపూడిలో ఎస్‌ఐతో మాట్లాడుతున్న బాధిత రైతులు

అధ్వానంగా ఉండ్రాజవరం - తాడిపర్రు రోడ్డు

ఉండ్రాజవరం : ఉండ్రాజవరంలోని విజయేంద్రస్వామి ఆలయం పక్కనున్న జిల్లా పరిషత్ రోడ్డు అధ్వాన్నంగా మారింది. ఈ రోడ్డు ఉండ్రాజవరం నుంచి పొలాల మీదుగా తాడిపర్రు వరకు ఉంది. గతంలో ఈ రోడ్డు రాకపోకలకు అనువుగా ఉండేది. అయితే కొంత కాలం నుంచి రోడ్డు పాడ వడంతో వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు ఇరుపక్కలా వందలాది ఎకరాలు పొలాలు ఉన్నాయి. రైతులు పండించిన పంటను ఇళ్లకు చేరాలంటే ఈ రోడ్డే ప్రధానం గత కొన్ని నెలలుగా ఈ రోడ్డు పాడవడంతో రైతులు వాహనదారులు ఇబ్బందులు ఎదు ర్కొంటు న్నారు. రైతులు ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని రోడ్డు నిర్మించాలని తాడిపర్రు, ఉండ్రాజవరం , పాలంగి గ్రామాలకు చెందిన రైతులు కోరుతున్నారు.


అధ్వానంగా ఉన్న తాడిపర్రు రోడ్డు

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ

ఉండ్రాజవరం : పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంపీడీవో బి. వీరా స్వామి చెప్పారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో ఇప్పటికే డంపింగ్‌యార్డుల నిర్మాణాలకు సంబంధించి మంజూరు ఉత్త ర్వులు కొన్ని గ్రామాలకు వచ్చాయన్నారు. డంపింగ్ యార్డుల నిర్మాణానికి గ్రామాల్లో పరిశీలించి అధికారులు నివేదికలు అందజేయాలన్నారు. రక్షిత మంచినీటి పథకాల నిర్వాహణ, ఇతర అంశా లపై సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కె. ప్రకాష్, వ్యవసాయాధికారి మేరీ కిరన్, సిబ్బంది పాల్గొన్నారు.


టి.విల్సన్ బాబును సన్మానిస్తున్న దృశ్యం

విల్సన్ బాబుకు సన్మానం

చాగల్లు : స్థానిక మండల ఆరోగ్య కేంద్రంలో హెల్త్ సూపర్‌వైజర్‌గా పని చేస్తున్న తానుకొండ విల్సన్‌బాబును ఘనంగా సన్మానించారు. తెలుగు రక్షణ వేదిక ఆధ్వర్యంలో ఆదివారం నిడదవోలులో జరిగిన జాతీయ కవి సమ్మేళనంలో ఆయనను సన్మానించారు. తెలుగు రక్షణ వేదిక జాతీయ అధ్యక్షుడు పొట్లూరి హరికృష్ణ, కార్యదర్శి కే.ప్రతాప్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆరవల్లి నరేంద్ర, తదితరులు పాల్గొన్నట్లు చెప్పారు.

నేడు మంత్రి జవహర్ కలవలపల్లి రాక

చాగల్లు : రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కేఎస్.జవహర్ బుధవారం కలవలపల్లిలో పర్యటిస్తున్నట్లు టీడీపీ నాయకుడు అబ్బూరి సీతారాముడు తెలిపారు. ఉదయం 9 గంటలకు కలవలపల్లి విద్యుత్ సబ్ స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కొత్త ట్రాన్స్ పార్మర్‌ను ఆయన ప్రారంభిస్తారని అన్నారు. ఈట్రాన్స్‌పార్మర్ ఏర్పాటుతో గ్రామంలో లోవోల్టేజి సమస్యకు లభించనున్నదని ఆయన అన్నారు.

స్వాతంత్ర్యోద్యమ ఘట్టాలపై ఎగ్జిబిషన్

చాగల్లు : సర్వోదయ మండలి ఆధ్వర్యంలో ఈనెల 14, 15 తేదీల్లో స్వాతంత్ర్యోద్యమ ఘట్టాలపై ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లు జిల్లా సర్వోదయ మండలి ప్రధాన కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు తెలిపారు. ఈనెల 14న భీమవరంలోని గాంధీ కస్తూరిబా భవనంలోను, 15న చాగల్లు మండలంలోని మల్లవరం గాంధీ స్మారక కేంద్రంలోను ఈ ప్రదర్శన జరుగుతుందన్నారు. విద్యార్థులు సహా అందరు ఈ ఎగ్జిబిషన్‌ను తిలకించవచ్చునని తెలిపారు.





నిడదవోలులోని నారాయణ పాఠశాలలో వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

పిల్లలందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలి

నిడదవోలు : ప్రభుత్వం చిన్నారుల ఆరోగ్యానికి అందిస్తున్న ఎంఆర్ వ్యాక్సిన్ వేయించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మట్టపర్తి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. మంగళవారం పట్టణంలోని నారాయణ పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మట్టపర్తి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తొమ్మిది నెలల వయసు నుంచి 15 సంవత్సరాల వయసు మధ్య ఉన్న పిల్లలందరికి ఖచ్చితంగా వ్యాక్సిన్ వేయించాలన్నారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ముజీబ్, గారపాటి ప్రసాద్, కరుటూరి చౌదరి, అర్బన్ హెల్త్‌సెంటర్ మెడికల్ ఆఫీసర్ డి.జ్ఞాన మరియమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

వైసీపీ 27వ వార్డు కమిటీ ఏర్పాటు

నిడదవోలు : నిడదవోలు పట్టణంలోని 27వ వార్డు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వార్డు కమిటీ అధ్యక్షుడిగా ప్రత్తి రత్నరాజు, ఉపాధ్యక్షుడిగా నెక్కల ప్రకాశరావు, కార్యదర్శిగా తోట విన్సెంట్, ట్రెజరర్‌గా కటికల ప్రభుదాస్‌ను నియమించినట్లు పట్టణ అధ్యక్షుడు మద్దిపాటి ఫణీంద్ర తెలిపారు. సమావేశంలో కార్యదర్శి గాజుల రంగారావు, పెంటపాటి ప్రసాద్, షేక్ చాన్ బాషా, గోపిరెడ్డి శ్రీనివాస్, ఆరుగొల్లు వెంక టేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నిడదవోలు	: 83410 21222
నిడదవోలు రూరల్	: 9491713669
పెరవలి	: 9493448995
ఉండ్రాజవరం	: 98664 24817

సినిమా గైడ్

నిడదవోలు :

వీరభద్ర	నక్షత్రం
గణపతి	గౌతమ్‌నంద
రాధాకృష్ణ	ఫిదా

మద్యం దుకాణం తొలగించాలంటూ రాస్తారోకో

బస్టాండ్ సెంటర్ వద్ద ఆందోళన

నిడదవోలు : బస్సు డిపోలోంచి బైటకు వచ్చే మహిళలు, విద్యార్థులు బస్టాండ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన మద్యం దుకాణం వల్ల ఎన్నో ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని, మందు బాబుల అసభ్యకర ప్రవర్తన ఇబ్బందికరంగా ఉంటున్నదని పట్టణ ప్రజల సంక్షేమ సంఘం నాయకుడు జువ్వల రాంబాబు అన్నారు. మంగళవారం నిడదవోలు పట్టణంలోని బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న మద్యం దుకాణం వెంటనే తొలగించాలని, దుకాణం కోసం నిర్మించిన అక్రమ భవన నిర్మాణాన్ని వెంటనే కూల్చాలని డిమాండ్ చేస్తూ ఐద్వా, పట్టణ ప్రజల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మద్యం దుకాణం ముందు ధర్నా నిర్వహించారు. రాంబాబు మాట్లాడుతూ మద్యం దుకాణానికి అతి సమీపంలో ఉన్న అపార్టుమెంట్లలో జుడీషియల్, రెవెన్యూ, అడ్వకేట్ తదితర అధికారులు నివాసం ఉంటున్నా బరి తెగించి ఎక్సైజ్ అధికారులు ముడుపులు తీసుకుని ప్రజలకు అభ్యంతరకరమైన స్థలంలో అనుమతులు మంజూరు చేయడం దారుణమన్నారు. మున్సిపల్ టౌన్ ప్లానింగ్, కమిషనర్లకు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు స్పందించలేదని విమర్శించారు. మద్యం దుకాణం తొలగించకపోతే ప్రజలే తొలగిస్తారని ఆయన హెచ్చరించారు. ఆందోళనలో కె.విజయలక్ష్మి, సిహెచ్.బేబీ, చిన్నం మురళి, అంబటి జీవన్‌బాబు, డొంకా రమేష్, ఎల్.శ్రీనివాస్, టి.వ్యామ్, తదితరులు పాల్గొన్నారు.



మద్యం దుకాణం తరలించాలని ఆందోళన చేస్తున్న పట్టణ ప్రజల సంక్షేమ సంఘం ప్రతినిధులు



సెయింట్ ఆన్స్ ఇంట్రాక్ట్ క్లబ్ విద్యార్థులతో పట్టణ సీఐ మర్రి బాలకృష్ణ, రోటరీక్లబ్ అధ్యక్షుడు నీలం నాగేంద్రప్రసాద్

క్రమశిక్షణతో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు

నిడదవోలు : విద్యార్థులంతా విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అలవర్చుకోవడం ద్వారా ఉన్నత లక్ష్యాలకు చేరువవుతారని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మర్రి బాలకృష్ణ అన్నారు. మంగళవారం నిడదవోలు పట్టణంలోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఇంట్రాక్ట్ క్లబ్ ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీఐ బాలకృష్ణ మాట్లాడుతూ గురువులు దైవంతో సమానమని గురువుల శిక్షణలో ఉన్నత లక్ష్యాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. చదువుతో పాటుగా సేవాభావం పెంపొందించుకోవాలన్నారు. ఇన్సులేషన్ ఆఫీసర్‌గా హాజరైన కామిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ రోటరీ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఇంట్రాక్ట్ క్లబ్‌లోని విద్యార్థులు సమాజానికి సేవలందిస్తారన్నారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు నీలం నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఇంట్రాక్ట్ క్లబ్‌లు విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు అలవడతాయని, వ్యక్తిత్వ వికాసం వికసించేందుకు కృషి చేస్తాయన్నారు. అనంతరం ఇంట్రాక్ట్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులతోను, సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. పోలదాసు శ్రీనివాసరావు, గోపిరెడ్డి శ్రీనివాస్, జవ్వాది పృధ్వీరాజ్, గాజుల రంగారావు, బి.రాజారామ్ మోహన్‌రాయ్, కొత్త తులసీ రామకృష్ణ, గిద్దా వేణుబాబు, ఆకుల రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.



కోరుమామిడి పాఠశాలలో ప్రసంగిస్తున్న మున్సిపల్ చైర్మన్ బొబ్బా కృష్ణమూర్తి

విద్యార్థులకు ఉపాధ్యాయులే మార్గదర్శకులు

బదిలీ అయిన ఉపాధ్యాయులకు సత్కారం

నిడదవోలు రూరల్ : విద్యార్థినీ, విద్యార్థులకు ఉపాధ్యాయులే మార్గదర్శకులని మున్సిపల్ చైర్మన్ బొబ్బా కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం నిడదవోలు మండలం కోరుమామిడి గ్రామంలోని బొబ్బా కృష్ణమూర్తి, సత్యవతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బదిలీ అయిన ఉపాధ్యాయులకు సత్కారం నిర్వహించారు. సభకు పాఠశాల హెచ్‌ఎం చక్కా సుబ్రహ్మణ్యేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన చైర్మన్ కృష్ణమూర్తి మాట్లాడుతూ పాఠశాలకు, విద్యార్థులకు ఉపాధ్యాయులు అందించిన సేవలు నిలిచిపోతాయని, ఉద్యోగులకు బదిలీలు సహజమని ఎక్కడ ఉన్నా విద్యార్థుల అభివృద్ధికి ముఖ్య భూమిక పోషించేది ఉపాధ్యాయులే అన్నారు. బదిలీ అయిన పలువురు ఉపాధ్యాయులను ఆయన ఘనంగా సత్కరించారు. గ్రామ సర్పంచ్ ఈడూరి సత్యవతి, మట్టపర్తి రాజేంద్ర ప్రసాద్, కరుటూరి చౌదరి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

రహదారులపైనే వర్షపు నీరు

ఒక పక్క దుర్గంధం..మరోపక్క దోమలు

లంకమాలపల్లి గ్రామస్థుల ఆందోళన

పెరవలి: ఖండవల్లి శివారు లంకమాలపల్లి గ్రామంలో కొన్ని ప్రాంతాల్లో రోడ్లు పల్లంగా ఉండటం వల్ల వర్షంనీరు అక్కడ నిల్వ ఉండిపోయి ఇబ్బందికరంగా మారింది. గ్రామంలో ఎక్కడ డ్రెయినేజీలు లేకపోవడం వల్ల వర్షపునీరు పల్లపు ప్రాంతాల్లోకి చేరుకుంటున్నది. ఈ నీరు బయటకు వెళ్లే మార్గం లేక అక్కడే నిల్వ ఉండిపోయి దుర్వాసన రావడంతో పాటు దోమలు విపరీతంగా పెరుగుతున్నాయని, ఏం రోగాలు వ్యాపిస్తాయో తెలియడం స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మురుగునీరు నిల్వ లేకుండా బయటకు వెళ్లేలా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలవని కోరుతున్నారు. అనారోగ్యాలు వచ్చిన తరువాత హడావుడిగా పరుగులు తీయడం కాకుండా ముందుగానే ఈ ప్రాంతాలను పరిశీలించి ఈ మురుగునీరు నిల్వలు లేకుండా చూడాలని కోరుతున్నారు.



లంకమాలపల్లిలో రోడ్డుపై మురుగునీరు దృశ్యం



భారీ వర్షానికి రహదారులపైకి చేరిన నీరు

పట్టణంలో భారీ వర్షం

నిడదవోలు : పట్టణంలో మంగళవారం సాయంత్రం గంటపాటు భారీ వర్షం కురిసింది. వర్షానికి పట్టణంలోని మెయిన్‌రోడ్డులో ఉన్న డ్రెయిన్లు పొంగిపొర్లాయి. పాఠశాలలు వదిలే సమయానికి భా వర్షం కురవడంతో పాఠశాలల నుంచి ఇళ్ళకు వేళ్ళే విద్యార్థులు వర్షం వల్ల ఇబ్బందులు పడ్డారు.

16 నుంచి స్వయం ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు

సమిశ్రగూడెం (నిడదవోలు రూరల్) : 2017 -18 ఆర్థిక సంవత్సరానికి వివిధ కార్పోరేషన్ల నుంచి రుణాలు పొం దేందుకు దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువతకు 16వ తేదీ నుండి 30వ తేదీవరకు సమిశ్రగూడెం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని ఎంపీడీవో ఆంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా బ్యాంకర్లు ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హత గల అభ్యర్థులను ఎంపిక చేస్తారన్నారు. ఆగస్టు 16 ఉదయం 10గంటలకు బ్యాంక్ ఆఫ్ ఇండియా, 17 ఉదయం కోఆపరేటివ్ బ్యాంక్, 18 ఉదయం 10 గంటలకు నిడదవోలు ఇండియన్ బ్యాంక్, మధ్యాహ్నం 2 గంటలకు వేలివెన్ను ఇండియన్ బ్యాంక్ , 19 ఉదయం 10 గంటలకు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, మధ్యాహ్నం 2 గంటలకు కరూర్‌వైశ్యా బ్యాంక్, 21 ఉదయం 10గంటలకు ఎస్‌బీఐ, 22 ఉదయం 10గంటలకు ఎసీబీహెచ్, 23 ఉదయం 10 గంటలకు బ్యాంక్‌ఆఫ్ ఇండియా, మధ్యాహ్నం 2 గంటలకు యూనియన్ బ్యాంక్, 24 ఉదయం 10గంటలకు ఆంధ్రా బ్యాంక్, మధ్యాహ్నం 2 గంటలకు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ పురుషోత్తపల్లి , 28 ఉదయం 10 గంటలకు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ కోరుమామిడి, 30 ఉదయం 10 గంటలకు కెనరా బ్యాంక్ అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు.ఎస్సీ కార్పోరేషన్‌కు 153, బీసీ కార్పోరేషన్‌కు 137, ఓసీ కార్పోరేషన్‌కు 120, ఎస్టీ కార్పోరేషన్‌కు 6, ముస్లిం మైనార్టీస్‌కు 8 మంది రుణాలు కొరకు దరఖాస్తు చేసుకున్నారన్నారు.

పట్టించుకోండి



గోతులుపడిన కానూరు- ఉసులుమర్రు మధ్య రహదారి

తాత్కాలిక పూడికలతో ఇక్కట్లు

పెరవలి : నరసాపురం-నిడదవోలు ఆర్‌అండ్‌బీ రహదారిపై కానూరు- ఉసులుమర్రు గ్రామాల మధ్యలో రోడ్డు మరమ్మతులకు గురికావడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. తరచూ ఈ ప్రాంతంలో రోడ్డు గోతులు పడటం, వాటిని తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టడం చేస్తున్నారు. పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయించాలంటున్నారు.

నీటి పథకాల పనితీరు పరిశీలన

ఉండ్రాజవరం : మండలంలో పాలంగి, తాడిపర్రు, ఉండ్రాజవరం గ్రామాల్లో రక్షిత మంచినీటి పథకాల పనితీరును ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సూర్యనారాయణ రాజు మంగళవారం పరిశీలించారు. రక్షిత మంచినీటి పథకంలో బ్లీచింగ్ కలుపుతున్నది లేనిది పరిశీలించారు. పబ్లిక్ ట్యాప్‌లు వద్ద నీరు నిల్వ లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ప్రతీ రోజూ క్లోరినేషన్ విధిగా చేయాలన్నారు.



డాక్టర్ సలహా



ప్రణాళికాబద్ధమైన పనులతో
ఒత్తిడి తగ్గించుకోవాలి

డాక్టర్ శిరిగినీడి భవానీ సూర్యరమేష్
హోమియో వైద్యులు

ప్రస్తుత కాలంలో పెరుగుతున్న మానసిక ఆందోళన వల్ల గ్యాస్ట్రిక్ సమస్యలు పెరుగుతాయి. ఒత్తిడి పెరిగితే మధుమేహ రోగుల్లో మరింత వేగంగా సమస్యలు పెరుగుతాయి. అన్ని ఆర్గాన్లపై ఒత్తిడి ప్రభావం పడుతుంది. మన రోజువారీ పనుల్ని ప్రణాళికా బద్ధంగా చేసుకోవడం ద్వారా ఆందోళన, ఒత్తిడి తగ్గించుకోవచ్చు. అనవసర పనులు చేపట్టకూడదు. ఆర్థికంగా కూడా క్రమశిక్షణతో ఉంటే ఆందోళనకు దూరంగా ఉండవచ్చు. మరీ ఎక్కువగా ఉంటే వైద్యులను సంప్రదించాలి.

● నరసాపురం అర్బన్



నరసాపురం నుంచి రైళ్ల వివరాలు

నెంబర్	రైలు పేరు	సమయం
77265	నిడదవోలు	ఉ. 4.20
57382	గుంటూరు (ఫాస్ట్ ప్యాసింజర్)	ఉ. 6.05
77203	గుడివాడ	ఉ. 7.45
17241	విశాఖ (సింహాద్రి ఎక్స్‌ప్రెస్)	ఉ. 10.00
17213	నాగర్‌సోల్ (ఎక్స్‌ప్రెస్)	ఉ. 10.25
57316	గుంటూరు ప్యాసింజర్	మ. 12.40
77025	భీమవరం	మ. 3.55
17404	తిరుపతి ఎక్స్‌ప్రెస్	సా. 5.15
17255	హైద్రాబాద్ ఎక్స్‌ప్రెస్	రా. 6.55
77241	రాజమండ్రి	రా. 7.45
57264	విశాఖ పాస్ట్‌ప్యాసింజర్	రా. 11.05

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నరసాపురం	: 99854 08990
,, రూరల్	: 80087 07494
నరసాపురం అర్బన్	: 9491018919
మొగల్తూరు	: 92474 93435

సినిమా గైడ్ :

నరసాపురం :

అన్నపూర్ణ	గౌతమ్‌నంద
రాజరాజేశ్వరి	మాయామాల్
కనకదుర్గ	ఫిదా

మొగల్తూరు :

శ్రీదేవి జానకి	ఫిదా
శ్రీదేవి జానకి మినీ	గౌతమ్‌నంద

40 ఏళ్ల పోరాటానికి..

- గంటాలమ్మ కాలనీ వాసులకు నేటికీ దక్కని ఇళ్ల పట్టాలు
- ప్రతి ఎన్నికల్లో నేతల హామీలకే పరిమితం



గంటాలమ్మ కాలనీ

నరసాపురం : సుమారు వందేళ్ల నుంచి ఒకే ప్రదేశంలో నివాసం ఉంటున్నారు. అయినా వారికి నేటికీ ఇంటి పట్టాలు దక్కలేదు. వీటి కోసం 40 ఏల్ల నుంచి అలుపెరగని పోరాటం చేస్తున్నారు. అయినా నేతలు, ప్రభుత్వాలు దయ చూపడం లేదు. దీంతో పూరిగుడిసెలు, రేకుల షెడ్లలో తలదాచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇంతకి ఈ సమస్య ఎక్కడో మారుమూల గ్రామంలోనిది కాదు. పట్టణంలోని 6వ వార్డులోని గంటాలమ్మ కాలనీవాసుల ఆవేదన. శ్రీకాకుళం నుంచి బతుకుతెరువు కోసం సుమారు వందేళ్ల కిందట చాలామంది నరసాపురం పట్టణానికి వలస వచ్చారు. అప్పట్లో ప్రభుత్వ స్థలాలు ఖాళీగా ఉన్నచోట గూడు కట్టుకున్న వారిలో గంటాలమ్మ కాలనీవాసులు ఒకరు. సుమారు రెండున్నర ఎకరాల స్థలంలో 80 కుటుంబాలు దశాబ్దం నుంచి నివాసాలు ఉంటున్నాయి. వీరికి ప్రభుత్వం ఇళ్లు నిర్మించుకునేందుకు పట్టాలివ్వలేదు. దీంతో చిన్న చిన్న నివాసాలు ఏర్పాటు చేసుకుని కాలం గడుపుతూ వస్తున్నారు. అసలు ఈ భూమి ఎవరిదో తెలియదు గాని.. రెవెన్యూ రికార్డుల్లో గ్రామ కంఠంగా నమోదయింది. దేవాదాయశాఖ మాత్రం ఈ స్థలం తమదంటూ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. దీంతో చాలా ఏళ్ల నుంచి కోర్టులో పెండింగ్ ఉంది. ఇటు ప్రభుత్వం కూడా నేటికి కేసును ఉపసంహరించు కోలేదు. దీంతో కాలనీవాసులకు పట్టాలు ఇచ్చే అవకాశం లేకుండా పోయింది. దీనికోసం కాలనీవాసులు నాలుగు దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నారు. ప్రతి ఎన్నికల్లోనూ నాయకులు దీన్ని ప్రచారహస్త్రంగా వాడుకుంటున్నారు. అయితే ఎన్నికలు అనంతరం ముఖం చాటేస్తున్నారు.


నలభై ఏళ్లుగా పోరాడుతున్నాం...



మా ముత్తాతల దగ్గర నుంచి ఇక్కడే నివాసం ఉంటున్నాం. మా పిల్లలు కూడా పెద్దవాళ్లు అయిపోయారు. అయినా ఇప్పటి వరకు మాకు పట్టాలు దక్కలేదు. వీటి కోసం 40 ఏళ్లుగా పోరాడుతున్నాం. ఇటీవల ఎమ్మెల్యే చొరవతో త్వరలో మాకు పట్టాలు వస్తాయనే నమ్మకం ఏర్పడింది.

- పి. మార్కండేయులు, తూర్పుకాపు సంఘం అధ్యక్షుడు

త్వరలో పట్టాలిస్తాం..



సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ముందుకొచ్చింది. ఇప్పటికే సర్వేకు కూడా ఆదేశించింది. ఇటు దేవాదాయశాఖ అధికారులతో చర్చలు కూడా జరుగుతున్నాయి. సీఎం దృష్టికి కూడా తీసుకెళ్లాను. త్వరలో దీన్ని పరిష్కరించి నివాసం ఉంటున్న వారందరికి పట్టాలు ఇప్పిస్తా..

- బండారు మాధవనాయుడు, ఎమ్మెల్యే

మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే మాధవనాయుడు
- వేములదీవిలో గురుకుల పాఠశాల ప్రారంభం



గురుకుల పాఠశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారు

నరసాపురం రూరల్ : మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్టు ఎమ్మెల్యే మాధవనాయుడు అన్నారు. మంగళవారం వేములదీవి గ్రామంలోని తుఫాన్ బిల్డింగ్‌లో తాత్కాలికంగా అగ్ని కుల క్షత్రియ గురుకుల పాఠశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారుల చిరకాల కల గురుకుల పాఠశాల అన్నారు. ఎన్నో ఏళ్లుగా నేతల హామీలిస్తున్నారే తప్ప పాఠశాల ఏర్పాటుకు ఎటువంటి కృషి చేయలేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత సీఎం చంద్రబాబునాయుడు తీర ప్రాంత మత్స్యకారులపై ప్రత్యేక శ్రద్ధ చూపారన్నారు. ఇక్కడ గురుకుల పాఠశాల ఏర్పాటు చేయడం వల్ల మత్స్యకారుల పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించే వీలుంటుందన్నారు. త్వరలో ఫిషింగ్ హార్బర్, నల్లీక్రిక్ పనులకు త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు.

రూ. 10 కోట్లతో శాశ్వత భవనం..

మత్స్యకారుల గురుకుల పాఠశాలను కార్పొరేట్ తరహాలో రూ. 10 కోట్లతో నిర్మించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ఇందుకు ఐదు ఎకరాల స్థల సేకరణ చేపట్టాల్సి ఉంది. సర్వే పూర్తవగానే ఆధునిక భవనాన్ని నిర్మిస్తామన్నారు. బీసీ సంక్షేమాధికారి లక్ష్మీప్రసాద్, జిల్లా మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడు ఆండ్రాజు చల్లారావు, టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఆకన సుబ్రహ్మణ్యం, ఎంపీపీ వాతాడి కనకరాజు, జడ్పీటీసీ బాలం ప్రతాప్, టీడీపీ నాయకులు వాతాడి ఉమా, కె. రామకృష్ణ పాల్గొన్నారు.



వేములదీవి గ్రామంలో చెరువు తవ్వుతున్న ఎక్స్‌కవేటర్

చెరువు తవ్వకం పనులు నిలుపుదల

రెవెన్యూ, మత్స్యశాఖ సిబ్బందిపై తహసీల్దార్ సీరియస్

నరసాపురం రూరల్ : వేములదీవి గ్రామంలో అనధికారికంగా తవ్వుతున్న ఆక్వా చెరువు పనులను నిలుపుదల చేశారు. మంగళవారం తహసీల్దార్ సూర్యనారాయణరెడ్డి అనధికార చెరువు తవ్వకంపై వచ్చిన ఫిర్యాదు మేరకు పరిశీలించారు. శాఖల నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా చెరువును ఎలా తవ్వుతారంటూ సీరియస్ అయ్యారు. ఇష్టానుసారంగా పంట పొలాల మధ్య చెరువు తవ్వుకునేందుకు ఏ విధంగా అనుమతి ఇచ్చారంటూ రెవెన్యూ, మత్స్యశాఖ అధికారుల్ని నిలదీశారు. తక్షణం చేపట్టిన పనులను నిలుపుదల చేసి యాజమానిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండలంలో ఇదేవిధంగా చెరువులు తవ్వితే కేసులు పెడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మత్స్యశాఖ ఏడీఈ రమణకుమార్, మత్స్యశాఖ అధికారి ఏడుకొండలు, తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న చైర్‌పర్సన్ రత్నమాల

నరసాపురం టౌన్ : పట్టణంలోని మూడో వార్డులో రూ. 5 లక్షలతో చేపట్టే సీసీ రహదారి పనులకు మంగళవారం చైర్‌పర్సన్ రత్నమాల శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పట్టణంలో ఇప్పటికే అనేక వార్డుల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. సీసీ రహదార్లు, డ్రెయిన్లు, కల్వర్టులు వంటి పనులు చేపడుతున్నామన్నారు. ఈ పనులు పూర్తయితే వార్డు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. శంకుస్థాపన చేసిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పనులు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కమిషనర్ రమణ, వీసీ పొన్నాల నాగబాబు, కౌన్సిలర్లు తిరుమాని శశిదేవి, పెమ్మాడి శ్రీదేవి, గోరు సత్తిబాబు, సందక సురేష్, అబిదా సుల్తాన, డీఈ శ్రీకాంత్, ఏఈ సురేష్, శానిటరీ ఇనిస్పెక్టర్ శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు

ప్రభుత్వ పాలనపై ప్రజల్లో అసంతృప్తి

మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం టౌన్: టీడీపీ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో అసంతృప్తి మొదలయిందని మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మంగళవారం పట్టణంలోని మూడో వార్డులో 'అన్న వస్తున్నాడు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలుకూడళ్లల్లో ముదునూరి మాట్లాడుతూ గత మూడేళ్ల పాలనపై ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందన్నారు. జగన్ సీఎం అయితేనే సంక్షేమ పథకాలను నూరుశాతం ప్రజలకు అందుతాయన్నారు. వైసీపీ నాయకులు పీడీ రాజు, సాయినాథ్ ప్రసాద్, బర్రె శంకర్, ఏడిదకోట సత్యనారాయణ, డి.స్వాములు, కె.బుజ్జి, కావలి నాని, ఎన్.జోసఫ్, దొంగ మురళి, కడలి పెద్దిరాజు, భాషా, సఖినేటిపల్లి సురేష్ పాల్గొన్నారు.

మూడో విడత రుణమాఫీ విడుదల చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న కవురు పెద్దిరాజు

నరసాపురం టౌన్ : మూడో విడత రైతు రుణమాఫీ తక్షణం విడుదల చేయాలని సీపీఎం డిమాండ్ చేసింది. మంగళవారం పట్టణంలోని మీరా గ్రంథాలయంలో పార్టీ మండల సమావేశం నిర్వహించారు. డివిజన్ కార్యదర్శి కవురు పెద్దిరాజు ముఖ్యఅతిథిగా మాట్లాడారు. రుణమాఫీ ప్రకటించి మూడేళ్లు దాటినా ఇంకా చాలామంది రైతులకు రుణం అందలేదన్నారు. మాఫీ సొమ్ము విడుదల చేస్తే రైతులకు పెట్టుబడులుగా ఉపయోగపడతాయన్నారు. పార్టీ నాయకులు కె. ప్రసాద్, ఎం. రామంజనేయులు, జె.రామ్మోహన్‌రావు, పి. కామేశ్వరరావు, శ్రీరామూర్తి, బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

హామీలు అమలు చేస్తున్న ఘనత టీడీపీదే

ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు

మొగల్తూరు : రాష్ట్ర విభజనతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నికల హామీలు అమలు చేస్తున్న ఘనత టీడీపీదేనని ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎన్టీఆర్ భరోసా కింద నూతనంగా మంజూరైన సామాజిక పింఛన్లను ఆయన లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.200 ఉండే పింఛన్‌ను ఐదురెట్లు పెంచడంతో పాటు 65 ఏళ్ల వయస్సు గల అర్హులందరికీ కొత్తగా పింఛన్లు అందిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 46 లక్షల మంది వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్లు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనన్నారు. ఎన్నికల హామీలకు ఆనుగుణంగా డ్వాక్రా, రైతాంగ రుణాల మాఫీ దశల వారీగా చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష నేత జగన్ ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు మళ్ళీ ప్రతిపక్షానికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కత్తిమండ ముత్యాలరావు, జడ్పీటీసీ గుబ్బల నాగరాజు, పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పొత్తూరి రామరాజు, రాయుడు శ్రీరాములు, పలు గ్రామాల సర్పంచ్‌లు, టీడీపీ నాయకులు, ఎంపీడీవో పి.రమాదేవి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.


పింఛన్లు అందిస్తున్న ఎమ్మెల్యే మాధవనాయుడు తదితరులు


నగదు అందజేస్తున్న సర్పంచ్ రమాకాసుమణి, యోగేంద్ర, బీమా మిత్ర కార్యకర్త

బాధిత కుటుంబానికి రూ.5 వేలు అందజేత

సరిపల్లి (నరసాపురం అర్బన్) : సరిపల్లి గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు కాల్వలో పడి మృతి చెందిన పిల్లి నాగరాజు (35) కుటుంబ సభ్యులకు అంత్యక్రియల ఖర్చు కోసం రూ. 5 వేలు అందజేశామని సర్పంచ్ రమాకాసుమణి తెలిపారు. మంగళవారం నాగరాజు భార్య మరియమ్మకు నగదును అందజేసి మాట్లాడారు. ఈ పథకంలో భాగంగా బాధిత కుటుంబానికి రూ. 5 లక్షలు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో యోగేంద్ర, పిల్లి ఏషయ్య, శెట్టం రమేష్, బీమా మిత్ర కార్యకర్త ఉన్నారు.


'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏవో రహీమ్

ఎరువుల వినియోగంలో మెలకువలు అవసరం

మంగలగుంట పాలెం (నరసాపురం అర్బన్) : ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో ఎరువుల యాజమాన్య పద్ధతుల్లో మెలకువలు అవసరం అని మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ రహీమ్ అన్నారు. రుస్తుంబాద పంచాయతీ పరిధిలోని మంగలగుంట పాలెంలో మంగళవారం నిర్వహించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నత్రజని, భాస్వరం, పొటాష్ ల ఉపయోగాలను వివరించారు. కార్యక్రమంలో రైతులు నంద్యాల రామకృష్ణంరాజు, గంగాధర్, మోషే పాల్గొన్నారు.


ఆగర్రులో సిసి రోడ్డును ప్రారంభిస్తున్న జడ్పీటీసీ కోడి విజయలక్ష్మి

గ్రామాల అభివృద్ధికి కృషి

జడ్పీటీసీ కోడి విజయలక్ష్మీ

పాలకొల్లు: గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నానని, దీనిలో భాగంగా జడ్పీ నిధులు రూ. 1.4 కోట్లు తాను జడ్పీటీసీగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఈ మూడు ఏళ్ళలో మండలానికి తీసుకువచ్చి వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని జడ్పీటీసీ కోడి విజయలక్ష్మి అన్నారు. మండలంలోని ఆగర్రులో జడ్పీ నిధులు రూ.3 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును మంగళవారం విజయలక్ష్మి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాచమళ్ళ మీరయ్య, మాజీ సర్పంచ్ కలిదిండి సత్యనారాయణ రాజు, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వాసురాజు, రామారావు, ఏఎంసీ డైరెక్టర్ పి. సైమన్, పంచాయతీ రాజ్ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు అభినందనీయం

యలమంచిలి: విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించి ఉన్నత శిఖరాలకు చేరేలా మాజీ ఎంపీపీ బాపిరాజు, గ్రామస్థులు కృషి చేయడం అభినందనీయమని జడ్పీటీసీ బోణం నాని అన్నారు. మాజీ ఎంపీపీ, శిరగాలపల్లి సొసైటీ అధ్యక్షుడు చిలుకూరి బాపిరాజు పుట్టిన రోజు వేడుకల సందర్భంగా జడ్పీ పాఠశాల ఆవరణలో మంగళవారం సర్పంచ్ తమ్మినీడి కుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామస్థుల సహాయ సహకారాలు, మాజీ ఎంపీపీ బాపిరాజు కృషి వల్లే ఈ గ్రామాభివృద్ధి జరిగిందన్నారు. ఈ సందర్భంగా బాపిరాజు జన్మదిన కేక్ కట్ చేసి, మొక్కల్ని నాటారు. జడ్పీటీసీ బోణం నాని, సర్పంచ్ కుమారి తదితరులు బాపిరాజును గజమాలతో సత్కరించారు. 2016-17లో 10వ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు, మెడల్స్, రూ. 10వేలు నగదును బాపిరాజు అందజేశారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బివిఆర్ సోమేశ్వరరావు,, సొసైటీ కార్యదర్శి పెన్మెత్స వెంకట సత్యనారాయణరాజు రూ. 10వేలు, హెచ్ఎం బికె కృపలాని రూ. 5 వేలు 10వ తరగతిలో మెరిట్ సాధించిన విద్యార్థులకు అందజేశారు.


మాజీ ఎంపీపీ బాపిరాజును సత్కరిస్తున్న జెడ్పీటీసీ బోనం నాని, తదితరులు

100 మంది విద్యార్థులకు

ఉచిత బస్ పాస్‌లు పంపిణీ

పాలకొల్లు అర్బన్: రూరల్ లయన్స్ సేవా కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం స్థానిక బీవీఆర్ఎం బాలికల హైస్కూల్లో చదువుతున్న గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే 100 మంది విద్యార్థినులకు ఉచితంగా బస్‌పాస్‌లను క్లబ్ అధ్యక్షుడు కారుమూరి రామలింగేశ్వరరావు ఆర్థిక సహాయంతో హెచ్ఎం వై. ప్రభాకర శాస్త్రి అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ పాలకొల్లు రూరల్ లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో క్లబ్ కార్యవర్గ సభ్యులు కేజేపీ నారాయణ (జెపి), బిహెచ్ వెంకటేశ్ వడయార్, నిట్టల శైలజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వియ్యుర్ చానల్ నిర్మాణం పూర్తయ్యేనా?

మూడుసార్లు టెండర్‌లు పిలిచినప్పటికీ ముందుకు రాని కాంట్రాక్టర్లు

మొగల్తూరు : మండలంలోని తీర గ్రామాలైన పేరుపాలెం, మోడి, కొత్తకాయలతిప్ప, ముత్యాలపల్లి గ్రామాల్లోని సుమారు 1600 ఎకరాల ఆయకట్టును సాగులోకి తెచ్చేందుకు నిర్మిస్తున్న వియ్యుర్ చానల్ నిర్మాణంకు అన్నీ అవాంతరాలే ఎదురవుతున్నాయి. 2002లో నాటి టీడీపీ హయాంలో మొగల్తూరు లాకు నుంచి వృథాగా ఉప్పుటేరులో కలిసే నీటిని తీర గ్రామాల్లో అదనపు ఆయకట్టును సాగులోకి తెచ్చేందుకు, ఆ గ్రామాల్లోని తాగునీటి అవసరాలు తీర్చేందుకు ఈ చానల్ నిర్మాణాన్ని రూపొందించి రూ.3.20 కోట్లు నిధులు విడుదల చేసి నిర్మాణం ప్రారంభించారు. అయితే అప్పటిలో నీటి పారుదల శాఖాధికారుల పర్యవేక్షణ లోపం, అధికారుల బదిలీలు నాటి ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం వంటి కారణాలతో నిర్మాణం మధ్యలో నిలిచిపోయింది. ఈ చానల్ నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని పనులును ఆరు భాగాలుగా విభజించి కాంట్రాక్టర్లకు పనులు అప్పగించారు. ఆరు రీచ్‌లలో ఒక రీచ్ పనులు ప్రారంభానికి నోచుకోలేదు. మిగిలిన రీచ్‌ల్లోనూ 40 నుంచి 80 శాతం వరకూ పనులు చేశారు. తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలోనూ కేవలం మొదటి రీచ్ పనులు పూర్తి చేశారు. దివంగత సీఎం వైఎస్ఆర్ ఈ చానల్ మీదుగా ప్రయాణించిన సమయంలోనూ తీర గ్రామాల ప్రజలు ఆయనకు విన్నవించడంతో హామీ ఇచ్చారుకాని కార్యచరణకు నోచుకోలేదు. దీంతో ఎక్కడి పనులు ఆక్కడే దశాబ్ధం కాలంగా నిలిచిపోయాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ మ్యానిఫెస్టోలో ఈ చానల్ నిర్మాణాన్ని పూర్తి చేసి తీరుతామని హామీ ఇచ్చారు. దీంతో ఎన్నికల అనంతరం ఎమ్మెల్యే మాధవనాయుడు ఈ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళడంతో చానల్ పూర్తికావడానికి తిరిగి రూ.4.87 కోట్లతో అంచనాలు రూపొందించారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. అయితే ఈ నిర్మాణ పనులకు మూడుసార్లు టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు నేటికీ ముందుకు రాలేదు. దీంతో చానల్ నిర్మాణంపై అనుమానాలు తలెత్తుతున్నాయి. చానల్ పూర్తికావడానికి గల అవరోధాలను గుర్తించి అవసరమైతే నామినేషన్ ప్రాతిపదికన అయినా పనులు పూర్తి చేసి తీర గ్రామాలకు సాగు, తాగు నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తీర గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


అసంపూర్తిగా నిలిచిన వియ్యుర్ చానల్ నిలర్మాణం

వియ్యుర్ చానల్ పూర్తి చేసి తీరుతాం

పేరుపాలెం వియ్యుర్ చానల్ నిర్మాణానికి టెండర్లు వేయిస్తాం. గతంలో రెండుసార్లు టెండర్లకు పిలిచినా కాంట్రాక్టర్లు ముందుకు రాలేదని ప్రస్తుతం మళ్లీ టెండర్లు పిలిచినందున ఎవరో ఒకరి కాంట్రాక్టర్‌తో టెండర్ వేయించి నిర్మాణం జరిగేలా కృషి చేస్తాం.

- పొత్తూరి రామరాజు,
పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్

డాక్టర్ సలహా



ప్రతిరోజూ నడకతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు

డాక్టర్ జి. సుగుణరాజు, పీహెచ్‌సీ, దొడ్డిపట్ల

రోజూ క్రమం తప్పకుండా కనీసం రోజులో 30 నిమిషాలు నడిస్తే ఆరోగ్యం బాగుంటుంది. నడక వల్ల బీపీ, షుగర్, మానసిక ఒత్తిళ్ళు అదుపులో ఉంటాయి. ఈ వ్యాయామంతో శరీరం, మనస్సు ఉల్లాసంగా ఉంటాయి. వేగంగా నడిస్తే శరీరానికి చెమట పడుతుంది. చెమట వల్ల ఒంట్లో ఉన్న కొవ్వు కరుగుతుంది. దీని వల్ల హుషారుగా రోజంతా ఉండవచ్చు. నడకతోపాటు నిర్ణీత సమయంలో ఆహారం తీసుకోవాలి. దీనితో పాటుగా వైద్యుల సలహాలతో క్రమం తప్పకుండా బీపీ, షుగర్ చెక్ చేయించుకోవాలి.

● యలమంచిలి


నిబంధనలు బేఖాతర్...



పంటుపై ప్రయాణీకులు

అదనపు వసూళ్లతో ప్రయాణికుల గగ్గోలు
పరిమితికి మించి పంటులోకి జనాలు
నిర్వాహకుడిపై ప్రయాణికుల ఆగ్రహం

యలమంచిలి: ఇటీవల అబ్బిరాజుపాలెం రేవు పాట సుమారు రూ. 8 లక్షలకు ఖరారైంది. పాటదారుడు ప్రారంభంలో రెండు పంట్లు పెట్టి అతి తక్కువ ఖర్చుతో తూర్పుగోదావరి జిల్లాకు దగ్గర దారి అని ఎంతో అట్టహాసంగా ప్రయాణికుల్ని ఆకర్షించాడు. గతంలో మోటారు సైకిల్‌కు, అదనపు మనిషికి రూ. 20లు ఉండేదని కాని ప్రస్తుతం దానిని రూ. 30లకు పెంచి వసూలు చేస్తున్నారని ప్రయాణికులు గగ్గోలు పెడుతున్నారు. పాటదారుడ్ని అదేమని అడిగితే అదంతే అంటున్నారు. ఒక పంటును మూల పెట్టి దానిస్థానే పడవని పెట్టారు. అయితే పరిమితికి మించిన జనాన్ని ఎక్కిస్తున్నారని ఎక్కడ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. పైగా రేవులో ధరల సూచిక బోర్డు పెట్టకపోవడం గమనార్హమని పలువురు వాపోతున్నారు. అధికారులు పర్యవేక్షించాలని కోరుతున్నారు.




చంటిపిల్లలకూ వసూళ్లు: నక్కా శ్రీనివాస్, జగ్గన్నపేట

చంటిపిల్లలకు కూడా వసూలు చేయడం దారుణం. తూర్పుగోదావరి జిల్లా వెళ్ళడానికి కాస్త దగ్గర మార్గం కావడంతో పంటు మీద ప్రయాణం చేస్తున్నాం. అధికంగా వసూలు చేయడం కుటుంబ సభ్యులతో పంటు ఎక్కాలంటే అధిక భారమే. అధికారులు చర్యలు తీసుకుని అధిక వసూలును నియంత్రించాలి.

విచారణ చేస్తాం

సోమవారం నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో పంటు నిర్వాహకులు అధిక సొమ్ములు వసూలు చేస్తున్నారని ఫిర్యాదు అందింది. ఫిర్యాదుపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం.

- త్రిశూలపాణి, ఈవోపీఆర్డీ, యలమంచిలి



రాఘవేంద్రస్వామికి ప్రత్యేక పూజలు

పాలకొల్లు అర్బన్: స్థానిక బ్రాడీపేటలోని శ్రీరాఘవేంద్రస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. స్వామివారి 346వ ఆరాధన కార్యక్రమాల్లో భాగంగా గణపతి హోమం, రంగపూజ, పవళింపు సేవ కార్యక్రమాలను, మహిళా మండలి సభ్యులచేత కోలాట భజనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమాలు ఉడిపి నుంచి వచ్చిన పవన్జీ పి విష్ణుమూర్తి, పురోహితులు వెంకటనాధ్ పర్యవేక్షణలో నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విప్ అంగర రామ్మోహన్



సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న దృశ్యం

పాలకొల్లు అర్బన్: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ అంగర రామమోహన్ అన్నారు. కాపవరం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన గాజులపాటి వెంకట్రావు భార్య వెంకట లక్ష్మికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన రూ. 4 లక్షల చెక్కును ప్రభుత్వ విప్ అంగర రామమోహన్ అందజేశారు. వెంకట్రావు అనారోగ్యానికి గురికావడంతో భీమవరంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. కుటుంబ యజమానిని కోల్పోయిన ఆ కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులు పడకుండా ఉండేందుకు గానూ, వైద్యఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందజేశారని అంగర వివరించారు. కాపవరం పంచాయతీ భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంగర అనిత, ఉప సర్పంచ్ కడలి సత్యం, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



జాతీయ నాయకుల విగ్రహాలను శుభ్రం చేస్తున్న దృశ్యం

రమ్యశ్రీ సేవా సంస్థ స్వచ్ఛభారత్

పాలకొల్లు అర్బన్: స్థానిక రమ్యశ్రీ సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక గాంధీ బొమ్మల సెంటర్‌లోని జాతీయ నాయకుల విగ్రహాలను, ఎఎస్ఎన్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో సంస్థ కో-ఆర్డినేటర్ వి. పుష్పలత, సభ్యులు మాలతి, జార్జి విల్సన్, బంటి, శివాజీ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కమీషనర్ రామ్మోహన్‌రావు

రుణాల కోసం దరఖాస్తు చేయండి

కమిషనర్ ఎ. రామ్మోహన్‌రావు

పాలకొల్లు: బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల ద్వారా 2016-17 సంవత్సరంలో రుణాలు పొందని పురపాలక సంఘ పరిధిలోని వారు మళ్లీ దరఖాస్తు చేయాలని కమిషనర్ ఎ. రామ్మోహన్‌రావు అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రామ్మోహన్‌రావు మాట్లాడుతూ 2016-17 సంవత్సరంలో రుణాలు పొందని వారికి కేరీ ఫార్వర్డ్ చేయడం జరిగిందని దీనిని వారు గమనించాలని కోరారు. అదేవిధంగా 2017-18 సంవత్సరానికి లబ్ధిదారులకు ఈ నెల 16 నుండి 31లోపు ఆయా బ్యాంక్ అధికారుల సమక్షంలో బయోమెట్రిక్ విధానంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో ఛైర్మన్ నారాయణమూర్తి, కమిటీ సభ్యుడు జి వెంకటేశ్వరరావు, 25వ వార్డు కౌన్సిలర్ పెచ్చెట్టి వెంకట నరసింహారావు, 30వ వార్డు కౌన్సిలర్ ధనాని సూర్యప్రకాష్, ఇంకా పలు బ్యాంక్‌ల అధికారులు పాల్గొన్నారు.



నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

దాతల ఆశయాలను నెరవేర్చాలి

పాలకొల్లు అర్బన్: దాతల ఆశయాలను నెరవేర్చాలని ఏఎంసీ ఛైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్‌రాజు అన్నారు. స్థానిక మఠం వీధిలోని మన్యం జగ్గమ్మగారి సత్రంలో మంగళవారం జరిగిన కార్యక్రమానికి మున్సిపల్ ఛైర్మన్ వల్లభు నారాయణ మూర్తి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా గాంధీ భగవాన్ రాజు మాట్లాడుతూ సత్రం సేవా కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులకు నోటు పుస్తకాలను అందచేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా బాలికల హైస్కూల్ విద్యార్థినులకు నోట్ పుస్తకాలను అందించారు. మిగిలిన పాఠశాల విద్యార్థులకు ఆయా పాఠశాలల్లో బుధ, గురువారాల్లో అందజేస్తామని సత్రం ఈవో ముచ్చర్ల శ్రీనివాసరావు తెలిపారు. సత్రం వార్షిక సేవా కార్యాక్రమాల్లో భాగంగా పట్టణంలోని 28 పాఠశాలల విద్యార్థులకు సుమారు 60 వేల విలువ చేసే పుస్తకాలను అందిస్తున్నామని శ్రీనివాసరావు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ జగ్గురోతు రాంబాబు, పలువురు కౌన్సిలర్లు అద్దేపల్లి సత్రం ఫ్యామిలీ మెంబర్ మోహన్‌దాస్, చిన్నగోపురం ట్రస్టీ జి శ్రీనివాస్, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



పళ్లాలపై గరిటతో కొడుతూ నిరసన తెలుపుతున్న కాపు నాయకులు

కాపు నాయకుల నిరసన

పాలకొల్లు: కాపులను బీసీల్లో చేర్చాలని కోరుతూ పట్టణ కాపు సంఘ నాయకుడు వంగ నర్సింహారావు ఆధ్వర్యంలో స్థానిక రైల్వేగేట్ వద్ద నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, కాపు నాయకుడు నర్సింహారావు మాట్లాడుతూ మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభంకు పాదయాత్ర చేయడానికి అనుమతి ఇవ్వాలని, కాపు నేతలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. బీసీ జాబితాలో చేర్చి కాపులకు న్యాయం చేస్తామని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మాత్రమే తాము పోరాడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ కాపు నేతలు జక్కంపూడి కుమార్, బోణం మునసబు, మోపిదేవి అప్పారావు, అనిశెట్టి సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

గజల్స్ శ్రీనివాస్‌కు అభినందన

పాలకొల్లు అర్బన్: గజల్ గాయకుడు డాక్టర్ గజల్స్ శ్రీనివాస్‌కు ఆఫ్ఘనిస్థాన్ శాంతి పర్యటనలో భాగంగా ఆ దేశం శాంతి గౌరవ పతాకాన్ని అందచేయడం అభినందనీయమని క్షీరపురి సినీ టివి జూనియర్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. భాస్కరరాజు అన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

సినిమా గైడ్ :

పాలకొల్లు :

శ్రీ అన్నపూర్ణ	ఫిదా
శ్రీనివాస	ఏజెంట్ భైరవ
శ్రీనివాస మినీ	గ్రీన్ కార్డు
శ్రీనివాసా డిజిటల్	నక్షత్రం
రంజని	దర్శకుడు
దాసరి మినీ	దువ్వాడ జగన్నాథం
మారుతి	నిన్ను కోరి

వాహనంతో మహిళను గాయపరిచిన వ్యక్తిపై కేసు

టి.నర్సాపురం : నిర్లక్ష్యంగా వాహనం నడిపి మహిళను గాయపరిచిన వ్యకిపై కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ మహేశ్వరరావు మంగళవారం విలేకరులకు తెలిపారు. చింతలపూడి మండలం కనిపెడ గ్రామానికి చెందిన నందిపాం నాగేశ్వరరావు అనే వ్యక్తి టి.నర్సాపురం నుంచి చింతలపూడి వెళ్తూ ముత్యాలమ్మపేట వద్ద రోడ్డు దాటుతున్న పలివెల లక్ష్మిని ఢీకొనగా ఆమెకు గాయాలయ్యాయి. నిర్లక్ష్యంగా వాహనం నడిపి తన చెల్లెలు లక్ష్మిని గాయపరిచాడని బొమ్మగాని సీతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ మహేశ్వరరావు తెలిపారు.

డాక్టర్ సలహా



సంవత్సరానికొకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలి

డి. సుబ్బారావు, డాక్టర్,కొయ్యలగూడెం

షుగర్ వ్యాధి పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. 35 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ సంవత్సరానికొకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలి. షుగర్ ఉన్న వారు తప్పక ఆహార నియమాలు పాటించాలి. డాక్టర్ సలహాను తప్పనిసరిగా పాటించాలి. ప్రతీ రోజూ ఉదయం గంట సేపు వ్యాయామం చేయాలి. ఈ విధంగా చేయడం వలన షుగర్ వ్యాధిని నియంత్రించవచ్చు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి. షుగర్‌ను ఎప్పటికప్పుడు నియంత్రించుకోవాలి.

● కొయ్యలగూడెం

పేద ప్రజల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్

కొయ్యలగూడెం : పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా టీడీపీ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మండలంలోని 250 మంది లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి ప్రభుత్వం చేయూతనిస్తోందని, అర్హత ప్రతీ వికలాంగుడికి పింఛన్ ఇవ్వాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయమన్నారు. ప్రతీ ఒక్కరూ ప్రభుత్వానికి అండగా నిలబడాలని కోరారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో అర్హులను గుర్తించి ప్రభుత్వ పథకాలు చేరువయ్యేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఆయన కోరారు. మట్టి రోడ్లను సీసీ రోడ్లుగా వేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని, దశలవారీగా అన్ని గ్రామాల్లోనూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పారేపల్లి రామారావు, జడ్పీ వైస్ చైర్మన్ చింతల వెంకటరమణ, మాజీ ఎంపీపీ మట్టా సత్తిపండు, వైస్ ఎంపీపీ పారేపల్లి శ్రీను, ఎంపీడీవో ఎం.రాజు, ఎంపీటీసీలు రాచూరి లక్ష్మిమదన్, దేవరకొండ వాణి, కొత్తా అన్నపూర్ణ, చవల శేషారత్నం, కూనపం రాజారత్నం తదితరులు పాల్గొన్నారు.



పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్



విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

ఎంఆర్ వ్యాక్సిన్‌తో వ్యాధులు దూరం

టి.నర్సాపురం : మక్కినవారిగూడెం, ఆరోగ్యశాఖ సబ్ సెంటర్ పరిధిలోని పలు పాఠశాలల విద్యార్థులకు మంగళవారం ఎంఆర్ వ్యాక్సిన్ వేశామని డా.శిరీష తెలిపారు. మక్కినవారిగూడెం, కొలివారిగూడెం, శ్రీనివాసపురం, నాయకులగూడెం, సీతంపేట, కృష్ణాపురం గ్రామాల్లోని విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్‌ను డా.శిరీష ఆధ్వర్యంలో వేశారు. మక్కినవారిగూడెం సబ్ సెంటర్ పరిధిలో 817 మంది విద్యార్థులకు వ్యాక్సిన్ వేయాల్సి ఉండగా 690 మంది విద్యార్థులకు వేశామని శిరీష తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్ ఎన్. విమలా దేవి, హెచ్‌ఎస్‌పి.రవి, హెచ్‌వీటీ. వెంకటలక్ష్మి, హెచ్‌వీకే పద్మజా కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎకరానికి రూ.25 లక్షలు ఇవ్వాలి

కొయ్యలగూడెం : చింతలపూడి ఎత్తిపోతల పథకంలో ముంపునకు గురయ్యే భూములకు రూ.25 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై మంగపేట గ్రామ రైతులు గ్రామసభను బహిష్కరించారు. గ్రామ పంచాయతీలో కొవ్వూరు రెవెన్యూ సిబ్బంది మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఎకరానికి రూ.7.50 లక్షలు ఇస్తామని చెప్పడంతో రైతులంతా ఆ నష్టపరిహారం మాకు వద్దు అని నిరసన తెలిపారు. అన్ని చోట్ల భూముల కోల్పోతున్నవారికి రూ. 20 లక్షలు రూ. 25 లక్షలు ఇస్తుంటే తమకు ఇంత తక్కువ నష్టపరిహారం ఏమిటని ప్రశ్నించారు. కొన్ని భూములకు నోటీసులు కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు పూర్తి నష్టపరిహారం ఇచ్చే వరకు పోరాటం చేస్తామని రైతులు అన్నారు. సమావేశంలో సర్పంచ్ తేలే శ్రీను, శ్రీలక్ష్మి, సురేష్‌గుప్త, బాలయ్య, దుర్గమ్మ, తదితరులు పాల్గొన్నారు.



నష్టపరిహారం పెంచాలని డిమాండ్ చేస్తున్న రైతులు



కూలిన ఇంటి వద్ద సీహెచ్.దుర్గారావు, కుటుంబసభ్యులు

వర్షానికి కూలిన తాటాకిల్లు

జీలుగుమిల్లి : జీలుగుమిల్లి శివారులోని సీఆర్‌ఆర్‌కాలనీలో పూరిల్లు కూలి ఓ కుటుంబానికి నిలువనీడీ లేకుండా పోయింది. గ్రామానికి చెందిన సీహెచ్.దుర్గారావుకు నివాసం ఉంటున్న పూరిల్లు సోమవారం రాత్రి కురిసిన వర్షానికి కూలిపోయింది. ఇంట్లో నిద్రిస్తున్న దుర్గారావు భార్య, పిల్లలు కేకలు వేస్తూ బయటకు వచ్చారు. కూలి పనికి వెళ్లి జీవనం సాగించే వాళ్లమని, తమను ప్రభుత్వం ఆదుకోవాలని దుర్గారావు కుటుంభసభ్యులు వేడుకుంటున్నారు.

ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

బుట్టాయగూడెం : కేఆర్‌పురం ఐటీడీఏలో బుధవారం నిర్వహించే అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని పీవో ఎస్. షణ్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీడీఏ సమావేశ మందిరంలో ఎమ్మెల్యే మొడి యం శ్రీనివాస్ అధ్యక్షతన కార్యక్రమాలు నిర్వహిస్తామని, గిరిజన ఆచార, సం ప్రదాయాలు ప్రతిబింభించేలా ఐదు మండలాల ప్రజాప్రతినిధుల ందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

మత్స్యకారులకు ఉపాధి కల్పించడానికే చేపల పెంపకం

బుట్టాయగూడెం : మండలంలోని కొవ్వాడ కాలువ జలాశయంలో మంగళవారం గిరిజన మత్స్యకారుల సహకార సంఘం రాజానగరం (రెడ్డిగూడెం, లక్ష్మీపురం) వారి ఆధ్వర్యంలో మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు ఎస్. అంజలి నాలుగు లక్షల శీలావతి మేజర్ కార్ప్ చేప పిల్లలను విడుదల చేశారు. 2017 -2018 సంవత్సర మునకుగాను మిషన్ ఫంగర్లింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా మత్స్యశాఖ ద్వారా గిరిజన మత్స్యకారులకు ఉపాధి కల్పించడంలో భాగంగా చేప పిల్లలను జలాశయాల్లో పెంచుతున్నామని జేడీ తెలిపారు. చేపలు పెరి గిన తర్వాత వాటిని పట్టుకుని ఉపాధిని పొందాలని మత్స్యకారులకు సూచించారు. కార్యక్రమంలో మత్స్యకారుల సహకార సంఘం అధ్యక్షుడు కోపల లచ్చిరెడ్డి, కార్యదర్శి కోపల దుర్గారెడ్డి, మత్స్య అభివృద్ధి అధికారి పి.మస్తాన్ రామ్‌ప్రసాద్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



చేప పిల్లలను వదులుతున్న మత్స్యశాఖ జేడీ ఎస్.అంజలి

నాయీ బ్రాహ్మణులను ఎస్టీలో చేర్చాలి

టి.నర్సాపురం : నాయీ బ్రాహ్మణ కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్చాలని పోలవరం నియోజకవర్గ నాయీ బ్రాహ్మణ సంఘ ఇన్‌చార్జి కె.పుల్లారావు డిమాండ్ చేశారు. నాయీ బ్రాహ్మణ సంఘ మండల అధ్యక్షుడు ఆరిసెపల్లి వెంకటేశ్వరరావు నివాసం మంగళవారం నిర్వహించిన సమావేశంలో పుల్లారావు మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణ కులస్థులు ఆర్థిక, విద్యాపరంగా వెనుకబడి ఉన్నారని, నాయీ బ్రాహ్మణులు సంఘాలుగా ఏర్పడితే వారి అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామన్న ప్రభుత్వం ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. కొన్ని చోట్ల బ్యాంక్ అధికారులు తమ కుల సంఘ గ్రూపులకు రుణాలు ఇవ్వడానికి ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. తమ క్షౌర శాలలకు ఇచ్చే విద్యుత్‌ను కేటగిరి-1 లో చేర్చాలని, నాయీ బ్రాహ్మణ కులంలో పుట్టిన 50 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికి పింఛన్ సదుపాయం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. నాయీ బ్రాహ్మణులు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం అండగా ఉండి తోడ్పాటు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో నాగేశ్వ రరావు నంద, మోహనరావు నంద, పరిమి వీరరాఘవులు నంద, వింద్యాల ఏడుకొండలు నంద తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

పోలవరం :

గంగాభవాని	శమంతకమణి

కొయ్యలగూడెం :

మహాలక్ష్మి	డీజే
రామదుర్గ	మన్యం సూర్యుడు

పరిశోధన ఫలాలు రైతులకు అందించడానికే సదస్సులు

బుట్టాయగూడెం : శాస్త్రవేత్తల పరిశోధన ఫలాలు రైతులకు అందించమే కృషి విజ్ఞాన కేంద్రం ముఖ్య ఉద్దేశమని అందుకోసమే గ్రామాల్లో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నామని వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్శిటీ డైరెక్టర్ ఆఫ్ ఎక్స్‌టెక్షన్ ఆర్‌వీఎస్‌కే రెడ్డి అన్నారు. సీతప్పగూడెంలో మంగళవారం మేలైన యాజమాన్య పద్ధతుల్లో కూరగాయలసాగుపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కూరగాయల సాగుతోపాటు గిరిజన ఉపప్రణాళిక నిధులతో చేపల పెంపకం, తేనెటీగల పెంపకం ప్రాజెక్టులను అమలు చేస్తున్నామని తెలిపారు. రైతులు ఒకే రకం పంటను ఎప్పుడూ సాగు చేయవద్దని సలహా ఇచ్చారు. అలా చేస్తే ఒక్కోసారి ఇబ్బందులు తప్పవన్నారు. రెండు, మూడు రకాల కూరగాయల పంటలను సాగు చేయడం వలన ఒక పంట కాకపోయినా మరో పంటలో అయినా ధరలు ఆశాజనకంగా ఉంటాయని, ముఖ్యంగా మెరక ప్రాంతమైన ఏజెన్సీలో డ్రిప్ ఇరి గేషన్‌తో నీటిని పొదుపు చేయవచ్చని అన్నారు. డ్రిప్ ద్వారా ఏడాది పొడవునా మూడు పంటలను సాగు చేయవచ్చని తెలిపారు. వేసవిలో సాగు చేసే పం టలకు తెగుళ్ల బెడద అధికంగా ఉంటుందని, ధరలు కూడా బాగానే ఉండి రైతు లాభాలను అర్జించవచ్చని అన్నారు. అందరి ఆరోగ్యాన్ని దష్టిలో పెట్టుకుని మందులు చల్లిన వెంటనే కూరగాయలను కోయవద్దని, కనీసం మూడు రోజులు తర్వాతనే కోసి మార్కెట్ చేయాలని అన్నారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త కె.కరుణశ్రీ, శాస్త్రవేత్తలు కె.వెంకటసుబ్బయ్య, జి.శాలిరాజు, ఎ.దేవివరప్రసాద్ పాల్గొన్నారు.



రైతులకు విత్తనాలు, పంపిణీ చేస్తున్న అధికారులు

నిర్వాసితులకు సమన్యాయం చేయాలి

పోలవరం : పోలవరం నిర్వాసితులందరికీ అధికారులు సమన్యాయం చేయడం లేదని నిర్వాసితులంతా మంగళవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కొండ్రుకోట పంచాయతీ పరిధిలోని పలువురు నిర్వాసితులు తహసీల్దార్ వద్ద తమ ఆవేదన వ్యక్తం చేశారు. 2006 నుంచి గ్రామాల్లో నివాసం ఉంటున్న వారి పేర్లు నమోదు కాలేదని, గ్రామంలో లేనివారి పేర్లు నమోదయ్యాయని, గ్రామసభల్లో చివరిలో ఉన్న వారి పేర్లు ఎందుకు నమోదు చేశారని ప్రశ్నించారు. అలాగే కొంత మంది ఆడపిల్లలకు పెళ్లి కాకపోయినా అయినట్లు నమోదు చేశారని తెలిపారు.



డాక్టర్ వాయిస్



ఎంఆర్ టీకా వేయించండి

రాకేష్, పీహెచ్‌సీ డాక్టర్, ఇరగవరం

ఎంఆర్ టీకా 9 నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలకు వేయించాలి.ఈ టీకా రెండు రకాల వ్యాధులకు రక్షణ కల్పిస్తుంది. మండలంలో 5 వేల 911 మంది పిల్లలకు వేయాల్సి ఉండగా ఇప్పటి వరకు సుమారు 3 వేల 400 వరకు వేశాం. మండల వ్యాప్తంగా గ్రామాల్లో హైస్కూళ్లలో వేశాం. 16వ తేదీ తరువాత అంగన్‌వాడీ కేంద్రాల్లో కూడా వేస్తాం. దీంతో డ్రాపవుట్ పిల్లలున్నప్పటికి వారందరికీ వేసేలా చర్యలు చేపడుతున్నాం. తల్లిదండ్రులు తప్పనిసరిగా వేయించాలి.

● ఇరగవరం

గ్యాస్ సమాచారం

■ సుబ్బారావు అండ్ కో హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 2,3 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 9న డెలివరీ ఇస్తారు.. ఫోన్: 222144, 222534

■దుర్గా ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 2,3 తేదీల్లో బుక్ చేసిన వారికి ఈ నెల 9న డెలివరీ ఇస్తారు. ఫోన్ : 224330

■ సందీప్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 2,3 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 9న డెలివరీ ఇస్తారు. ఫోన్ : 229776.

- తణుకు

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

తణుకు	:	9985411556
తణుకు టౌన్	:	9652889592
తణుకు అర్బన్	:	9966228918
తణుకు రూరల్	:	9666662909
అత్తిలి	:	9848964821
ఇరగవరం	:	9652889592

సినిమా గైడ్

తణుకు :

లక్ష్మి	నక్షత్రం
మినీ లక్ష్మి	నిన్ను కోరి
నరేంద్ర	జాప్ హర్రీ మెట్ స్పెజాల్
మినీ నరేంద్ర	వశం
శ్రీచిత్ర	ఇదేం దెయ్యం
వెంకటేశ్వర	గౌతమ్‌నంద
ప్రత్యూష	దర్శకుడు
ప్రత్యూష మినీ	ఫిదా

అత్తిలి :

వెంకట్రామ	శమంతకమణి
కనకదుర్గ	నిన్ను కోరి

మేం రెడీ.. మరి మీరు





సిద్ధమైన గణనాథులు
ఊరూ వాడా ముస్తాబు
25 నుంచి చవితి సందడి

తణుకు : చవితి సందడి వచ్చేసింది.. ఎక్కడ చేద్దాం..ఎలా చేద్దాం అంటూ యువకులు ఉత్సవ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.దీంతో నవరాత్రి మహోత్సవాలకు గ్రామాలు ముస్తాబవుతున్నాయి. ఉత్సవాలకు పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామాలు, పట్టణంలోని పెద్ద ఎత్తున పందిళ్ళు, దేవాలయాలు ఉత్సవ కమిటీ వద్ద విగ్రహాలను నెలకొల్పి భారీ స్థాయిలో ఉత్సవాలు నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. తొమ్మిది రోజులు పాటు జరిగే చవితి ఉత్సవాలకు విగ్రహాలు తయారీలో కార్మికులు సైతం నిమగ్నమయ్యారు. దీనిలో భాగంగా పెద్ద ఎత్తున విగ్రహాలు కూడా తయారయ్యాయి. రూ. 500 నుంచి రూ. 50 వేల వరకు విగ్రహాలు మార్కెట్లో అమ్మకానికి ముస్తాబయ్యాయి.ఈ నెల 25వ తేదీనే వినాయక చవితి కావడంతో గ్రామాల్లో కూడా అదే స్థాయిలో ఉత్సవాల నిర్వహణకు చందాలు సేకరిస్తున్నారు. ఇప్పటికే పలు చోట్ల విద్యుత్ అలంకరణలు, ప్రత్యేక పందిళ్ళు వేసి నవరాత్రులకు స్వాగతం పలుకుతున్నారు.9 రోజులు పాటు జరగనున్న ఈ వేడుకల్లో పలు సాంస్కృతిక ప్రదర్శనలతో పాటు నృత్య కార్యక్రమాలు నిర్వహించడానికి ఉత్సవ కమిటీలు ఏర్పాట్లు చేస్తున్నాయి. ముఖ్యంగా మండలంలో వేల్పూరు, దువ్వ, తేతలి మండపాక, కోనాల గ్రామాల్లో భారీ చలువ పందిళ్ళు వేశారు.

కానరాని మట్టి విగ్రహాలు

ఈ ఏడాది ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. పర్యావరణ కాలుష్యం పక్కనపెట్టి రంగు రంగుల విగ్రహాలకే ప్రాముఖ్యత ఇస్తున్నారు. మట్టి విగ్రహాల తయారి కనుచూపు మేరలో కూడా కనిపించని పరిస్థితి. పర్యావరణ కాలుష్యం దృష్ట్యా ఇటువంటివి దూరం చేయాలని అవగాహన కల్పిస్తున్నా పట్టించుకోవడంలేదు. కొన్ని చోట్ల గ్రామాల్లో చిన్నారులు, యువకులు చేపట్టే పందిళ్ళ వద్ద మాత్రమే అరకొరగా మట్టి విగ్రహాలు కనిపించనున్నాయి. మట్టి విగ్రహాలను వాడడం శ్రేయస్కరమని పలువురు సూచిస్తున్నారు.

లాభం ఉండడంలేదు..

ఏడాదికి ఒక్కసారి వచ్చే వినాయక చవితి పండుగను పురస్కరించుకుని విగ్రహాలు తయారు చేస్తాం.నమ్ముకున్న వృత్తిని వదులుకోలేక కష్ట నష్టాలు భరించి విగ్రహాలు తయారు చేస్తుంటాం. చాలా కాలంగా పైడిపర్రు సమీపంలో విగ్రహాలు తయారు చేస్తున్నాం.అయితే ప్రతీ ఏడాది ముడి సరుకు ధరలు పెరుగుతున్నాయి. విగ్రహాల ధరలు మాత్రం అలాగే ఉంటున్నాయి. దీని వల్ల ఖర్చులు భారంగా ఉన్నాయి. మామూలు రోజుల్లో ఇతర విగ్రహాలు తయారు చేసి అమ్ముతున్నాం.

- సునీత, రాజస్థాన్

ఒక్క టీకాతో రెండు వ్యాధులు దూరం

యూనిట్ వైద్యాధికారి దుర్గా మహేశ్వరరావు

తణుకు: ప్రజలు ఎంఆర్ టీకాపై అవగాహన పెంచుకుని చిన్నారులకు తప్పనిసరిగా వేయించాలని తణుకు పీపీ యూనిట్ వైద్యాధికారి డాక్టర్ దుర్గా మహేశ్వరరావు అన్నారు. పట్టణంలోని పలు స్కూళ్లలో వేస్తున్న ఎంఆర్ టీకా కార్యక్రమాన్ని మంగళవారం పరిశీలించి మాట్లాడారు. పట్టణంలో మొత్తం 800 మందికి ఎంఆర్ టీకా వేశామన్నారు. పీపీ యూనిట్ ఆధ్వర్యంలో పలు స్కూళ్లలో విద్యార్థులకు టీకాలు వేశామని తెలిపారు. ఒక్కసారి వేయించిన చిన్నారులకు మళ్లీ వేయించనక్కర్లేద్దని తెలిపారు. ఒక్క టీకాతో రెండు వ్యాధులను దూరం చేయవచ్చునని చెప్పారు. సిబ్బందికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహకరించి పిల్లలకు టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ, ఆశ వర్కర్‌లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ఎంఆర్ టీకా శిబిరాన్ని పరిశీలిస్తున్న డాక్టర్ దుర్గామహేశ్వరరావు


చిట్టూరి సుబ్బారావు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

చిట్టూరి సుబ్బారావుకు ఘన నివాళి

తణుకు : పట్టణాభివృద్ధిలో చిట్టూరి సుబ్బారావు చౌదరి కీలక పాత్ర పోషించారని..ఆయన లేనిలోటు ఎవరూ తీర్చలేనిదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చిట్టూరి సుబ్బారావు చౌదరి జయంతిని పురస్కరించుకుని మంగళవారం టౌన్‌హాలు వద్ద గల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.పట్టణ వ్యాప్తంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయించారన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు చిట్టూరి వెంకట సుబ్బారావు, బొక్కా భాస్కర రావు,కడలి రామారావు, దిర్శిపో రామకృష్ణ, చేశెట్టి నాని, పంపన సుబ్బారావు,సవిరిగాని బోసు, అడబాల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు : సుధాకర్

తణుకు: ప్రభుత పథకాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మాజీమునిసిపల్ చైర్మన్ దొమ్మేటి వెంకట సుధాకర్ అన్నారు. పురపాలక సంఘంలో ఎన్‌టీఆర్ భరోసా పథకం కింద కొత్తగా మంజూరైన పింఛన్లను 7,9,11 వార్డుల్లో మంగళవారం పంపిణీ చేశారు. మొత్తం కొత్తగా 199 మందికి పింఛన్లు ఇవ్వడం జరిగిందన్నారు. అర్హుల ందరికీ పింఛన్లు వచ్చే విధంగా తగు చర్యలు తీసుకుం టామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మంత్రి రావు వెంకటరత్నం, కౌన్సిలర్లు పెరవలి రామకృష్ణ,తమరాపు రమణమ్మ,శర్మ, కమిషనర్ జి.సాంబశివరావు పాల్గొన్నారు.


నూతన పింఛన్లు మంజూరు చేస్తున్న మాజీ చైర్మన్ సుధాకర్

వీరభద్రపురంలో స్వచ్ఛ భారత్

తణుకు: ప్రతీ ఒక్కరూ తమ చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల అనేక వ్యాధుల నుంచి విముక్తి పొందవచ్చునని ప్రిన్సిపాల్ డాక్టర్ పి.అరుణ అన్నారు.ఎస్‌కెఎస్‌డీ మహిళా డిగ్రీకళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో దత్తత గ్రామమైన వీరభద్రపురంలో మంగళవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు ఇంటింటికి తిరిగి పచ్చదనం-పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు వి.వెంకటేశ్వరరావు, జి.అరుణకుమారి, సుమారు వంద మంది వలంటీర్లు పాల్గొన్నారు.

నంధ్యాలలో ఎమ్మెల్యే రాధాకృష్ణ ప్రచారం

తణుకు: కర్నూలుజిల్లా నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం కోసం ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మంగళవారం ప్రచారం నిర్వహించారు. నంద్యాల 25,26 వార్డుల్లో మంత్రి భూమా అఖిల ప్రియతో పాటు ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు. తెలుగుదేశం పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించినట్టు ఆయన ఫోన్‌లో చెప్పారు.


ముద్రగడతో తణుకు కాపు జేఏసీ నాయకులు

ముద్రగడను కలిసిన కాపు నాయకులు

తణుకు : రాష్ట్ర దళిత ముస్లిం కాపు ఐక్య జేఏసీ ఆధ్వర్యంలో కిర్లంపూడి వెళ్లి ముద్రగడ పద్మనాభంను కలిసి మద్దతు తెలిపారు.తణుకు నుంచి జేఏసీ నాయకులు టి.శ్రీకాంత్, అనుకుల రమేష్, అబ్దుల్ ఖాదర్ బాషా, లంకపల్లి డేవిడ్,కంచర్ల చిట్టిబాబు, పిల్లి సురేంద్ర, తాడేపల్లి విజయ కుమార్, గుంపుల సత్యకృష్ణ తదితరులు ఉన్నారు.

నేటి నుంచి బహిరంగ మల విసర్జన నివారణ అవగాహన కార్యక్రమాలు

ఇరగవరం : బహిరంగ మలవిసర్జన నివారణ కార్యక్రమాలు ఈనెల 9 నుంచి వారం రోజుల పాటు జరుగుతాయని ఎంపీడీవో వానపల్లి విజయలక్ష్మి తెలిపారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లోనూ 15వ తేదీ వరకు ప్రణాళికాబద్ధంగా ఒక్కొక్క గ్రామంలో కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే మన జిల్లా బహిరంగ మల విసర్జన నివారణ జిల్లాగా ప్రకటించారని, అయితే ఇంకా కొన్ని గ్రామాల్లో బహిరంగ మలవిసర్జన చేస్తున్నారన్నారు. గ్రామాల్లో నిర్ణయించిన తేదీలలో విద్యార్థులు, డ్వాక్రా మహిళల సహకారంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

సమష్టి కృషితో పనులు పూర్తిచేయాలి

జడ్పీటీసీ ఆత్మకూరి బుల్లి దొరరాజు


సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ ఆత్మకూరి బుల్లిదొరరాజు

తణుకు : మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు పూర్తి చేయించడంలో స్థానిక ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకోవాలని జడ్పీటీసీ సభ్యుడు ఆత్మకూరి బుల్లిదొరరాజు అన్నారు. మంగళవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కట్టా అనంతలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది కోట్ల రూపాయలతో నియోజకవర్గస్థాయిలో సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. ముద్దాపురం, దువ్వ, వేల్పూరు గ్రామాల్లో రోడ్ల పనులు పూర్తయ్యాయన్నారు. కోనాల, ముద్దాపురం గ్రామాల్లో పనులు ప్రారంభించాల్సి ఉందన్నారు. అన్ని రంగాల్లో మండలాన్ని అభివృద్ధి చేసి ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులు మొక్కలు పెంపకంపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీపీ కట్టా అనంతలక్ష్మి మాట్లాడుతూ గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనులకు సర్పంచ్‌లు, స్థానిక ప్రజాప్రతినిధులు సమష్టిగా కృషి చేసి పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు వల్లూరి వెంకట మోహన్ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి పలు కళాశాలలు ఆదాయ ధ్రువపత్రాలు అడుగుతున్నారన్నారు. ఒక్కొక్కసారి ఒక్కొక్క నిబంధనలు పేరుతో కళాశాలలు ఇబ్బందులకు గురి చేస్తున్న నేపథ్యంలో రెవెన్యూ అధికారులు అవసరాన్ని బట్టి ధ్రువపత్రాలు మంజూరు చేయాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ నరేష్‌కుమార్ మాట్లాడుతూ ఎల్ఈసీ కార్డులు ఒక్కసారి జారీ చేసినట్టయితే ఏడాది పాటు పని చేస్తుందన్నారు. ఎంపీడీవో జి.రమణ మాట్లాడుతూ వచ్చే ఏడాది నాటికి అందరికి ఇళ్ల నిర్మించాలని ప్రభుత్వం భావిస్తుందన్నారు. దీనికి సంబంధించి గ్రామ సభలు నిర్వహించే సమయంలో ప్రజా ప్రతినిధులు అర్హులకు అందేవిధంగా కృషి చేయాలన్నారు. ఈ విషయాలపై పదో తేదీ నుంచి 15వ తేదీ వరకు గ్రామాల్లో గ్రామ సభలు జరుగుతాయన్నారు. అనంతరం పలు శాఖల అధికారులు తమ శాఖల పురోగతిని వివరించారు. ఏవో ప్రియదర్శిని, ఏఈ వరలక్ష్మి, ఇరిగేషన్ ఏఈ హరికిషన్‌తోపాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

15 తరువాతే ఉపాధి ఇంటర్వ్యూలు

ఎంపీడీవో వానపల్లి విజయలక్ష్మి

ఇరగవరం : మండలంలో స్వయం ఉపాధి సోపానంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు 2017-18 సంవత్సరానికి సంబంధించి ఈనెల 15వ తేదీ తరువాత ఇంటర్వ్యూలు మొదలవుతాయని ఎంపీడీవో వానపల్లి విజయలక్ష్మి అన్నారు. మంగళవారం ఆమె కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఉపాధి సోపానంలో మండలంలో ఎస్సీలకు 64 యూనిట్లు ఉండగా ఒక కోటి 58 లక్షలు మంజూరయ్యాయన్నారు. వీటి కోసం 169 మంది దరఖాస్తులు చేసుకున్నారన్నారు. ఎస్టీలకు 23 యూనిట్లు ఉండగా రూ. 34 లక్షలు మంజూరయ్యాయని, వీటి కోసం 23 మంది దరఖాస్తులు. బీసీలు 321 మంది దరఖాస్తులు చేసుకోగా 113 యూనిట్లుకు గాను 2 కోట్ల 26 లక్షల రూపాయలు మంజూరయ్యాయన్నారు. కాపులు 1112 మంది దరఖాస్తులు చేసుకోగా 160 యూనిట్లుకు గాను 3 కోట్ల 20లక్షల రూపాయలు మంజూరయ్యాయన్నారు. మైనార్టీ క్రిస్టియన్‌లు ఆరుగురు దరఖాస్తులు చేసుకోగా రెండు యూనిట్లకు గాను 4 లక్షలు, మైనార్టీ ముస్లిం ఒక్క యూనిట్‌కు ఒకరు దరఖాస్తు చేసుకోగా రూ. 2 లక్షలు మంజూరయ్యాయన్నారు. ఇంటర్వ్యూలను ఎంపీడీవో, లోన్ కమిటీ, బ్యాంక్ అధికారులు కలిసి చేస్తారన్నారు. దరఖాస్తుదారులందరూ తమకు కేటాయించిన తేదీలలో మాత్రమే హాజరుకావాలని కోరారు.


రైతులతో మాట్లాడుతున్న ఏవో రాజేంద్రప్రసాద్

వృథాగా ఎరువులు వాడొద్దు

వ్యవసాయాధికారి రాజేంద్రప్రసాద్

ఇరగవరం : అవసరానికి మించి కాంప్లెక్స్ ఎరువులు వాడి డబ్బులు వృథా చేసుకోవద్దని మండల వ్యవసాయాధికారి కె. రాజేంద్రప్రసాద్ రైతులకు సూచించారు. మంగళవారం పొదలాడ, కత్తవపాడు గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేను ఊడ్చిన 20 రోజుల తరువాత కూడా రైతులు కాంప్లెక్స్ ఎరువులు విరివిగా వాడుతున్నారని దీని వల్ల ఉపయోగం ఉండదన్నారు. కాంప్లెక్స్ ఎరువుల్లో ఉండే భాస్వరానికి సంబంధించిన ఎరువులు, దానికి పెట్టే డబ్బులు వృథాతో పాటు భూమిలో భాస్వరం శాతం పెరిగి జింక్ లోపం అధికమయ్యే అవకాశం ఉందన్నారు. మల్లుల సత్యనారాయణ, నీటి సంఘం అధ్యక్షుడు గంటా శ్రీనివాసరావు, ఇంటి ఆదినారాయణ, ఎంపీఈవో జి.చిన్నబాబు, రైతులు పాల్గొన్నారు.


గడ్డపారలు అందజేస్తున్న ఎంపీపీ కట్టా అనంతలక్ష్మి

ప్రణాళికాబద్ధంగా ఉపాధి పనులు పూర్తిచేయాలి

ఎంపీపీ కట్టా అనంతలక్ష్మి

తణుకు: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలోని పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని ఎంపీపీ కట్టా అనంతలక్ష్మి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో 230 మంది ఉపాధి కూలీలకు గడ్డపారలు (గుణపాలు) అందజేశారు. జడ్పీటీసీ సభ్యుడు ఆత్మకూరి బుల్లి దొరరాజు మాట్లాడుతూ ప్రభుత్వం సరఫరా చేసిన పనిముట్లను సక్రమంగా ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు వల్లూరి వెంకట రామ్మోహన్, ఎంపీడీవో జి.రమణలతోపాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం..

సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

అత్తిలి: అత్తిలి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం పురస్కరించుకుని అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారు జాము నుంచి స్వామి వారి మూల విరాట్‌కు పంచామృతాలతో అభిషేకాలు చేశారు. పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామిని దర్శించుకున్నారు. జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు, కూనపరెడ్డి సహకారంతో అన్నదానం చేశారు.

పిచ్చి కుక్క దాడి : ఏడుగురికి గాయాలు

అత్తిలి : పిచ్చికుక్క స్వైర విహారం చేసి ఏడుగురిని గాయాలు పాలు చేసింది. ఆరవల్లి గ్రామంలో మంగళవారం ఉదయం ప్రధాన సెంటర్‌లో సుమారుగా 30 నిమిషాల సమయంలో ఏడుగురిని కరవడంతో గ్రామస్థులు కుక్కను వధించారు. గ్రామంలో కుక్కలు పెచ్చు మీరిపోయాయని వెంటనే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

తల్లిపాలు శిశువుకి శ్రేయస్కరం

అత్తిలి: తల్లిపాలు శిశువుకు శ్రేయస్కరం అని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్. రూత్‌కుమారి అన్నారు. మంగళవారం మంచిలి సెక్టార్ పరిధిలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. 'తల్లిపాలు ముద్దు.. డబ్బాపాలు వద్దని నినాదాలు చేశారు. అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, బాలింతలు పాల్గొన్నారు.

నేడు మెగా వైద్యశిబిరం

ఇరగవరం : లయన్స్ క్లబ్ ఆఫ్ పైడిపర్రు, తేతలి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం బుధవారం తూర్పువిప్పర్రు గీతా మందిరం వద్ద సర్పంచ్ ఆకేటి నరసింహారావు సహకారంతో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శిబిరంలో విజయవాడ హెల్ప్ హాస్పిటల్ వారిచే ఉచితంగా గుండె పరీక్షలు, పాలకొల్లు లయన్స్ కంటి ఆసుపత్రి వారిచే కంటి పరీక్షలు, భీమవరం విష్ణు డెంటల్ ఆసుపత్రి వారిచే ఉచిత దంత పరీక్షలు చేసి అర్హులైన వారికి ఉచితంగా ఆపరేషన్‌లు చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

చిట్టూరి సుబ్బారావుకు ఘన నివాళి

తణుకు అర్బన్ : పార్లమెంట్ మాజీ సభ్యులు, దివంగత చిట్టూరి సుబ్బారావు చౌదరి జయంతి వేడుకలను మంగళవారం తణుకులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీలకు చెందిన నాయకులు టౌన్ హాలు వద్ద ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ఆయన సేవలను కొనియాడారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భూపతిరాజు వరహాలరాజు, చిట్టూరి వెంకటసుబ్బారావు, వి.సీతారామ్, వంటెద్దు ఈశ్వరప్రసాద్, నందిగం సుధాకర్, మాజేటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అప్పలరాజు

అత్తిలి: రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష సంఘాల పిలుపు మేరకు గురువారం చేపట్టే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి టి. అప్పలరాజు డిమాండ్ చేశారు. మంగళవారం అత్తిలి ఎస్వీఎస్ఎస్ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలనే బంద్‌ను చేపడుతున్నామన్నారు. జిల్లాలో ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలన్నారు. కేవలం వ్యాపార ధ్యేయంతో నిర్వహించే విదేశీ విశ్వవిద్యాలయాలను వ్యతిరేకించాలన్నారు. కార్యక్రమంలో వి. పట్టాభి, గురు, ఎం. లోకేష్, ఎస్.వెంకటేష్, బి.నవీన్, బి.సాయి గౌతమ్ పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

పిల్లలకు తప్పనిసరిగా ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలి

ఆరవల్లి సర్పంచ్ మరియమ్మ

అత్తిలి: పిల్లలందరికీ ఎంఆర్ వ్యాక్సిన్‌ను తప్పనిసరిగా వేయించాలని ఆరవల్లి సర్పంచ్ నీతిపూడి మరియమ్మ అన్నారు. మంగళవారం పాఠశాలలో వ్యాక్సిన్ శిబిరాన్ని నిర్వహించారు. 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు విద్యార్థులకు టీకాలు వేయించాలన్నారు. ఇప్పటి వరకు 720 మంది విద్యార్థులకు వ్యాక్సిన్ వేశార్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెలగల అమ్మిరెడ్డి, ఏఎన్ఎం మేడపాటి రాజేశ్వరి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



డాక్టర్ సలహా



మిజిల్స్, రుబెల్లా టీకా తప్పకుండా వేయించాలి

తాడేపల్లి వంశి
పీహెచ్‌సీ వైద్యుడు, పెంటపాడు

9నెలల నుంచి 15ఏళ్ల లోపు పిల్లలంతా తప్పనిసరిగా మీజిల్స్, రుబెల్లా టీకాలు వేయించుకోవాలి. ప్రస్తుతం పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో ఉన్న పాఠశాలలో విద్యార్థులకు ఈ టీకాలు వేస్తున్నాం. టీకాలు వేయించుకోని వారిని గుర్తించి టీకాలు వేయిస్తాం. జాండిస్, ఇన్‌ఫెక్షన్, తదితర సమస్యలుంటే అటువంటి పిల్లలకు వైద్యుల సమక్షంలో టీకాలు వేయిస్తున్నాం.. ప్రస్తుతం ఇప్పటి వరకు ఎక్కడా సమస్య తలెత్తలేదు. ఎక్కడైనా సమస్య తలెత్తినే వెంటనే చర్యలు తీసుకుంటాం..

● పెంటపాడు

మధురాన్నం మాకొద్దు..

నాణ్యత లేదంటూ విద్యార్థినీ విద్యార్థుల ఆరోపణ - తినలేకపోతున్నామని మండిపాటు

తాడేపల్లిగూడెం టౌన్ : పట్టణంలో మునిసిపల్ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధురాన్నం పథకానికి మరకలు అంటుతున్నాయి. సంజీవ్‌నగర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ గోడు వెళ్లబోసుకుంటూ మంగళవారం ఖాళీ పళ్లాలను ప్రదర్శించారు. జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ నేతృత్వంలో మధ్యాహ్న భోజన పథకాన్ని మధురాన్నం పేరుతో కొద్దికాలం క్రితం ప్రారంభించిన విషయం విదితమే. ఈ పథకంలోని లోటుపాట్ల వల్ల తాము తీవ్రంగా ఇబ్బందిపడుతున్నామని సంజీవ్ నగర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చెబుతున్నారు. పాఠశాలలో సుమారు 150 మంది విద్యార్థులు మధురాన్నం పథకంలో భోజనం చేస్తున్నారు. ఈ పథకంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు ఏరోజుకారోజు మరుసటి దినానికి అవసరమైన ఇండెంట్‌ను పథకం నిర్వాహకులు తెలియజేస్తే అందుకు తగిన విధంగా అన్నం, కూరలు, రసం తయారు చేస్తారు.అయితే 150మందికి అన్నం పెట్టాల్సి ఉండగా కేవలం 120 నుంచి 130 మందికి మాత్రమే సరిపోతుండటంతో విద్యార్థులు ఆకలితో నకనకలాడున్నారు. సంజీవ్‌నగర్ ఉన్నత పాఠశాలకు సమీపంలోని కుంచనపల్లి ప్రాంతం నుంచి పెద్దసంఖ్యలో విద్యార్థులు తరలి వస్తుండగా, అన్నం సరిపోకపోవడంతో వారు తిరిగి భోజనానికి ఇంటికి వెళ్లిరావాలంటే సమయం సరిపోదు. దీంతో వీరు ప్రతిరోజు అర్థాకలితో గడపాల్సి వస్తోంది. కూరలుగాని, రసం ఘోరంగా ఉంటున్నాయని, ఈ ఆహారం తినలేకపోతున్నామని విద్యార్థులు వాపోతున్నారు. ఏజన్సీ నిర్వాహకులు కూడా వీటిపై స్పందించడంలేదని వారు చెబుతున్నారు. ఇదే విషయమై హెచ్‌ఎంతో విద్యార్థులు సంప్రదించగా, ఆయన ఎంఈవో హనుమతో మాట్లాడినట్టు చెప్పారు. దీనిపై ఎంఈవో హనుమ వాస్తవాలను తెలుసుకుంటామని పేర్కొన్నట్టు హెచ్‌ఎం తెలిపారు.



ఖాళీ కంచాలు చూపుతున్న విద్యార్థినీ విద్యార్థులు

చంద్రన్న బీమాను సద్వినియోగం చేసుకోండి

(తాడేపల్లిగూడెం - ఆంధ్రజ్యోతి)

అసంఘటిత రంగ కార్మికులకు భరోసా కల్పించే చంద్రన్న బీమాను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు సూచించారు. గత అక్టోబర్ నుంచి అమల్లోకి వచ్చిన చంద్రన్న బీమాలో ప్రతి ఏటా రూ.15 ప్రీమియం చెల్లించి చేరాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం అదనంగా రూ.139 బీమాదారుడి పేరుతో చెల్లిస్తుందని మంత్రి తెలిపారు. మంగళవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో చంద్రన్న బీమా చెక్కులను లబ్ధిదారులకు అందించారు. చంద్రన్న బీమా కింద జిల్లాలో 16లక్షల63వేల 216 మంది నమోదు చేసుకున్నారని మంత్రి ఈసందర్భంగా వివరించారు. ప్రమాదవశాత్తు కార్మికులు మరణించినా, పూర్తి అంగవైకల్యం చెందినా చంద్రన్న బీమాలో చేరిన వారికి రూ.5 లక్షల బీమా వర్తిస్తుందని మంత్రి తెలిపారు. తొలి ఏడాదే జిల్లాలో 5,269 మంది నమోదు చేసుకున్న పదిహేనురోజుల్లోనే 4,601 మందికి బీమా క్లైమ్ లభించిందని మంత్రి వివరించారు. అలాగే చంద్రన్న బీమాలో చేరిన కార్మికుల పిల్లలకు 9-12వ తరగతి వరకు, ఐటీఐ చదివే విద్యార్థులకు ప్రతీ నెల రూ.1200 ఉపకార వేతనం మంజూరు చేయనున్నట్టు వివరించారు. అంతే కాకుండా 59నుంచి70 ఏళ్ల ఉంటే అసంఘటిత రంగ కార్మికులకు బీమా రూ.4.25లక్షలు వర్తిస్తుంది. అదే పూర్తిగా వైకల్యం పొందితే రూ.3.62లక్షలు అందజేయనున్నట్టు మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమానికి చిత్తశుద్ధి పనిచేస్తున్నాయన్నారు. పెంటపాడుకు చెందిన 9మంది కుటుంబీకులకు రూ.12.3 లక్షల బీమా చెక్కులను మంత్రి అందించారు. కార్యక్రమంలో బీమా మిత్ర అధికారి అనుమూరి చిన్నా, యెగ్గిన నాగబాబు, కంచుమర్తి నాగేశ్వరరావు, పోతుల అన్నవరం, సీఐ ఎంఆర్‌ఎల్‌ఎస్‌ఎన్ మూర్తి, పేరిచర్ల మురళీకృష్ణంరాజు పాల్గొన్నారు.



చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్న మంత్రి పైడికొండల



వేడుకల్లో పాల్గొన్న వాకర్స్ అసోసియేషన్ నాయకులు

క్విట్ ఇండియా ఉద్యమం వజ్రోత్సవాలు

తాడేపల్లిగూడెం అర్బన్ : క్విట్ ఇండియా ఉద్యమం జరిగి 75ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక ఎయిర్ స్ట్రిప్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం వజ్రోత్సవాలు నిర్వహించారు. స్వాతంత్రం వచ్చేముందు చిట్టచివరి ఉద్యమం ఇదేనని వాసవీ క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. బ్రిటీష్‌వారిని భారతదేశం వదిలి వెళ్లాలని మహాత్మాగాంధీ పోరాటం చేశారన్నారు. ఈ ఉద్యమం తీవ్రత తాడేపల్లిగూడెం, పెంటపాడు, భీమవరం ప్రాంతాల్లో ఉవ్వెత్తున ఎగిసిందన్నారు. కార్యక్రమంలో ఎయిర్‌స్ట్రిఫ్ వాకర్స్‌అసోసియేషన్ అధ్యక్షుడు బి.ఐ.రాజేంద్ర, అనిల్ కుమార్, మాజీ అధ్యక్షుడు రాగిరెడ్డి నాగవరప్రసాద్, నాయకులు బీ వెంకటేశ్వరరావు, నూకరాజు, కె.నర్శింహమూర్తి, పప్పొప్పుల కుమారస్వామి, మాకా శ్రీనివాస్, కె.పరశురామ్ పాల్గొన్నారు.

రోడ్డుకు నిధులు మంజూరు చేయించిన

మంత్రికి బీకేఎస్ కృతజ్ఞతలు

తాడేపల్లిగూడెం అర్బన్ : రిలయన్స్ పెట్రోలు బంక్ నుంచి అనంతపల్లి వరకు 28కిలోమీటర్ల మేరకు రోడ్డును నిర్మించేందుకు రూ.25 కోట్లు మంజూరు చేయించిన దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావుకు భారతీయ కిషాన్ సంఘ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్టా కృష్ణమూర్తి కృతజ్ఞతలు తెలిపారు. ఈ రోడ్డుకు నిధులు తీసుకురావడానికి కేంద్రంతో చర్చించారని తెలిపారు. రోడ్డు వల్ల మెట్టప్రాంత వాసులకు ఎంతో ప్రయోజన చేకూరుతుందని కృష్ణమూర్తి పేర్కొన్నారు. బీకేఎస్ ఆధ్వర్యంలో త్వరలో మంత్రికి అభినందన సభ ఏర్పాటు చేయనున్నట్టు పుట్టా ప్రకటించారు.

17లోపు అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలి

సీపీఐ జిల్లా కార్యవర్గం

ఏలూరు టూటౌన్: గరగపర్రులో అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించిన ప్రదేశంలోనే ఈనెల 17లోపు ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గం తీర్మానించింది. సీపీఐ జిల్లా కార్యాలయంలో మంగళవారం కార్యవర్గ సమావేశం జరిగింది. బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సాంఘిక బహిష్కరణకు గురైన దళితుల కుటుంబానికి లక్షరూపాయలు నష్టపరిహారం చెల్లించాలన్నారు. మంత్రులు, అధికారులు ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. కౌలు భూములను మరలా దళితులకు ఇవ్వాలన్నారు. ప్రమాదంలో మరణించిన యాకోబు కుటుంబానికి పది లక్షలు ఆర్థిక సహాయం చేయాలన్నారు. జేవీఎస్ఎన్.మూర్తి, ఎం.మున్నీరు, తదితరులు పాల్గొన్నారు.

అద్దంలా ఆటస్థలం..



జగన్నాథపురంలో ఆట స్థలాన్ని సుందరంగా తీర్చి దిద్దిన వైనం

నీరు - చెట్టు కార్యక్రమం ద్వారా మెరక చేయిన నాయకులు

హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు


తాడేపల్లిగూడెం రూరల్ : నిన్నటి వరకూ చిన్నపాటి చిట్టడవిలా ఉండే ఆ పాఠశాల ఆట స్థలం అద్దంలా తయారైంది. తుప్పలు, చెత్తతో డంపింగ్ యార్డును తలపించేలా ఉన్న జగన్నాథపురం జడ్పీ ఉన్నత పాఠశాల ఆట స్థలం చక్కగా తయారైంది. ఇటీవల నీరు-చెట్టు కార్యక్రమంలో చెరువుల తవ్వకంలో వచ్చిన మట్ట గ్రావెల్‌తో చదును చేశారు. దీంతో పాటు రోలర్‌తో పిల్లలకు ఇబ్బంది లేకుండా స్థానిక ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో మెరక చేశారు. దీనికి తోడు విద్యార్థులు ప్రయాణించేందుకు నల్లని కంకరతో తారురోడ్డును మరిపించేలా మార్గం వేయడంతో ఆ ప్రాంతం సుందరంగా మారింది. ఒక పక్క చెట్లు మరో పక్క ఆట స్థలం చదును చేయడంతో విద్యార్థులకు ఆహ్లాద వాతావరణం ఏర్పడింది. ఇంత బాగున్న పాఠశాలకు ప్రహరీ ఏర్పాటుకు నిధులు విడుదల చేయాలని స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు కోరుతున్నారు.

ఇప్పుడు అందంగా ఉంది : ఎ.ప్రసాద్, హెచ్‌ఎం



ఈ పాఠశాలకు నేను ఇటీవలె వచ్చా. ఉపాధ్యాయులు చెబుతుంటే పరిస్థితి అర్థమవుతోంది. పశువులు తిరగడం, చెత్త, తుప్పలు పెరిగి అధ్వానంగా ఉన్న ప్రాంతాన్ని చక్కగా చదును చేసి మెరక చేయించాం. ఇప్పుడు బాగుంది. కానీ ప్రహరి ఏర్పాటు చేస్తే ఇంకా బాగుంటుంది.

ఆట స్థలం బాగుంది : తోట నరేష్, విద్యార్థి



గతంలో పాఠశాలకు రావాలంటే భయపడాల్సిన పరిస్థితి ఉండేది. తుప్పల నుంచి పాములు కూడా పాఠశాలలోకి వచ్చేవి. ఇప్పుడు ఆటలు ఆడుకునేందుకు ఆట స్థలం బాగున్నా, కోర్టులు ఏర్పాటుచేస్తే బాగుంటుంది.



కొట్టు సత్యనారాయణను పరామర్శిస్తున్న మంత్రి పైడికొండల

కొట్టు వెంకటేశ్వరరావు అంత్యక్రియలు పూర్తి

తాడేపల్లిగూడెం అర్బన్ : మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నియోజకవర్గం సమన్వకర్త కొట్టు సత్యనారాయణ తండ్రి కొట్టు వెంటేశ్వరరావు(88)అంత్యక్రియలు మంగళవారం స్థానిక 23వ వార్డు శ్మశాన వాటికలో నిర్వహించారు. ఈ అంత్యక్రియల్లో 500కిలోల గంధం చెక్కలు, 100 కిలోల ఆవునెయ్యిని కుటుంబ సభ్యులు వినియోగించారు.గుండెపోటుతో కొట్టు వెంకటేశ్వరరావు సోమవారం విజయవాడలోని ఒక ఆస్పత్రిలో మృతి చెందిన విషయం తెలిసింది. ఆయన పార్దివ దేహాన్ని కొబ్బరితోటలో ఉన్న నివాసం వద్ద ప్రజల సందర్శనార్దం ఉంచారు.పార్థివ దేహాన్ని దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి బుజ్జి, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ యర్రా నవీన్, మున్సిపల్ మాజీ చైర్మన్లు ఈతకోట తాతాజీ, కరణం అప్పారావు, వైసీపీ నాయకులు గుండుబోగుల నాగు, చిటకన ప్రసాద్, గుండుమోగుల బలుసులరావు, మార్నిడి వెంకన్న, ముప్పిడి పెద్దబ్బులు, పిచ్చికల రాజారావు, చిట్టూరి కాశీవిశ్వనాథం, బండారునాగు, వింజుమూరి శ్రీనివాస్ దర్శించి నివాళులర్పించారు. బీజేపీ నాయకులు పోతుల అన్నవరం, పేరిచర్ల మురళీకృష్ణంరాజు, కొట్టు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

నేటి నుంచి ప్రజా సాధికార సర్వే గ్రామ సభలు

పెంటపాడు : మండలంలో బుధవారం నుంచి ప్రజా సాధికార సర్వే గ్రామసభలు జరుగుతాయని హౌసింగ్ ఏఈ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. ఎంపీడీవో మల్లికార్జునరావు, తహసీల్దార్ మధుసూధనరావు, ఎంఈవో శ్రీనివాస్‌లు టీం లీడర్లుగా వ్యవహరిస్తారన్నారు. బుధవారం ఉదయం 10గంటలకు ప్రత్తిపాడు, రాచర్ల, మధ్యాహ్నం 3 గంటలకు రామచంద్రపురం, దర్శిపర్రు, జట్లపాలెం, 10న 10 గంటలకు మీనవల్లూరు, బీ.కొండేపాడు, చింతపల్లి, 3 గంటలకు ముదునూరు, ఆకుతీగపాడు, కె.పెంటపాడు, 11న 10 గంటకుఉ వల్లూరుపల్లి, బోడపాడు, పడమరవిప్పర్రు, 3 గంటలకు కోరుమిల్లి, ఉమామహేశ్వరం, రావిపాడు, 16న 10గంటలకు పెంటపాడు, మౌంజీపాడు, పరిమెళ్ళ, 3 గంటలకు యానాలపల్లి, అలంపురంలో జరగుతాయని తెలిపారు.

దళారుల చేతిలో 'వంగ' రైతు దగా..!

వంగ రైతులు దళారుల చేతిలో దగా పడుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో వంకాయల ధర కంటే రైతులకు సగంపైనే కోత విధిస్తున్నారు. దీంతో పంటకు ధర ఉన్నా అది రైతులకు చేరే విషయంలో జాప్యం కలుగుతోంది. ప్రస్తుతం వంకాయలు కిలో రూ.30 నుంచి 40 పలుకుతుండగా కమిషన్ వ్యాపారులు ఇచ్చేది మాత్రం కిలో రూ.15 మాత్రమే. రెండు రోజుల క్రితం వరకూ రూ.25 ఇచ్చిన దళారులు ఒక్కసారిగా ధర తగ్గించేశారు. ఇటు కోసిన పంట అమ్ముకోలేక, దగ్గర ఉంచుకోలేక రైతులు బాధపడుతున్నారు. ఎన్నో ఆశలతో వేసిన పంటకు మార్కెట్‌లో ధర ఉన్నా తమ వద్దకు రాకపోయే సరికి దేవుడు వరమిచ్చినా పూజారి ప్రసాదం పెట్టని చందంగా తయారైందని రైతులు వాపోతున్నారు. **- తాడేపల్లిగూడెం రూరల్**



వంకాయలు కోస్తున్న రైతు



వెనక్కి తేలేక.. ఇవ్వాల్సి వస్తోంది..

- కర్రి వెంకటేశ్వరరావు, రైతు దండగర్ర..

వంకాయల ధర బాగుందని పంట కోసి మార్కెట్‌కు వెళితే సగం పడిపోయిందని అయిన కాడికి తీసుకుంటున్నారు. అక్కడి వరకూ ఎన్నో ఆశలతో పట్టుకెళ్లిన పంట వెనక్కి తీసుకురాలేక ఇవ్వాల్సి వస్తుంది.



ధర లేక దళారుల భోజ్యం..

- వీధి పేరయ్య, రైతు లింగారెడ్డిగూడెం

ఏ పంటయినా రైతుల వద్దకు వచ్చే సరికి ధర బాగా వ్యత్యాసం చూపుతున్నారు. ఇటు వినియోగదారులకు సరసమైన ధర లేక రైతులకు సరైన ధర లభించక మధ్యలో దళారుల భోజ్యం అవుతోంది. ఈ పరిస్థితి మార్చేందుకు ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలి.

విద్యార్థుల అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలి

ఎంపీపీ పెదపోలు వెంకటేశ్వర్లు

పెంటపాడు : విద్యార్థుల అభివృద్ధే ధ్యేయంగా ఉపాధ్యాయులు పని చేయాలని ఎంపీపీ పెదపోలు వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం రాచర్ల ప్రాథమిక పాఠశాల నెం1 లో ఉపాధ్యాయుడు ఈదరాడ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎంఈవో శ్రీనివాస్, పాఠశాల నుంచి బదిలీపై వెళ్తున్న ఎస్‌కె.ఎస్ బాజి, కె.ఇందిరలను, పాఠశాలకు బదిపై వచ్చిన ఎం.రామచంద్రరావులను శాలువా, పూలదండలతో ఘనంగా సత్కరించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఎంఈవో శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లడ్డి లక్ష్మి, టీడీపీ నాయకులు పెండ్యాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ వెంకటేశ్వర్లు

మౌంజీపాడు ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంగా పని చేసి బదిలీపై గణపవరం మండలం చిలకంపాడు గ్రామం వెళ్తున్న దుర్గా భవానిని ఏఎంసీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్ చేతుల మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శంకర్రావు, జిల్లా తెలుగు మహిళా కార్యదర్శి ముమ్మిరెడ్డి లక్ష్మీనర్సమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


రైతులకు జింక్ అందిస్తున్న దృశ్యం

రైతు రథాలను సద్వినియోగం చేసుకోండి

వైస్ ఎంపీపీ కొండపల్లి రాయుడు

తాడేపల్లిగూడెం రూరల్ : టీడీపీ ప్రభుత్వం రైతులకు యాంత్రీకరణ అందుబాటులోకి తెచ్చేందుకు ఏర్పాటు చేసిన రైతు రథం పథకం ద్వారా అర్హత గల రైతులు లబ్ధి పొందాలని వైస్ ఎంపీపీ కొండపల్లి రాయుడు పేర్కొన్నారు. మండలంలోని అప్పారావుపేట, వెంకట్రావుపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి బి.రాజారావు ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ మండలంలో రెండెకరాలు ఉన్న రైతు ట్రాక్టర్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చనన్నారు. ఈ దరఖాస్తులు తమ కార్యాలయంలో అందిస్తే దరఖాస్తు చేసుకుని డీడీ తీసిన పది రోజుల్లో యంత్రాలను సబ్సిడీపై అందిస్తామన్నారు.ఈ సందర్భంగా రైతులకు జింక్ ఎరువును ఉచితంగా అందించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రాపక కృష్ణ, మాదాసు అశోక్‌రాజ్‌కుమార్, టీడీపీ నాయకులు బాలం కృష్ణ, ఏఈవో సత్యనారాయణ, ఆత్మ బీటీఎం సాగర్, సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్‌ఐ సూరపురాజు సేవలు అభినందనీయం

పెంటపాడు : పెంటపాడు పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్‌ఐగా సూరపురాజు అందించ సేవలు అభినందనీయమని రూరల్ ఇన్‌చార్జి సీఐ మూర్తి అన్నారు. పెంటపాడు పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్‌ఐగా సేవలందిస్తున్న సూరపురాజు ఉద్యోగ విరమణ చేస్తుండడంతో మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో వీడ్కోలు సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మూర్తి చేతుల మీదుగా సూరపురాజు దంపతులను సత్కరించారు.కార్యక్రమంలో పెంటపాడు, గూడెం టౌన్, రూరల్ ఎస్‌లు వి.సుబ్రహ్మణ్యం, సూర్యభగవాన్, శ్రీనివాస్‌రావు, స్పెషల్ బ్రాంచ్ హెచ్‌సీ మోహన్, పెంటపాడు హెచ్‌సీలు నాగేంద్రరావు, జానకిరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ అభివృద్ధిపై దృష్టి సారించాలి : పాతూరి

పెంటపాడు : టీడీపీ బూత్ కమిటీలు పార్టీ అభివృద్ధిపై దృష్టి సారించాలని ఏఎంసీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్‌చౌదరి అన్నారు. మంగళవారం మండలంలోని పరిమెళ్ళ గ్రామంలో బూత్ కమిటీ నియామకాన్ని ఇన్‌చార్జి కొనకళ్ళ హరినాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాతూరి మాట్లాడుతూ ఇప్పటివరకూ మండలంలో బోడపాడు, మౌంజీపాడు, యానాలపల్లి, పరిమెళ్ళ గ్రామాలకు సంబంధించిన బూత్ కమిటీ నియామక పత్రాలు అందినట్టు తెలిపారు.

అర్హులందరికీ పింఛన్ అందిస్తాం

తాడేపల్లిగూడెం రూరల్ : అర్హులైన వారందరికీ పింఛన్‌లు అందించేందుకు టీడీపీ ప్రభుత్వం ముందుంటుందని జిల్లా కార్యదర్శి సరిపల్లె సూర్యనారాయణరాజు పేర్కొన్నారు. మండలంలోని మారంపల్లిలో నూతనంగా మంజూరైన పింఛన్‌లను ఉప సర్పంచ్ సరిపల్లె చిట్టిబాబు ఆధ్వర్యంలో మంగళవారం అందించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సరిపల్లె కొండరాజు, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి మిద్దే కనకారావు, నీటి సంఘం డైరెక్టర్ వయ్యేరు, కార్యదర్శి చంద్రరాజు పాల్గొన్నారు.

పాఠశాలను పరిశీలించిన ఎస్‌ఎస్‌ఏ ఈఈ

పెంటపాడు : మండలంలోని దర్శిపర్రు శివారు బిళ్ళగుంట ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరడంతో మంగళవారం సర్వశిక్షా అభియాన్ ఈఈ జె.సురేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలను పూర్తిగా తొలగించి సింగిల్ రూం భవనం నిర్మించేందుకు ఎస్‌ఎస్‌ఏ నుంచి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. పాఠశాలను తొలగించిన సమయంలో కిచెన్ షెడ్డు వద్ద మరో షెడ్డును తాత్కాలికంగా నిర్మించి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చేస్తామన్నారు. ఎంఈవో శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంపీడీవో మల్లికార్జునరావు ఆదేశాల మేరకు పాఠశాల మరమ్మతుల కోసం గతంలో రెండు సార్లు ఎస్‌ఎస్‌ఏకు ప్రతిపాదనలు పంపించినట్టు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి పాలూరి భాస్కరరావు, సీపీఐ మండల కార్యదర్శి కళింగ లక్ష్మణరావు, కోడే కాళి, హెచ్‌ఎం రామదాసు పాల్గొన్నారు.

కొత్తగా మంజూరైన పింఛన్ల పంపిణీ

పెంటపాడు : ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ చోడగిరి సత్యనారాయణ(చినబాబు)అన్నారు. మండలంలోని కె.పెంటపాడులో నూతనంగా వచ్చిన పింఛన్లను మంగళవారం ఆయన లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ యిమ్మంది లక్ష్మయ్య, ఉండ్రాజవరపు రాజు, తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

పెంటపాడు : శ్రావణ మంగళవారం సందర్భంగా మండలంలోని పరిమెళ్ళ గ్రామ దేవత ముత్యామ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించుకున్నారు. అనంతరం మేళతాళాలు, గరగ నృత్యాలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.

బేత్‌షాలెం చర్చిలో ముగిసిన ఆధ్యాత్మిక సదస్సులు

పెంటపాడు : పెంటపాడులోని కలవచర్ల వీధిలో ఉన్న బేత్‌షాలోం చర్చిలో వ్యవస్థాపకుడు పెద్దోజు మార్కాచార్యుల అధ్యక్షతన 29వ వార్షికోత్సవం సందర్భంగా మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక సదస్సులు మంగళవారంతో ముగిశాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన థామస్ ఆచారి దైవ సందేశం వినిపించారు. కార్యక్రమంలో గాడ్ మినిస్ట్రీస్ అధ్యక్షుడు మరపట్ల ప్రసన్న కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నేడు బహిరంగ మల విసర్జన నివారణ వారోత్సవాలు

తాడేపల్లిగూడెం రూరల్ : గూడెం మండల స్థాయిలో బహిరంగ మల విసర్జన నివారణ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమం మండలంలోని జగన్నాథపురంలో నిర్వహిస్తామని ఎంపీడీవో వివి రామాంజనేయ శర్మ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఎంపీపీ గన్నమని దొరబాబు, స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

తాడేపల్లిగూడెం రూరల్ :వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జగన్నాథపురం ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు మంగళవారం ఉచితంగా నోట్ పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు నున్నా చైతన్య, కోశాధికారి బి.విశ్వనాథ్, మాజీ అధ్యక్షుడు మండా బ్రహ్మాజి, కె.బదరి, సీహెచ్.గిరిధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హలో ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

తాడేపల్లిగూడెం	: 99854 11547
,, అర్బన్	: 9912838999
,, టౌన్	: 9966977066
,, రూరల్	: 7386843577
పెంటపాడు	: 9989983579

హలో..హలో..

తాడేపల్లిగూడెం మండల అధికారుల ఫోన్ నెంబర్‌లు

ఎంపీడీవో - రామాంజనేయశర్మ	9493742457
తహసీల్దార్-పాశం నాగమణి	9491041447
ఎంఈవో : పాపారావు	9515159442
హౌసింగ్ ఏఈ: కె.రాంబాబు	7093930626
ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ : శ్రీనివాస్‌బాబు	9100121230
ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ : ఎన్ పార్వతి	9100946362
పీఆర్ డీఈ :శ్రీనివాసరావు	9989382861
ఏవో : కె.వేణుగోపాలకృష్ణ	8886612962
హెచ్‌వో :సుధీర్‌కుమార్	8374449137
ఏపీఎం : రత్నకుమారి	9949778268
ఎస్సై : వి.చంద్రశేఖర్	9440796612
ఇరిగేషన్ ఏఈ: వెంకటేశ్వరరావు	9701375829
ఐసీడీఎస్ సూపర్ వైజర్: దుర్గాభవాణి	9912565666
ఐసీడీఎస్ సూపర్‌వైజర్ : అమ్మాజీ	9908684236


సినిమాలు

తాడేపల్లిగూడెం :

రంగమహల్	ఫిదా
లక్ష్మీనారాయణ-1	వాసుకీ
లక్ష్మీనారాయణ-2	దువ్వా జగన్నాథం
శేషమహల్	నిన్నుకోరి
చలపతి	మాయామాల్
వెంకట్రామా	గౌతమ్‌నంద
శ్రీపద్మజ	దండుపాళ్యం-2



డాక్టర్ సలహా




బంతి మొక్కల పెంపకంతో దోమల నివారణ

డాక్టర్ రవికిరణ్‌రెడ్డి
పీహెచ్‌సీ, పెదకాపవరం

బంతి మొక్కలు పెంపకంతో దోమలను నివారించవచ్చు. ఒరిస్సాలోని గిరిజన ప్రాంతాలలో బంతి మొక్కలు పెంచి దోమలు నివారించి మలేరియా వ్యాధిని ప్రబలకుండా చూశారని మన్‌కీ బాత్‌లో ప్రధాని మోదీ తెలిపారు. ప్రతి ఇంటి ఆవరణలో బంతి మొక్కలు పెంచాలి. నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. నిల్వ ఉన్నచోట నీటిలో కిరోసిన్ వేస్తే దోమలు లార్వా చనిపోయి దోమలు ఉత్పత్తి అవ్వవు. ఆహారం తీసుకునే ముందు చేతులు కడుక్కోవాలి. కాచి వడపోచిన నీటినే తాగాలి. నిల్వ ఉన్న ఆహారాన్ని తినవద్దు. తట్టు లేదా పొంగు (మీజిల్స్), రుబెల్లా వ్యాధులు వైరస్ వల్ల వ్యాపిస్తాయి. 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సున్న వారు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలి.

● ఆకివీడు రూరల్

గాలి కొదిలేశారు...



కాళ్లలో నిరుపయోగంగా మారిన వర్మి కంపోస్టు యూనిట్

తూతూ మంత్రంగా కంపోస్టు యార్డులు
సొమ్ము కోసమే నిర్మాణం..
పట్టించుకోని అధికారులు?

కాళ్ళ: వర్మి కంపోస్టు యూనిట్లు ఏర్పాటు చేసుకోండి.. ప్రభుత్వం నుంచి సహకారం అందిస్తాం అన్న సూచనలతో గ్రామాల వారీగా ఏర్పాటు చేసిన కంపోస్టు యూనిట్‌లలో కొన్ని నిరుపయోగంగా మారాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కంపోస్టుయూనిట్‌లను ఏర్పాటు చేసినట్టే చేసి ప్రభుత్వం నుంచి అందే దాదాపు రూ. 16,500లను పొందిన తరువాత వాటిని గాలికొదిలేశారు. నిబంధనల ప్రకారం కంపోస్టు యూనిట్ ఏర్పాటు చేసిన తరువాత పేడ వేసి వానపాములు పెంపకం చేపట్టాలి. అయితే అవి వేసిన దాఖలాలే లేవు. కంపోస్టు యూనిట్‌ల నిర్మాణంలో కూడా కొంతమంది తూతూ మంత్రంగా అయిందనిపించారు. వానపాముల పెంపకానికి రెండు గదుల్లాంటివి ఏర్పాటు చేయడంతో పాటు వాటికి పై కప్పుగా తాటాకులతో చిన్నపాక వేయాల్సి ఉంది. అయితే అధికారులను మభ్యపెట్టి పాక బదులు నాలుగు గెడలు, పది కొబ్బరాకులతో పందిరి వేసినట్లు చూపి పూర్తి సొమ్ము ప్రభుత్వం నుంచి డ్రా చేశారు. తీరా చూస్తే ఆ పందిర్లు ఇప్పుడు చిన్నపాటి గాలికే కూలిపోయాయి. ఇలా కాళ్ళ మండలంలో పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన కంపోస్టు యూనిట్లు దర్శనమిస్తున్నాయి. యూనిట్‌ల ఏర్పాటులో ముందు నుంచి దానికి సంబంధించిన అధికారులు పర్యవేక్షణ కొరవడటం, అదే అధికారులు లబ్ధిదారుతో కొంత కుమ్మక్కవ్వడం వంటివి చేయడం వల్లే యూనిట్లకు ఇలాంటి దుస్థితి వచ్చిపడిందని పలువురి నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి.



చెరుకువాడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూబెల్లా టీకాను వేస్తున్న దృశ్యం

పాఠశాల విద్యార్థులకు ఎంఆర్ టీకా తప్పనిసరి

ఉండి: మీజిల్స్-రుబెల్లా టీకాను ప్రతి విద్యార్థి వేయించుకోవాలని ఉండి పీహెచ్‌సీ అభివృద్ధి కమిటి చైర్మన్ కట్టా రాంబాబు అన్నారు. ఉండి మండలం చెరుకువాడ, అర్తమూరు గ్రామాలలోని పాఠశాలల విద్యార్థులకు టీకా పై అవగాహన కల్పించారు. ఈ టీకా వల్ల ఉపయోగాలు వివరించారు. వైద్యులు విద్యార్థులకు ఎంఆర్ టీకా వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జయమంగళ కుమారి, ఎంపీటీసీ కట్టా సావిత్రి, సిహెచ్‌ఓ రోజ్‌మేరి, విజయమేరి తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాలు పెన్నులు అందజేస్తున్న అభయ లయన్స్ క్లబ్ అధ్యక్షులు తోట భుజంగరావు, కందుల అప్పారావు

లక్ష్య సాధనకు విద్యార్థులు పాటుపడాలి

సిద్ధాపురం (ఆకివీడు రూరల్): విద్యార్థులు ఒక లక్ష్యంతో చదువుకోవాలని అభయ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తోట భుజంగరావు అన్నారు. సిద్ధాపురం ఎంపీపీ పాఠశాలలో 23 మంది విద్యార్థులకు క్లబ్ ద్వారా నోట్ పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువు బాగుంటుందని, ఉన్నత విద్యార్హతలు గలవారు బోధిస్తారని తెలిపారు. కాన్వెంటు చదువులు కన్నా ప్రభుత్వ పాఠశాలలో చదువు నేర్పే విధానం బాగుంటుందని డీసీ కందుల అప్పారావు అన్నారు. తమ క్లబ్ ద్వారా పాఠశాలకు విద్యార్థులకు బూట్లు పంపిణీ చేస్తామని తెలిపారు.



విద్యార్థినికి ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

ఉన్నత విద్యకు ఆర్థిక సాయం

ఉండి: పేద విద్యార్థులకు తాము ఎప్పుడూ సహాయం అందిస్తామని ఉండి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు భూపతిరాజు హరినాథ్‌రాజు అన్నారు. ఉండి మండలం కలిగొట్ల గ్రామంలో గ్రామానికి చెందిన పేద విద్యార్థి యం. వరలక్ష్మికి ఉన్నత విద్యాభ్యాసానికి దాతలు దుర్గాకిశోర్, విజయకృష్ణంరాజు, తాడి శ్రీనివాసరావు తదితరులు ఆర్థిక సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరక్టర్ యశోదకృష్ణ, లయన్స్ రుద్రర్రాజు నరసరాజు, కూనపరాజు రామసూర్యనారాయణరాజు, రామారావు, రంగరాజు తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

ఆకివీడు :

విజయ ఏసీ	ఫిదా
విజయ మినీ ఏసీ	గౌతమ్ నందా
వెంకటలక్ష్మి	నక్షత్రం
సంగీత	దిగ్బంధన
శ్రీవెంకట గంగారత్నం	-----



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు



సారె, పసుపు, కుంకుమలతో బయలుదేరిన మహిళలు

ఘనంగా పైడితల్లి, దుర్గమ్మ జాతర

కాళ్ళ: ఉప్పుటేరు తీర ప్రాంతంలో ఉన్న జువ్వలపాలెం గ్రామం తూర్పుపేట వాసులు అమ్మవార్ల జాతర మంగళవారం ఘనంగా నిర్వహించారు. పైడితల్లి అమ్మవారిని మంగళవారం గ్రామంలో ఊరేగించారు. మేళతాళాలతో మహిళలు, చిన్నారులు కలిసి సారెలతో ఊరేగింపుగా అమ్మవారి చెట్టు నుంచి బయలుదేరారు. అమ్మవారికి ముందుగా అభిషేకాలు నిర్వహించారు. గత 71 సంవత్సరాల నుంచి జువ్వలపాలెం తూర్పుపేటలో పైడితల్లి, కనక దుర్గమ్మ అమ్మవార్ల జాతర ఘనంగా నిర్వహిస్తున్నారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారు ఈ జాతరకు విచ్చేసి అమ్మవారికి సారె, పసుపు, కుంకుమ, చీరలు అందిస్తారు. మహిళలు పట్టుచీరలు ధరించి సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడే విధంగా ఊరేగింపు నిర్వహించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో స్థిరపడిన వారు ఈ జాతరకు విచ్చేశారు. ఎంపీటీసీ సభ్యుడు బొత్సా గణేష్, ఉత్సవ కమిటీ సభ్యులు నేరేడుమిల్లి శ్రీనివాస్, నేరేడుమిల్లి దుర్గారావు, మాజీ సర్పంచ్ సంబాని అమ్మనరాజా, సంబాని వెంకటరమణ, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



రోడ్డుపైకి చేరిన మురుగునీరు

● రోడ్లపైకే మురుగు నీరు.. జనం గగ్గోలు

కాళ్ళ: బొండాడ మేజర్ గ్రామంలో డ్రైయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. ఎన్నో ఏళ్ళుగా గ్రామంలో మురుగునీరు పారే సౌకర్యం లేక రోడ్ల పైకి మురుగునీరు వస్తుంది. దీనితో ప్రయాణికులు, వాహనదారులు అవస్థలు పడుతున్నారు. డ్రైయినేజీ నీరు కదలకపోవడంతో దుర్వాసనతో పాటు దోమలు పెరిగి పోయాయని ఆ ప్రాంత వాసులు అంటున్నారు. ప్రధాన కూడళ్ళల్లో ఈ విధంగా ఉండటం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నామని వాహనదారులు అంటున్నారు. జనార్ధన భోగేశ్వరస్వామి ఆలయానికి వెళ్ళే రహదారితో పాటు వివిధ అంతర్గత రహదారుల్లో వర్షపునీరు రోడ్ల పైకి వస్తున్నాయి. మురుగునీరు వెళ్ళే ఏర్పాట్లు చేయాలని బొండాడ గ్రామప్రజలు కోరుతున్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీ

పాలకోడేరు: పాలకోడేరు పీహెచ్‌సీ వైద్య బృందం ఆధ్వర్యంలో మండలంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేశారు. 9 నెలలు నిండిన పసిబిడ్డ నుంచి 15 సంవత్సరాల్లోపు పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేస్తున్నారు. మండలంలోని పాలకోడేరు, గొల్లలకోడేరు, విస్సాకోడేరు, మోగల్లు, పెన్నాడ తదితర గ్రామాల్లో వైద్య సిబ్బంది ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పాఠశాలల్లో విద్యార్థులకు టీకా వేసిన అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న పిల్లలకు మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్‌ను ఇస్తామని తెలిపారు. ప్రజాప్రతినిధులు పర్యవేక్షిస్తున్నారు.

రైల్వే సమాచారం

ఆకివీడు నుంచి నుంచి గుడివాడ వైపు

నెంబర్ రైలు పేరు సమయం

17016 విశాఖ ఎక్స్‌ప్రెస్- రాత్రి 10.05నిలకు,
17209 శేషాద్రి ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.46నిలకు
-17644 సర్కార్ ఎక్స్‌ప్రెస్‌రాత్రి 6.07నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్-18519 ఉదయం 3.59నిలకు,
17255 నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.17నిలకు
17407 తిరుపతి-నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 6.46నిలకు,
17231నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్- ఆదివారం-శుక్రవారం (వయా గుంటూరు మీదుగా), మిగతా రోజుల్లో-17213 రైలు వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 11.34నిలకు,
17479 హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాస్‌పూర్ నుంచి ఆదివారం-బుధవారం 17481, మిగతా రోజుల్లో-ఉదయం 5.30నిలకు,

ఆకివీడు నుంచి భీమవరం వైపు

ఆకివీడు స్టేషన్ నుంచి భీమవరం వైపు వెళ్ళేవి
విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలు- 17015 ఉదయం 00.59నిలకు,
శేషాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు- 17210 ఉదయం 2.55నిలకు,
సర్కార్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17643 ఉదయం 5.28నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ రైలు- 18520 ఉదయం 5.57నిలకు,
నర్సాపురం ఎక్స్‌ప్రెస్ రైలు- 17256 ఉదయం 6.27నిలకు,
తిరుపతి-నర్సాపురం- రైలు- 17403 ఉదయం 4.39నిలకు,
నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17232 మంగళవారం-ఆదివారం (వయా గుంటూరు మీదగా), మిగతా రోజుల్లో-17214 వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 7.52నిలకు,
హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాసపూర్‌కు ఆదివారం-గురువారం 17482, మిగతా రోజుల్లో -17480 ఉదయం 8.54,
కోకినాడ ఎక్స్‌ప్రెస్ ఏసీ వారానికి రెండు రోజులు ఆదివారం-బుధవారం 12775 ఉదయం 3.51నిలకు
గుడివాడ పాసింజర్ రైలు-77202 ఉదయం 5.46నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77231 ఉదయం 10.17నిలకు,
గుంటూరు పాసింజర్ (మాచర్ల) రైలు-57318 మధ్యాహ్నం 1.57నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77204 సాయంత్రం 5.03నిలకు,
గుడివాడ పాసింజర్ రైలు-77264 రాత్రి 7.51నిలకు,
మచిలీపట్నం పాసింజర్ రైలు-57229 రాత్రి 11.35నిలకు,
పాస్ట్ పాసింజర్ రైలు-57381 రాత్రి 8.42నిలకు.

ఆక్వా ధరలు




కట్లా-బొచ్చె	రూ.104=00	వనామి రొయ్య ధర కేజీలో	
శీలావతి	రూ.102=00	30 కౌంట్	రూ.430=00
పండుగప్ప	రూ.350=00	40 కౌంట్	రూ.380=00
గడ్డిచేప	రూ. 90=00	50 కౌంట్	రూ.330=00
రూప్‌చంద్	రూ. 85=00	60 కౌంట్	రూ.300=00
బంగారుతీగ	రూ. 90=00	70 కౌంట్	రూ.280=00
వాలుగ	రూ.140=00	80 కౌంట్	రూ.270=00
కొరమీను	రూ.330=00	90 కౌంట్	రూ.240=00
ఫంగస్	రూ. 58-00	100 కౌంట్	రూ.230=00

అధికారుల ఫోన్ నెంబర్లు

ఉండి తహసీల్దార్- దుర్గాకిశోర్ 9491041459
ఎండీవో (ఇన్‌చార్జి)- రెడ్డియ్య 9493742460
ఎంఈవో - సూర్యనారాయణమూర్తి 9515159454
వ్యవసాయాధికారి- రాజేష్ 8886612983
ఏపీఎంవో - రాజేష్ 9959442246
ఎస్ఐ - రవివర్మ 9440796648
ఇరిగేషన్ డీఈ - వెంకటేశ్వరరావు 9848855557
ఆర్అండ్‌బీ ఏఈ - రామరాజు 9440818719

అధిక దిగుబడులకు 'బాట'లు


సీసలిలో కాలిబాటలు తీసిన దృశ్యం

నాట్లు వేసే సమయంలో కాలిబాటలతో 4 నుంచి 5 బస్తాల అధిక దిగుబడి
ఎరువు సమంగా అందుతుందన్న వ్యవసాయ అధికారులు

కాళ్ళ: రైతులు అదనపు ఖర్చు అని భావించకుండా వరి నాట్ల మధ్య కాలిబాటలు ఏర్పాటు చేసుకుంటే అధిక దిగుబడి పొందవచ్చునని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. పొలంలో కాలిబాటలు వేయడానికి ఎకరానికి రూ.500లు ఖర్చు అయితే నాలుగు నుంచి ఐదు బస్తాల దిగుబడి అదనంగా పొందవచ్చునని వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. వరినాట్లు జరుగుతున్న దృష్ట్యా కాలిబాటలు వేసుకోవలసిందిగా సూచనలు చేస్తున్నారు. కాళ్ళ మండలంలోని పలు గ్రామాల్లో తిరుగుతూ కాలిబాటల ఆవశ్యకతపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి రెండు మీటర్లకు ఒక అడుగు వెడల్పున గట్ల పక్క నుంచి ఒక అడుగు ఖాళీ ఉండేలా కాలిబాటలు వేయాలన్నారు. ఈ విధంగా వేయడం వల్ల రైతులు ఎరువులు వేసేందుకు వీలుగా ఉంటుందని, వేసిన ఎరువులు వరి దుబ్బులకు సమంగా అందుతాయన్నారు. దీని వల్ల వరిదుబ్బులకు పిలకలు కూడా బాగా వస్తాయన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో రైతులు ఆచరించి ఇప్పటికే కాలిబాటలు వేశారు. ఇంకా వరినాట్లు కొనసాగుతూనే ఉన్నాయి.

రాష్ట్ర బ్యాంకర్ల కమిటీ ఆదేశాలు పాటించండి


బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న హరిశంకర్

బ్యాంకర్ల సమావేశంలో ఆర్బీఐ ఏజీఎం ఎంఎస్ హరిశంకర్

ఆకివీడు: రాష్ట్ర బ్యాంకర్ల కమిటీ ఆదేశాలకు అనుగుణంగా బ్యాంకర్లు పనిచేయాలని ఆర్బీఐ ఏజీఎం ఎంఎస్ హరిశంకర్ అన్నారు. ఆకివీడు, ఉండి, కాళ్ళ మండల స్థాయి బ్యాంకర్ల సమావేశం ఆంధ్రాబ్యాంక్ చీఫ్ మేనేజర్ జె.కోటేశ్వర రావు అధ్యక్షతన జరిగింది. బ్యాంకుల్లో ఆధార్ సీడింగ్ పూర్తి కావాలన్నారు. మూడు మండలాలకు సంబంధించి వచ్చిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, క్రిస్టియన్ మైనార్టీ, వికలాంగులు, మైనార్టీలు, కాపు కార్పొరేషన్‌లకు సంబంధించి వచ్చిన దరఖాస్తులు ఈ నెల 15వ తేదీలోపు గుర్తించి 16 నుంచి 31వ తేదీలోగా ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేయాలన్నారు. ఎంపికైన లబ్ధిదారులకు సెప్టెంబర్ 1 నుంచి 15లోపు ఖాతాలు ప్రారంభించిన తరువాత 16 నుంచి 30లోపు సబ్సిడీలు పడిన వెంటనే యూనిట్లు స్థాపించాలన్నారు. అక్టోబర్‌లో తనిఖీలు నిర్వహించాలన్నారు. 2016-17 సబ్సిడీ విడుదలైందని లబ్ధిదారులకు రుణాలు పంపిణీ ఆగస్టు 15లోపు చేయాలన్నారు. కౌలుదారులందరికి 10 శాతం రుణాలు మంజూరు చేయాలన్నారు. రైతు మిత్ర గ్రూపులు కొన్ని చోట్ల సక్రమంగా జరగడంలేదని వ్యవసాయాధికారులతో కలిసి వాటిని కట్టేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎల్‌డీఎం సూర్యారావు, మైనార్టీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యశాస్త్రి, బీసీ, కాపు కార్పొరేషన్ ఈడీ పుష్పలత, ఎంపీడీవో నాయిని శ్రీనాథ్ తదితరులు ఉన్నారు.

వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు


దొరగారి చెరువును పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

సర్పంచ్ గొంట్లా గణపతి
చెరువు పరిశీలించిన ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

ఆకివీడు: రానున్న వేసవి నాటికి తాగునీటి కొరత లేకుండా దొరగారి, భుజబలరాయుడు మంచినీటి చెరువులను ఆధునీకరించడానికి చర్యలు చేపడుతున్నామని సర్పంచ్ గొంట్లా గణపతి అన్నారు. మంగళవారం స్థానిక దొరగారి చెరువును ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కె.రమేష్‌రాజుతో కలసి ఆయన పరిశీలించి మాట్లాడారు. దొరగారి చెరువులోని మట్టిని పట్టి ద్వారా తొలగించి వెంకయ్యవయ్యేరు కాలువగట్టు నుంచి చెరువులో నీరు నింపేందుకు వాటర్ పైపులైన్ నిర్మించడానికి రూ.30 లక్షలు, భుజబలరాయుడు చెరువు, సంపు అభివృద్ధికి రూ.30 లక్షలు పంచాయతీ నిధులతో తీర్మానం చేసి మంజూరుకు జిల్లా పంచాయతీ అధికారికి పంపించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఠాగూర్, బోర్డు సభ్యురాలు దొడ్డి పద్మ, అల్లు సాంబ, కిమిడి నాగరాజు తదితరులు ఉన్నారు.

మానవ వనరుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి


ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీలో పాల్గొన్న ఇన్‌చార్జి ఎంపీపీ

అయి భీమవరం (ఆకివీడురూరల్): ప్రభుత్వం యువత పట్ల ప్రత్యేక దృష్టితో వ్యవహరిస్తోందని ఇన్‌చార్జి ఎంపీపీ రామారావు అన్నారు. మంగళవారం అయి భీమవరం జడ్పీ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆరోగ్యంతో మానవ వనరులు అభివృద్ధి చెందుతాయనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం విద్యార్థులకు ఈ టీకా ఉచితంగా అందజేస్తున్నదని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఈ టీకా తీసుకున్నారో లేదో తెలుసుకోవాలని అన్నారు. 240 మంది పిల్లలు హాజరయ్యారని, వీరందరికి వ్యాక్సిన్ అందజేసారని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఆడపిల్లలకు సైకిళ్ళు అందజేసి చదువు మానకుండా సహకరించిందని అన్నారు. ఆదర్శ లయన్స్ క్లబ్ సభ్యులు సిరాజుద్దిన్, అహ్మద్, ఓలేటి సురేష్‌కుమార్, మీసాల రవికుమార్, వైద్య శిబ్బంది పాల్గొన్నారు.

గృహ నిర్మాణ లబ్ధిదారుల ఎంపికకు త్రిసభ్య కమిటీ

కాళ్ళ: గ్రామాల్లో గృహ నిర్మాణం నిమిత్తం అర్హులను నిర్ణయించేందుకు త్రిసభ్య కమిటీ ద్వారా గ్రామసభలు నిర్వహిస్తున్నామని కాళ్ళ ఎంపీపీ ఆరేటి వెంకట రత్న ప్రసాద్, ఎంపీడీవో ఎన్‌వి శివప్రసాద్‌యాదవ్ మంగళవారం తెలిపారు. కాళ్ళ మండలంలో 21 గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులను నిర్ణయించేందుకు ఎంపీడీవో, తహసీల్దార్, వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఎంపిక చేస్తామన్నారు. ఈ నెల 10న ఆనందపురం, బొండాడ, బొండాడపేట, దొడ్డనపూడి, పెదఅమిరం, బోసుకాలనీ, కోపల్లె, కలువపూడి, కాళ్ళ, కొలనపల్లి, కోమటిగుంట, మాలవానితిప్ప గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తామన్నారు. 11న ఏలూరుపాడు, జువ్వలపాలెం, కాళ్ళకూరు, జక్కరం, ఎల్ఎన్ పురం, పల్లిపాలెం, ప్రాతాళ్ళమెరకలో గ్రామసభలు నిర్వహిస్తామన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం వితరణ

ఆకివీడు: విద్యార్థులు చక్కగా చదవాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని ఆకివీడు, అభయ క్లబ్‌ల అధ్యక్షులు గుర్రం లక్ష్మణరావు, తోట భుజంగరావు అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో తట్టు, రుబెల్లా టీకాలు వేయించుకొనే విద్యార్థులకు పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులను బావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో నెల్లి వెంకన్నబాబు, అప్పిరెడ్డి, సూర్యనారాయణరాజు, కందుల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన

దుంపగడప (ఆకివీడు రూరల్): ప్రభుత్వ పథకాల్ని సద్వినియోగం చేసుకోవాలని అభయ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తోట భుజంగరావు అన్నారు. దుంపగడపలో జరుగుతున్న ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీకి హాజరై గ్రామంలో వ్యాక్సిన్‌పై ప్రచారం నిర్వహించారు. డీసీ కందుల అప్పారావు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


లక్ష్మణస్వామి వర్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేతలు

అగ్నికుల క్షత్రియులకు పదవులివ్వాలి

ఆకివీడు: పోరాటాలతోనే యువత హక్కులను సాధించుకోవచ్చునని అగ్నికుల క్షత్రియ నాయకుడు బొమ్మిడి నాయకల్ అన్నారు. పొనమండ లక్ష్మణస్వామి వర్మ 148వ జయంతి సందర్భంగా స్థానిక రోజువారి సంత ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. నాయకల్ మాట్లాడుతూ అత్యధిక జనాభా కల్గిన అగ్నికుల క్షత్రియులను ప్రభుత్వం గుర్తించి పదవులు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో సేవా సంఘం అధ్యక్షుడు కొప్పాడి ఆనంద్, పల్లవ సేన అధికార ప్రతినిధి కొల్లాటి రాజ్‌కుమార్‌వర్మ, నాగిడి వేణు, బొమ్మిడి దుర్గారావు, పొనమండ సుబ్బరాజు, నరసింహారావు, కొపనాతి నరసింహస్వామి, కార్యకర్తలు ఉన్నారు.

పూళ్ళలో చోరీ

భీమడోలు : పూళ్ళ గ్రామంలో సోమవారం అర్ధరాత్రి ఒక ఇంటిలో గుర్తుతెలియని వ్యక్తులు 10 కాసుల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్ళారు. గ్రామంలోని పచ్చా వెంకటేశ్వరరావుకు చెందిన ఇంటిలో ఈ చోరీ జరిగినట్టు పోలీసులు తెలిపారు. సోమవారం రాత్రి వెంకటేశ్వరరావు, అతని భార్య వారు ఉంటున్న డాబాలో భోజనంచేసి ఇదే గృహానికి ఎదురుగా ఉన్న పెంకిటింట్లో నిద్రపోయారు. అయితే అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు డాబా ఇంటి తాళాలు పగులగొట్టి బీరువాలోని 10 కాసుల బంగారు ఆభరణాలను కాజేసినట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. భీమడోలు ఎస్‌ఐ రంగారావు కేసు నమోదుచేసనీ, దర్యాప్తు చేస్తున్నారు.

జాతీయ రహదారిపై భారీ వాహనాలు



ట్రాఫిక్‌కు అంతరాయం

ఉంగుటూరు: 16నెంబర్ జాతీయ రహదారిపై మంగళవారం చేబ్రోలు - ఉంగుటూరు సమీపంలో రెండు భారీ వాహనాలు వెళ్ళాయి. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. చెన్నై నుంచి విశాఖపట్నం షిప్‌యార్డుకు భారీ యంత్రాలతో రెండు ట్రాలీ లారీలు వెళ్ళాయి. వాహనం వెళ్ళే సమయంలో రహదారి అంతా ఆక్రమించుకోవడంతో ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగింది.

చేబ్రోలు - ఉంగుటూరు వద్ద భారీ వాహనాలు నిలిచిన దృశ్యం

డాక్టర్ సలహా



దోమల నివారణ చర్యలు తీసుకోవాలి

శ్రీనివాస్, పీహెచ్‌సీ వైద్యాధికారి, చేబ్రోలు

సీజనల్ వ్యాధుల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి. ప్రధానంగా వర్షపునీరు, మురుగునీరు నిల్వ లేకుండా పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు శుభ్రపరుచుకోవాలి. నీరు నిల్వ ఉన్నచోట్ల మలాథియన్ మందును పిచికారీచేయడం వల్ల దోమలను అరికట్టవచ్చు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో నీరు నిల్వ ఉండటంతో మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయి. దోమల నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలి.

● ఉంగుటూరు

విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్

ఉంగుటూరు: చేబ్రోలు పీహెచ్‌సీ పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం ఎంఆర్ వ్యాక్సిన్‌ను విద్యార్థులకు వేశారు. పీహెచ్‌సీ ఆరోగ్యవిస్తరణాధికారి ఉమ ఆధ్వర్యంలో ఉంగుటూరు జడ్పీహైస్కూల్, బొమ్మిడి, చిన్నవెల్లమిల్లి, చింతాయిగూడెం, యర్రమళ్ళ, గొల్లగూడెం సూర్యపబ్లిక్‌స్కూల్స్‌లో ఈ వ్యాక్సిన్ వేశారు. మొత్తం 1122 మంది విద్యార్థులకు గాను 1023 మంది విద్యార్థులకు వ్యాక్సిన్ వేశారు.

విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నాం

ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు



బోధనా పద్ధతులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు

భీమడోలు : విద్యావిధానంలో నూతన మార్పులు తెచ్చి రాష్ట్రాన్ని దేశానికే కొలమానంగా తీర్చిదిద్దే కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతుందని ఉంగుటూరు ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు అన్నారు. సూరప్పగూడెం గ్రామంలో ఎంపీపీ పాఠశాలలో ఆనందలహరి అభ్యసన విజ్ఞాన వెలుగు తరగతులను మంగళవారం ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా వచ్చిన ఆయన మాట్లాడుతూ రుషివేలిలో అమలు జరుగుతున్న ఈ విద్యావిధానం విప్లవాత్మక మార్పులు తెస్తుందని, దీనికి ప్రాతిపదికగా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఈ విధ్యను అమలు చేయడానికి ఒక డెమో పాఠశాలను ప్రారంభించడం, అది మండలంలోని సూరప్పగూడెం పాఠశాలలో ఎంపిక చేయడం గర్వకారణంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యావిధానంలో ఉపయోగించే బోధనా పద్ధతులను ఎమ్మెల్యే పరిశీలించారు. సర్వశిక్షాఅభియాన్ ప్రాజెక్టు అధికారి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ నూతన టెక్నాలజీ సహాయంతో విద్యాబోధన చేపట్టిన రుషివేలి సంస్థను అభినందించారు. విద్యార్థులకు బోధనా పుస్తకాలు, నిచ్చెనమెట్ల విధానంతో బోధన చేపట్టడం జరుగుతుందని, 1, 2 తరగతులకు సామర్ధ్యాలు ఆధారంగా బోధన చేస్తారని, టెక్నాలజీని సమ్మిళితం చేసి టాబ్లెట్‌పిసిల ద్వారా బోధన కొనసాగుతుందన్నారు. సూరప్పగూడెం ప్రాథమిక పాఠశాలకు డిజిటల్ క్లాసురూమ్‌ను మంజూరు చేస్తున్నట్లు పీవో వెల్లడించారు. కార్యక్రమంలో సర్వశిక్షాఅభియాన్ ఏఎంవో శ్రీమన్నారాయణ, అసిస్టెంట్ ఏఎంవో శరత్, ఆనందలహరి అభ్యసన విధాన కోఆర్డినేటర్ మీర్జాఆలీ, ఎంఈవో జయలక్ష్మి, ఎంపీపీ రామతులసమ్మ, జడ్పీటీసీ కరణం పెద్దిరాజు, సర్పంచ్ సూర్యకుమారి, రుషివేలి నుంచి వచ్చిన పర్యవేక్షకులు ప్రశాంత్, అనిల్, శేఖర్, నీలిమ, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు

భీమడోలు : రాజకీయాలకు అతీతంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు అన్నారు. మండలంలోని పోలసానిపల్లి, పూళ్ళ గ్రామాల్లో కొత్తగా మంజూరైన పింఛన్లను మంగళవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలాలను అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కోటేశ్వరమ్మ, నోచర్ల సుజాతశ్రీనివాస్, ఎంపీపీ రామతులసమ్మ, టీడీపీ నాయకులు ఏడుకొండలు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం

నిడమర్రు: ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి చేస్తున్న కృషికితోడు దాతల సహకారం తోడవ్వడం అభినందనీయమని ఉంగుటూరు ఎమ్మెల్యే గన్నివీరాంజనేయులు అన్నారు. సిద్ధాపురంలో దాతల సహకారంతో నిర్మించిన ముత్యాలమ్మ దేవాలయం, విగ్రహవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా దేవాలయాల శిలాఫలకాల ఆవిష్కరణను ఎమ్మెల్యే చేతులమీదుగా ఆవిష్కరించారు. అనంతరం అమ్మవారి జాతరను ఎమ్మెల్యే గన్నివీరాంజనేయులు తిలకించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ విప్పర్తి దివాకర్, సర్పంచ్ నౌడు జానకీలక్ష్మి, చానమిల్లి సర్పంచ్ వెజ్జురామారావు, పార్టీ నాయకులు నౌడు అత్యుతరామారావు, పంచాయతీవార్డు సభ్యులు, పురప్రముఖులు పాల్గొన్నారు.

వైభవంగా అమ్మవార్ల జాతర

గణపవరం: శ్రావణ మంగళవారాన్ని పురస్కరించుకుని గణపవరం, నిడమర్రు మండలాల్లో అమ్మవార్ల జాతర మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. గణపవరం వెలమపేటలో వెంకయ్యవయ్యేరు వద్ద ఉన్న ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం వెలమసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం వీధి అంతా వేపాకులు, విద్యుత్ దీపాలంకరణతో చూడముచ్చటగా తీర్చిదిద్దారు. జాతరలో పలువురు మహిళలు అమ్మవారి పూనకాలతో ఊగిపోయారు. పూజారులు అమ్మవారిని శాంతిస్తూ దీప,ధూప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చలివిడి పానకాలు పోశారు. ఇదిలా ఉండగా ముత్యాలమ్మ అమ్మవారిని పురవీధుల్లో వైభవోపేతంగా ఊరేగించారు. జాతరలో శక్తి వేషాలు, విచిత్రవేషాలు, బుట్టబొమ్మలు, గరగన్నత్యాలు, బాణసంచా కాల్పులు ఆకట్టుకున్నాయి. అనంతరం రాత్రి అమ్మవారికి కుంభ నైవేద్యం నిర్వహించారు.

భువనపల్లిలో..

భువనపల్లిలో శ్రావణ మంగళవారాన్ని పురస్కరించుకుని తూర్పుపేటలో వడలమ్మ అమ్మవారి జాతర వైభవంగా నిర్వహించారు. ఉత్సవకమిటీ సభ్యులు చలివిడి పానకాలు, బుట్టబొమ్మలు, గరగన్రుత్యాలు, విచిత్రవేషాలు, డప్పువాయిద్యాలు, బాణసంచాల కాల్పులతో గ్రామం అంతా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం వడలమ్మ అమ్మవారిని దర్శించుకుని వడపప్పు, పానకాలతో పాటు నైవేద్యాలు సమర్పించుకున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా కమిటీసభ్యులు పర్యవేక్షించారు.



గణపవరంలో ముత్యాలమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

ఘనంగా వారాల పండుగ

ఉంగుటూరు: శ్రావణ మంగళవారం సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో వారాలపండుగను పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన ఉంగుటూరు తదితర గ్రామాల్లో ఆయా కమిటీల ఆధ్వర్యంలో అమ్మవారిని పురవీధుల్లో బాణసంచా కాల్పులు, తీన్‌మార్‌డప్పులతో ఊరేగించారు. సాయంత్రం గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమంలో మహిళా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.



కార్యదర్శులతో సమీక్షిస్తున్న ఎంపీడీవో పద్మ

• మల విసర్జన రహిత మండలంగా తీర్చిదిద్దాలి

గణపవరం: అక్టోబర్ 2న గాంధీ జయంతి నాటికి గణపవరం మండలాన్ని మలవిసర్జన రహిత మండలంగా తీర్చిదిద్దేందుకు గ్రామ పంచాయతీ కార్యదర్శులు అంకితభావంతో కృషిచేయాలని ఎంపీడీవో జి.పద్మ పిలుపునిచ్చారు. మంగళవారం గణపవరం మండలపరిషత్ కార్యాలయంలో మండలస్థాయి, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. మండలంలోని 25 గ్రామాల్లో ఇప్పటికే 80శాతం సంపూర్ణ పారిశుధ్యం సాధించగలిగామని, మిగిలిన 20శాతం అక్టోబర్ 2 గాంధీ జయంతి నాటికి పూర్తి చేసేందుకు కార్యదర్శులు, అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు కంకణబద్ధులు కావాలని కోరారు. ఈనెల 9వ తేదీ నుంచి 11 వరకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.

•15 ఏళ్ల లోపు పిల్లలందరికీ ఎంఆర్ టీకాలు

పిప్పర (గణపవరం): తట్టు, రుబెల్లా వంటి అంటువ్యాధులకు పిల్లలు గురికాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషిచేయాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి, ఎంఆర్ ప్రత్యేక అధికారి మస్తాన్ కోరారు. మంగళవారం పిప్పర పబ్లిక్‌స్కూల్‌లో జరుగుతున్న తట్టు, రుబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని మస్తాన్ సందర్శించి పరిశీలించారు. ఆరోగ్య సహాయకులు, ఆశావర్కర్లకు మస్తాన్ సలహాలు సూచనలు ఇచ్చారు. 9నెలల నుంచి 15సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న విద్యార్థులకు తట్టు, రుబెల్లా వ్యాక్సినేషన్ నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో హెల్త్‌సూపర్‌వైజర్ సాయికుమార్, కామేశ్వరరావు, హెల్త్‌అసిస్టెంట్ నామాలరాజు, రమేష్, సౌందర్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

• పింఛన్లు పంపిణీ

గణపవరం:ప్రభుత్వం పేదల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెడుతున్నదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు ప్రధానకార్యదర్శి నాయుడు రామచంద్రరావు అన్నారు. మంగళవారం ఎ.గోపవరంలో నూతన పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సర్పంచ్ పాటంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఏదో రూపంలో ప్రతీ కుటుంబానికి ఒక పింఛన్ మంజూరుచేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీకార్యదర్శి జె.రామకృష్ణుడు, జన్మభూమి కమిటీ, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

•రైతు సమస్యలు పరిష్కరించాలి

ఉంగుటూరు: రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులు, కౌలురైతులు వ్యవసాయ కార్మికుల సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని వాటిని తక్షణమే పరిష్కరించాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ వెంకటకృష్ణారావు డిమాండ్ చేశారు. మంగళవారం ఉంగుటూరు ప్రజాసంఘాల కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. వరితో పాటు అన్నిరకాల పంటలకు మద్దతు ధర ప్రకటించాలని, స్వామినాదన్‌కమిషన్ సిఫారసులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి కె.వెంకట్రావు పాల్గొన్నారు.

•విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ఉంగుటూరు: దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధిపరచాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. మంగళవారం ఉంగుటూరు, ఉప్పాకపాడు ఎంపీపీ పాఠశాలల్లోను, బొమ్మిడి హైస్కూల్‌లో తాడేపల్లిగూడెం వాసవీక్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించారు. ఈ కార్యక్రమంలో వాసవీక్లబ్ అధ్యక్షులు నున్నాలక్ష్మీచైతన్య, కార్యదర్శి మానేపల్లి సుబ్రహ్మణ్యం, ఉప్పాకపాడు సర్పంచ్ మారిశెట్టి లక్ష్మీనారాయణ, ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఉంగుటూరు	: 9848050089
భీమడోలు	: 9440396818
గణపవరం	: 9949396998
నిడమర్రు	: 8341412277

సినిమా గైడ్

గణపవరం :	
మహాలక్ష్మి	ఫిదా
కుమారి	నక్షత్రం
భీమడోలు :	
శ్రీనివాస	నక్షత్రం